ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
23-5-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 112, పేజీలు : 10+6 వెల : 6.50

**మణిపూర్‌లో మళ్లీ టెన్షన్**
**రంగంలోకి దిగిన ఆర్మీ**

**శ్రీనగర్‌లో జి-20 సన్నాహక సదస్సు**



ప్రముఖ నటుడు
## శరత్ బాబు కన్నుమూత

**దీర్ఘ అస్వస్థతతో ఆసుపత్రిలో మృతి**
**1973లో 'రామరాజ్యం'తో చిత్రరంగ ప్రవేశం**
**300 పైగా చిత్రాలలో నటించి విలక్షణ నటుడుగా ఖ్యాతి**
**నేడు చెన్నైలో అంత్యక్రియలు**
**ప్రధాని, సిఎంలు సహా పలువురు ప్రముఖుల నివాళులు**

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మే 22 ప్రభాతవార్త:** ప్రముఖ సినీనటుడు శరత్‌బాబు (71) కన్నుమూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న ఆయన గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. గత ఏప్రిల్ 20వ తేదీన ఏఐజీ ఆసుపత్రిలో చేరిన శరత్‌బాబు నెల రోజులపాటు మృత్యువుతో పోరాడి సోమవారం కన్నుమూశారు. కొద్దినెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న శరత్‌బాబు మొదట బెంగళూరులోని ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. అయితే ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు ఏప్రిల్ 20వ తేదీన హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రికి శరత్‌బాబును కుటుంబ సభ్యులు తరలించారు. వయస్సు మీద పడడంతో వచ్చిన అనారోగ్య సమస్యలకు తోడు శరీరం మొత్తం విషతుల్యం కావడంతో ≫2



## కారును ఢీకొట్టిన టిప్పర్ ముగ్గురు యువకులు మృతి

**మరొకరికి తీవ్ర గాయాలు**

**అమలాపురం బ్యూరో, మే22, ప్రభాతవార్త:** 216 జాతీయ రహదారి ముమ్మిడివరం మండలంలోని బొండాయి కోడు శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతిచెందగా, మరో వ్యక్తి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పేరూరు నారాయణ పేటకు చెందిన దొంగ నాగ వెంకటస్వామి (31), అదే గ్రామానికి చెందిన గంజా కృష్ణ (34), అమలాపురం రూరల్ మండలం రంగాపురంకు చెందిన యనమదల రమేష్ కుమార్ (32)లు మృతిచెందగా, కొంకాపల్లికి చెందిన అల్లు అనీల్ అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వీరు నలుగురు టాటా ఇండికా కారులో యానం వెళ్లి తిరిగివస్తుండగా శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఎదురుగా వస్తున్న టిప్పర్ను ఢీకొనడంతో అక్కడికక్కడే గంజా కృష్ణ మృతిచెందగా, నాగ వెంకట స్వామి ఏరియాఆసుపత్రిలో మృతిచెందాడు. రమేష్ కుమార్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. అల్లు అనీల్ అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రమాదం జరిగిన సమయంలో అటుగా వెళ్తున్న ఆహార కమిటీ సభ్యుడు జక్కంపూడి కిరణ్ ప్రమాదం జరిగిన విషయాన్ని పోలీసులకు సమాచారం అందించి క్షతగాత్రులను అంబులెన్స్‌లో అమలాపురం తరలించే పనిలో సహాయం అందించారు. వెంకటస్వామి వెల్డర్‌గాను, రామకృష్ణ తాపీ మేస్త్రీ గానూ, రమేష్‌కుమార్ ఆటోడ్రైవర్‌గా, అనీల్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం వెంకటస్వామి పెళ్లి రోజు కావడంతో వీరంతా యానం వెళ్లి పార్టీ చేసుకున్నట్లు సమాచారం.పార్టీ ముగించు ≫2

బందరు పోర్టు నిర్మాణంతో
# 4 రాష్ట్రాలకు లాభం

**పోర్టుకు శంకుస్థాపన చేసి పైలాన్‌ను ఆవిష్కరించిన సిఎం జగన్**
**24నెలల్లో బందరు రూపురేఖలు మారతాయి**
**4 నెలల్లో అందుబాటులోకి ఫిషింగ్ హార్బర్**



సోమవారం బందరు పోర్టు శంకుస్థాపనకు ముందు సముద్రునికి పూజలు చేసి, గంగమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం జగన్

**విజయవాడ, మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీతో సహా మరోనాలుగు రాష్ట్రాలకు బందరు పోర్టు నిర్మాణంతో ప్రయోజనం కలుగుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. పోర్టు నిర్మాణం పూర్తయితే స్దానికులకు ప్రత్యక్షంగా, పరోక్షంగాని 25వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. బందరుకు విపక్షనేత తీరని అన్యాయం చేసాడన్నారు.పేదల ఇళ్ళ స్థలాలు తన ప్రభుత్వహయంలో ఇవ్వలేని చంద్రబాబు తమిచ్చిన నివేశన స్దలాలను స్మశానాలతో పోలుస్తున్న సంస్కారహీనుడన్నారు.పోర్టు రాకుండా అడ్డంకులు పడ్డారన్నారు.ఆ అడ్డంకులన్నింటి అధిగమించామన్నారు. బందరులో మరో నాలుగు నెలల్లో ఫిషింగ్ హర్బరు అందుబాటులోకి వస్తుందన్నారు.మూడు నెలల్లో మెడికల్ కాలేజీలో అడ్మిషన్లు జరుగుతాయన్నారు. బందరు పోర్టు నిర్మాణ పనులకు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శంకుస్దాపన చేసారు.బందరు మండల పరిధిలోని తపసిపూడిలో సముద్రుడికి వేదమంతోచ్ఛరల నడుమ హారతిల్చిన తరువాత గంగమ్మకు పూజచేసి పట్టు వస్త్రాలు సమర్పించారు.బందరు పోర్టు నిర్మాణ పనులను ఆరంభించారు.పోర్టు డెవలప్‌మెంట్ గ్రేటర్ ఫైలాన్‌ను సీఎం జగన్ ప్రారంభించారు.తపసిపూడి తీరంలో బ్రేక్‌వాటర్ పనులను జెండా ఊపి శ్రీకారం చుట్టారు.పోర్టు నిర్మాణం మచిలీపట్టణం ప్రజల చిరకాల కలగా ఉంది.ఈ పోర్టు గతంలో నిర్మాణానికి గతంలో పలు ప్రయత్నాలు జరిగాయి. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి,దివంగతముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య హయాంలో నిర్మాణానికి కొన్ని అడుగులు ముందుకు పడినా అవి ముందుకు సాగలేదు,సీఎం జగన్ ప్రజా సంకల్పపాదయాత్ర, ఎన్నికల ప్రచార సమయంలో బందరు పోర్టును తాను ముఖ్యమంత్రి అయితే నిర్మించి తీరుతానని స్పష్టం చేసారు. ఈ నేపథ్యంలో ఆయన పోర్టు నిర్మాణంపై దృష్టి కేంద్రీకరించారు.ఇందుకు సంబంధించిన న్యాయ పరమైన సమస్యలు ఎదురైనప్పటికి వాటి పరిష్కారం తరువాత పోర్టునిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్ అడుగులు ముందుకు వేసారు.పోర్టు నిర్మాణ మొదటి దశలో వివిధ పనులకు రూ.5,155,73 కోట్లు పెట్టుబడి అవసరమని అంచనా వేసారు.పోర్టు నిర్మా ణాన్ని విడుతల వారిగా చేయాలని ప్రభుత్వం బావిస్తోందని వివరించారు.మొదటి విడుతగా 4 బెర్తుల నిర్మాణం జరుగుతుంది.ఇందులో ఒకటి మల్టీ పర్పస్ బెర్తుగా రెండు జనరల్ కార్గోబెర్తుల నిర్మాణం జరుగుతుంది.ఇందులో ≫2



సోమవారం పోర్టు మోర్స్‌బైలో ప్రధాని మోడీని పపువా న్యూగినియా అత్యున్నత పౌర పురస్కారంతో సత్కరిస్తున్న గినియా గవర్నర్ జనరల్ సర్ బాబ్ దాదే

## మీతోనే ఉంటాం.. మీరే మా సౌత్ లీడర్

**పపువా న్యూగినియా ప్రధాని జేమ్స్ మరాపే**

**పోర్ట్‌మార్స్‌బీ(పపువాన్యూగినియా), మే 22:** పసిఫిక్ ద్వీపకల్ప దేశాలు నేడు భారత ప్రధాని నరేంద్రమోడీని దక్షిణాది ప్రపంచనేతగా పరిగణిస్తున్నాయని, భారత్ నాయకత్వంలో అంతర్జాతీయ వేదికల్లో ఈదేశాల వాణిని ప్రధానిమోడీ వినిపించాలని పపువాన్యూగినియా ప్రధాని జేమ్స్ మరాపే విజ్ఞప్తిచేసారు. పసిఫిక్ దేశాలు ఇటీవలి కాలంలో రష్యా ఉక్రెయిన్ యుద్ధం కారణంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని ప్రధాని చెపుతూ ఇంధనధరలు, విద్యుత్ ట్యారిఫ్‌లు పెరిగాయని, ఆహార ఉత్పత్తులు పెరిగి ద్రవ్యోల్బణం ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తంచేసారు.
ఫిపిక్ సదస్సుకు సహాధ్యక్షునిగా వ్యవహరించిన గినియా ప్రధాని తన ప్రసంగంలో మాట్లాడుతూ మీరేఇపుడు గ్లోబల్‌సౌత్‌లీడర్. మాదేశాలు అన్నీ కూడా మీ వెంటే అంతర్జాతీయ ≫2

# అవినాష్ అరెస్ట్‌కు పోలీస్ ఆపరేషన్?

**సిబిఐ వర్సెస్ స్టేట్ పోలీస్**
**కర్నూలులో విశ్వభారతి హాస్పిటల్ వద్ద హైడ్రామా**
**మరోమారు మీడియాపై దాడి చేసిన అవినాష్ టీం**
**తల్లి ఆనారోగ్యం కారణంగా విచారణకు రాలేనంటూ సిబిఐకి మరో లేఖ**
**సుప్రీం కోర్టులో బెయిల్ పిటీషన్‌పై విచారణనకు ఆటంకం**
**ముందస్తు బెయిల్ వచ్చే వరకు హైడ్రామా నడిపేందుకు సిద్ధం**
**బెయిల్ రాకముందే అరెస్ట్ చేయాలంటూ సిబిఐ పట్టుదల**



**కర్నూలు, మే 22, ప్రభాతవార్త :** అవినాష్ రెడ్డిని అరెస్టు చేయాల్సిందేనని ముందుకు కదులుతున్న సిబిఐ అధికారులు..తాము సహకరించమంటూ చేతులెత్తేసిన ఏపీపోలీసులు... అరెస్టు చేసేందుకు వస్తే ఎంతకైనా తెగిస్తామంటూ ఆందోళన చేస్తున్న అవినాష్‌వర్గీయులు... పోలీస్ ఆపరేషన్ చేసేందుకు కేంద్ర బలగాలను రంగంలో దింపుతున్న సిబిఐ..శాంతి భద్రతలకు భంగం కలగకూడదంటూ స్థానిక పోలీసులు.. ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ సినిమాలో జరగాల్సిన యాక్షన్ సన్నివేశం కానీ ఇది కర్నూలు నగరంలో జరుగుతుంది. గత మూడు రోజులుగా సాగిన అవినాష్ అరెస్ట్‌కు సంబంధించిన హైడ్రామా సోమవారం క్లైమాక్స్‌కు చేరుకుంది. కడప ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేసేందుకు పోలీస్ ఆపరేషన్ తప్పదా లేక అంతకు మించి కమాండో ఆపరేషన్ అవసరమా అన్న చర్చ ఆసక్తికరంగా మారింది. అయితే పోలీస్ ఆపరేషన్ చేస్తే ఎవరెవరి మధ్య ఉంటుంది అంటే ఇక్కడ వ్యంగ్యుక్తులు వినిపిస్తున్నాయి. పోలీస్ ఆపరేషన్ జరిగితే ఏపీ స్టేట్ పోలీస్ వర్సెస్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ మధ్యలో పోలీస్ ఆపరేషన్ జరుగుతుందా... లేక సిఆర్పీఎఫ్ వర్సెస్ అవినాష్ రెడ్డి టీం అన్న యాంగిల్‌లో జరుగుతుందా చర్చ జరుగుతోంది. అవినాష్ ఉన్న ప్రాంతం పూర్తిగా హాస్పటల్ జోన్ కావడంతో అక్కడకు పెద్ద సంఖ్యలో పోలీసులను అనుమతించం అన్న ధోరణిలో స్థానిక పోలీసులున్నారు. ఏది ఏమైనా కర్నూలు వేదికగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అరెస్ట్‌కు సంబంధించి హై డ్రామ నడుస్తోంది.
కడప మాజీఎంపీ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా ఉన్న అవినాష్ రెడ్డి సిబిఐ విచారణకు హాజరు కావడం లేదు అన్నది తాజా సంఘటనలో ప్రధాన అభియోగం. వారు విచారించి అరెస్టు చేస్తారా, లేక 41 సీఆర్పీసీ నోటీసులతో పంపిస్తారా అన్న విషయంలో ఇంకా స్పష్టతలేదు. కానీ అవినాష్ బృందంలో మాత్రం విచారణకు వెళితే అరెస్ట్ ఖాయమన్న ఆలోచన ఉంది. దీంతో ఈనెల 16వ తేదీ నుంచి విచారణకు వెళ్లకుండా తప్పించుకు తిరుగుతున్నారు. 16వ తేదీ నుంచి విచారణకు హాజరు కావాలన్న సిబిఐ నోటిస్‌కు రాజకీయ పనులను కారణంగా చూపించారు. తర్వాత 19వ తేదీ ఆయన తల్లి లక్ష్మమ్మ ఆరోగ్యం బాగోలేదంటూ మరో లేఖ రాశారు. చివరకు సోమవారం సిబిఐ విచారణకు హాజరు కాలేనంటూ మరోమారు లేఖ రాశారు. తన తల్లికి ఇంకా అనారోగ్యంగానే ఉందని కావున తాను విచారణకు హాజరు కాలేనని లేఖలో సూచించారు. అయితే ఇంకో విశేషమేంటంటే ఇక్కడ సిబిఐకి లేఖలు రాస్తూనే యాంటిసిపేటరీ బెయిల్ కోసం అవినాష్ ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నాడు. హైకోర్టు వేసవి సెలవులలో ఉండడంతో ఆయన పిటిషన్ విచారణకు స్వీకరించలేదు. దీంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీం కోర్టులో సోమవారం విచారణకు వస్తుంది అనుకున్నారు. హైకోర్టులో తమ యాంటీసిపేటరీ బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ మేరకు సుప్రీం కోర్టు సోమవారం విచారించి ఆదేశాలు ఇస్తుంది అనుకున్నారు. అయితే అక్కడ కూడా ఆయనకు చుక్కెదరయింది. వెకేషన్ బెంచెస్ పనిచేస్తున్నందున పిటీషన్‌కు వెకేషన్ బెంచ్‌కు సంబంధించిన నెంబర్ తీసుకోవాలని సూచించారు. దీంతో విచారణ మంగళవారం జరిగే అవకాశం ఉంది. మంగళవారం సుప్రీంకోర్టు విచారించి ఒక రాజకీయనాయకుడు అందునా తన తల్లి అనారోగ్యకారణం ఇతర కారణాలతో ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ పిటిషన్ను విచారించాలని హైకోర్టుకు సూచించే అవకాశం ఉందని న్యాయని పుణులు చెబుతున్నారు.సుప్రీం ≫2

## టీచర్ల బదలీ మార్గదర్శకాలు విడుదల

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** బదలీలకు సంబంధించి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఏపీ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఇప్పటికే బదిలీ ప్రక్రియను ప్రారంభించామని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపిన నేపథ్యంలో సోమవారం ఇందుకు సంబంధించిన విధి,విధానాలు,మార్గదర్శకాలు విడుదల చేసింది.ఈ మార్గదర్శకాలను అనుసరించి 8 ఏళ్ళు ఒకే చోట పని చేసిన ఉపాధ్యాయులు తప్పని సరిగా బదిలీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. కొత్త జిల్లాలు యూనిట్‌గా టీచర్ల బదిలీలను ఏపీ ప్రభుత్వ విద్యాశాఖ నిర్వహిస్తోంది. ఈ నెల 31లోపుగా ఉపాధ్యాయుల పదవి విరమమణతో ఖాళీ అవుతున్న ఉపాధ్యాయుల పోస్టులతోనే రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు చేపట్టనుంది.బదిలీల ద్వారానే వాటి భర్తీ చేస్తోంది. టీచర్లు బదిలీ కోసం ప్రభుత్వం జీవో నెం 47ని విడుదల చేసింది. ఉపాధ్యాయ సంఘాలతో ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సమావేశమైన తరువాతనే బదిలీలపై నిర్ణయం తీసుకుంది. బదిలీలకు సంబంధించిపలుపర్యాయాలు ఉద్యోగసంఘాల ≫2

## రాజకీయాల నుంచి రిటైర్ అవుతున్నా..

**మాజీ మంత్రి పేర్ని నాని**



**విజయవాడ, మే22, ప్రభాతవార్తప్రతినిధి:** క్రియాశీలక రాజకీయాల నుంచి రిటైర్ అవుతున్నానని ఏపీ మాజీ మంత్రి,మచిలీపట్టణం ఎమ్మెల్యే వెంకట్రామయ్య(నాని) వ్యంగ్య వ్యాఖ్యానం చేసారు. సీఎం జగన్ సమక్షంలోనే నాని ఒక వ్యక్తి చేసిన కామెంటుకు బదులుగా సెటైరికల్‌గా అన్నారు. బందరుపోర్టుకు సీఎం జగన్ తపసిపూడిలో శంకుస్థాపన చేసారు.అనంతరం నగరంలోని జిల్లా పరిషత్ కూడలి సమీపంలోని మైదానంలో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ పాల్గొన్నారు. ఈ సభలో నాని మాట్లాడుతూ బందరు భవిష్యత్తు రూపురేఖలు ఇక మారిపోతాయన్నారు. బందరు అభివృద్ధికి సీఎం జగన్ ఇస్తున్న సహకారం మరువలేనిదన్నారు. నగరంలో వైద్యకళాశాల వస్తుందని ఎవరైనా ఉహించారా? అన్నారు.2021లో మంజూరు చేయడమే కాకుండా 2023లో పూర్తి స్దాయిలో కళశాల ప్రారంభమవుతుందన్నారు.ఇదంతా నాకే కలగా ఉందన్నారు.సుమారు 64 ఎకరాల్లో రూ.550కోట్లతో మెడికల్ కళాశాలను మంజూరు చేసారన్నారు. ఇప్పటి వరకు ఇక్కడి ప్రభుత్వ కార్యాలయాలను బెజవాడకే తరించుకుని పోయారన్నారు.
పాత కలెక్టరేట్ కార్యాలయం తప్పితే ఏపీ ≫2



సోమవారం కావలిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

## భూకుంభకోణాలపై పోరాటం

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు**

**కావలి(నెల్లూరు), మే 22 ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో జరిగిన అవినీతి, భూకుంభకోణాలు,గ్రావెల్ మాఫియా, అక్రమాలపై విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు.కావలి పట్టణంలోని మన్నెం గోపాల కృష్ణారెడ్డి కళ్యాణమండపంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం అధ్యక్షతన, బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన గావించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కావలి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అవినీతి, అరాచకాలు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, గ్రావెల్ మాఫియా,అధికార దుర్వినియోగం తదితర వాటిపై వెంటనే ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కావలిలో జరిగిన ముఖ్యమంత్రి పర్యటనలో కావలి ఎమ్మెల్యే అవినీతిపై వినతి పత్రం ఇచ్చేందుకు ప్రయత్నించిన బిజెపి నేతలపై పోలీసులు చేసిన దుర్మార్గపు దుశ్చర్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీస్ చర్యలను నిరసిస్తూ మంగళవారం గవర్నర్‌ను కలుస్తున్నామని హెచ్చరికలు చేశారు. మండల, అసెంబ్లీ స్థాయిల్లో స్థానికంగా జరిగిన అవినీతిపై చార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నారు.
ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం 9 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించడం జరిగిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తెలిపారు. బూత్ స్వశక్తీకరణ అభియాన్‌లో భాగంగా బూత్ స్థాయిలో పార్టీ బలోపేతంపై అవగాహనతో కూడిన చర్చ జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కార్యవర్గ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. సర్పంచ్‌లకు కేటాయించిన నిధుల దుర్వినియోగంపై, గ్రామస్థాయిలో జరిగిన అవినీతిపై చార్జ్‌షీట్ వేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బూత్ స్వశక్తీ అభియాన్‌లో భాగంగా 40 వేల పోలింగ్ బూత్‌లకుగాను 20 వేల పోలింగ్ బూత్‌లకు అధ్యక్షులు, కమిటీలను నియమించడం జరిగిందన్నారు.
**బిసిలను అణిచివేస్తున్న జగన్ ప్రభుత్వం:** బిసిలను జగన్‌రెడ్డి ప్రభుత్వం అణిచివేస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు దుయ్యబట్టారు. బిసిల అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. బిసి కార్పొరేషన్ ద్వారా కేవలం 2 లక్షలు మాత్రమే మంజూరు చేసిన విషయాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు. బిసిలపై జరిగిన అన్యాయం, దౌర్జన్యాలు, అక్రమాలపై బిసిల ≫13

# 4 రాష్ట్రాలకు లాభం

≫ ఒకటి మళ్లీ పర్సన్‌బెర్గ్‌గా రెండు జనరల్ కార్గోబెర్తులు,ఒక బెర్తు బొగ్గు ఎగుమతి కోసం కేటాయిస్తారు.ఈ పోర్టు నిర్మాణం పూర్తయితే 80వేల టన్నుల బరువుతో వచ్చే భారీ ఓడలు సైతం సురక్షితంగా మచిలీపట్టణం పోర్టుకు రాగలుగుతాయి.ఈ పోర్టు నిర్మాణ పనులు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్‌కి అప్పగించారు.పోర్టు నిర్మాణ పనులు ప్రారంభించిన అనంతరం సీఎం జగన్ జెడ్పీ సెంటర్‌లోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకున్నారు.అనుహ్యం సభా హాజరైన సభా ప్రాంగణం నుంచి సీఎం జగన్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బందరు పోర్టు పనులకు శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ప్రజా సంకల్పయాత్ర సందర్భంగా చేసిన వాగ్దానాన్ని నెరవేర్చుతున్నందుకు,బందరు ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకుంటున్నందుకు ఆనందంగా ఉందన్నారు.పోర్టు నిర్మాణ పనులకు సంబంధించి పేర్ని నాని అన్న పడిన తాపత్రయాన్ని సీఎం జగన్ ప్రస్తావించారు.బందరు పోర్టు ప్రజల చిరకాల స్వప్నం అన్నారు.అన్ని సమస్యలను అధిగమించి పోర్టుకు లైన్‌క్లియర్ చేసామన్నారు.బందరుకు సముద్రవర్తకంలో వందల ఏళ్ల చరిత్ర ఉందని గుర్తు చేసారు.పోర్టు నిర్మాణం గురించి ఎవరు పట్టించుకోలేదన్నారు. మేము వచ్చిన తరువాత బందరు వాసుల కలను నెరవేర్చామన్నారు.కృష్ణా జిల్లా చరిత్రను మార్చబోయే అధ్యాయంగా పోర్టు మారబోతుందన్నారు.35.12 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో బందరు పోర్టు నిర్మాణం జరుగుతుందని తెలిపారు.పోర్టు కనెక్టివిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను చేపడుతున్నామన్నారు.గుడివాడ- మచిలీపట్టణం రైల్వేలైన్‌కు పోర్టు అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు.పోర్టు రాష్ట్రాలైన తెలంగాణా, ఒడిషా, ఛత్తీస్‌గఢ్‌కు కూడా ఇది చేరువలో ఉంటుందన్నారు.పోర్టు ఆధారిత పరిశ్రమల వల్ల లక్షలాది మందికి ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు.బందరుకు శతాబ్దాల చరిత్ర ఉందన్నారు.పోర్టు విషయంలో మనకు రావాల్సిన అన్ని మతులు వచ్చాయన్నారు.ఈ పోర్టు రూ.5156 కోట్లతో ,నాలుగు బెర్తులతో ఈ పోర్టు ప్రారంభమవుతుందన్నారు. ట్రాఫిక్ పెరిగే కొద్దీ బెర్తులను పెంచి 116 మిలియన్ టన్నుల వరకు సామర్థ్యం పెంచే అవకాశం ఉందన్నారు. చంద్రబాబు మచిలీ పట్నానికి తీవ్ర ద్రోహం చేసారన్నారు.బందరులో పోర్టు రాకూడదని చంద్రబాబు ఎన్నో కుయుక్తులు చేసారు.పోర్టు ఇక్కడకు రాకూడదని తపన, తాపత్రయపడ్డారు.22 గ్రామాలు తీసుకోవాలని 33 వేల ఎకరాలు తీసుకోవాలని నోటిఫై చేసారన్నారు.రైతులు భూములను అమ్ముకునే స్వేచ్ఛలేకుండా చంద్రబాబు చేసారన్నారు.దీని వల్ల పోర్టు అడగని చంద్రబాబు ఎత్తుగడ వేసారన్నారు. ఇక్కడ ప్రజలు బాగుపడకపోతే అందరు అమరావతిలో తాను బినామీగా పెట్టుకున్న భూములను విపరీతమైన ధరలు పెంచి అమ్ముకోవచ్చని భావించారన్నారు. పోర్టుకు ఇప్పుడు చంద్రబాబువంటి వారి కుట్రల కారణంగా ఏర్పడిన గ్రహణాన్ని తొలగిపోయారన్నారు.ఇక అడుగులు వేగంగా ముందుకు పడతాయనే నమ్మకాన్ని వ్యక్తం చేసారు.పోర్టుకు సంబంధించిన రోడ్డు, రైలు మార్గాలకు కేవలం 250 ఎకరాలను మాత్రమే తీసుకున్నామన్నారు. ప్రతి రైతు ముఖంలో చిరునవ్వులు చూడాలంటూ నానికి చెప్పాను.రైతులందరి సంతోషం మధ్య ఆ భూములు తీసుకుని మంచి పోర్టు నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నామన్నారు.ప్రభుత్వ భూముల్లో 4వేల ఎకరాల్లో ఆధారిత పరిశ్రమలు వచ్చేట్లుగా కార్యచరణ చేస్తున్నామన్నారు.24 నెలల్లో ఈ ప్రాంత రూపు రేఖలు మారుతాయన్నారు. పెద్ద,పెద్ద ఓడలు మచిలీపట్టణంలో కన్పిస్తాయన్నారుమచిలీపట్టణం రూపు రేఖలు మారుతున్నాయన్నారు.గతంలో బందరు జిల్లా హెడ్ క్వార్టర్‌గా ఉన్నప్పటికి జిల్లా కలెక్టరుతో సహా ఒక్క అధికారి ఇక్కడ ఉండేవారు కాదన్నారు.వారం రోజుల్లో ఒక రోజు వస్తే అదే పదివేలు



బందరు పోర్టు శంకుస్థాపనకు సూచనగా పైలాన్‌ను ఆవిష్కరించిన అనంతరం సీఎం జగన్,మంత్రులు,ఎంఎల్‌ఎలు

అన్నట్లుగా అధికారులు ఉండేవారన్నారు.ఇప్పుడు కలెక్టర్‌తో సహా మొత్తం యంత్రాంగం ఇక్కడే ఉంటుందన్నారు.బందరు విద్యార్థులు ఇక్కడే మెడికల్ విద్య పొందే అవకాశం కల్పిస్తున్నామన్నారు.ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ కళాశాల ప్రారంభం కావడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. బందరు పోర్టు నిర్మాణంతో కృష్ణా,ఎన్టీఆర్,గుంటూరు,ఉమ్మడి గోదావరి జిల్లాలతో పాటు తెలంగాణాకు,ఛత్తీస్‌గఢ్,కర్నాటకకు ప్రయోజనం ఉంటుందన్నారు. ఎరువులు,బొగ్గు, వంట నూనెలు, కంటైనర్లు దిగుమతులకు ఈ పోర్టు అనువుగా ఉంటుందని అంచనా అన్నారు.ఈ పోర్టు క్లింకర్,గ్రానైట్ బ్లాక్,మొడి ఐరను ఎగుమతికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.పోర్టు అందుబాటులోకి వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా 25వేలమందికి ఉపాధి లభించనుందన్నారు.మన పిల్లలకు బందరులోనే స్థానికంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఏ సముద్రంలోనైనా మత్స్య సంపదను ఒడ్డుకు తెచ్చుకునేందుకు ఇక్కడే రూ.420కోట్లు ఫిషింగ్ హార్బర్ పనులు కూడా జరుగుతున్నాయన్నారు. 60శాతం పనులు పూర్తయ్యాయన్నారు.మరో నాలుగు నెలల్లో అందుబాటులోకి ఈ హార్బర్ వస్తుందన్నారు.బందరులో ఇమిటేషన్ జ్యూయలరీ తయారీకి మద్దతుగా ,పాదయాత్రలో ఇచ్చిన హామీకి తగ్గట్లుగా రూ.7.60 యూనిట్ ధరను రూ.3.75 అడుగులకు తగ్గించామన్నారు. రాష్ట్రంలో పోర్టులకు సంబంధించి మన ప్రభుత్వం అనేక మార్పులు తీసుకుని వచ్చిందన్నారు.320 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యాన్ని 2025-2026 నాటికి అదనంగా మరో 110మిలియన్ టన్నుల సామర్థ్యాన్ని జోడిస్తున్నామన్నారు.స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలు అయితే ఉన్న పోర్టులు నాలుగు అన్నారు.అయితే అదనంగా రూ.16వేల కోట్లతో రామాయపట్నం,మచిలీపట్టణం మూలపేటలో జోరుగా అడుగులు పడుతున్నాయన్నారు.కాకినాడ గేట్‌వే ప్రాజెక్టు అడుగులు ముందుకు పడ్డాయన్నారు.పేదలకు ఇళ్ల స్థలాలను మనం అందిస్తే వాటిని చంద్రబాబు స్మశానాలతో పోలుస్తూ న్నారన్నారు.అతని తాను అధికారంలో ఉన్నప్పుడు ఒక్క సెంటు పేదలకు ఇవ్వలేదన్నారు.మనం ఇస్తే కుళ్లు మోతుతనంతో వాటిని స్మశానాలతో పోలుస్తున్నాడన్నారు. మంచిచేసిన మీ బిడ్డ ఎన్నికల్లో గెలవడమే కష్టమంట,మీ బిడ్డ పాలనలో మీకు మంచి జరిగి ఉంటే,మీరే సైనికులుగా నాకు తోడుండడన్నారు.మంత్రులు ఆర్కె రోజా,గుడివాడ అమర్నాథ్, జోగి రమేష్,ఎంపీ వల్లభనేని బాలశౌరి.మాజీ మంత్రి పేర్నినాని,ఎంఎల్‌ఎలు సామినేని ఉదయభాను,కైలే అనిల్‌కుమార్,సింహాద్రి రమేష్,కొక్కిలగడ్డ రక్షణనిధి,కొలుసు పార్ధసారధి, మేకా ప్రతాప అప్పారావు,మొండితోక జగన్మోహనరావు,దూలం నాగేశ్వరరావు,వసంత కృష్ణప్రసాద్,ఎంఎల్‌సీ జయమంగళ వెంకటరమణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అవినాష్ అరెస్ట్‌కు పోలీస్ ఆపరేషన్?

≫ కోర్టు సూచన మేరకు హైకోర్టు బుధవారం లేదా గురువారం ముందస్తు బెయిల్ పిటిషన్ విచారించే అవకాశం ఉంది. దీంతో ఆయనకు ముందస్తు బెయిల్ రావడానికి ఇంకా రెండు మూడు రోజులు సమయం పడుతుంది. ముందస్తు బెయిల్ వస్తే ఇక సిబిఐ అరెస్టుకు తాత్కాలికంగా చెక్ పడినట్లే. దీంతో సిబిఐ సైతం పట్టుదలగా ఆయనను అరెస్టు చేయాలని ప్రయత్నాలు ప్రారంభించింది.
సోమవారం ఉదయం సిబిఐ అధికారులు కర్నూలుకు చేరుకున్నారు. కర్నూల్‌లోని విశ్వభారతి హాస్పిటల్‌లో ఉన్న అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు సహకరించాలని స్థానిక పోలీసులను కోరారు. ఆ మేరకు కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్‌కు సిబిఐ అధికారులు అధికారిక లేఖ ఇచ్చారు. అయితే సిబీఐ రిక్వెస్ట్‌ను స్థానిక ఎస్పీ నిరాకరించారు. ఇప్పటికే సదరు హాస్పటల్ వద్ద శాంతి భద్రతల సమస్య తలెత్తిందన్నారు. అవినాష్ రెడ్డి వర్గీయులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రి వద్దకు చేరుకోవడంతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తంగా ఉందన్నారు. సిబిఐ అధికారులకు వ్యతిరేకంగా ధర్నాలు చేస్తున్నారని, మీడియాపై దాడి చేస్తున్నారని,కాపలాకు వెళ్ళిన పోలీసులను కూడా రావద్దంటున్నారని, ఈ నేపథ్యంలో ఆయన అరెస్టుకు తాము సహకరించలేమని జిల్లా ఎస్పీ సిబీఐ అధికారులకు స్పష్టం చేశారు. అంతే కాక తమ రాష్ట్ర పోలీస్ డిజిపితో చర్చించుకోవాలని సిబిఐకి ఉచిత సలహా ఇచ్చారు. ఈ నేపథ్యంలో పట్టు వీడని సిబిఐ కేంద్రబలగాలను రంగంలోకి దింపి అరెస్టు చేసేందుకు సిద్ధమయింది. హైదరాబాదు నుంచి సిఆర్పిఎఫ్ బలగాలను రప్పిస్తున్నారు. అదే క్రమంలో కడపలో ఉన్న సిబిఐ బృందాలను కర్నూలుకు రప్పిస్తున్నారు. ఏది ఏమైనా ముందస్తు బెయిల్ వచ్చే లోపే అవినాశ్‌ను అరెస్టు చేయాలన్నది సిబిఐ ఆలోచన. ఇదిలా ఉండగా అవినాష్ వర్గం ఎట్టి పరిస్థితుల్లో అరెస్టుకు సహకరించే విధంగా లేదు. ఇప్పటికే ఆసుపత్రి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కడప జిల్లా నుంచి పెద్ద ఎత్తున అవినాష్ వర్గీయులు అక్కడ మకాం వేశారు. ఈ సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తల్లి విజయమ్మ అవినాష్ రెడ్డి తల్లిని పరామర్శించేందుకు కర్నూలు విశ్వభారతి ఆసుపత్రికి వచ్చారు. ఆమెను పరామర్శించి తిరిగి వెళ్లారు. విజయమ్మ స్వయంగా వచ్చి వెళ్ళింది అంటే ఈ విషయంలో జగన్ మద్దతు కూడా ఉంది అని చెప్పాల్సి న అవసరం లేదని ఆసుపత్రి దగ్గర ఉన్న వైసీపీ శ్రేణులు చెప్తున్నారు. దీంతో సిబిఐని అడ్డుకునేందుకు వారు మరింత గట్టిగా ముందుకు దూకేందుకు సిద్ధపడుతున్నారు. మొత్తానికి కర్నూలు నగరంలో సిబిఐ అధికారులు పోలీసు ఆపరేషన్ చేసి కాని అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏం చేసిన అవసరమైతే అడ్డుకున్న వారిని బలవంతంగా పక్కకు తప్పించి అవినాష్ రెడ్డిని అరెస్టు చేయాలని సిబిఐ అధికారులు ఉన్నారు. కాగా శాంతి భద్రతలకు ఏమాత్రం విఘాతం కలిగిన ఎవర్ని సహించేది లేదన్న కోణంలో స్థానిక పోలీసులు సిద్ధంగా ఉన్నారు. మరి ఈ క్రమంలో ఆందోళన జరిగితే సిబిఐ పక్షాన కేంద్ర బలగాలంటే ఆందోళనకారుల పక్షాన.. అలా కాదంటే శాంతిభద్రల పక్షాన సివిల్ పోలీసులు నిలబడతారా.. అదే జరిగితే ఇరు వర్గాల మధ్య ఎలాంటి పరిస్థితులు చోటుచేసుకుంటాయి అన్న ఆసక్తి నెలకొంది. ఏది ఏమైనా సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం లోపు అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు సిబిఐ అధికారులు పథకం రచిస్తున్నారని సమాచారం.

# మీరే మా సౌత్ లీడర్

≫ వేదికలపై నిలుస్తాయని పేర్కొన్నారు. పెద్దదేశాల్లో నెలకొంటున్న భౌగోళిక రాజకీయాలు, అధికార యుద్ధాలకు మాలాంటి చిన్నదేశాలు సతమతం అవుతున్నాయని అన్నారు. ఉక్రెయిన్ యుద్ధంతో మేం ద్రవ్యోల్బణం దిగుమతిచేసుకున్నామని, ఇంధనం, విద్యుత్ ట్యారిఫ్‌లు ఆకాశానికి చేరుకున్నాయని ఇవన్నీ పెద్దదేశాల క్రీనీడల కారణంగానే మాలాంటి చిన్నదేశాలు సతమతం అవుతున్నాయన్నారు. మా దేశాల సమస్యలను మీనాయకత్వంలోనే జి7, జి20 వంటి దేశాల సదస్సుల్లో వినిపించాలని, మా వాణిని వినిపించాలని, ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం, వర్తకం, భౌగోళిక రాజకీయ పరిస్థితులపైనా మాతరపున వాణి వినిపించాలని మోడీని కోరారు. చిన్నదేశాలే అయినా కూడా మాదేశాలను వాటి వర్తకం, వాణిజ్యం ఇతర కార్యకలాపాలకు పెద్దదేశాలు వినియోగించుకుం టున్నాయని మరాపే ప్రస్తావించారు. పసిఫిక్ ద్వీపకల్ప దేశాలతరపున ప్రధానిమోడీ నాయకత్వం వహిస్తే మేం వెన్నంటి నిలుస్తామని, వర్ధమాన దేశాలు, వర్ధమాన ఆర్థవ్యవస్థల హక్కులకు పోరాటానికి సిద్ధం అవుతామని మరాపే పిలుపునిచ్చారు. దక్షిణాది ప్రపంచదేశాల్లో ఇపుడు అభివృద్ధి సవాళ్లతోకూడుకున్నదని, తమ వనరుల వినియోగంలో లక్ష్యాలు సాధిస్తున్న దేశాలు వాటి ఫలాలను మాకు అందించడంలో వెనకడుగు వేస్తున్నాయని మరాపే చెప్పారు. భారత్ పపువాన్యూగినియా రెండుదేశాల మధ్య ఉన్న సత్సంబంధాలను ఈసందర్భంగా వేదికపై మరాపే ప్రస్తావిస్తూ 14 దేశాల సమస్యలు, ఇబ్బందులు, హక్కులసాధనకోసం అంతర్జాతీయ వేదికలపై సారథ్యం వహించాలని, ఈదేశాలన్నీ తమవెంటే ఉంటాయని పేర్కొన్నారు.

# కారును ఢీకొట్టిన టిప్పర్

≫ కుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.ప్రమాద సమయంలో కారును వెంకటస్వామి నడుపుతున్నాడు. ప్రమాదంలో ముగ్గురు యువకులు వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ముమ్మిడివరం సిఐ ఎం.కొండయ్య ఆధ్వర్యంలో ముమ్మిడివరం, కాట్రేనికోన ఎస్సైలు కే. సురేష్‌బాబు, టి.శ్రీనివాస్‌లు కేసు నమోదు చేసి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. టిప్పర్ డ్రైవర్ డి.ఏగులయ్యను అదుపులోకి తీసుకున్నారు.

# శరత్ బాబు కన్నుమూత


శరత్‌బాబు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న జయసుధ, మురళీమోహన్

≫ కిడ్నీలు, ఊపిరితిత్తులు, కాలేయం ఇతర అవయవాలు దెబ్బతిని మల్టి ఆర్గాన్ ఫెయిల్యూర్‌కు దారి తీసింది. ఏఐజీ ఆసుపత్రిలో సీనియర్ డాక్టర్ నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్యబృందం శరత్‌బాబుకు వైద్య సేవలు అందించినా, చికిత్సకు ఆయన శరీరం సహకరించకపోవడంతో సోమవారం మధ్యాహ్నం 1.32 గంటలకు ఆసుపత్రిలోనే శరత్‌బాబు తుదిశ్వాస విడిచారు. శరత్‌బాబు పార్థీవదేహాన్ని కుటుంబ సభ్యులు చెన్నైలోని ఆయన నివాసానికి తరలించారు. మంగళవారం అంత్యక్రియలు జరుగుతాయి. కాగా శరత్‌బాబు అసలు పేరు సత్యం బాబు దీక్షితులు. హీరోగానే కాకుండా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా అనేక సినిమాల్లో శరత్‌బాబు విలక్షణ పాత్రలు పోషించారు. 1973లో రామరాజ్యం సినిమాతో తెలుగు సినిమా పరిశ్రమలోకి ప్రవేశించిన శరత్‌బాబు చాలా హిట్ సినిమాల్లో నటించారు. రామరాజ్యం, కన్నె వయస్సు,పంతులమ్మ, అమెరికా అబ్బాయి, చిలకమ్మ చెప్పింది, నీరాజనం, సీతాకోకచిలుక, ఓభార్యకథ, అన్వేషణ, ఇది కథకాదు, ఆపద్బాంధవుడు వంటి ఎన్నో సినిమాల్లో శరత్‌బాబు తన అద్భుతమైన నటనను ప్రదర్శించారు. వెండితెర పైనే కాదు బుల్లితెర వేదికగానూ ప్రేక్షకులకు చేరువగా ఉండాలనుకున్నారు. అందుకే పలు దారావాహికల్లో నటించారు. శరత్‌బాబు నటించిన అంతరంగాలు సీరియల్ ఆయనకు మంచి పేరుతెచ్చిపెట్టింది.
శ్రీకాకుళం జిల్లా ఆముదాల వలసలో 1951 జూలై 31 జన్మించిన ఆయన పోలీస్ ఆఫీసర్ కావాలని కలలుకన్నాడు. కానీ ఆయన కళ్ల సమస్యల వల్ల పోలీస్ కాలేకపోయాడు. ఆతర్వాత ఓ పేపర్‌లో ఆడిషన్ ప్రకటన చూసి సినిమా యాక్టర్‌గా ఆడిషన్‌కు వెళ్లిన ఆయన ప్రముఖ దర్శకుడు బాలచందర్ దర్శకత్వం వహించిన 'నిళిల్ నిజమా గిరదు' అనే సినిమా ద్వారా మొదట తమిళ చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమా తెలుగులో ఇదికథకాదు సినిమాగా తెరకెక్కింది. ఇందులో శరత్‌బాబు సహచర నటులు కమలాసన్, చిరంజీవి, జయసుధ వంటి గొప్ప నటులతో కలిసి నటించారు. బాలచందర్ తెరకెక్కించిన తెలుగు సినిమాలన్నింటిలో ఏదో ఒక రోల్‌లో కనిపించారు. 'సాగర సంగమం'లో కమల్ స్నేహితుడిగా ఆయన నటన అందరి మనసులను హత్తుకుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ ఇలా ఆరు భాషల్లో హీరో, విలన్, సహాయనటుడిగా 300కి పైగా చిత్రాల్లో నటించారు. శరత్ బాబు తన సినీ ప్రయాణంలో మూడు సార్లు ఉత్తమ సహాయ నటుడిగా నంది పురస్కారాలను అందుకున్నారు. ఇక ఆయన వ్యక్తిగత జీవితంలో మొదట రమాప్రభను పెళ్లి చేసుకుని 1988లో విడిపోగా ..1990లో స్నేహా నంబియార్‌ను పెళ్ళి చేసుకుని ఆమెకు 2011లో విడాకులు ఇచ్చారు. ఇండస్ట్రీలో అందరితో స్నేహితుడిగా ఉంటూ అందరి ప్రేమను అందుకుని..సహజ నటనతో ప్రేక్షకుల హృదయంలో మంచి స్థానాన్ని దక్కించుకున్న శరత్‌బాబు ఆకాల మరణంతో తెలుగు సినీ లోకం మూగబోయింది. ఆయన సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ అభిమానులు ఆయనకు నివాళులర్పించారు.

**శరత్‌బాబు విలక్షణ నటుడు: ప్రధాని మోడీ**
సీనియర్ నటుడు శరత్‌బాబు మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. విదేశీ పర్యటనలో ఉన్న ఆయన తన స్పందనను సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. శరత్‌బాబు గారు విలక్షణమైన, సృజనాత్మక నటుడు అని కొనియాడారు. తన సుదీర్ఘ సినీ జీవితంలో అనేక భాషల్లో అనేక పాత్రలతో ఎప్పటికీ గుర్తిండిపోతారని కీర్తించారు. శరత్‌బాబు ఈ లోకాన్ని విడిచి వెళ్లడం విచారకరం అని మోడీ పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబానికి అభిమానులకు సంతాపం తెలియజేస్తున్నానని వెల్లడించారు.

**పలువురు నటుల నివాళులు:**కాగా..అభిమానుల సందర్శనార్థం శరత్‌బాబు భౌతికకాయాన్ని హైదరాబాద్‌లోని ఫిలించాంబర్ వద్దకు తీసుకువచ్చారు. శరత్‌బాబు భౌతికకాయానికి ఫిలిం చాంబర్ సభ్యులు, మా ప్రతినిధులు నివాళులు ఆర్పిం చారు. నివాళులర్పించినవారిలో సినీ ప్రముఖులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్, జయసుధ, రఘుబాబు, మంచు విష్ణు, ప్రభాస్ శ్రీను, నరేశ్, పవిత్ర, శివాజీ రాజా, శివబాలాజీ తదితరులు శరత్‌బాబు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.ప్రముఖ నటులు జూనియర్ ఎన్టీఆర్,నాని, సాయిధరమ్‌తేజ్ తదితరు తమ సంతాప సందేశాన్ని పంపారు. ఆయన సినిమా ప్రపంచానికి చేసిన సేవలతో ఎప్పటికీ గుర్తుండిపోతారని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు.

# రాజకీయాల నుంచి రిటైర్ అవుతున్నా..

≫ లేకుండా చేశారు.ఆఖరికి సమావేశాలు కుడా బెజవాడలోనే నిర్వహించేవారు.దీంతో మచిలీపట్టణం తన ఉనికి కోల్పోయిందన్నారు.ఈ దశలో మచిలీపట్టణంకు పోర్టు,మెడికల్ కాలేజీ ఇచ్చి పూర్వవైభవాన్ని సీఎం జగన్ తీసుకుని వచ్చారన్నారు.వయస్సులో జగన్ చిన్నవాడయ్యాడని, లేకుంటే పాదాభివందనవ చేసేవాడినన్నారు. ఈ సందర్భంలోనే నాని ఎండ వస్తుందది,వాన వస్తుంది,వేడిగాలులు వీస్తున్నాయి, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీఎం జగన్ బాధపడుతున్నారన్నారు.నువ్వ స్టేజీ మీద నుంచి కొందరు అంటున్నారన్నారు.ఈ పరిస్థితి తనకు అర్థమైందని, మరో సారి సీఎం జగన్‌తో సమావేశం అవుతానో లేదో నాకే తెలియదని,అందుకే మాట్లాడుతున్నానని,తప్పదు బాధ భరించాల్సిందేనని నాని చలోక్తిగా మాట్లాడారు.దాంతో అంటే రాజకీయాలు వదిలేస్తున్నారా? అంటూ ఒకరు వ్యాఖ్యానించగా నాని కుడా వ్యంగ్యంగా మాట్లాడారు.నాని తన రాజకీయ భవితవ్యం గురించి వ్యంగ్యంగా మాట్లాడినా ఆయన వచ్చే ఎన్నికల బరిలో ఉండరనే ప్రచారం జరుగుతుంది. రాజకీయాలను వైదొలగక పోయిన తన కుమారుడిని వచ్చే ఎన్నికల్లో అభ్యర్థిగా నిలపాలనే ఆలోచనతో ఉన్నట్లు ఇప్పటికే నియోజకవర్గంలో కథనాలు విస్తృతంగా వ్యాప్తిలో ఉన్నాయి.నాని రిటైర్‌మెంట్‌పై సెటరికల్‌గా మాట్లాడినా రాజకీయాల్లో ఇప్పుడది వాడివేడి చర్చగా మారింది.సభలో నాని సీఎం జగన్ దృష్టిలో పెట్టిన అంశాలపై ఆయన స్పందించారు. మెడికల్ కళాశాల వద్ద రూ.25 కోట్లుతో ఓవర్‌బ్రిడ్జి నిర్మాణానికి, రూ.3కోట్లుతో ఆరు కమ్యూనిటి హాల్ నిర్మాణానికి అంబేద్కర్ భవన అభివృద్ధికి రూ.5కోట్లు కేటాయింపుకు సీఎం జగన్ సభాపూర్వకంగా ఆమోదం తెలిపారు. మరో 12 గ్రామాలకు సంబంధించి ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తి చేయిస్తామని, ఇళ్ళ స్థలాల పట్టాలు ఇస్తామని తెలిపారు.

# మార్గదర్శకాలు విడుదల

≫నాయకులతో చర్చలు జరిపారు,వారికి ఆమోద్యమైన రీతిలోనే ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించి చేస్తామన్నారు. అంతే కాకుండా సబ్జెక్ట్ టీచరులు సమస్య తలె త్తకుండా నిర్ణయం తీసుకుంటామని విద్యాశాఖ బొత్స ఉపాధ్యాయ సంఘాల నాయకులతో స్పష్టం చేసారు.బదిలీల ప్రక్రియలపై అనుమానాలు ఉంటే వెంటనే చెప్పాలన్నారు.న్యాయస్థానాలకు వెళ్ళిఇబ్బందులు కలిగించవద్దనివిజ్ఞప్తి చేసారు.ఈ క్రమంలో ఉపాధ్యాయుల బదిలీలపై ప్రభుత్వ మార్గదర్శకాలు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

**23-5-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి కృత్తిక
చవితి రా.11-12; ఆరుద్ర ఉ.11-31
వర్జ్యం రా. 12-37 ల 02-21
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.
**వృషభం:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.
**మిథునం:** అనుకోని ధన లాభం. స్త్రీలకు శుభ యోగం.
**కర్కాటకం:** గృహ యోగం. శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు.
**సింహం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.
**కన్య:** అకారణంగా ఆందోళన చెందుతారు. మిత్రులతో మనస్పర్థలు.
**తుల:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు. సహనంతో ఉండండి.
**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.
**ధనుస్సు:** ఆకస్మిక ధన లాభం. వ్యాపారులకు పోటీ అధికంగా ఉంటుంది.
**మకరం:** వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు.
**కుంభం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో విజయం.
**మీనం:** వ్యాపారులకు సామాన్యం. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:22/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 578894
2nd Prize Rs.7000/- 58148
3rd Prize Rs.3500/-
11479 14752 15231 45736 45764
49674 62720 64326 80051 93424
4th Prize Rs.200/-
1097 2620 2786 3302 4878 5966 6832
7561 8198 8814
5th Prize Rs.100/-
1513 2022 2789 6454 8347 8349 8454
9166 9376 9918
6th Prize Rs.50/-
0415 1548 3051 4234 5454 7226 8876
0439 1620 3087 4449 5701 7416 8972
0488 1671 3233 4476 5800 7440 9121
0519 1921 3437 4493 5811 7648 9202
0812 1983 3450 4497 5907 7658 9289
0813 2033 3506 4579 6093 7688 9305
0941 2192 3582 4643 6137 7852 9327
1058 2221 3809 4847 6138 7949 9709
1081 2323 3888 4997 6334 8085 9787
1146 2493 3904 5026 6712 8256 9975
1371 2547 4009 5136 6744 8332
1433 2633 4058 5250 6962 8442
1437 2665 4092 5278 7035 8574
1497 2742 4150 5417 7208 8601
1539 2961 4180 5426 7212 8737

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 936839
2nd Prize Rs.7000/- 52466
3rd Prize Rs.3500/-
01295 11947 12045 16680 31647
39194 62485 72828 79967 91228
4th Prize Rs.200/-
0611 1384 2122 2513 3414 3491 6271
6891 7907 8312
5th Prize Rs.100/-
0378 0501 3114 3323 6358 7280 7483
8818 9088 9488
6th Prize Rs.50/-
0000 1180 2536 4223 5879 7900 9238
0017 1188 2668 4431 5916 8148 9367
0036 1345 2673 4610 6097 8152 9393
0152 1382 2924 4738 6309 8274 9534
0567 1467 3340 4766 6322 8451 9564
0579 1499 3418 4924 6431 8530 9641
0651 1704 3447 5083 6440 8551 9691
0672 1708 3465 5097 6625 8583 9767
0776 1924 3520 5137 7032 8587 9769
0791 2075 3526 5223 7037 8687 9806
0884 2174 3577 5249 7063 8740
0948 2218 3585 5327 7089 8745
1010 2375 3634 5346 7486 8983
1065 2436 3836 5635 7563 9069
1173 2442 4083 5730 7751 9142

## ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:22/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 471372
2nd Prize Rs.7000/- 85960
3rd Prize Rs.3500/-
20485 37672 40081 42835 55746
56955 61306 61838 81486 97967
4th Prize Rs.200/-
0424 4197 4476 5452 7028 7565 9192
9573 9702 9849
5th Prize Rs.100/-
2249 3842 4659 4742 5264 5644 6266
7851 7903 9959
6th Prize Rs.50/-
0288 1318 2981 4560 6087 7607 9076
0323 1327 3090 4569 6183 7653 9134
0541 1353 3122 4782 6351 7739 9171
0543 1358 3304 4824 6468 7756 9370
0605 1374 3389 4915 6507 7785 9529
0682 1461 3411 4965 6516 8091 9692
0783 1588 3497 5300 6536 8251 9696
0850 1821 3498 5326 6661 8262 9785
0861 2034 3834 5518 6731 8329 9790
1064 2358 3934 5626 6760 8425 9962
1072 2539 4100 5666 7003 8475
1107 2598 4120 5841 7195 8486
1170 2671 4226 5883 7413 8653
1259 2686 4434 5967 7480 8920
1296 2710 4523 5972 7570 8982

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 115966
2nd Prize Rs.7000/- 15983
3rd Prize Rs.3500/-
12091 18522 22109 25999 34860
41103 46262 49878 78872 96910
4th Prize Rs.200/-
0383 1355 1457 1701 3760 5341 5870
7857 8596 8833
5th Prize Rs.100/-
0168 0660 1050 2097 2855 4230 6751
6806 8160 8418
6th Prize Rs.50/-
0267 1210 2159 3441 5518 7110 9017
0273 1275 2264 3769 5567 7120 9073
0335 1299 2330 3876 5765 7217 9294
0356 1300 2450 4222 5829 7315 9306
0363 1418 2753 4233 5835 7471 9356
0390 1452 2931 4281 5853 7591 9384
0411 1523 2968 4300 5915 7629 9437
0542 1527 2989 4497 6083 7665 9753
0543 1673 3025 4599 6401 7809 9778
0616 1685 3160 4614 6432 7975 9986
0637 1803 3324 4843 6543 8255
0901 1945 3368 4906 6660 8433
0926 1991 3411 5091 6703 8732
1141 1995 3425 5309 6719 8812
1157 2110 3432 5358 7077 8818

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:22/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 642527
2nd Prize Rs.7000/- 90145
3rd Prize Rs.3500/-
09402 10241 14492 19731 27564
35596 74096 80239 85553 98002
4th Prize Rs.200/-
1074 2104 2395 2775 2841 3911 4317
7116 8979 9943
5th Prize Rs.100/-
1837 2127 5054 5837 6176 6596 7875
8993 9246 9250
6th Prize Rs.50/-
0007 2071 3412 4799 6149 7708 9191
0434 2168 3425 4859 6206 7729 9309
0515 2316 3485 5136 6213 7735 9314
0553 2461 3512 5181 6257 7787 9359
0841 2622 3696 5321 6510 7899 9415
0906 2626 3741 5382 6806 7953 9695
1017 2721 3769 5480 6841 8153 9701
1408 2892 3799 5481 7107 8332 9768
1569 2985 3848 5736 7278 8686 9918
1710 3033 3989 5751 7338 8713 9949
1798 3138 4077 5774 7342 8720
1822 3181 4315 5924 7491 8876
1854 3208 4487 6016 7537 8896
2033 3277 4746 6045 7619 9014
2067 3373 4788 6053 7697 9031

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 964248
2nd Prize Rs.7000/- 03332
3rd Prize Rs.3500/-
01667 06942 17766 19521 20116
41163 41490 57151 63015 83456
4th Prize Rs.200/-
0005 0356 2834 3403 3977 4269 4369
4626 4799 9693
5th Prize Rs.100/-
2141 2389 3143 3375 3437 3818 4927
6051 7338 9267
6th Prize Rs.50/-
0157 1161 2387 4294 6046 7483 9159
0360 1165 2559 4351 6180 7512 9356
0365 1276 2788 4516 6277 7636 9383
0396 1305 2955 4560 6327 7659 9405
0443 1352 3004 4883 6330 7708 9468
0456 1394 3368 4926 6384 7751 9638
0584 1540 3399 5258 6420 7821 9694
0606 1553 3584 5428 6462 7852 9740
0857 1788 3690 5593 6513 8027 9927
0881 1829 3704 5709 6545 8080 9944
0923 1885 3802 5818 6831 8410
0926 2001 3902 5917 7014 8417
0985 2144 4154 5990 7016 8645
0987 2174 4184 5991 7200 8689
0999 2321 4205 5996 7353 9149

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:22/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 346271
2nd Prize Rs.7000/- 96774
3rd Prize Rs.3500/-
02545 04274 19133 40283 60066
63488 64188 66991 67487 89264
4th Prize Rs.200/-
0113 2913 3370 5287 5329 6653 6844
7155 7508 9435
5th Prize Rs.100/-
0224 0988 3195 3474 3682 4354 6035
8636 9840 9853
6th Prize Rs.50/-
0010 1104 2749 4297 5882 7600 8985
0034 1167 2974 4360 5895 7898 9000
0358 1298 2975 4390 6048 8003 9397
0391 1445 3000 4714 6491 8076 9416
0484 1450 3095 4840 6542 8224 9637
0577 1505 3267 4871 6590 8266 9646
0661 1727 3364 5002 6722 8303 9801
0762 1768 3387 5277 6971 8421 9825
0766 2085 3433 5310 7067 8426 9876
0795 2138 3543 5356 7139 8429 9942
0808 2221 3569 5536 7150 8524
0866 2399 3679 5565 7299 8563
0874 2454 3896 5699 7401 8635
0940 2503 3979 5762 7472 8699
1073 2602 4275 5845 7551 8822

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 781776
2nd Prize Rs.7000/- 82193
3rd Prize Rs.3500/-
06487 55544 64315 66999 69178
78363 85063 87964 96318 96961
4th Prize Rs.200/-
0425 0487 0623 0901 1112 1415 4576
4676 4870 8096
5th Prize Rs.100/-
2548 3463 4864 6086 6610 8053 8141
9091 9591 9632
6th Prize Rs.50/-
0059 1460 2902 4509 6033 7194 8327
0074 1467 2926 4766 6162 7229 8591
0139 1693 3037 4897 6270 7330 8670
0236 1856 3116 4979 6295 7353 8849
0280 1884 3118 5054 6390 7418 8945
0393 1885 3358 5091 6427 7477 9143
0426 2018 3410 5106 6434 7579 9149
0437 2056 3577 5114 6466 7606 9569
0930 2142 3741 5610 6564 7628 9957
1033 2304 3945 5614 6604 7762 9999
1040 2702 3962 5684 6625 7782
1061 2760 3972 5811 6837 7883
1292 2767 4172 5836 6902 7941
1355 2772 4303 5856 6983 8046
1423 2817 4444 5971 6997 8275

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:22/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 452923
2nd Prize Rs.7000/- 39332
3rd Prize Rs.3500/-
22755 25318 25903 34597 44680
45019 50214 64216 81901 81950
4th Prize Rs.200/-
0497 0771 2196 3268 5551 6367 7435
7450 7575 7703
5th Prize Rs.100/-
0763 0973 1362 2851 3205 3492 4146
6194 6979 7625
6th Prize Rs.50/-
0062 1875 2979 4140 5831 7031 9223
0122 1898 2981 4203 5929 7137 9496
0183 1904 3029 4235 6138 7170 9576
0233 2178 3035 4486 6144 7412 9631
0321 2207 3047 4519 6174 7480 9633
0347 2220 3052 4697 6249 7482 9693
0409 2371 3071 4756 6480 7532 9696
0724 2404 3120 4965 6669 7622 9764
1116 2451 3446 4992 6689 7755 9847
1170 2579 3600 5112 6773 8488 9996
1344 2639 3799 5277 6804 8711
1434 2752 3873 5341 6813 8736
1606 2765 3939 5473 6815 8877
1719 2914 4015 5554 6818 9008
1860 2929 4096 5695 6956 9079

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 257679
2nd Prize Rs.7000/- 42890
3rd Prize Rs.3500/-
03831 15040 17125 27072 43837
44352 46402 70682 88090 89922
4th Prize Rs.200/-
2872 3223 4391 4727 6442 6635 6730
6827 6921 9789
5th Prize Rs.100/-
2562 2693 2734 3128 4685 5228 5841
7576 8068 9633
6th Prize Rs.50/-
0074 1750 2929 4029 5616 7529 9145
0118 1768 3096 4075 5699 7602 9182
0159 1981 3125 4137 5711 7625 9274
0507 2125 3204 4260 5734 7645 9290
0717 2149 3217 4285 5883 7796 9320
0730 2203 3264 4305 5909 8000 9530
0737 2254 3332 4510 6014 8165 9614
0769 2529 3438 4624 6211 8201 9780
0849 2534 3465 4912 6378 8204 9839
0994 2569 3637 5060 6441 8212 9975
1172 2622 3682 5101 6483 8273
1418 2624 3782 5187 6917 8548
1442 2625 3788 5262 7060 8788
1499 2639 3836 5553 7225 8794
1748 2775 3921 5611 7346 9026

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:22/05/23

DAY - SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 262407
2nd Prize Rs.7000/- 51849
3rd Prize Rs.3500/-
16195 27719 38400 49821 51337
51517 62226 62934 73654 84502
4th Prize Rs.200/-
0076 1424 1464 5017 5806 5809 5978
7293 8274 9433
5th Prize Rs.100/-
2112 2297 2399 3358 3511 3519 4906
6097 6345 6384
6th Prize Rs.50/-
0005 1989 2864 3898 5540 7068 8359
0392 2005 2890 3975 5594 7098 8379
0644 2091 2896 4028 5649 7198 8635
0665 2259 2977 4646 5850 7206 8724
0698 2287 2982 4661 5906 7342 9086
0786 2488 3082 4761 6186 7349 9516
0840 2616 3096 4820 6200 7492 9674
0856 2653 3168 4911 6359 7511 9802
0920 2694 3217 4935 6398 7725 9809
0947 2712 3257 5083 6427 7793 9911
0952 2773 3309 5162 6575 7935
1236 2785 3364 5192 6720 7965
1604 2792 3425 5259 6863 7981
1683 2809 3529 5370 6912 8126
1740 2856 3733 5508 6987 8254

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 237230
2nd Prize Rs.7000/- 59246
3rd Prize Rs.3500/-
15120 26197 26784 37924 48647
59774 61630 72658 83567 94343
4th Prize Rs.200/-
0223 0836 2400 3241 3489 4215 4836
6742 7021 8837
5th Prize Rs.100/-
2060 3245 3618 3647 4030 5683 6702
6884 6918 7217
6th Prize Rs.50/-
0080 1487 3216 4457 5779 6941 8784
0107 1545 3520 4479 5781 7104 8840
0246 1765 3674 4523 5819 7204 9140
0320 1989 3715 4576 6037 7552 9158
0363 2061 3792 4613 6133 7583 9312
0647 2248 3897 4620 6141 7608 9394
0763 2495 4017 4689 6172 7990 9583
0798 2586 4044 4869 6234 8077 9739
0900 2649 4145 5106 6322 8189 9816
0934 2655 4241 5152 6426 8303 9821
1000 2677 4263 5200 6433 8352
1047 2725 4290 5345 6579 8397
1207 2743 4402 5372 6704 8451
1345 2969 4410 5682 6813 8578
1473 3087 4427 5777 6858 8754

# గిరిజనుల చెంతకే తిరుమల సేవలు

## ఏజెన్సీలో భక్తులకు శ్రీవారి దర్శనం ప్రారంభం, రంపచోడవరంలో ఆగమోక్తంగా శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ మహాసంప్రోక్షణ

**రంపచోడవరం, మే 22 ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలో టిటిడి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేసారు. అనంతరం ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ సాక్షాత్తు దేశానికే కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చిన అల్లూరి సీతారామరాజు తిరిగిన ఈ ప్రాంతంలో అలానే ఎక్కువ శాతం గిరిజనులు ఉన్న ఈ ప్రాంతంలో కలియుగ ప్రత్యక్ష దైవం అయిన వెంకటేశ్వరస్వామిని తీసుకొచ్చి ఈ ప్రాంతంలో నివసించే గిరిజనులకు స్వామివారి దివ్య దర్శనం చేసుకోవడానికి ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించిన మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో సుమారు రూ.8 కోట్ల వెచ్చించి ఈ ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ ఆలయంలో ఈరోజునుండి ఈ ప్రాంతంలో ఉండే ప్రజలకు తిరుమలలో ఏవిధంగా అయితే దర్శనం కలుగుతుందో అదేవిధంగా అన్నివేలల స్వామివారి దర్శనం చేసుకోవచ్చని తెలిపారు. గిరిజనులు, మధ్యతరగతి ప్రజలు తిరుమల వచ్చి స్వామివారిని దర్శణం చేసుకోవడానికి ఆర్దికంగా ఇబ్బంది పడతారు అనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఆదేశాలతో గిరిజనులకు చేరువలో ఏజెన్సీ ప్రాంతానికే స్వామివారిని తీసుకురావడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో ఉండే గిరిజనులకు వివాహ శుభకార్యాలకు వివిధ కార్యక్రమాలు చేసుకోవడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా రూ.2 కోట్ల రూపాయలతో కళ్యాణ మండపం నిర్మాణం చేపడతామని తెలిపారు. అలాగే గత నెలలో మన్యంజిల్లా సీతంపేట అయిన గిరిజన ప్రాంతంలో కూడా పది కోట్ల రూపాయలతో స్వామివారి ఆలయ నిర్మాణం చేపట్టి, కళ్యాణ మండపం కూడ నిర్మించడమైనదని తెలిపారు. అలాగే ఈ కళ్యాణ మండపాలలో గిరిజనులు ఉచితంగానే కళ్యాణాలు చేసుకునేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతిరోజు తిరుమలలో స్వామివారికి ఏవిధంగా నైవేద్యాలు ప్రసాధంగా అందిస్తారో అదేవిధంగా ఇక్కడకూడా స్వామివారికి నైవేద్యాలు అందిచేసిన భక్తులకు ఉచితంగా ప్రసాధాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి మార్గాని భరత్, రంపచోడవరం శాసనసభ్యురాలు నాగులపల్లిధనలక్ష్మి, జేఈవో. వీరబ్రహ్మం. సిఈ నాగేశ్వరరావు, పిఠాపురం డా.రవి, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, రంపచోడవరం జెడ్పిటిసి పండా లక్ష్మి, యం.పి.పి బంధం శ్రీదేవి, సర్పంచ్ కుంజం వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.





## 28న భోగ శ్రీనివాసమూర్తికి ప్రత్యేక సహస్ర కలశాభిషేకం

**తిరుమల,మే 22 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆనందనిలయం సన్నిధిలో కొలువైన పంచబేరాలలో ఒకటైన భోగశ్రీనివాసమూర్తికి విశేష పూజలు నిర్వహించనున్నారు. 28వ తేదీ ఆదివారం ఉదయం 6గంటల నుంచి రాత్రి 8.30 గంటల మధ్య శ్రీవారి ఆలయంలోని బంగారువాకిలి చెంత భోగశ్రీనివాసమూర్తికి అర్చకస్వాములు ఏకాంతంగాప్రత్యేకంగా సహస్రకలశాభిషేకం నిర్వహించనున్నారు. 17 ఏళ్ళగా శ్రీవారి ఆలయంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

## శాస్త్రోక్తంగా గోవిందరాజ స్వామి ఆలయ మహాసంప్రోక్షణ, విశేష హోమాలు



**తిరుపతి,మే 22 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం విశేష హోమాలు నిర్వహిం చారు. ఉదయం 8నుండి 11గంటల వరకు యాగశాలలో హోమగుండాలను వెలిగించి పుణ్యాహవచనం, విష్వేక్సేనారాధన, కుంభారాధన, పంచగవ్యారాధణ నిర్వహించారు. తరువాత ఉక్తహోమాలు, పంచసూక్త హోమాలు జరిగాయి. సాయంత్రం 6 నుంచి రాత్రి 8.30గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస దీక్షితులు,ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఏఇఒ రవి కుమార్, సూపరింటెండెంట్ మోహన్ రావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయులు పాల్గొన్నారు.



రాకెట్ ప్రయోగ కేంద్రం వద్ద యువికా విద్యార్థులు

## అంతరిక్ష కేంద్రంలో యువికా విద్యార్థులు

**శ్రీహరికోట (తడ), మే 22 ప్రభాతవార్త:** ఇస్రో ఆధ్వర్యంలో జరుగుతున్న యువ వైజ్ఞానిక కార్యక్రమం యువికా బృందం సోమవారం శ్రీహరికోటలోని అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగ కేంద్రాలను సందర్శించారు. 56 మందితో కూడిన విద్యార్థుల బృందం సోమవారం శ్రీహరికోటలోని పలు ప్రాంతాలను సందర్శించి అంతరిక్ష పరిశోధనల గురించి తెలుసుకున్నారు. ముఖ్యంగా జిఎస్ఎల్వి ఎఫ్12ను త్వరలో ప్రయోగించనున్న సెకండ్ లాంచ్ ప్యాడ్ వద్ద విద్యార్థులు పరిశీలించారు. ఈ సందర్భంగా పలుచోట్ల వారు ఆనందంగా, ఉత్సాహంగా ఫోటోలు దిగి జ్ఞాపకాలను తమ వెంట తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం ఇంకా కొన్నిరోజుల పాటు జరుగుతుందని ఇస్రో అధికారులు తెలిపారు.

## సాహితీవేత్త ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి మృతి పట్ల గవర్నర్, సిఎం సంతాపం

**విజయవాడ,మే22, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత సాహితీవేత్త,విద్యావేత్త ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి అకాల మృతిపట్ల ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్, సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర విచారం వ్యక్తం చేసారు.ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి, సంతాపం వ్యక్తం చేసారు.అద్భుత రచనలు చేసిన కేతు విశ్వనాథరెడ్డి తెలుగు సాహిత్యానికి మణిమకుటమని వారు తమ తమ సంతాప సందేశాల్లో అభివృద్ధి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా ఇన్చార్జి దేవులపల్లి అమర్, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు,తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి,ఏపీ అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ తదితరులు కేతు విశ్వనాథరెడ్డి మృతి సంతాపం తెలిపారు.

# శివలింగం తొలగింపు, నంది చోరీ

## పనసకోనలో దారుణం

**శ్రీకాళహస్తి,మే 22 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి చుట్టుపక్కల కొండ కొనల్లోనూ, దక్షిణకైలాసంగా ప్రసిద్దిచెందిన 22 కిలో మీటర్లలో పురాతన కాలం నాటి శివలింగాలు, శివాలయాలు వెలసి ఉన్నాయి.అయితే కొంత కాలం గా కైలాసగిరి కొండకొనల్లో వెలసిన శతాబ్దాల నాటి శివాలయాలు శిధిల మయ్యాయి. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయ ఎఇఒగా పని చేసిన ధనపాల్ కైలాసగిరి ప్రాంతాల్లోని శివాలయాలను జీర్ణోద్ధారణ గావించుటకు ప్రయత్నించారు. గతంలో పనస కోన లో పురాతన కాలం నాటి శివాలయం ఉంది. ఇక్కడకు జనం వెళ్ళె వారు కాదు.కేవలం శివరాత్రి, సంక్రాంతి సందదర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణ' సమయంలో మాత్రమే జనం కనబడతారు. ఈ ప్రాంతాన్ని 'హర హర తీర్థం' అంటారు. ఈ కోనలో భక్తులు భక్తి భావంతో వెళ్ళి 'హరోం హర' అంటే నీరు జల జల రాలుతుంది.

**ఆగస్త్యమహాముని సంచరించిన ప్రాంతం:** శ్రీకాళహస్తి పరిసరాల్లోని కైలాసగిరుల్లో మహాముని ఆగస్త్యమహాముని తపస్సు చేసుకుంటూ ఇక్కడ తనుపూజలు చేసుకొనుటకు వీలుగా శివాలయాలు నిర్మించుకున్నట్లు స్థల పురాణాన్ని బట్టి తెలుస్తుంది.అయితే కాలక్రమంగా ఈ ప్రాంతాల్లో జన సంచారం లేకపోవటంతో ఆలయాలు శిధిలావస్థకు చేరుకున్నాయి.ఇక్కడి ఆలయాల జీర్ణోద్ధారణకు గాను గతంలో ఇక్కడ ఎఇఒగా పని చేసిన ధనపాల్ ఆలయ ఇఒలను ఒప్పించి జీర్ణోద్ధారణకు చర్యలు తీసుకున్నారు. ఇఒగా రెండేళ్ళ క్రితం ఇక్కడ పని చేసిన చంద్రశేఖర్‌రెడ్డి హయాంలో పనస కోనలోని శివాలయాన్ని బాగు చేయటానికి టెండర్లు పిలిచారు. వర్షాకాలంతో రోడ్డు నిర్మాణాలు సాధ్యం కాలేదు. ఇక్కడ మంచినీటి సదుపాయానికి బోరు కూడా ఏర్పాటుచేసారు. తరువాత వచ్చిన ఇఒ పెద్దిరాజు హయాంలో కూడా ఎఇఒ ధనపాల్ ప్రయత్నాలు చేసారు.కానీ ఇఒ, ఎఇఒలు బదలీలు కావటంతో ఈ ప్రతిపాదనలు మూల పడ్డాయి.



పనసకోనలోని శివాలయంలోని శివలింగాన్ని తొలగించిన దృశ్యం

**మూల విరాట్టును తవ్వేసిన దుండగులు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న పనస కోనలో పురాతన కాలం నాటి శివాలయాన్ని మరే ఉద్దేశ్యంతోనూ మూల విరాట్టును తొలగించారు. అక్కడ శివలింగాన్ని తొలగించారు. లింగం కింద నిధులున్నాయని భావించారేమో? తొలగించారు.ఈ ఆలయానికి ముందు ప్రతిష్టించిన నంది రాతి విగ్రహాన్ని' తొలగించి తీసుకెళ్ళారు. ఇలా దేవస్థానంకు అనుబం ధంగా ఉన్న ఆలయాన్ని అందులోని లింగాన్ని తొలగించినా పట్టించుకునే దిక్కులేదు. ఇంతటి నిర్లక్ష్యమా? అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.



## కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి సేవలో మంత్రి పెద్దిరెడ్డి

**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమవారం ఉదయం తిరుపతిలోని కంచిమఠంలో విడిది చేసిన కంచిపీఠాధిపతి విజయేంద్రసరస్వతిని దర్శించుకున్నారు. మర్యాదపూర్వకంగా స్వామివారిని కలిసి పుష్పఫలాలనుబహూకరించారు.స్వామివారి ఆశీస్సులందుకున్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపి రెడ్డప్ప, పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఉన్నారు.

## రైల్వే లోకో రన్నింగ్ సిబ్బందికి పదోన్నతులు

**గుంతకల్లు రైల్వే, మే 22 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న మెయిల్/ఎక్స్‌ప్రెస్ లోకో పైలెట్ పోస్టులకు అర్హులైన 15 మంది పాసింజర్ లోకో పైలట్‌లకు మెయిల్/ఎక్స్‌ప్రెస్‌లోకో పైలట్‌లుగా పదోన్నతులు కల్పించి ఎక్కడి వారికి అక్కడే పోస్టింగ్‌లు ఇచ్చారు. ఎ.శ్రీనివాసులు, వై.మధన్‌మోహన్‌రెడ్డి, జి.భరద్వాజ్, ఆర్.మోహన్, పి.వి.రామకృష్ణ, ఎన్.వెంకటేశ్వర్లు,జె.రవిబాబు, నాగమల్లారెడ్డి యస్.కె.అహ్మద్‌బాషా, కెఎన్.మధుసూధన్, ఎస్.శ్రీకాంత్, ఎస్.ఈశ్వరయ్య, బి.రాజశేఖర్, యం.నాగరాజునాయక్, డి.నరసింహులకు మెయిల్/ఎక్స్‌ప్రెస్ లోకో పైలట్‌లుగా కొనసాగుతున్న ఇద్దరికి అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్‌లో ధర్మవరం కోచింగ్ డిపోకు బదలీ చేసినట్లు అధికారులు తమ ఆఫీస్ ఆర్డర్‌లో పేర్కొన్నారు.

## జీవవైవిధ్యాన్ని పునర్నిద్దాం: మంత్రి పెద్దిరెడ్డి

**తిరుపతి,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** జీవనమనుగడ ప్రశాంతంగా కొనసాగాలంటే మనచుట్టు ఉన్న పరిసరాలలో పచ్చదనాన్ని పెంపొందించాలని, తద్వారా జీవవైవిధ్యాన్ని పునఃనిర్మించటంతోపాటు రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందిచవచ్చని రాష్ట్ర విద్యుత్ ,అటవీ, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉద్ఘాటించారు. సోమవారం తిరుపతిలోని ఎస్వీ వెటర్నరీ ఆడిటోరియంలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం 2023 నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మాన



వాళి మనుగడకు జీవవైవిధ్య పరిరక్షణ అవసరం అని పిలుపునిచ్చారని ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవిద్యుత్,అటవీ, భూగర్భ గనుల శాఖమంత్రి మాట్లాడుతూ జీవవైవిధ్యచట్టం 2002,జాతీయ హరిత ట్రిబ్యునల్ జారీచేసిప ఉత్తర్వుల ప్రకారం 2006లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్యమండలి ఏర్పాటు చేసి రాష్ట్ర ,జిల్లా మండలి,పంచాయితీ స్థాయిలలో ప్రజాజీవవైవిధ్యరిజిస్టర్‌లను సిద్ధంచేశామని వివరించారు. జీవవైవిధ్యానికి సంబంధించి వివిధ అంశాలపై లఘుచిత్రాలను, ప్రచురణలు, పోస్టర్‌లు,మెటీరియల్స్,పుస్తకాలను ప్రచురించి గ్రామస్థాయి వరకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.మన జీవన మనుగడకు మొక్కలు,జంతువులు ప్రముఖపాత్ర పోషిస్తున్నాయని ఇంటింటికి ఔషధమొక్కలను ఎంపిణీ,నర్సరీల ద్వారా వాటిని అభివృద్ధిచేయండం జరిగిందని తెలపారు.జీవవైవిధ్యపార్కులు, మ్యూజియంలు,జీవవైవిధ్య వారసత్వ ప్రదేశాల అభివృద్ధి చేసి అనుకున్న లక్ష్యాలను చేరుకోవడంతోపాటు సురక్షితమైన,సుస్థిరమైన జీవవైవిధ్యాన్ని సాధించేందుకు

# మృత్యుంజయునికి కోటి దండాలు

## స్వామి అమ్మవార్లకు నిత్యోత్సవం

**శ్రీకాళహస్తి,మే22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిటకిట లాడింది. శ్రీకాళహ స్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురు దక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక సోమవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది.ముఖ్యంగా సోమవారం ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తులు అభిషేకాల్లో పాల్గొనటానికి' పరుగులు తీస్తుంటారు.ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇకస్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**మృత్యుంజయస్వామికి ప్రత్యేకాలంకారాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడశాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది.అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహామంగళ హారతులిచ్చారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనిస్వామి వారిని దర్శించుకున్నారు.




మృత్యుంజయస్వామికి విశేష అలంకరణ

**నిత్యకళ్యాణం భక్తుల సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల వినరగహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

# సిలికా అక్రమ దోపిడీకి అడ్డే లేదు: సోమిరెడ్డి

**చిల్లకూరు, మే 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం సిలికా అక్రమ దోపిడికి అడ్డే లేదని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం గూడూరు మాజీ ఎమ్మెల్యే డా. పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో వున్న టిడిపి నాయకులతో కలిసి చిల్లకూరు మండలంలోని సిలికా డంపింగ్ యార్డులు, సిలికా మైన్‌లను పర్యటించారు. అనంతరం పల్లవోలు గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న దోపిడి రాజ్యం నడుస్తుందన్నారు. చిల్లకూరు, కోట మండలాల్లో సిలికా మైన్లు మొదలుపెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇలాంటి భారీ దోపిడి జరగలేదన్నారు. గతంలో 73 మందికి సిలికా మైన్ అనుమతులు ఉండేవని వాటి ఆధారంగా వందలాది మంది జీవనం సాగించేవారని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఓ కంపెనీ వారికి 30 రూపాయిలకు టన్ను ఇసుకను రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారని ఇతర రాష్ట్రాలలో 1470 రూపాయిలకు టన్ను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని ఇలాంటి దోపిడి దారులను ఎక్కడా చూడలేదన్నారు. బ్రోకర్ల ద్వారా వేల కోట్ల రూపాయిలు దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ అవినీతి జరగలేదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పదే పదే చెబుతున్నారని రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే సిలికా మైన్లు వద్దకు వచ్చి విచారించాలన్నారు. అదే విధంగా పల్లవోలు గ్రామంలో దళిత కుటుంబాలు ప్రభుత్వ భూమిని ఎన్నో సంవత్సరాలు నుంచి సాగు చేసుకుంటున్నారని ఇప్పుడు ఓ కంపెనీ వారు దళిత భూముల్లోకి ప్రవేశించి సర్వేలు నిర్వహించడంతో దళితులు అడ్డుకోవడం జరిగిందని అడ్డుకున్న 34 మంది దళితులపై ప్రభుత్వ అండతో కేసులు నమోదు చేయడం బాధాకరమన్నారు. అదే విధంగా ప్రభుత్వ భూములు సొనకాలువ గట్లు పై యదేచ్ఛగా అక్రమ సిలికా తరలిస్తున్నారని వారు మండిపడ్డారు. ఒక్కొక్క డంపింగ్ యార్డు వద్ద లక్షల టన్నులు ఇసుక దంప్ చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు. సిలికా మైన్లు ప్రతిపక్ష పార్టీలు పరిశీలించేందుకు రావడంతో ముందుగా పసికట్టిన అక్రమ దోపిడి దారులు మైన్లో యంత్రాలు, లారీలు లేకుండా చేయడం వంటి విషయం ఆశ్చర్యకరంగా వుందన్నారు. తెలుగు దేశం పార్టీతో పాటు జనసేన పార్టీ, సిపిఎం , సిపిఐ నాయకులు ఉమ్మడిగా అవినీతిని అడ్డుకుంటామన్నారు. అదే విధంగా పుల్లుగుంటపాల్యెం గ్రామస్తులు ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటుంటే అక్కడ కూడా అధికార పార్టీ నాయకులు అండదండలతో అక్రమంగా సిలికాను తరలిస్తున్నారన్నారు. ఏపిఐఐసి పరిశ్రమలకు కేటాయించిన భూముల్లో కూడా సిలికాను దోచుకోవడం చాలా భాదాకరమన్నారు. అక్రమాలు అరికట్టకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. అనుమతులు వున్న ఓనర్లకు, దళితలకు, పేదలకు అన్యాయం జరిగితే ఉపేక్షించేది లేదని అన్నీ పార్టీలు ఏకంగా పోరాటం చేస్తామన్నారు. ఒక్కో సిలికా మైన్‌లో 5 నుంచి 10 మీటర్లు లోతుకు సిలికా త్రవ్వడంతో భూగర్భ జలాలు ఇంకిపోయి త్రాగు, సాగు నీరు లేక ఇంకిపోయే పరిస్థితి వుందని రాబోయే యువతకు ఉపాధి, పంటలు లేక ఇతర దేశాలకు వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొనివుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, తెలుగు దేశం పార్టీ మాజీ ఎమ్మెల్యేలు పురగుండ్ల రామకృష్ణ, నెలవల సుబ్రమణ్యం, సీనియర్ నాయకులు అజీజ్, సతీష్ రెడ్డి, గుండాల లీలావతి, ఉచ్చూరు వెంక టేశులు రెడ్డి, కాలేష, తీగల సురేష్, రమణయ్య, శ్రీపతి బాబు, సన్నారెడ్డి వెంకటరమణారెడ్డి, ఎదనపర్తి భాస్కర్ రెడ్డి, గుడుమల గోపాల్, పార్టీ కార్యకర్తలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



సిలికా డంపింగ్ యార్డులను పరిశీలిస్తున్న సోమిరెడ్డి

# ప్రతి అధికారి జిల్లా అభివృద్ధికి పాటు పడాలి


## వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల సర్వసభ్య సమావేశంలో జెడ్పీ ఛైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, మంత్రి ఆదిమూలపు

**కడప, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాలకు అతీతంగా నాయకులు, అధికారులు జిల్లా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం దిశగా అడుగులు వేసి ప్రజలకు మెరుగైన పాలన అందించాల్సిన అవసరం ఎంతైన ఉందని జిల్లా జెడ్పీ ఛైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, జిల్లా జిల్లా ఇన్‌చార్జీ మంత్రి ఆదిమూలపు సురేష్‌లు అభిప్రాయపడ్డారు. సోమవారం ఉదయం స్థానిక ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పీ ఛైర్మెన్ అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి. విజయ రామరాజుతో పాటు జిల్లా ఇన్‌చార్జీ మంత్రి ఆది మూలపు సురేష్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్‌భాషా ఎమ్మె ల్సీలు రామ సుబ్బారెడ్డి, రామ గోపా ల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, సి. రామచం ద్రయ్య, ఎమ్మెల్యేలు పి. రవీంద్రారెడ్డి, డాక్టర్ సుధ, మేడా మల్లికార్జునరెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ గణేష్‌కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చెర్మెన్ పులి సునీల్‌కుమార్, రాష్ట్ర నూర్ భాషా దూదేకుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మెన్ ఎ. ఫక్రుబీ, డెడ్పీటీసీలు, ఎంపీటీసీలు,ఎంపిపిలు, వివిధ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డెడ్పీ చెర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వెఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వైఎస్ఆన్ జిల్లాను రాష్ట్రంలోను ఆదర్శంగా తీర్చి దిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జిల్లా ఇన్‌చార్జీ మంత్రి ఆధిమూలపు సురేష్ మాట్లాడుతూ ఇప్పవరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పనులకు సంబందించి ప్రభుత్వం అన్ని రకాల బిల్లులను ప్రణాళిక ప్రకారం క్లియర్ చేయడం జరుగుతుందని, ఇంకానూ పెండింగ్ ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామన్నారు. ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్‌భాషా మాట్లాడుతూ రాష్ట్రంలో కడప జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని అన్ని రంగాల్లో మన జిల్లాను మెరుగ్గా అభివృద్ధి చేసే దిశగా ప్రతి ఒక్కరూ అని చేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక గడ్డు పరిస్థితుల్లోను సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరికి అందించాలన్నారు సర్వసభ సమావేశంలో లేవనెత్తిన సమస్యలను సంబందిత శాఖల అధికారులు బాధ్యతగా తీసుకొని పరిష్కారం చేపాలన్నారు. వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి. విజయరామరాజు సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన అంశాలని పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్క రించేందుకు కృషి చేస్తామన్నారు. వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, పశుసం వర్ధకశాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, సమగ్ర శిక్షశాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, హౌసింగ్ శాఖ విభాగం, డా ్వమా ప్రాజెక్టు ద్వారా, రోడ్లు భవనాలశాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, డిఆర్డీఏ ప్రాజెక్టు, సాంఘిక సంక్షేమశాఖ, బీసీసంక్షేమశాఖ, పౌరసరఫరాలశాఖలపై సర్వసభ్య సమావేశంలో చర్చించి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని అధికారులు,నాయకులు తెలిపారు.



సోమవారం వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల సర్వసభ్యసమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్


**सार्वजनिक सूचना** — सहारा इंडिया परिवार



एतद् द्वारा सर्वसाधारण को सूचित करना है कि **श्री एन. सत्यनारायण** कोड नम्बर 186611206 पिता श्री एन. येराका राव सम्बद्ध फ्रेन्चाइजी कार्यालय- **चिपुरूपल्ली (6365)** रीजन कार्यालय **श्रीकाकुलम (3177)** को संस्था के साथ अनुशासनहीनता किये जाने के कारण उनके कोड एवं एजेन्सी की मान्यता को तत्काल प्रभाव से समाप्त किया जाता है। साथ ही इनका कल के दिवस से संस्थान के किसी भी कार्यालय में प्रवेश प्रतिबन्धित है। जन साधारण को यह सूचित करना है कि अब से सहारा इंडिया परिवार से सम्बन्धित किसी भी फर्म/कम्पनी एवं किसी सोसाइटी से उनका कोई भी सरोकार नहीं होगा। अतएव कोई भी व्यक्ति यदि इनके साथ किसी प्रकार का संव्यवहार अथवा लेनदेन करता है तो सहारा इंडिया (समूह) परिवार की कोई इकाई उनके उक्त कृत्य हेतु प्रत्यक्ष अथवा अप्रत्यक्ष रूप से जिम्मेदार नहीं होगी।

वास्ते-सहारा इंडिया (समूह) परिवार

आर.रामा कोटेश्वर राव (मण्डल प्रमुख-हैदराबाद)

CCN-32

వార్త


ప్రజలు విధానాలు విడనాడినప్పుడు రాజులు నియంతలుగా మారుతారు.

- ఎడ్మండ్ బర్క్

# రైతు బతుకుతో ఆటలాడొద్దు


బాధపడటమే తప్ప బాధించటం తెలియని రైతన్నలు ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాట పడుతున్నారు. తమకు ఎంతనష్టం జరిగినా, ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లి కుళ్లి మనసులోనే బాధలు భరించి చివరకు ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధపడతారే తప్ప తమను దగా చేసిన వారిపై కక్ష కట్టి దాడులు చేసేందుకు సాహసించక పోయేవారు. పంటకు గిట్టుబాటు ధరలు రాకపోయినా కొన్ని సందర్భాల్లో కనీసం పంటను మార్కెట్‌కు తీసుకొచ్చిన ఖర్చులు కూడా రాకపోయినా రోడ్లపై పారబోసి తమ ఖర్మకు తాము బాధపడుతూ మౌనరోదనతో ఇంటిముఖం పట్టేవారు. అప్పుడప్పుడు కట్టలు తెంచుకున్న ఆగ్రహాన్ని, ఆవేశాన్ని అదుపు చేసుకోలేని దశలో వున్న రైతులకు కొందరు రాజకీయ నాయకులు ఇచ్చిన ప్రోత్సాహంతో రోడ్లపైకి వచ్చినా ప్రశాంతంగానే నిరసన కార్యక్రమాలు చేసేవారు. కానీ ఇటీవల కాలంలో ఇలా రోడ్ల పైకి రావటం, నిరసనలు-ధర్నాలు తెలిపేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అవి ఎక్కడికక్కడ జరుగుతున్నాయి. దేశ వ్యాప్తంగా అధిక శాతం మార్కెట్లలో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలు నిర్ణయించడంలో దగా. ఒకటేమిటి.. ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి వుంటూనే వున్నారు. రైతులు మోసపోతూనే వున్నారు. మోసపోయేవారు వున్నంత కాలం మోసం చేసేవారు ఉన్నారన్నట్టే ఈ దళారీ వ్యవస్థ వున్నంత కాలం రైతులకు ఈ బాధలు తప్పవు. ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధమైనా ఏదో ఒక కారణం చూపి కొందరు అధికారులతో లాలూచీ పడి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీసధర రాకుండా చూడగలుగుతున్నారు. కొన్నిసార్లు రైతులు విధిలేని పరిస్థితుల్లో దళారులు నిర్ణయించిన రేట్లకు వారికి అప్పగించాల్సిన పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇప్పుడు తాజాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో గత మూడు నెలలుగా కురిసిన వర్షాలతో ధాన్యం ఒక్కసారి కాదు, రెండు మూడు సార్లు తడిసిపోయాయి. ఈ తడిసిన ధాన్యాన్ని పూర్తిగా కొంటామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించినా వాస్తవంగా క్షేత్ర స్థాయిలో పూర్తిగా ఆచరణకు నోచుకోవడం లేదు. తేమశాతం ఎక్కువగా ఉందంటూ కోతలు పెడుతున్నారు. అంతేకాదు, తరుగు కింద పది, పదిన్నొండు కిలోలు క్వింటాలుకు తీస్తుండటంతో రైతులు లబోదిబోమంటున్నారు. అసలే గిట్టుబాటు కావడంలేదు, దీనికితోడు కోతలు, ఈ తరుగులతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగ మారుతున్నది. ధాన్యాన్ని తరలించేందుకు సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో రైతులు స్వయంగా తమ వాహనాలతో మిల్లింగ్ కేంద్రాలకు తరలిస్తున్నారు. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం విస్సంపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు మూడు ఎకరాల్లో పండించే ధాన్యాన్ని పిఎస్సీఎస్ కేంద్రంలో విక్రయించారు. ప్రభుత్వ అధికారుల సూచన మేరకు పెద్ద నాగారం స్టేజీ వద్ద వున్న ఓ రైస్ మిల్లుకు తన ట్రాక్టరులో ఈ నెల 19న తరలించారు. అయితే ఆ రైస్ మిల్లుయజమాని తమకు ఆ ధాన్యాన్ని కేటాయించలేదని, దిగుమతి చేసుకొనే ప్రసక్తే లేదని తెగేసి చెప్పారు. తిరిగి కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్తే వారు అదే మిల్లుకు వెళ్లాలని సూచించారు. మళ్లీ అదే రైస్‌మిల్లు వద్దకు వెళ్లి ఎంత ప్రాధేయపడినా దిగుమతి చేసుకునేందుకు నిరాకరించడంతో తన ట్రాక్టరులోని వడ్ల బస్తాల్లో ఎనిమిది బస్తాలను రోడ్డుపై వేసి మిల్లు గేటు ఎదుటనే దహనం చేసి ఆందోళనకు దిగారు. ఇలా ఒక రైతుకాదు, ఎందరో అన్నదాతలు తాము పండించిన పంటలు అమ్ముకునేందుకు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. కొందరు దళారులు రైతుల జీవితాలతో ఆటలాడుకొంటున్నారు. ఆ బాధలు భరించలేక మరొక పక్క ఖరీఫ్ సాగు ముందుకు వస్తున్న దశలో ఆవేదనతో ఆందోళనకు దిగుతున్నారు. రోడ్లపైకి వచ్చి నిరసనలు, రాస్తారోకోలకు స్వచ్ఛందంగా దిగుతున్నారు. రైతు సమస్యలు ఒక్క తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు, దేశవ్యాప్తంగా ఇబ్బడి ముబ్బడిగా ఉన్నాయి. ఎన్నిసమస్యలున్నా, ఎంతటి సంక్షోభం వున్నా భారత్‌లో ఇప్పటికీ వ్యవసాయాధారంగా బతికేవారే అధిక సంఖ్యలో వున్నారు. ఇంత పెద్ద జనాభాకు కావలసిన పంటలో వారి చెమట పుణ్యమేననే వాస్తవాన్ని అందరం గుర్తుంచుకోవాలి. వ్యవసాయ విస్తీర్ణం పెరిగేకొద్దీ రైతులకు కష్టాలు కూడా పెరిగిపోతున్నాయి. ఏడాదికేడాదికి కుంగిపోతున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ రంగానికి ఈ పరిస్థితి ఎందుకు దాపురిస్తున్నదో? లోపాలు ఎక్కడున్నాయో? వాటిని ఎలా అధిగమించాలి? తదితర అంశాలపై ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పరిశీలించాల్సిన తరుణమిది. అప్పు లేని రైతు లేడు. ఆత్మహత్యల్లో కూడా రైతన్నలే అగ్రస్థానంలో ఉన్నారు. విత్తనం దగ్గర నుంచి విక్రయించే వరకు అన్నీ కష్టాలే. అన్ని స్థాయిల్లో దోపిడికి గురవుతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే రైతులు నిలదొక్కుకోవడానికి కావలసిన రాయితీలు, దయా దాక్షిణ్యాలు కాదు. సరైన సాంకేతిక సలహా, వ్యవస్థాపరమైన సహాయ సహకారాలు కావలసిన మేరకు వారికి అందడం లేదు. కర్షకులు మోసాలకు గురికాకుండా చేసిన చట్టాలువారిని రక్షించలేకపోతున్నాయి. రైతులమీద నిజంగా చిత్తశుద్ధి వుంటే రాజకీయ ప్రయోజనాలకోసం తాత్కాలిక పథకాలు సరే, వ్యవసాయ రంగాన్ని ఈ సంక్షోభం నుంచి గట్టెక్కించే శాశ్వత పథకాలకు రూపకల్పన చేయాలి. చట్టాలు చేయడమే కాదు, అవి ఏ మేరకు అమలవుతున్నాయో పరిశీలించాల్సిన అవసరం కూడా ఉంది.

శాస్త్ర పండితుడైనప్పటికీ లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే.



చాణక్యుడు

రాజకీయంగా రూపొందించే పథకాలు చాలా వరకు హాస్యాస్పదమైనవే.



శామ్యూల్ జాన్సన్

# ప్రజావాక్కు



## బలవుతున్న సామాన్యులు

ప్రభుత్వం పేరుతో కొన్ని రాజకీయ పార్టీలు వాటిని స్థాపించిన అధినేతలు సంక్షేమం పేరు చెప్పి శాశ్వత అధికారం కోసం ఎన్నికల్లో ఉచిత పథకాలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ ఏర్పాటుకి తమ బెర్తును ముందే ఖాయం చేసుకుంటున్నారు. అమాయక జనానికి పచ్చనోట్లను ఎరగా వేసి తమ సమీప ప్రత్యర్థిని ఓడించడానికి పరోక్షంగా రాజకీయ హత్యలకు పాల్పడుతున్నారు. ఒకవేళ ప్రజా బలంతో గెలిచిన అభ్యర్థులను అదే ప్రజా ధనాన్నిఎరగావేసి, ఫిరాయింపులపేరుతో తమ పార్టీలో కలుపుకుని ప్రజాస్వామ్యాన్ని, అసెంబ్లీ, పార్లమెంట్ వేదికగా ఖూనీ చేస్తూ ఎన్నికలనుఅపహాస్యం చేస్తున్నారు.సామాన్యులు పన్నులు కట్టే బానిసలుగా మాత్రమే మిగిలిపోతున్నారు. ఇప్పటి ఎమ్మెల్యేలు, ఎంపిలు తాము ప్రజాప్రతినిధులమని ఎప్పుడో మరచిపోయారు.అడుగడుగునా రాజ్యాంగ ఉల్లంఘనలు. రాజకీయ ముసుగులో జరుగుతున్న ఆర్థిక ఉగ్రవాదం. ఇప్పటికైనా మేలుకోకపోతే కట్టుబానిసలుగా మిగిలిపోవాల్సిందే.

-ఆర్.బి.రెడ్డి, వెంపల్లి

## మౌలిక సదుపాయాలు ఏవి?

రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి అపారమైన వనరులు ఉన్నాయి. అయితే పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయని ప్రభుత్వం చెబుతున్నా వాస్తవానికి కనీస మౌలిక సదుపాయాలు లేకుండాచేసుకునే ఒప్పందాలు కార్యరూపందాల్చడంఅసాధ్యం. జిల్లాకో విమానాశ్రయం అని గత మూడు సంవత్సరాల నుంచి ఊదరగొడుతున్నారు. ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. రహదారుల పరిస్థితి దయనీయం. విద్యుత్ కోతలు ఇప్పటికే మొదలయ్యాయి. కొత్తగా పెట్టుబడులు పెట్టేవారు ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా మన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించే అవకాశం ఉందా?

-ఎన్.కృష్ణా, కృష్ణాజిల్లా

## పొలాల బీడు దేనికి సంకేతం?

రాష్ట్రంలో రబీ సాగు విస్తీర్ణం 10 లక్షల ఎకరాలు తగ్గిందన్న వార్త వ్యవసాయ రంగం దుస్థితికి అద్దంపడుతున్నది. వర్షాలు సమృద్ధిగా పడినా పొలాలు బీడు పెడుతున్నారంటే పాలకులు వాస్తవ పరిస్థితి మదింపు చేసుకోవాలి. మరోవైపు ఊళ్లకు ఊళ్లే బతుకుతెరువు కోసం వలస బాటపడుతున్నాయి. రైతు సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి వారి సలహా, సూచనల మేరకు సత్వర నిర్ణయాలు తీసుకుని వ్యవసాయ రంగాన్ని గాడిన పెట్టాలి.రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత.

-జి.భారతిదేవి, ఏలూరుజిల్లా

## మైక్రో రుణాల ఉచ్చులో యువత

తెలుగురాష్ట్రాలలో సులభలోన్‌యాప్‌ల హవా యథేచ్ఛగా సాగుతోంది. తక్కువవడ్డీ,ఎలాంటి షూరిటీ అవసరం లేకుండా సులభతర విధానంలోక్షణాలలో రుణాల మంజూరు వంటి కారణాల వలన యువతసులభంగా ఈ యాప్‌ల ఉచ్చులో పడిపోతున్నారు.మొబైల్‌ల ద్వారాకనీసం నిబంధనలు, షరతులు చదవకుండా అంగీకారం తెలపడంతో యువత మరీ తొందరపాటు ప్రదర్శిస్తున్నారు.దీనికిఅలుసుగాచేసుకొని,రుణాలను మంజూరు చేశాక, అసలు వడ్డీ విధానాన్ని బయటకు తీసుకువచ్చి ఒక రూపాయికి నాలుగింతలు వసూలు చేస్తున్నారు. ఒకవేళ వడ్డీని సకాలంలో చెల్లించకపోతే ఫోన్లుచేసి అసభ్యకర విచక్షణారహిత సంభాషణలతో మనోవేదనకు గురిచేస్తున్నారు. ప్రభుత్వం, మీడియా ఈ సులభతర రుణాల ఉచ్చులో పడవద్దని ఎంతగా ప్రచారంచేస్తున్నా, పాకెట్ మనీసులభంగా అందివస్తుండడంతో కనీసం తల్లిదండ్రులు, బంధువులసలహా కూడా తీసుకోకపోవడం వలన ఉచ్చులో పడిపోతున్నారు. బ్యాంకు అకౌంటు, ఆధార్ నెంబర్, పాన్‌కార్డు నెంబర్లు వంటి వ్యక్తిగత డేటా అంతా యాప్ల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

## బాల్య వివాహాలను అరికట్టాలి

బాలికలుఆరోగ్యంగా పెరిగినట్లయితే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారు. చిన్న వయసులో జరిగే వావాహాలు, గర్భదారణ వలన అనేక ఆరోగ్యసమస్యలు వస్తాయి. కాబట్టి అమ్మాయికి 18ఏళ్ల వరకు పెండ్లిచేయకుండా అంటే బాల్య వివాహాలు జరగకుండా చూడటం కూడా సమాజ బాధ్యత. ఇందుకోసం ప్రభుత్వంతోపాటు,స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, మేధావులు ఇతోధికంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-జి.అశోక్, కరీంనగర్‌జిల్లా

## కష్టాల్లో పాడి రైతులు!

రాష్ట్రవ్యాప్తంగా పశు సంవర్ధక శాఖలో ముప్పైవేల పోస్టులు భర్తీకావల్సి ఉంది.నాలుగు సంవత్సరాలుగా ఖాళీల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టకపోవడంతో పశువులకు వైద్యం అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు పశువుల బీమా బకాయిలు రూ.200 కోట్లకు చేరుకున్నాయి. సహకార పాల డైరీలకు పాలు విక్రయించే పాడి రైతులకు లీటరుకు నాలుగు రూపాయల సబ్సిడీ ఇస్తామన్న హామీ అటకెక్కించారు. దాణా, గడ్డి ధరలు పెరిగి పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పాడిరైతుల ప్రభుత్వం,పట్టించుకోకపోవడం దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రక్షణ ఇవ్వని కౌలు చట్టాలు!

**తెలంగాణలో రక్షిత కౌలుదారీచట్టం రాగానే సొంత సేద్యంపేరుతో భూస్వాము లు అత్యధికకౌలుదారులను చట్టాన్ని అడ్డుపెట్టుకుని భూముల నుండి తొలగించారు. ఆ తర్వాత కౌలు ఒప్పందాలే జరగలేదు. ఆంధ్రప్రదేశ్‌లోనూ కౌలు ఒప్పందాలు లేవు. అంతా ముజువాణి ఒప్పందాలే. గత్యంతరం లేనిపరిస్థితుల్లో భూస్వాములు షరతు లను కౌలుదారులకు అంగీకరించక తప్పదు. కాదంటే కౌలుభూమి దక్కదు. కౌలు ఒప్పందం లేకపోతే కౌలుదారు ఎటువంటి ప్రయో జనం ఉండదు.అందువలన కౌలుదారీ చట్టాలు అలంకార ప్రాయ మే. కౌలుదారీ చట్టాలు వచ్చిన తర్వాత కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారింది.**

బొల్లిముంత సాంబశివరావు

కౌలు రైతుల సేద్యం నేడు తీవ్రమైన సంక్షోభంలో ఉంది. కౌలుదారునికి భూమిపై కౌలు హక్కు లేకపోవడం, పాలకులు అనుసరిస్తున్న విధానాలే అందుకు కారణం.కౌలు సేద్యానికి భూస్వామ్యవ్యవస్థకు ఉన్న అవినాభావ సంబంధమే కౌలు రైతుల సంక్షోభానికి కారణం. దేశ జనాభాలో అత్యధిక ప్రజలు వ్యవసాయ మీద ఆధారపడి గ్రామీణ ప్రాంతంలో నివసించడం, అత్యధిక మందికి సేద్యపు భూమిలేకపోవడం, కొద్దిమంది వ్యక్తుల ఆధీనంలో అత్యధిక భూమి ఉండటం,కూలి ద్వారా వచ్చే ఆదాయమే పేదలకు జీవనాధారం కావడం,ఆ ఆదాయం చాలక కుటుంబ పోషణ కోసం భూకామందుల వద్ద పేదలు భూమిని కౌలుకు తీసుకుని కౌలు రైతులుగా మారారు. బ్రిటిష్ వలస పాలనలోని రాజరిక వ్యవస్థలో సంస్థానాలు, జమీందార్లు, జాగీర్దారులు అనేక ప్రాంతాలపైన అధికారం పొంది వేలాదిఎకరాలపై హక్కు కలిగి ఉన్నారు. భూమి లేని గ్రామీణ పేదలు జమీందార్ల, బడా భూస్వాముల భూముల్లో వెట్టిచాకిరి చేయాలి. పేద రైతులు కూడా ముందు భూస్వాముల భూముల సాగు చేసిన తర్వాత వారి భూముల సాగు చేసుకోవాలి. భూస్వాముల భూములు సాగు చేసినందుకు కొంత నాసిరకం భూమిని పేద రైతుకు ఇచ్చేవారు. ఆ భూమి సేద్యం చేయడానికి నిరుపేద రైతు ఎంత కష్టపడ్డా వచ్చే ఆదాయం గొర్రెతోక బెత్తెడు మాదిరి ఉండేది. కౌలు విధానం స్పష్టమైన రూపంతీసుకున్న తర్వాత నికర కౌలు చెల్లింపు అమల్లోకి వచ్చింది.పండిన పంటలో భూస్వామికి ఇచ్చే వాటా ముందుగానే నిర్ణయం జరిగేది. పండిన పంటతో నిమిత్తం లేకుండా ధాన్యరూపంలో ఎకరానికి ఇన్ని బస్తాలుగా కౌలును భూస్వాములు నిర్ణయించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక ప్రాంతాల్లో తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో డబ్బుల రూపంలో సేద్యానికి ముందే కౌలు చెల్లింపు విధానం వచ్చింది. కౌలు చెల్లింపులో వచ్చిన మార్పులు భూస్వాములకు లాభదాయకంగా ఉన్నాయి. దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి అభివృద్ధి చెందడం, రైతు, కూలీ సంఘాల నిర్మాణాలు జరిగి భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు ప్రారంభమైనాయి. పండించిన పంటలో రెండువంతుల హక్కు కోసం రైతాంగ ఉద్యమం, జమీందార్లకు సగం పంట ఇవ్వమని, మూడవ వంతు మాత్రమే ఇస్తామని బీహార్ రైతుల పోరాటం, కేరళలో కయ్యూరు రైతాంగ తిరుగుబాటు అందులో భాగమే. మరో మహత్తర రైతాంగ తిరుగుబాటు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. ఈ పోరాటం నైజాం నవాబు నిరంకుశ పాలనకు,జమీందార్ల, జమీందార్లకు వ్యతిరేకంగా వెట్టిచాకిరికి వ్యతిరేకంగా,భూమికోసం,విముక్తి కోసం గ్రామీణ పేదలందరూ సమిష్టిగా ఆయుధాలు చేతబట్టి నైజాం నవాబును గడగడలాడించి 10లక్షల ఎకరాల భూములు స్వాధీనం చేసుకుని తెలంగాణలో మూడవ వంతు భూభాగాన్ని విముక్తి చేసిన మహోన్నత పోరాటం. బ్రిటిష్ వలస పాలకుల నుండి అధికార మార్పిడి చేసుకున్న భారత పాలకులు రైతాంగ ఉద్యమాల ఫలితంగా కొన్ని చట్టాలు చేయక తప్పలేదు. భూ సంస్కరణల చట్టాలు, కౌలుదారీ చట్టాలు చేసే హక్కు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం కల్పించింది.అనేక రాష్ట్రాల్లో కౌలుదారీ చట్టాలు చేయబడ్డాయి.1950 వరకు తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాల్లో కౌలుదారీ చట్టమన్నది లేదు. భూస్వాములనుంచి ఎటువంటి రక్షణ లేక వారి దోపిడీకి గురవుతున్న కౌలుదారులు, తమకు రక్షణ కల్పించాలని చేసిన ఉద్యమాల ఫలితంగా తెలంగాణలో 1950లో కౌలుదారీ చట్టం వచ్చింది. ఈ చట్టం భూ పరిమితికి మించి ఉన్న భూస్వాముల భూములు తప్పఎవరూ భూములు కౌలుకు ఇవ్వరాదని పేర్కొంది. దీనిపై వ్యతిరేకతరావడంతో 1950 సంవత్సరంలోనే చట్టాన్ని సవరించి, సాధారణ, రక్షిత కౌలుదారులుగా విభజించింది. సాధారణ చట్టం అమలులోకి వచ్చిన మూడు సంవత్సరాల అనంతరం భూములు కౌలుకు ఇవ్వకూడదు. చట్టంలో తెలిపిన కుటుంబ కమతానికి మించి మూడు రెట్లు అధికంగా భూమి ఉన్న భూస్వాములు తమ భూములు కౌలుకు ఇచ్చుకోవచ్చు. కౌలు కాలం ఐదు సంవత్సరాలు. నియమాలను అనుసరించి మరలా కౌలును పునరుద్ధరించవచ్చు.



సొంత సేద్యానికి భూమిని భూస్వామి ఉంచుకోదలిస్తే కౌలుఒప్పందం రద్దు అవుతుంది. 1950 చట్టంలో నిర్ధారించిన కాలం నుండి ఆరు సంవత్సరాల పాటుకౌలుదారుగా భూమి సాగుచేసిన వ్యక్తి రక్షిత కౌలుదారుగా గుర్తింపు పొందుతాడు. ఆ కౌలుదారుడు భూమిని కొనుగోలు చేసుకోవడానికి హక్కు కలిగి ఉంటాడు. ఒప్పందం ప్రకారం కౌలు చెల్లించకపోతే ఒప్పందం రద్దుఅవుతుంది. ఈ చట్టం ద్వారా రక్షిత కౌలుదారులుగా నమోదు అయ్యే అత్యధిక మంది రైతులను సొంత సేద్యం పేరుతో భూముల నుండి భూస్వాములు తొలగించారు. ఆంధ్ర ప్రాంతంలో కౌలుదారీ విధానంపాలనా ఎపి కౌలు చట్టం1956 అనుసరించి సాగుతుంది.న్యాయమైన కౌలు, భూములకు, కౌలుదార్ల మధ్య ఉండాల్సిన సంబంధాలను ఈ చట్టంలో పేర్కొన్నారు. భూమిపై అనుభవ హక్కు కల్పించడం ద్వారా కౌలుదారులకు రక్షణ ఉందనే భావన కల్పించడం. యజమానికి చెల్లించవలసిన గరిష్ట కౌలును చెల్లించడం చట్టం లక్ష్యంగా ఉంది. చట్టం అమలులోకి వచ్చే నాటికి ఉన్నకౌలు ఒప్పందాలన్నీ కొనసాగుతాయని చట్టం చెబుతుంది.కౌలు ఒప్పందం ఆరు సంవత్సరాలు. గడువు ముగియగానే ఆ ఒప్పందం మరో ఆరుసంవత్సరాలు కొనసాగుతుంది. కౌలుదారు, ప్రభుత్వానికి, సహకార సంఘాలకు, భూ తనఖా బ్యాంకులతో సహా కౌలుభూమిని తనఖాపెట్టుకోవచ్చు. లేదా తన ప్రయోజనాలు తెలుపుకుని లబ్ధిపొందవచ్చు. ఒప్పందం ప్రకారం కౌలు చెల్లించకపోయినా, ఇతరులకు సబ్ లీజ్‌కు ఇచ్చినా కౌలు ఒప్పందం రద్దు అవుతుంది. చట్టాలు చేసే ప్రభుత్వాలు వాటిని అమలు జరపడంలో పేర్కొన్న నిబంధనలే ప్రభుత్వాల చిత్తశుద్ధిని తెలియచేస్తుంది. తెలంగాణ, ఆంధ్రా కౌలుదారీ చట్టాల్లో పాలకులకు లోపించింది ఆ చిత్తశుద్ధే. చట్టంలో భూస్వాములు నష్టపోకుండా అనేక కంతులు కల్పించారు. తెలంగాణలో భూ పరిమితికి మించి భూములు ఉన్న భూస్వాములే భూమిని కౌలుకు ఇవ్వాలని, రెండు చట్టాల్లోనూ సొంత సేద్యం కోసం కౌలుదారు నుండి భూమిని తీసుకోవచ్చని,భూ యజమానితో కౌలు ఒప్పందం ఉండాలని అలా ఉంటేనే కౌలుదారు గుర్తింపు ఉంటుందని పేర్కొనడం జరిగింది. ఇది చట్టాలను నీరు గార్చటమే. తెలంగాణలో రక్షిత కౌలుదారీచట్టం రాగానే సొంత సేద్యంపేరుతో భూస్వాములు అత్యధికకౌలుదారులను చట్టాన్ని అడ్డుపెట్టుకుని భూముల నుండి తొలగించారు. ఆ తర్వాత కౌలు ఒప్పందాలే జరగలేదు. ఆంధ్రప్రదేశ్‌లోనూ కౌలు ఒప్పందాలు లేవు. అంతా ముజువాణి ఒప్పందాలే. గత్యంతరం లేనిపరిస్థితుల్లో భూస్వాములు షరతులను కౌలుదారులకు అంగీకరించక తప్పదు. కాదంటే కౌలుభూమి దక్కదు. కౌలు ఒప్పందం లేకపోతే కౌలుదారు ఎటువంటి ప్రయోజనం ఉండదు.అందువలన కౌలుదారీ చట్టాలు అలంకార ప్రాయమే. కౌలుదారీ చట్టాలు వచ్చిన తర్వాత కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారింది.కౌలు విధానంలో అనేక మార్పులు వచ్చాయి. నేడు అత్యధిక ప్రాంతాల్లో డబ్బు కౌలు ముందుగానే చెల్లించే విధానం అమలులోకి వచ్చింది. ఇది ఎకరాకు రెండు పంటలకు కలిపి 30వేలకు చేరుకుంది. ధాన్య రూపంలో కౌలు కూడా 30 బస్తాలైంది. ఎరువుల, విత్తనాల, పురుగు మందుల ధరలు పెరగడంతో పాటు సేద్యపు ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయి. సంస్థాగత రుణాలు లభించక ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేయడం, పంటలకు న్యాయమైన ధరలు లభించకపోవడంతో కౌలు రైతులు అప్పులపాలై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.రైతుల ఆత్మహత్యల్లో వీరే అత్యధికులు. 2019 మేలో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వాన ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం 1956, 8-6-11 కౌలుదారీ చట్టాలను రద్దుచేసి 2019లోనే పంట సాగుదార్ల హక్కుల చట్టం చేసింది. ఈ చట్టంలోకూడా కౌలుదారు గుర్తింపునకు భూయజమాని ఆమోదం తప్పనిసరి. అప్పుడు మాత్రమే భూమి సాగుదారుగా కార్డు ఇవ్వబడుతుంది. ప్రతి సంవత్సరం కార్డు పొందాలి. భూమిపై కౌలు హక్కులు కౌలుదారుకు ఉండవు.నూటికి 98 శాతం రైతులు కౌలుకు ఇస్తున్నట్లు ఆమోదం తెలపడం లేదు. అందువలన ఈ చట్టం కూడా ఏమాత్రం కౌలు రైతులకు ప్రయోజనంగా లేదు. భూమిపై కౌలు హక్కులు పత్రంరాసి ఇవ్వడానికి రైతులు భయపడుతున్నారని ప్రభుత్వాలు చెబుతున్నాయి.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతుల అనుమానాలు తొలగించడం సాధ్యమే. బెంగాల్, కేరళలో కౌలు చట్టాలు ఎలా అమలు జరిగాయి. కౌలు హక్కులు ఎలా కల్పించబడ్డాయి. చట్టాలు అమలు చేయలేనప్పుడు ప్రభుత్వాలువాటిని చేయడం ఎందుకువాటి వలన ప్రయోజనం ఏముంది. దేశంలో లక్షలాది ఎకరాల సాగు యోగ్యమైన భూములను పేదలకు పంపిణీ చేయవచ్చు. పేద కుటుంబాలకు భూమి లభిస్తే కౌలు భూమి అవసరం ఉండదు. కాబట్టి భూ పంపిణీ ద్వారానే కౌలు రైతుల సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ●

# అవినీతి, అక్రమాలకు అడ్డుకట్టవేయాలి

తిరుమలశెట్టి సాంబశివరావు

అధికారాన్ని అడ్డంపెట్టుకొని ప్రభుత్వనేతలు అవినీతి, అక్రమాలకు పాల్పడితే ప్రజలు ఛీ కొడతారనీ వారు సుపరిపాలనకే జైకొడతారని తాజా కర్ణాటక ఎన్నికలు కూడా నిరూపించాయి. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ వంటి వారు ఎన్నికల్లో 20సంవత్సరాలకుపైగా ఏకధాటిగా విజయం సాధించడానికి కారణం వారి నిరాడంబర, నిజాయితీ పాలనే గాని జనాకర్షక పథకాలు కాదు. రాష్ట్రంలో డిటిపి ప్రభుత్వం కూడా గతంలో అక్రమాలను, రౌడీయిజాన్ని నియంత్రించి క్రమశిక్షణ గల పార్టీగా పేరొందింది కనుకనే బషీర్ బాగ్ కాల్పుల ఘటనతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని ప్రతిపక్ష పార్టీలు ఏకమై పోటీచేసినా కేవలం కొద్దిశాతం ఓట్ల తేడాతోనే ఓడిపోయింది. మరోవైపు సంక్షేమ పథకాలకే ప్రాధాన్యత ఇచ్చిన వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం 2009 శాసనసభ ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను భారీగా చీల్చిన కారణంగా అతికష్టం మీద గట్టెక్కింది. ఇక 2014 సంవత్సరం శాసనసభ ఎన్నికల్లో అనుభవజ్ఞుడు, పరిపాలనా దక్షుడని చంద్రబాబును మళ్లీ ప్రజలు గెలిపిస్తే ఈసారి ప్రజాకర్షక పథకాల వల్ల ప్రజలపై పెరుగుతున్న పన్నుల భారం, సమాజంలో పెరిగే అవినీతి, అక్రమాల గురించి ప్రజలను చైతన్యపరచకుండా గతంలో వలె పరిపాలనపై దృష్టి సారించకుండా తాను కూడా సంక్షేమ పథకాల మాయలో కుల కార్పొరేషన్‌లు,ఉద్యోగ, మైనారిటీ, వంటి వర్గాలకు ఎన్నో రాయితీలు ఇచ్చినా ప్రజలు ఓడించారు. వైయస్ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ ప్రకటించినా వారికి ఎరువులు, గిట్టుబాటు ధరల వంటి ప్రధానమైన సమస్యలు తీరకపోగా, వారి ఆత్మహత్యలు ఇంకా పెరిగాయి. క్రాప్ హాలిడేతోపాటు కరెంట్ హాలిడే వచ్చి 2014 సంవత్సరంలో డిటిపి ప్రభుత్వం వచ్చేవరకు చంద్రబాబు చెప్పినట్లు ఒకదశలో విద్యుత్ వైర్లపై బట్టలు ఆరవేసుకునే స్థితి వచ్చింది. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలేమో సామాన్యులకు షాక్ కొట్టే విధంగా పెరుగుతున్నాయి. ఏ ప్రభుత్వాలయితేలైనా ఉచిత పథకాలైనా ఎటువంటి ఆసరా,సంపద, సంపాదన లేనినిరుపేదలకే దక్కాలి. గతంలో పేదల పింఛను 200 రూపాయలున్నప్పుడు ఎంతో మంది తీసుకోవడం నామోషీగా భావించారు. ఇప్పుడు రెండువేల రూపాయల నుంచి మూడువే రూపాయలకు అంటూ పెంచుతుంటే కోటీశ్వరులు, లక్షల రూపాయలు సంపాదించే వారి తల్లిదండ్రులు కూడా ఎగబడుతున్నారు. మనదేశం ఐటి, ఆటో, రియల్ ఎస్టేట్ గాల అనూహ్య వృద్ధితో ఆర్థికంగా ఎదిగినా సామాజికంగా ఇంకా ఎదగలేదు. పెద్దలు తాముకష్టపడి పిల్లలను చదివిస్తే మొదట బాధపడినా పెరిగి ప్రయోజకులైన పిమ్మట తమపెద్ద గురించి నలుగురితో గొప్పగా చెప్పుకుంటారు కానీ అక్రమార్జనుల సంతానం చెప్పుకోలేరు.అలాగే ప్రజలుకూడా మొదట సణుక్కున్నా పరిపాలనలో మంచిమార్పు కనిపిస్తే తప్పక ఆదరిస్తారు. ఇక పన్నుపోట్లలో మనరాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. క్రమశిక్షణ లేని జాతిపునాది లేని భవనం వంటిది.ఎవరూ కోరని అనుచిత పథకాలవల్ల ఈమధ్య మనసమాజంలో అవినీతి, అక్రమాలు, ప్రజల్లో బాధ్యతారాహిత్యం,పాశ్చాత్య విలాససంస్కృతి, తాగుడు, గంజాయి వంటి దుర్వ్యసనాలు బాగా పెరిగి వాటికి బానిసలై తల్లిదండ్రులు, భార్యాబిడ్డలను కూడా కిరాతకంగాచంపే ఉన్మాద స్థితికి దిగజారిపోతున్నారు. ఈ పంచుడు పథకాలతో కొందరు అనుచిత లాభం పొందుతుంటే పెరిగిపోతున్న పన్నుల భారంతో ప్రజల నడ్డి విరుగుతుంది.మన రాష్ట్రంఒడిశా, బీహార్, త్రిపుర రాష్ట్రాల కంటే వెనుకబడిలేదు. కనుక మన నేతలుకూడా ఆదర్శంగా, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ బహిరంగసభలు, పాదయాత్రలకు వచ్చే జనసమూహాలను చూసి ఉబ్బిపోయిఅనుచితమైన హామీల్వికుండా,ప్రజాకర్షక పథకాలవల్ల భారీగా పెరిగిన అదనపు పన్నుల భారం తగ్గిస్తామని, బీహార్, కేరళరాష్ట్రాల్లోవలె మద్యపానం,మత్తుపదార్థాలను సాధ్యమైనంత వరకు నియంత్రిస్తామని హామీలిస్తేఅవి సమాజం మొత్తానికి ప్రయోజనమే. ●

# తెలంగాణలో కీలకం కాబోతున్న 'బిసి' అజెండా!

డాక్టర్ కందగట్ల శ్రవణ్‌కుమార్

వచ్చే ఆరు నెలల్లో తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని అధికార,ప్రతిపక్షాల పార్టీలు ఇచ్చే వివిధ హామీల్లో వెనుకబడిన వర్గాలను (బిసి) ఆకట్టుకునే విధంగా, వారి ఓటు బ్యాంకుని పొందాలనే దిశగా పలు ప్రతిపాదనలు, డిక్లరేషన్ల పేరిట వారి హామీలను విడుదల చేస్తున్నాయి. కర్ణాటక ఎన్నికల్లో కుల సమీకరణాలే కాంగ్రెస్ విజయానికి కీలకం కావడంతో రాష్ట్రంలోనూ అదే తరహాలో ముందుకెళ్లాలని రాష్ట్రంలో అన్నిపార్టీలు ఆలోచనలు చేస్తున్నాయి. ఆ దిశగా రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి అనుసరించాల్సిన వ్యూహాలు, ఎత్తుగడలపై ఇప్పటికే కసరత్తును మొదలుపెట్టాయి. ఇందులో భాగంగా కుల సమీకరణాలపైనే ప్రధానంగా ఫోకస్ పెట్టాయి. తెలంగాణ సమగ్రకుటుంబ సర్వే-2014 ప్రకారం, రాష్ట్ర జనాభా 3.63కోట్లు ఉండగా, అందులో సగానికిపైగా వెనుకబడిన తరగతుల వారేనని (బిసిలు) సర్వే తేల్చింది. మొత్తం బిసిల జనాభా 1,85,61,856 లక్షలు (51.08శాతం).ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 136బిసి కులాలుండగా తెలంగాణ రాష్ట్రంలో అవి 112కులాలకు తగ్గాయి.ఇంత పక్కాగా బిసిల జనాభా తేల్చటం ఇదే మొదటిసారిగా సర్వే తేలిపింది. తెలంగాణ జనాభాలో 52 శాతంపైగా వెనుకబడిన తరగతికి చెందిన వారు ఉన్నారు. వీరి ఓట్లే రాబోయే ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించేది. ఒకవైపు తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలే టార్గెట్‌గా వ్యూహాలను రూపొందిస్తున్నట్లు తెలుస్తుంది. వాటి ఆధారంగా సర్కారుపై పోరాడుతూనే, ఆయా కులాల ఓటర్లను ఆకర్షించేందుకు ఎత్తుగడలు వేస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రధానంగా వెనుకబడిన వర్గాలను టార్గెట్ చేస్తున్నట్లు కనిపిస్తుంది. ఇక అధికార పార్టీ అయిన బిఆర్‌ఎస్ పాలనలో వివిధ కులవృత్తులను ఆదుకునే విధంగా పలు పథకాలను, విధానాలను అమలు చేస్తున్నామని, బిసిల ఓటుబ్యాంకు మద్దతు ఉందనే ధీమాలో ఉంది. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తులనే నమ్ముకొని జీవిస్తున్న వారికి రూ. లక్ష వరకు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన విధివిధానాలపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. గతంలో రైతు బీమాపథకం తరహాలో చేనేత, కల్లుగీత కార్మికులకు బీమా పథకాలను, గొర్రెల పెంపకం యూనిట్లకు నగదు బదలీ ప్రకటించింది. కుల సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని బిఆర్‌ఎస్ పార్టీ నాయకులకు పేర్కొంది. బిసి బంధు అమలు ప్రతిపాదనల దశలోనే ఉంది. కేంద్రంలో బిసి ప్రధాన మంత్రిని చేసిన బిజెపి రానున్న ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని బిసి కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పిస్తామని, విదేశాల్లో చదివే బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్ పద్ధతిలో ఆర్థిక సాయం అందిస్తామని,




నామినేటెడ్ పదవుల్లోనూ బిసిలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఎన్నికల్లో గెలిచి రాలేని కులాలకు పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని బిసి డిక్లరేషన్ పేరిట ఒకపబ్లిక్ మీటింగ్‌లో అనధికారికంగా చెప్పారు. ఇక కాంగ్రెస్ కర్ణాటకలో బిసికులాల జనాభాను లెక్కిస్తామని, 50శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని, వారి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చాలా సభల్లో ప్రకటించడం వంటివి పార్టీ గెలుపునకు దోహదంచేశాయి. కర్ణాటకలో ఎస్సీ,ఎస్టీలనూ ఆ పార్టీ కలుపుకొని ముందుకెళ్లింది. ఇప్పుడు తెలంగాణలోనూ ఈ ఫార్ములాపైనే పార్టీ కాంగ్రెస్ దృష్టి పెట్టినట్లు తెలుస్తున్నది. ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వంలో ఒకవర్గానికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారంటూ కొందరు నేతలు అసంతృప్తితోఉన్నారు. ఇతర సామాజిక వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. రాష్ట్ర నాయకత్వంతోపాటు జాతీయ నేతలూ దీనిపై దృష్టి సారించినట్లు తెలుస్తున్నది. పార్టీలో బిసిలు, ఎస్సీలు, ఎస్టీలకు సముచిత స్థానం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తున్నారు. కర్ణాటక ఎన్నికల్లో మైనారిటీ ఓట్లతోపాటు జనాభాలో 17శాతానికిపైగా ఉన్న బిసిలైన లింగాయత్‌ల ఓట్లుకూడాకాంగ్రెస్‌కు మళ్లడం ఆపార్టీకి కలిసి వచ్చింది. తెలంగాణలో కూడా ఇక్కడి బిసిలను ఆకర్షించేలా అలాంటి ఫార్ములానే ఫాలో అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో అన్నివర్గాల వారిని ఆకర్షించేలా గత యేడాది రైతు డిక్లరేషన్, ఇటీవల యూత్ డిక్లరేషన్ కూడా ప్రకటించింది.ఇప్పుడు ఇదేతరహాలో వివిధ కులాలవారీగా డిక్లరేషన్లు ప్రకటించే పనిలోఉంది. ప్రస్తుతం తెలంగాణ శాసనసభలో బిసి ఎమ్మెల్యేలు 21మంది మాత్రమే ఉన్నారు.జనాభా దామాషా ప్రకారం 65 మంది ఎమ్మెల్యేలు ఉండాలని మొదటి నుండి వెనుకబడిన వర్గాల వాదన. కొన్ని కులాలకు సంబంధించిన కులాల ప్రాతినిధ్యం శాసనసభలో లేకపోవడం, వారిని అధికార,విపక్షాలు కూడా నిర్లక్ష్యం చేయడం ప్రస్తుత రాజకీయాలలో అన్ని పార్టీలకు నష్టమే. వెనుకబడిన వర్గాల్లో ఆర్థికలేమి, రాజకీయ సాధికారత లేకపోవడం, ప్రధానంగా బిసిల్లో ఐక్యత లేకపోవడమే అనే వాదనలు ఉన్నాయి. అలాగే బిసి వర్గాల్లో ఒకరికి టికెట్ ఇస్తే మిగతా వారు సహకరించరని భావన కూడా ఉంది. ఏదిఏమైనా వచ్చే తెలంగాణ ఎన్నికల్లో బిసి ఎజెండానే కీలకం కానుంది. ఎందుకంటే వారి జనాభా అధికం. బిసిలను ఆకర్షించి వారిఓట్లను పొందాలని అన్ని పార్టీలు చూస్తున్న మొత్తం అసెంబ్లీ సీట్లలో సగం వెనుకబడిన వర్గాలకు ఇచ్చి, అత్యధిక వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం వహించేలా ఉండాలని, బిసి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తే వెనుకబడిన వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికై రచించే విధానాలు, రాజకీయ సాధికారత పొందే విధంగా ఇచ్చే హామీలు, దళితబంధు లాంటి పథకం బిసిలకు కూడా వర్తింపు లాంటి అంశాలు మాత్రమే వచ్చే ఎన్నికల్లో పలు పార్టీల గెలుపునకు కారణాలు అవుతాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. తెలంగాణలో ప్రస్తుతం అన్ని పార్టీలు కులాల వారీగా, వివిధ వర్గాల వారీగా పలు డిక్లరేషన్లు ప్రతిపాదిస్తున్నప్పటికీ ప్రజలు ఎవరిని అధికారంలో డిక్లేర్ చేస్తారో అనే అయోమయం అన్నిపార్టీల్లో ఉంది. ●

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం, 23 మే, 2023




# సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన కాయల

విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

మచిలీపట్నం పోర్టు నిర్మాణానికి విచ్చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. బందరు ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తున్న జగనన్న ప్రభుత్వం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రూ.5.156 కోట్ల వ్యయంతో చేపట్టనున్న మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను కృష్ణా జిల్లా మచిలిపట్నం మండలం మంగినపూడిలో నేడు ప్రారంభించనున్న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రా ష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన అతిపెద్ద తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు మనందరి ప్రభుత్వం సుమారు 16,000 కోట్ల వ్యయంతో రామాయపట్నం, మచిలీపట్నం మూలపేట, కాకినాడ, గేట్‌వే పోర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.

## ఆర్థిక అసమానతల తగ్గింపు కన్నా పేదరిక నిర్మూలనకే ప్రాధాన్యం

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

ప్రపంచంలో ఇంకా సూటిగా చెప్పాలంటే భారతదేశంలో పేదరికం చెప్పుకోదగ్గ సా ్ధయిలో తగ్గుతున్న నేపథ్యంలో అదే సమయంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలపై ఇప్పుడు చర్చ కేంద్రీకృతమౌతోంది. దేశంలో దారిద్ర్యం మాయమౌతున్న క్రమంలో ప్రజల్లో ఆర్థిక వ్యత్యాసాలు వృద్ధి చెందడం అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తు ందని కొందరు ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. కిందటి దశాబ్దంలో (2011-2011) ఇండియాలో వరుసగా 2014, 2015లో అనావృష్టి పీడించింది. 2020-22 మధ్య కోవిడ్-2019 మహ్మారి దేశాన్ని అతలాకుతలం చేసింది. ఫలితంగా పేదరిక నిర్మూలన లక్ష్ యం అనుకున్నంతగా ముదుకు సాగలేదు అని సదుద్దేశంతో అమలు చేసిన పెద్ద నోట్ల రద్దు, వస్తుసేవల పన్ను (జీఎస్టీ) దశాబ్ద చివర్లో ఆర్థిక వ్యవస్థను కొంత ఇబ్బంది పెట్టినా తర్వాత ఆర్థికరంగం తిరిగి ప్రగతిపథంలో పయనించింది. ఇప్పుడు పారిశ్రామిక దేశాల్లో మాదిరిగానే ఇండియాలో కూడా ఆర్థిక అసమానతలు కొట్టోచ్చినట్టు కనిపిస్తున్నాయనే మాటలు అక్కడక్కడా వినిపిస్తున్నాయి. గత మూడు దశాబ్దాల్లో ఆర్థిక ప్రపంచీకరణ వల్ల అత్యధిక దేశాల్లో పేదరికం గణనీయంగా తగ్గింది. పూర్వం వర్ధమాన దేశంగా ముద్రపడిన ఇండియాలో దారిద్ర్యం మున్నెన్నడూ కనీవినీ ఎరగని స్థాయిలో అందరించింది. కాని, కోవిడ్ మహామ్మరి ఫలితంగా ప్రపంచంలో ఆర్థిక అసమానతులు తీవ్రస్థాయిలో చేరుకున్నాయని ప్రపంచ ఆర్థిక అసమానత నివేదిక 2022 మధ్య నుంచి ప్రపంచంలో అత్యంత ధనవంతులైన ఒక శాతం జనాభా ప్రపంచంలో 38 శాతం సంపదను తమ చేతుల్లోకి తెచ్చుకోగలిగారు 2020 తర్వాత ఇదే ధోరణి తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది.

**పేదరిక నిర్మూలనే మొదటి లక్ష్యం కావాలి అసమానతలు తర్వాత రూపుమాపవచ్చు!**

ఆర్థిక అసమానతలు రూపుమాపడం కన్నా కన్నా ఇండియాకు పేదరికం నిర్యూలనే ప్రధాన లక్ష్యంగా ఉండాలని నీతి ఆయోగ్ మాజీ ఉపాధ్యక్షుడు ప్రపంచ ప్రఖ్యాత ఆర్థికవేత్త అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ అరవింద్ పనగఢియా ఇటీవల ఓ ఇంగ్లీషు దినపత్రిక మిగతా 7లో

# ప్రతి ప్రభుత్వ భవన నిర్మాణంలో సీఎం జగన్ నాణ్యత ప్రమాణ ముద్ర కనిపించాలి

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు





విశాఖపట్నం, మే 22 ప్రభాతవార్త


చీడికాడ మండలంలోని జి కొత్తపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పంచాయితీరాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు 79.30 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాధాన్యత భవనలైన గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రం విలేజ్ హెల్త్ క్లినిక్‌లను స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి ప్రారంభించిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు. అనంతరం భవనాలను పరిశీలించి నిర్మాణంలో ఉన్న లోపాలను గమనించి గుత్తేదారుని హెచ్చరించారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు ముఖ్యమని, సీఎం జగన్ పరిపాలన వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పు 4లో భాగంగా గ్రామల నుంచి ప్రజలకు సేవలందించే భవనాలు పది కాలాలు పటిష్టంగా ఉండాలనిఆయన అన్నారు. ఎస్సీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు ఆవిష్కరించారు. జల్ జీవన్ మిషన్ ద్వారా 95 లక్షల రూపాయలను మంజూరు, కోల్లువాని కళ్ళలకు అదనంగా మరో 35 లక్షల రూపాయలను మంజూరు చేశామని ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని 525 ఇళ్లకు కొళాయిలు నిర్మాణం కొరకు సర్వం సిద్ధం చేశామని తెలిపారు. శిధిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు 2530 మందికి సంక్షేమం ద్వారా 18 కోట్ల రూపాయల లబ్ధిని చేకూర్చమని ఆయన తెలిపారు. జగనన్న ఇళ్ళలో భాగంగా గ్రామంలో 87మంది లబ్ధిదారులకు సొంత గృహాలు మంజూరు తెలిపారు. నిర్మాణం పూర్తియిన 34 ఇళ్లకు ఉచితంగా కరెంట్ మీటర్లు అందజేత విద్యుత్ డ్రైనేజీ సిసి రోడ్లుకు మరమ్మత్తులకు కావలసిన 20 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని విద్యుత్ సమస్యలపై సరిగా స్పందించని మండల విద్యుత్ అధికారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు వైఎస్సార్ యంత్ర సేవలో భాగంగా గ్రామంలోని రైతులకు మినీ ట్రాక్టర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు జెడ్పీటీసీ అనురాధ మండలం ఎంపీపీ కురాచ జయమ్మ, గ్రామ స్థాయి అధికారులు నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల చెంతకే తిరుమల సేవలు

**- ఏజెన్సీలో భక్తులకు శ్రీవారి దర్శనం ప్రారంభం**

**- రంపచోడవరంలో ఆగమోక్తంగా శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ మహాసంప్రోక్షణ**


7లో



# వైసీపీలో చేరిన టీడీపి మాజీ సర్పంచ్



విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

చీడికాడ మండలంలోని కొత్తపల్లికి చెందిన టీడీపీ మాజీ సర్పంచ్ కంటిపాము అచ్చియమ్మతోపాటు మరో పదిమంది టీడీపీ కార్యకర్తలు రాష్ట్ర ఉపమఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సమక్షంలో వైసీపీలో చేరారు. వారికి వైసీపీ కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సమక్షంలో వైసీపీలో చేరారు. వారికి వైసీపీ కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న పథకాలు మెచ్చి ఇతర పార్టీ నుంచి నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు వైసీపీలో రావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ రాజబాబు, ఎంపీడీసీ నాగమణి, వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 53 ఫిర్యాదులు

### స్వయంగా కార్యక్రమాన్ని నిర్వహించిన సీపీ త్రివిక్రమ వర్మ


7లో

# ద్వారకా పోలీసుల నిర్లక్ష్యం..!

**- పోలీస్ స్టేషన్ నుంచి గంజాయి నేరస్తులు పరార్**

**- రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు**



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీసుల పని తీరు మరోసారి తేటతెల్లం అయ్యింది. గంజాయి కేసులో దొరికిన నిందితులను పోలీస్ స్టేషన్లో ఉంచినప్పుడు చాలా అప్రమత్తంగా విధులు నిర్వహించాలి. కానీ నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తే నేరస్తులు పరారయ్యే అవకాశాలు ఎక్కువే. ఇలాంటి ఘటనే విశాఖ నగరంలోని ద్వారకా పోలీస్ స్టేషన్లో వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి ద్వారకా పోలీసులకు తమిళనాడుకు చెందిన వి.సురేష్ (22), త్రిమూర్తి (23)లు అనే ఇద్దరు గంజాయి నిందితులు 7 కేజీల గంజాయితో ఆదివారం పట్టుబడ్డారు. నిందితులద్దరిని ద్వారకా పోలీస్ స్టేషన్లో బేడీలు వేసి నిర్బంధించారు. అయితే పోలీసులను నమ్మించి వారిద్దరూ ద్వారకా పోలీస్ స్టేషన్ నుంచి ఆదివారం రాత్రి పరారయ్యారు. బేడీలతో పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రతేక బృందాలు రంగంలోకి దిగి గాలింపు చేపట్టారు. ఇటీవల నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో ఓ నిందితుడు పోలీసుల కళ్ళు కప్పి పారిపోయిన సంగతి తెలిసిందే. ఆ ఘటన మరువక ముందే ద్వారకా పోలీస్ స్టేషన్లో నిందితులు పరారవ్వడం పోలీసుల నిర్లక్ష్యానికి తార్కాణంగా నిలుస్తుంది.

## జనన ధృవీకరణ జారీ చేయకపోతే సర్వీస్ నుంచి తొలగింపు

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్


8లో

## త్రీడీ మోడల్‌లో వరహా నర్శింహాని ఆలయం

### సూక్ష్మ కళాకారునికి 'చంద్రమానస' ఆలయాధికారులకు అందజేత

### విద్యార్థిని అభినందిన ఆలయాధికారులు


7లో

## జీవీఎంసీలో స్పందనకు 78 వినతులు

### నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలులో స్పందన కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ నిర్వహించారు. ఈ మిగతా 7లో

## ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించని ప్రభుత్వం

మాకవరపాలెం మే 22 ప్రభాతవార్త



ఉపాధి కూలీలకు వేసవి అలవెన్సులు ఇచ్చేవరకూ వదిలేతి లేదని కూలీలు తరుపున జనసేనపార్టీ పోరాటం సాగిస్తుందని నర్సీపట్నం నియోజవర్గ జనసేన ఇన్‌చార్జి రాజా సూర్యచంద్ర అనా న్నరు. ఈమేరకు సోమవారం మండలంలోని తూటిపాల గ్రామంలో జనసేన నాయకులు పైలకొండబాబు అధ్వర్యంలో జనంకోసం-జనసేన కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా తూటిపాలలోని ఇంటికి వెళ్లి జనసేన పార్టీ ప్రజల సమస్యలపై ఏవిదంగా స్పందిస్తుందో ప్రజలకు తెలియజేసారు. ఈసందర్భంగా ఉపాధిపనులు చేస్తున్న కూలీలు వద్దకు వెళ్లి జనసేన నాయకులు వారికి మంజిక ప్యాకెట్లు పంపిణి చేసారు. ఈసందర్భంగా జనసేన ఇన్‌చార్జి సూర్యచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాదికూలీలకు రావలిన రాయితీలు ఇవ్వడం లేదన్నారు. మండుడెండలో ఉపాధి కూలీలు పనిచేస్తుంటే వీరికి కనీస అవసరాలు తీర్చలేని స్థితిలో ఉందని సూర్యచంద్ర విమరి ్శంచారు. వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి పూర్తిస్థాయిలో కుంటుపడిందని ఈప్రభుత్వానికి చమరగీతం పాడాలని అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలునెత్తిన మోయలేని భారం మోపిన ముఖ్యమ ంత్రి జగన్మోహన్‌రెడ్డి నిత్యవసర వస్తువుల ధరలు విఫరీతంగా పెరిగిపోయినా పట్టించుకోలేదన్నారు. కరెంటు చార్జీలు బస్సు చార్జీలు ఘణనీయంగా పెరిగిపోవడమే కాకుండా గ్యాస్ ధర సామాన్యలు కుటుంబాల్లో అధిక భారమయ్యిందన్నారు. జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు ప్రజా సమస్యలుపై ప్రజలు తరుపున పోరాటం చేసేందుకు జనసేన నాయకులు జనసైనికులు సిద ్ధంగా ఉన్నారని సూర్యచ ంద్ర తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అద్దేపల్లి గణేష్ స్థానిక నాయకులు కామిరెడ్డి అర్జున నక్కాగోవిందు ప్రసాద్ కామిరెడ్డి శ్రీను పైలనాయుడు నగిశెట్టి గోవింద నమ్మిరమణరాజు కర్రి సంతోష్ గొలుగొండ మండలం జనసేన సీనియర్‌నాయకులు వేగబలి శివ పాలుపర్తి సూరిబాబు తూటిపాల ప్రజలు జనసైనికులు పాల్గోన్నారు.

## గొడ్డిచెర్లలో వరల్డ్ ప్రిఎక్లాంప్సియా డే కార్యక్రమం

నక్కపల్లి, మే 22 ప్రభాతవార్త



గొడ్డిచెర్ల వైద్యాధికారిణి డాక్టర్ సుకన్యఆధ్వర్యంలో నక్కపల్లిలో వరల్డుప్రిఎక్లాంప్సియా డే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గుర్రపువాతం, వ్యాదివల్ల వచ్చేనష్టాలు తద్వారా గర్భిణీమహిళలలో వచ్చే అధికరక్తపోటు, కాళ్ళవాపులు, ఫిట్సు ఆకస్మికమరణాలు సంభవిస్తాయని గర్భిణీమహిళలు ముందుగా గుర్తించి ఆసుపత్రిలో అవసరమైన పరీక్షలు చేసి చికిత్స అందిస్తే గుర్రపువ్యాదిగ్రస్తులైన గర్భిణీమహిళలు సుఖప్రసవం జరగడంతో తల్లిబిడ్డలను సురక్షితంగా కాపాడుకోవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్యభోదకుడు ఎంఎస్‌విప్రసాద్, సిహెచ్‌ఓ కుమారి, ఆరోగ్యవిస్తరణాధికారి రామకృష్ణ, పిహెచ్‌ఎన్‌లీలాకుమారి, ఆరోగ్యపర్యవేక్షకులు శ్రీను, మెర్సీరాణి, చిన్నమ్మలు, పార్వతి, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంతస్థలాల్లో గృహాలు నిర్మించుకునే

### వారి సమస్యలను పరిష్కరిస్తాం - హౌసింగ్ ఎఈ డిఏరాజు



నక్కపల్లి, మే 22 ప్రభాతవార్త

నక్కపల్లిమండలంలో జగనన్న ఇళ్ళకోలనీలకు సంభందించి సొంతస్థలాల్లో గృహాలు నిర్మించుకునే వారికి ఎటువంటి సమస్యలు ఉన్నా మండలస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని హౌసింగ్ ఎఈ డిఏరాజు చెప్పారు. సోమవారం ఆయన నక్కపల్లిలో స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ హౌసింగ్ మెటీరియల్ అలాగే పెండింగ్‌లో ఉన్న బిల్లులు లేఅవుట్లలో ఉన్నటువంటి ఇతరసమస్యలను గ్రామ సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్లకు తెలియచెయ్యాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో మండల ఏఈ కార్యాలయంలో కూడా సంప్రదించవచ్చునని తమ పరిధిలో పరిష్కారం అయ్యే సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్థానని ఏఈచెప్పారు. తమపరిధిలో లేని సమస్యలు ఉంటే వాటిని గుర్తించి జిల్లాస్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్థానని హామీ ఇచ్చారు. ప్రతిసోమవారం గ్రామస్థాయిలో మండలస్థాయిలో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని మండలంలో ఉన్న హౌసింగ్ లబ్దిదారులు సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు.

## విద్యార్థి దశ నుంచే ప్రకృతిని పరిరక్షించుకునేలా

### మంచి ఆలోచనలనుచేయాలి - ఎన్‌విఎస్ ఆచార్యులు

నక్కపల్లి, మే 22 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయంలో వేసవివిజ్ఞానశిబిరం శిక్షణా కార్యక్రమంలో భాగంగా గ్రంధాలయాధికారి కెజనార్థన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీవవైవిద్య దినోత్సవం కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈశిభిరానికి నక్కపల్లి హైస్కూలు ఉపాధ్యాయుడు ఎన్‌విఎస్ ఆచార్యులు పాల్గొని చిన్నారులకు జీవవైవిద్యం పరిరక్షణపై అనేక అంశాలను తెలియచేసారు. మన జీవనశైలిని మార్చుకోవడంతో పాటు రసాయనిక కాలుష్యాన్ని అరికట్టి భూతాపాన్ని తగ్గించాలన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. విద్యార్థి దశనుండే పకృతిని పరిక్షించుకునేలా ఆలోచనలను చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కమిటీసభ్యులు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగజ్జీవన్‌రామ్‌విగ్రహం వద్ద షెడ్ ఏర్పాటుచేస్తా

### జనసేన పార్టీ రాష్ట్రకార్యదర్శి బోడపాటి శివదత్



నక్కపల్లి, మే 22 ప్రభాతవార్త

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అలాగే ఎన్నో సేవాకార్యక్రమాలు చేసిన మహనీయుడు మాజీఉపప్రధానమంత్రి బాబూజగజ్జీవన్‌రామ్‌విగ్రహంనకు ఎండ తగలకుండా అలాగే వర ్షంలో తడవకుండా ఉండేందుకు షెడ్‌ఏర్పాటుచేస్థానని జనసేనపార్టీ రాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్ చెప్పారు. సోమవారం నక్కపల్లి మండలం దొంకాడగ్రామంలో బిజేఆర్ దొంకాడయూత్ ఆహ్వానంమేరకు బాబూజగజ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణలో భాగంగా శివదత్‌కూడా పాల్గొన్నారు. బాబూజగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద షెడ్‌ఏర్పాటుచేస్థానని బిజేఆర్ దొంకాడయూత్‌కు హామీ ఇవ్వడంతో వారంతా శివదత్‌కు ఈసంధర్భంగా అభినందనలు తెలియచేసారు.

## 25న టిడిపి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్యశిబిరం

పాయకరావుపేట, మే 22 ప్రభాతవార్త



ఎన్టీఆర్ శతజయంతి సంధర్భంగా మే 25వ తేదీన పాయకరావుపేటలో ఉచితమెగా కంటివైద్యశిబిరం టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు టిడిపి మండలపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు తెలియచేసారు. సోమవారం స్థానిక విలేకరులతో చిట్టిబాబు మాట్లాడుతూ దాసరి గున్నయ్యశెట్టికళ్యాణమండపం వద్ద పేట హైమానేత్రాలయం సూఫర్‌స్పెషాలిటీ కంటిఆసుపత్రి డాక్టర్ శివరాజప్రసాద్ వైద్యబృందం వారిచే ఈనెల 25వ తేదీ ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం రెండుగంటల వరకూ ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహించి ఆఫరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా చేయడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రమహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఉచితమెగాకంటివైద్యశిబిరాన్ని ప్రారంభిస్థారని అన్నారు. ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపుఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు జూరెడ్డిప్రసాద్, రమాకుమారి, కంకిపాటివెంకటేశ్వరరావు, చింతకాయల రాంబాబు, చౌదరి, పల్లావిలియంకేరి, బొందుకాశీవిశ్వనాధం, వేములపూడి అప్పారావు, చిరుకూరిపేర్రాజు, పెదిరెడ్డిపండు ఆది, ముంజులూరిదుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాసాహేబ్‌పేటలో గడప గడపకు మనప్రభుత్వం

పాయకరావుపేట, మే 22 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం మాసాహేబ్‌పేట గ్రామంలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఆధ్వర్యంలో గడపగడపకు మనప్రభుత్వం అనేకార్య క్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళిప్రభుత్వం చేపట్టిన సంక్షేమకార్యక్రమాలను ఎమ్మెల్యే వివరించారు. కొంతమంది ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ కార్యక్రమాలు తమకు అందడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందరికీ ప్రభుత్వం సంక్షేమకార్యక్రమాలు అందిస్తుందని అర్హులైన వారు ఎవరైనా ఉంటే తక్షణమే సంక్షేమకార్యక్రమాలు అందేటట్లు చూస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ, అనకాపల్లి ఉమ్మడి జిల్లాల వ్యవసాయసలహామండలి అధ్యక్షులు చిక్కాల రామారావు, అనకాపల్లిజిల్లాపబ్లిక్‌వింగ్అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటిసి లంకసూరిబాబు, ఇసరపుతాతారావు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాకీఫ్రెండ్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



పాయకరావుపేట రూరల్, మే 22 ప్రభాతవార్త

దివంగత కోరుకొండ రామకృష్ణ ద్వితీయ వర్ధంతి కార్యక్రమం పురస్కరించుకుని రాకీఫ్రెండ్సుక్లబ్ ఆధ్వర్యంలో పాయకరావుపేట వాటర్ క్రాస్‌గ్రౌండు వద్ద క్రికెట్‌పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజయం సాధించిన విజేతలకు బహుమతి ప్రధానం అలాగే టీంనకు క్రికెట్‌బ్యాట్‌లు అందజేశారు. సోమవారం మధ్యాహ్నం పాయకరావుపేట మండలం పెదరామభద్రపురం ప్రాంత సమీపంలో ఉన్న శ్రీసాయిఅన్నపూర్ణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు పండ్లు ఇచ్చారు. అనంతరం వారిస్వగ్రామమైన గొడ్డిచెర్ల కొత్తూరు గ్రామంలో గల నిరుపేదకుటుంబాలను గుర్తించి వారికి 25 కిలోల బియ్యం, కిరాణా, కూరగాయలు పండ్లు పంపిణీచేసారు. రాకీఫ్రెండ్సుక్లబ్‌ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారియొక్క కుటుంభసభ్యులు, స్నేహితులతో పాటుగా రాకీఫ్రెండ్సుక్లబ్‌సభ్యులు ధనిశెట్టిబాబి, గొల్లపల్లినాగు, రవీంద్ర, గెడ్డం చలపతి, సాయి, టిటాని, చందు, నాగబాబు, బాలాజీ, సునీల్, రంగా, క్రికెట్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకంలో 272 ఇళ్ళు మంజూరు

### 112 ఇళ్ళు వివిధ దశలో నిర్మాణ పనులు : హౌసింగ్ ఏఇ చలపతి

రాజవొమ్మంగి, మే 22, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల 19 పంచాయతీల్లో పియంఏవై గ్రామీణ పథకంలో 272 ఇళ్ళు మంజూరు కాగా వాటిలో 112 యిళ్ళు వివిధ దశల్లో నిర్మాణ పనులు జరుగుతున్నాయని మండల గృహ నిర్మాణశాఖ ఏఇ చలపతి తెలిపారు. పంచాయతీలు వారీగా మంజూరు అయిన ప్రభుత్వ పథక యిళ్ళపై ఏఇ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అమీనాబాద్.2 యిళ్ళు, బడదనాంపల్లి.12, చెరుకుంపాలెం. 26, చికిలింత..6, దూసరపాము..10, గడుఒకుర్తి..9, లబ్బర్తి..11, లాగరాయి..05, లోదొడ్డి..22, రాజవొమ్మంగి..26, కొండపల్లి..9, శరభవరం..05, తంటికొండ..32, మారేడుబాక..22, వంచంగి..17, వాతంగి..31 యిళ్ళు మంజూరైనాయన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఇస్తుండగా, వాటిలో ఉపాధిహామీ పథకం ద్వారా 90 రోజులు పనిదినాల పనిచేయాలని అన్నారు. పునాది దశకు 28 రోజులు, గోడలదశకు 34రోజులు, స్లాబ్‌కు 28 రోజులు కలిపి రూ.24,500లు లబ్దిదారునికి ఇవ్వడం జరుగుతుందన్నారు. మిగతా సొమ్ములు లబ్ధిదారుని బ్యాంక్ ఖాతాలో జమచేస్తామన్నారు. మొదటిదశలో ఇంటినిర్మాణ పనుల్లో 70 మందికి ప్రోత్సాహం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆయన వెంట ఉన్నారు.

## స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర ఆలయ ప్రాంగణంలో మజ్జిగ పంపిణీ

చోడవరం, మే 22, ప్రభాతవార్త



స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 34వ రోజు మజ్జిగ పంపిణీలో భాగంగా ఆలయ ధర్మకర్త సొదరి మనవరాలు వెంకటలక్ష్మీ సహస్ర లండన్ వాస్తవ్యులు వారి ఆర్థిక ప్రోత్సాహంతో మానవ సేవయే మాధవ సేవ అను శుభ సంకల్పంతో మజ్జిగ వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి, వడ్డాది నరసింహామూర్తి పంతులు తదితరులు పాల్గొన్నారు.

## 23న టీడీపీ ఆధ్వర్యంలో నిరసన

చోడవరం, మే 22, ప్రభాతవార్త

రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ కోతలు మరియు విద్యుత్ చార్జీలు పెంపును 23న నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను టీడీపీ పార్టీ పిలుపునిచ్చింది. ఈమేరకు చోడవరం నియోజకవర్గ స్థాయి నాలుగు మండల కేంద్రాలలో వున్న విద్యుత్ సబ్‌స్టేషన్‌లో వద్ద నిరసనలు చేయాలి. మండల పార్టీ అధ్యక్షులు మండల కేంద్రాలలో వున్న సబ్‌స్టేషన్ల వద్ద నిరసనలు తెలియజేయాలి. ఈ కార్యక్రమంలో పార్టీలో వివిధ పదవులలో వున్న నాయకులు, మాజీ జెడ్పీటీసీలు మాజీ ఎంపీపీలు సర్పంచ్‌లు ఎంపీటీసీలు మాజీ ఎంపీటీసీలు బూత్ ఇన్‌చార్జిలు యూనిట్ ఇన్‌చార్జిలు క్లస్టర్ ఇన్‌చార్జిలు అనుబంధ విభాల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని పార్టీ ఆదేశించినట్టు తెలియజేశారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్ శిక్షణ

చోడవరం, మే 22, ప్రభాతవార్త



చోడవరం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్సు మరియు ఏడు ఇంగ్ ్లష్ గ్రామర్ చెప్పారు. ఈ కార్యక్రమాన్ని కాలనీలో గల ఎంపీయూపి స్కూల్ ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమం చోడవరం గ్రంథాలయం అధికారిణి జి.తిరుమల కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రాజు



చోడవరం, మే 22, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర క్రికెట్ టోర్నమెంట్ చోడవరం నియోజకవర్గం రావికమతం మండలంలో ప్రారంభ ఉత్సవానికి ముఖ్యఅతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు చోడవరం ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు మండల పార్టీ అధ్యక్షుడు రాజన్న కొండ నాయుడు గ్రామ ప్రెసిడెంట్ మోదినాయుడు, ఎంపీటీసీ నాగేశ్వరరావు మండల తెలుగు యువత అధ్యక్షుడు నాగేశ్వరరావు మండల పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు టోర్నమెంట్‌లో పాల్గొని వివిధ జట్ల సభ్యులతో పరిచయం చేసుకున్నారు.

## అగ్ని బాధిత కుటుంబాలకు టిడిపి వితరణ

చింతూరు మే 22 ప్రభాతవార్త



చింతూరు మండలం బొడ్రాయిగూడెం గ్రామములో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన మిడియం భద్రమ్మ, మిడియం సారయ్య, పులి కన్నయ్య, పులి బ్రమ్మయ్యల కుటుంబాలకు చింతూరు మండలం టిడిపి నాయకులు వితరణ అందజేశారు. ఆ గ్రామానికి చేరుకున్న టిడిపి మండల నాయకులు అగ్ని భాధిత కుటుంబాలను పరమర్శించి వారికి తక్షణం అవసరమైన నిత్యవసర వస్తూవులు, బియ్యం పంపిణి చేశారు. ఈ కార్యక్రమములో మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి , నాయకులు మల్లెల వెంకటేశ్వరరావు, పొదిలి రామారావు, గడ్డం సురేషచౌదరి, శీతల తమ్మయ్య, సాల్మన్‌రాజు, కట్ట శంకర్ శ్యామల రాములుడు , శంకర్ తదితరులు పాల్గోన్నారు.

## అగ్ని బాధిత కుటుంబాలకు అన్నివిధాల ఆదుకుంటాం

### ఎస్టీ కమిషన్ సభ్యులు చిచ్చడి మురళి



చింతూరు మే 22 ప్రభాతవార్త

చింతూరు మండలం బొడ్రాయిగూడెం గ్రామములో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన మిడియం భద్రమ్మ, మిడియం సారయ్య, పులి కన్నయ్య, పులి బ్రమ్మయ్యల కుటుంబాలకు సోమవారం ఎస్టీ కమిషన్ సభ్యులు చిచ్చడి మురళి ,వైసిపి నాయకులు ప్రజా ప్రతి నిధులు భాధిత కుటుంబాలను పరమర్శించి అన్ని విధాల ఆదుకుంటామని హామి ఇచ్చారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి అన్ని రకాలుగా సహయసహకారాలు అందేలా కృషి చేస్తామని హామి ఇచ్చారు. అగ్ని భాధిత కుటుంబాలను పరమర్శించి వారికి తక్షణం అవసరమైన నిత్యవసర వస్తూవులు, బియ్యం పంపిణి చేశారు. ఈ కార్యక్రమములో యంపిపి సవలం అమల, వైస్ ఎంపిపి మేడేపల్లి సుధాకర్(చిన్ని), జేసీయస్ మండల కన్వీనర్ కోట్ల క్రిష్ణ, కో ఆప్షన్ సభ్యులు అక్బర్ .స్థానిక సర్పంచ్ అదితరులు పాల్గోన్నారు.

## తునికాకు కార్మికుల వేతనాలను నేరుగా కల్లాల వద్దే పంపిణీ చేయాలి

చింతూరు మే 22 ప్రభాతవార్త



తునికాకు కార్మికుల వేతనాలను నేరుగా కల్లాల వద్దే పంపిణి చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. తునికాకు సేకరణ డబ్బులు బ్యాంకు ఎకౌంట్ల ద్వారా చెల్లించటం వల్ల ఆలస్యం అవ్వటంతో పాటు చాలా మందికి డబ్బులు రాకుండా పోతున్నాయని, కాబట్టి తునికాకు కార్మికులకు నేరుగా కల్లాల వద్దే చెల్లింపులు జరిగేలా చూడాలని డియఫ్ఓ కార్యలయం వారికి వినతి పత్రం అందజేశారు. ఏడు సంతవ్సరాలుగా పెండింగ్‌లో ఉన్న తునికాకు కార్మికుల బోనస్ డబ్బులను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోస్, మండల కార్యదర్శి సీసం సురేష్, కుంజా సీతారామయ్య, సోడె రెడ్డి, సోయం నారాయణ, రాజులు .నారాయణ, గంగరాజు తదితరులు పాల్గోన్నారు.

## నేడు పాడేరు ఎస్‌ఈబి స్టేషన్‌లో

### 28 వాహనాలకు బహిరంగ వేలం పాట

పాడేరు, మ22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఎస్‌ఈబి స్టేషన్‌లో సారాయి ఇతర నేరాల్లో పట్టుబడి సీజ్ అయిన వాహనాలను విశాఖ ఎస్‌ఈబి డిప్యూటీ కమీషనర్ ఉత్తర్వులు మేరకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అసిస్టెంట్ ఎన్‌ఫోర్సుమెంట్ సూపరిండెంట్ పర్యవేక్షణలో ఈనెల 23వ తేదీన పాడేరు ఎస్‌ఈబి స్టేషన్ వద్ద 28వాహనాలకు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నామని పాడేరు ఎస్‌ఈబి స్టేషన్ సర్కిల్‌ఇన్‌స్నెక్టర్ సంతోష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బహిరంగ వేలం పాటలో పాల్గోన దలచినవారు వారి యొక్క ఆధార్‌కార్డు వెంట తీసుకురావాలని అలాగే వేలంలో పాల్గోన దలచిన వ్యక్తులు బయానా సొమ్ముగా ఐదు వేల రూపాయలను చెల్లించాలని అత్యధిక బిడ్డరు పూర్తి సొమ్మును జిఎస్‌టితో పాటు అదే రోజు తప్పని సరిగా చెల్లించాలని సిఐ సంతోష్ స్పష్టం చేసారు.

## ఈనెల 31న గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్

### నేటి నుంచి 26వ తేదీ వరకూ దరఖాస్తుల స్వీకరణ

పాడేరు, మే 22, ప్రభాతవార్త

జిఒ నెంబర్ 33 ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజన సంక్షేమశాఖ నందు పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు కల్పించుటకు ఈనెల 23వ తేదీ నుంచి 31వ తేదీ వరకూ అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసారని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావునా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల అనగా పూర్వపు విశాఖపట్నం జిల్లా అనగా ప్రస్తుతం అనకాపల్లి, విశాఖపట్నం, మరియు అల్లూరిసీతారామరాజు జిల్లాలో గల ఉపాధ్యాయులు ప్రస్తుతం పనిచేస్తున్న ప్రాంతాల్లో 30.4.23 తేదీ నాటికి 2 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసినా వారు ధరఖాస్తు చేసుకొనుటకు అర్హులని పిఒ తెలిపారు. ఎవరైతే 5సంవత్సరాలు 30.4.2023 నాటికి సర్వీసు పూర్తి చేయబడి ఉన్నారో వారు తప్పని సరిగా బదిలీ కాబడునని కావునా అర్హత గల ఉపాధ్యాయులు ఈ దిగువ తెలియజేసిన తేదీల ప్రకారం బదిలీలకు గాను షెడ్యూల్ విడుదల చేయడం జరగిందని పిఒ అభిషేక్ తెలిపారు. తమ తమ ధరఖాస్తులను ఈనెల 23వ తేదీ నుంచి 26వ తేదీ సాయంత్రం 5గంటల లోపు పాడేరు గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు కార్యాలయానికి అందజేయాలని పిఒ స్పష్టం చేసారు. తాత్కాలిక మెరిట్‌జాబితాను 27వ తేదీన ప్రచురించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 28వ తేదీన అభ్యర్థులు అభ్యంతరాలను చెప్పుకోవచ్చని తుది మెరిట్‌జాబితా ఈనెల 29వ తేదీన వెల్లడించడం జరుగుతుందన్నారు. 31వ తేదీన పాడేరు ఐటిడిఎ సమావేశ మందిరంలో బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ తెలిపారు.

## 24న గిరిజన సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న 8 గ్రేడ్-2

### హెడ్‌మాస్టర్ పోస్టుల భర్తీకి కౌన్సెలింగ్

పాడేరు, మే 22, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల పూర్వపు విశాఖ జిల్లా ప్రస్తుత అనకాపల్లి, విశాఖ మరియు అల్లూరిసీతరామరాజు జిల్లాలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు యందు ఖాళీగా ఉన్న 8 గ్రేడ్-2 హెడ్ మాస్టార్ పోస్టులు బదోన్నతిపై భర్తా చేసేందుకు గాను గతంలో పక్టిఫికేట్లు వెరిఫికేషన్ పూర్తి చేసిన స్కూల్ అసిస్టెంట్ల కేడర్ ఉపాధ్యాయులు ను పదోన్నతి పొందుటకు గానూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ అనుసరించిన ఈనెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సమక్ష ంలో కౌన్సెలింగ్ జరగనుందని ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ పేరిట సోమవారం ఒక ప్రటనలో పేర్కొన్నారు. కావునా సదరు ఉపాధ్యాయులు కౌన్సెలింగ్ హాజరుకావాలని పిఒ సూచించారు.

## నేడు గిరిజన గ్రామాల్లో ఆంథ్రాక్స్ వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం

### ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు - డాక్టర్ గణేశ్వరరావు



అరకులోయ, మే 22, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని గన్నెల పంచాయతీ పరిదిలో ని గిరిజన గ్రామాల్లో నేడు మంగళవారం నాడు ఆంథ్రాక్స్ వ్యాధి నిరోధక టీకాలు కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు అరకులోయ ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ గణేశ్వరావు తెలిపారు. దీనిలో బాగంగా సోమవారం అరకులోయ ప్రాంతీయ పశువైద్యశాల కార్యాలయం వద్ద సచివాలయ పశుసంవర్ధక సహాయకులు, సిబ్బంది తో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గణేశ్వరావు మాట్లాడుతూ గత మార్చి నెలలలో అరకులోయ మండలం గన్నెల పంచాయతీ పరిదిలో ఆంథ్రాక్స్ వ్యాధి ప్రబలిందన్నారు. ఈనేపథ్యంలో తడక, పొలంగుడ, పాడు కాగువలస, పెదవలస, తోటవలస, పూజారిబంద, కందులగుడ్డి గిరిజన గ్రామాల్లో ఉన్న పశువులు అన్నింటికి ఆంథ్రాక్స్ వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. మూగజీవాలు కలిగిన ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, పశువులకు ఆంథ్రాక్స్ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని కోరారు.

## ఏరియా ఆసుపత్రి కార్మికుల సమ్మె విరమణ

అరకులోయ, మే 22, ప్రభాతవార్త



న్యాయమైన డిమాండ్లు సాధన కొరకు సమ్మె బాట పట్టిన అరకులోయ ఏరియా ఆసుప త్రి పారిశుధ్య కార్మికుల సమ్మె కాంట్రాక్టర్ హామి తో సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరావు మాట్లాడుతూ ఈనెల 19 వ తేదీ నుండి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, అరకు, ముంచంగిపుట్టు , చింతపల్లి లో ఆసుపత్రి పారిశుధ్య కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని సమ్మె చేస్తున్న సంగతి విదితమేనన్నారు. ఈ సమ్మెకు సిఐటియు, సిపిఎం, గిరిజన సంఘం తమ సంపూర్ణ మద్దతను తెలియజేసాయని చెప్పారు. అలాగే కార్మికుల న్యాయమైన డిమాండ్లు పై సంబందిత కా ంట్రాక్టర్ తో కార్మిక సంఘం నాయకులతో కలిసి సిఐటియు చర్చలు జరిపినట్లు తెలిపారు. దీనికి కాంట్రాక్టర్ సానుకూలంగా స్పందించడంతో కార్మికులు సమ్మెను విరమించినట్లు తెలియజేసారు. అరకు, పాడేరు పారిశుధ్య కార్మికులకు 5 వందల రూపాయిలు వేతనం పెంచడానికి, ముంచంగిపుట్టు, చింతపల్లి ఆసుపత్రి కార్మికులకు 7 వందల రూపాయిలు పెంచడానికి, ప్రతి నెలా సకాలంలో వేతనాలు చెల్లించడానికి , అదనపు సిబ్బందిని నియమించడానికి కాం ట్రాక్టర్ సమ్మతం తెలిపి, రాత పూర్వకంగా ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. కాగా కార్మికుల డిమాండ్లు నెరవేర్చడంలో కృషి చేసిన కార్మికులకు, సిఐటియు నాయకులు, ఇతర సంఘాల నాయకులకు ఈ సందర్భంగా ఆసుపత్రి పారిశుధ్య కార్మిక సంఘం అభినందనలు తెలియజేసారు.

# ఆర్థిక అసమానతల తగ్గింపు కన్నా పేదరిక నిర్మూలనకే ప్రాధాన్యం

5వ పేజీ తరువాయి

ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. అసలు ఆర్థిక అసమానతలు ప్రతి దేశంలో ఎంతో కొంత పెరుగుతూనే ఉన్నాయి. ఇక ఇండియా విషయానికివస్తే నేను ఎక్కువగా పట్టించుకునేది అక్కడ ఇంకా పూర్తిగా తొలగిపోని పేదరికం నాలెక్క ప్రకారం దేశంలో ఆర్థిక వ్యత్యాసాలు ఆందోళన కలిగించే స్థాయిలో కనబడడం లేదు వాస్తవానికి 2021-22 పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (ఏటా చేసే శ్రామికశక్తులపై అధ్యయనం) చూస్తే భారత్‌లో అసమానతలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ) నగర ప్రాంతాల్లో కేంద్రీకృతమవ్వడం వల్ల ఆర్థిక సంక్షోభాల ప్రావం ఆకాలంలో రవాణా నిర్మాణ, రంగాలపై పడింది దీంతో ధణికవర్గంపై ప్రతి కూల ప్రభావం చూపింది. ఆర్థిక వ్యత్యాసాలు దీని వల్ల కొద్దిగా తగ్గాయి అని పనగఢియా ఈ ఇంటర్వ్యూలో అభిప్రాయపడ్డారు. మొదట దారిద్ర్యం బాగా తగ్గిపోయి పూర్వపు పేదల ఆదాయాలు పెరిగితే ఆర్థిక అసమానతలను తర్వాత రూపుమాపడం కష్టమేమీ కాదనేది అత్యధిక ఆర్థికవేత్తల అభిప్రాయంగా కనిపిస్తోంది అదీగాక ప్రపంచ ఆర్థిక కార్యకలాపాల కేంద్రంగా ఆసియా ఖండం మారుతున్న నేపథ్యంలో భారతదేశానికి అనేక ఆర్థిక అవకాశాలు చేతికందుతున్నాయి. తయారీ సేవల రంగంలో ఇండియాలో ఉత్పత్తి ఎగుమతులు పెంచడానికి కొత్త పరిస్థితులు దోహదం చేస్తున్నాయి. దేశంలో సంపద సృష్టించే కార్యక్రమాన్ని వేగవంతం చేయడం ద్వారా పేదరికం మరింత తగ్గించడానికి అవకాశాలు కనిపిస్తున్నాయిని అంతర్జాతీయంగా ఆర్థిక నిపుణులు అంచనావేస్తున్నారు. ఈ లెక్కన ప్రభుత్వాలు ఆర్థిక వేత్తలు ఆర్థిక అసమానలతపై కాన్ని దారిద్ర్యం నిర్మూలనపైనే ఎక్కువ దృష్టి కేంద్రీకరించడం ద్వారా మన లక్ష్యాన్ని సాధించవచ్చు పేదరికం లేని నవభారతాన్ని నిర్మించవచ్చు.

# గిరిజనుల చెంతకే తిరుమల సేవలు

రంపచోడవరం, మే 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలో టిటిడి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేశారు. అనంతరం ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ సాక్షాత్తు దేశానికే కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చిన అల్లూరి సీతారామరాజు తిరిగిన ఈ ప్రాంతంలో అలానే ఎక్కువ శాతం గిరిజనులు ఉన్న ఈ ప్రాంతంలో కలియుగ ప్రత్యేక్ష దైవం అయిన వెంకటేశ్వరస్వామిని తీసుకొచ్చి ఈ ప్రాంతంలో నివశించే గిరిజనులకు స్వామివారి దివ్య దర్శనం చేసుకోవడానికి ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించిన మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో సుమారు రూ.8 కోట్ల వెచ్చించి ఈ ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ ఆలయంలో ఈరోజు నుంచి ఈ ప్రాంతంలో ఉండే ప్రజలకు తిరుమలలో ఏవిధంగా అయితే దర్శనం కలుగుతుందో అదేవిధంగా అన్నివేలల స్వామివారి దర్శనం చేసుకోవచ్చు అని తెలిపారు. గిరిజనులు, మధ్యతరగతి ప్రజలు తిరుమల వచ్చి స్వామివారిని దర్శణం చేసుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడతారు అనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఆదేశాలతో గిరిజనులకు చేరువలో ఏజెన్సీ ప్రాంతానికే స్వామి వారిని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉండే గిరిజనులకు వివాహ శుభాకార్యలకు వివిధ కార్యక్రమాలు చేసుకోవడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా రూ.2 కోట్ల రూపాయలతో కళ్యాణ మండపం నిర్మాణం చేపడతామని తెలిపారు. గత నెలలో మన్యంజిల్లా సీతంపేట అయిన గిరిజన ప్రాంతంలో కూడా పది కోట్ల రూపాయలతో స్వామివారి ఆలయ నిర్మాణం చేపట్టి, కళ్యాణ మండపం కూడ నిర్మించడమైనదని తెలిపారు. ఈ కళ్యాణ మండపాలలో గిరిజనులు ఉచితంగానే కళ్యాణాలు చేసుకునేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతిరోజు తిరుమలలో స్వామివారికి ఏవిధంగా నైవేద్యాలు ప్రసాదంగా అందిస్తారో అదేవిధంగా ఇక్కడకూడా స్వామివారికి నైవేద్యాలు అందిస్తారని భక్తులకు ఉచితంగా ప్రసాధాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి. మార్గాని భరత్, రంపచోడవరం శాసనసభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి, జేఈవో. వీరబ్రహ్మం. సిఈ నాగేశ్వరరావు, పి ఆర్వో డా.రవి, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, రంపచోడవరం జెడ్పిటిసి పండా లక్ష్మి, ఎం.పి.పి బంధం శ్రీదేవి, సర్పంచ్ కుంజం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో స్పందనకు 78 వినతులు

5వ పేజీ తరువాయి

సందర్భంగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించగా వాటిలో రెండవ జోన్‌కు 10, మూడవ జోన్‌కు 10, నాల్గవ జోన్‌కు 11, ఐదవ జోన్‌కు 12, ఆరవ జోన్‌కు 9, ఏడవ జోన్‌కు 2, ఎనిమిదవ జోన్‌కు 8, జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి 18, ఫిర్యాదులు మొత్తం 78 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన అక్కౌంట్స్‌కు 3, రెవెన్యూ ప్రజారోగ్యానికి 4, టౌన్ ప్లానింగ్‌కు 34, ఇంజనీరింగ్‌కు 27, యుసిడికి 7 ఫిర్యాదులు అందగా వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసికోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరిస్తున్న వినతలు, సలహాలు అంశాలపై విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో తరువాత వారం వచ్చే స్పందన కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నది లేనిది తెలుసుకోవడానికి వీలగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజనీర్ రవికృష్ణ, రాజు, పట్టణ ప్రణాళికాధికారి బి.సురేష్‌కుమార్, కార్యదర్శి నల్లనయ్య డిసి (రెవెన్యూ) ఫణిరామ్, ఇఎ ఏఓ డీసీపీలు పర్యవేక్షక ఇంజనీర్ యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 53 ఫిర్యాదులు

## స్వయంగా కార్యక్రమాన్ని నిర్వహించిన సీపీ త్రివిక్రమ వర్మ

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ సీఎం.త్రివిక్రమ వర్మ స్వయంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో అడ్మిన్ ఏడిసిపి ఎమ్మార్క్ రాజు, ఎస్బీ ఎడిసిపి గంగాధరం, లీగల్ అడ్వైజర్ పి.వి రామకృష్ణలతో కలిసి సీపీ త్రివిక్రమ వర్మ, నగర పోలీసు అధికారులు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ స్వయంగా ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించవలసిందిగా ఆదేశాలిచ్చారు. స్పందనలో ఫిర్యాదుదారులు ఇచ్చిన 53 ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూవివాదాలు, భార్యభర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో గ్రీవెన్స్‌ను నిర్వహించిన ఎమ్మెల్యే వాసుపల్లి

జగదాంబ, మే 22, ప్రభాతవార్త



విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో 27వ వార్డు అశోక్‌నగర్, ఆశీలుమెట్ట ఎమ్మెల్యే కార్యాలయంలో సమ్యల పరిష్కారంకోసం గ్రీవెన్స్‌ను స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ సోమవారం నిర్వహించారు. దీనిలో భాగంగా వైజాగ్ పటం క్లబ్ రెన్యూవల్ చేయాలని ఎమ్మెల్యేని కలిసి శాలువతోసన్మానించి పుష్పగుచ్ఛం అందచేసిన క్లబ్ మెంబర్లు వినతిపత్రం అందజేశారు. దీనిపైవెంటనే స్పందించిన ఎమ్మెల్యే నగర పోలీస్‌కమిషనర్‌తో ఈ విషయాన్ని చర్చించారు. ఆర్కే బీచ్ హాకర్స్ సభ్యులు ఎమ్మెలను కలిసి వారి సమస్యలు విన్నవించగా పరిష్కారిస్తానని హామి ఇచ్చారు. విశాఖ స్మార్ట్ సిటి వైఎస్సార్ ఆటో నగర యూనియన్ ప్రెసిడెంట్ ఖాజావల్లి సభ్యులు వైఎస్సార్ ఆటోనగర్‌కు సంబంధించి సైట్ ఏర్పాటు చేయాలని కోరారు. వెంకటేశ్వరమెట్ట ఎండోఎంట్ సమస్య రిజిష్ట్రేషన్ అయ్యేటట్టు పరిష్కారం చేయాలని కోరిన వెంటనే జిల్లా కలెక్టర్ మల్లికార్జునను స్పందన కార్యక్రమంలో కలిసి సమస్యలుపరిష్కరం చేయాలని వినతిపత్రం అందజేశారు. క్యాస్ట్ సర్టిఫికేట్లు, రెవెన్యూకు సంబంధించిన సర్టిఫికేట్స్ త్వరగా ప్రజలకు మంజూరు చేసి సహకరించాలని మహారాణిపేట ఎంఆర్వో ఆనంద్‌కుమార్‌ని ఎమ్మెల్యే వాసుపల్లి కలిసి చర్చించారు. 30వ వార్డు కోడిపందాల వీధిలో నివసించే ఎల్లాజీ డాన్స్‌లో డీ షో ప్రోగ్రాంలో సెలెక్ట్ అయినప్పటికీ యాక్సిడెంట్‌లో ఎడమ కాలు తీసేయడం వల్ల ఇబ్బందిగా ఉందని జైపూర్‌లెగ్‌కోసం సహాయం చేయాలని కోరగానే వెంటనే సిఎంఆర్‌షాప్ అధినేత మావూరి వెంకటరమణ, లక్కీషాప్ అధినేత రత్తయ్యలతో మాట్లాడి కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీలో ఆర్థిక హాయం అందించాలని కోరారు. కొంతమంది పిల్లల ప్రభుత్వ, ప్రైవేట్‌కాలేజ , స్కూల్స్‌లో ఉచితంగా, కొన్ని ఫీజు తగ్గించేందుకు సిఫార్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి సీనియర్ నాయకులు ఖాజావల్లి, జె త్రిపోతులప్రసాద్, బొడ్డేటిప్రసాద్, వైజాగ్‌పటం క్లబ్ అసోసియేషన్ సభ్యులు రాజపాత్రుడు, సభ్యులు, ఆర్కేబీచ్ హాకర్స్ రమణ, సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, గృహశారధులు తదితరులు పాల్గొన్నారు.

# తీరానికి కొట్టుకొచ్చిన గుర్తుతెలియని మృతదేహం

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ ఎమ్మార్ పేట పోలీస్ పరిధి సీ పెరల్ రెస్టారెంట్, నోవాటెల్ హోటల్ దగ్గర ఉన్న సముద్ర తీరానికి సోమవారం గుర్తు తెలియని మృతదేహం కొట్టుకొచ్చింది. మృతుని వయస్సు 30 నుండి 35 మధ్యలో ఉంటాయని పోలీసులు పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వాళ్ళు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు.

# మీరు సేవకులు... సమాజానికి మీరు అవసరం : ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

## వార్డు వాలంటీర్లకు సత్కారం

నక్కపల్లి, మే 22, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన ఈనాడు గ్రామీణ ప్రాంతపు ప్రజలు శభాష్ అంటున్నారంటే ప్రధానమైన వార్డు వాలంటీర్ల వ్యవస్థనని, అటువంటి వ్యవస్థకు పునాది వేసి గడప వద్దకు పాలన తీసుకొచ్చిన ముఖ్యమంత్రి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి పేరు తెచ్చి పెట్టి మీలాంటి సేవకులు ఈ సమాజనికి అవసరమని ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు గొల్లబాబూరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించి సత్కరించిన వార్డు వాలంటీర్లను నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎండివో దెందుకూరి సీతారామరాజు అధ్యక్షతన ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావుల సారధ్యంలో ప్రశంసాపత్రాలు, నగదు బహుమతి ఇచ్చి ఎమ్మెల్యే గొల్లబాబూరావు, రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రభుత్వ విభాగపు డైరెక్టర్ వీసం రామకృష్ణల చేతుల మీదుగా నక్కపల్లి సొసైటీ పరిధిలో ఉన్న వార్డు వాలంటీర్లను సోమవారం దుశ్శాలువాతో వారు సత్కరించి అభినందించారు. ఈ మేరకు ఎమ్మెల్యే బాబూరావు మాట్లాడుతూ సేవామిత్ర, రత్న, వజ్ర ఇలా ప్రకటించి సత్కరించడానికి ప్రధాన కారణం భవిష్యత్తులో ఇదే స్పూర్తితో ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేందుకు కష్టపడి పని చేస్తారనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రాజకీయాలకు అతీతంగా చేయడం గొప్పకార్యమన్నారు. రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థ కారణంగా ఏ వార్డులో ఏమి జరుగుతుంది అనేది ఎప్పటికప్పుడు ప్రజల కష్టాలను తెలుస్తున్నాయని, అర్హులైన వారికి పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, పిఏసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు సర్పంచ్ ఎంపిటిసిలు గంటా తిరుపతిరావు, వీసం దేవి, గొర్ల దుర్గ, కొల్నాటి పార్వతి, దేముళ్లు, కొల్నాటి బుజ్జి, పల్లా నాగరత్నం, చిన్నబ్బాయి, కాళ్లశ్రీను, నేతల జయ, రత్నకుమారి, మైలపల్లి శ్రీను, ఎరిపల్లి ముసలయ్య, వెదుళ్ల వరలక్ష్మి, గొర్ల నాగఅప్పలరాజు, ఉపసర్పంచ్ వీసం రాజు, తాళ్ల భార్గవ్, వైకాపా నాయుకులు శీరం నర్సింహమూర్తి, ఎల్లేటి సత్యనారాయణ, మామిడి సత్తిబాబు, అల్లాడ కొండబాబు, కర్రిబుజ్జి, దేవవరపు సత్తియ్య, గొడుగుల బంగార్రాజు, కొల్నాటి నానాజీ, ఎరిపల్లి నగేష్, మామిడి బాబ్జీ, తహశీల్దార్ నీరజ, ఇవో ఆర్డీ వెంకట నారాయణ, ఇవో పివిపి రాజశేఖర్, సత్యనారాయణ (కార్యదర్శి) ఏపివో ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# త్రీడీ మోడల్‌లో వరాహనర్సింహుని ఆలయం

నక్కపల్లి, మే 22, ప్రభాతవార్త



భక్తు కొంగు బంగారం సింహాచల వరహానర్సింహ స్వామి ఆలయాన్ని త్రీడీ మోడల్లో తయారు చేసిన సూక్ష్మ కళాకారిణి ఆ నమూనాలను సింహాచల దేవస్థానం అధికారులకు అందజేయడంతో ఆ విద్యార్థినిని అభినందించారు. ఎస్.రాయవరం మండలం, దార్లపూడి గ్రామానికి చెందిన గీతం విశ్వవిద్యాలయంలో మూడవ సంవత్సరం అర్కిటెక్చర్ చదువుతున్న పోలిశెట్టి సుబ్బారావు, శ్యామల కుమార్తె అయిన చంద్రమానస అన్నింటికంటే ఆ పరమదేవుడు సింహాచల వరాహ నర్సింహస్వామి ఆలయాన్ని త్రీడీలో తయారు చేయాలనే ఆలోచనకు వచ్చింది. అంతే చంద్రమానస ఎలాగైనా తన ప్రతిభ ఆధారంగా ఆలయ నమూనా సిద్ధం చేయడానికి ముందు ఒక్కసారి నక్కపల్లి మండలం ఉపమాక వెంకటేశ్వర స్వామి ముఖ ద్వారాన్ని నిశితంగా పరిశీలించిన ఆ విద్యార్థిని ముందు గా సింహాచలం దేవస్థానం నమూనాను తయారు చేసేందుకు నిర్ణయించుకుంది. అది మొదలుకొని తల్లిద ండ్రుల సహకారంతో పోమ్ బోర్డును సిద్ధం చేసుకుని ఏకధాటిగా 32 రోజులపాటు కష్టపడి అడుగుల పొడవు, మూడు అడుగుల వెడల్పుతో ఆ బోర్డుపై త్రీడీ మోడల్‌లో మహా నర్సింహస్వామి దేవస్థానం మోడల్‌ను తయారు చేసి అదుర్స్ అనిపించారు. ఈ మేరకు చంద్రమానస ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఇదే స్పూర్తితో కొద్దిరోజుల్లో ఉపమాక వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని త్రీడీ రూపంలో తయారు చేసేటట్టు నమూనా సిద్ధం చేయడమే లక్ష్యం అని మానస అన్నారు. ఈ తయారు చేసిన వరహా నర్సింహస్వామి త్రిడి నమూనాను మానస తల్లదండ్రుల సమక్షంలో ఆలయాధికారులకు అప్ప జెప్పడంతో క్షుణ్ణంగా పరిశీలించిన ఆలయాధికారులు మానసను అభినందించారు. ఈ నమూనాను చూసిన భక్తులు ఆనంద భరితులైయ్యారు. ఆలయంలో ఈ త్రీడీ మోడల్ నమూనాను ఉంచుతామని మానసకు తెలిపారు.







మండల కేంద్రంలో జరిగిన గ్రామ వార్డు వాలంటీర్లు సత్కార కార్యక్రమంలో సేవామిత్ర, సేవారత్న, వజ్ర అవార్డులను ఎమ్మెల్యే గొల్లబాబూరావు చేతుల మీదుగా అందజేస్తున్న దృశ్యం. ఎండివో దెందుకూరి సీతారామరాజు, రాష్ట్ర పట్టణాభివృద్ధి, ఆర్థిక వనరుల ప్రభుత్వా శాఖ డైరక్టర్ వీసం రామకృష్ణ, ఎంపిపి ఏనుగుపల్లిరత్నం, ఉపాధ్యాక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ పొడగట్ల పాపారావు శీరం నర్సింహమూర్తిలు ఉన్నారు. (ప్రభాతవార్త-నక్కపల్లి)



# పద్మాపురం టిడబ్ల్యూ పాఠశాలలో సమ్మర్ బాక్సింగ్ శిక్షణ

అరకులోయ, మే 22, ప్రభాతవార్త



అరకులోయ మండలం లోని పద్మాపురం మేజర్ పంచాయతీ కేంద్రంలోని టిడబ్ల్యూ పాఠశాలలో విధ్యార్థులకు పిఈటి మహాలక్ష్మి (ఎన్ఎస్ ఎన్ఐఎస్) ఆధ్వర్యంలో సమ్మర్ బాక్సింగ్ శిక్షణ ను ఇస్తున్నారు.కాగా సమ్మర్ బాక్సింగ్ శిక్షణకు డిఎస్‌డిఓ (ఎస్ఏపి) జగన్ మోహన్ పరిశీలకులుగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణ రక్షణకై, ఆత్మ రక్షణకై బాకి ్సంగ్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. అలాగే ఆరోగ్యంగా ఉంటారని, తెలియజేసారు. ఈ కార్య క్రమంలో పద్మాపురం మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ లోకోయి మహదేవ్, మాజీ ఎంపిటిసి బద్నాయక్, అంజి, కిల్లో ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటిలో అక్రమ చెరువు తవ్వకాలు నిలిపివేయాలి

## జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సిఐటియు గణిశెట్టి

పరవాడ, మే22, ప్రభాతవార్త



ఫార్మాసిటిలో అక్రమంగా చేస్తున్న చేరువు తవ్వకాలు వెంటనే నిలిపివేయాలంటు సిఐటియు జిల్లా ఉపాద్యక్షులు గణిశెట్టి సత్యనారాయణ అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కు జగన్నకు చెపుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేసారు. ఈమేరకు సోమవారం గణిశెట్టి తెలిపిన వివరాల మేరకు ఫార్మాసిటిలో మహిఫార్మా పరిశ్రమ ప్రక్క భాగంలో ఫార్మడవలపర్‌గా వ్యవహరిస్తున్న సంస్థ ఆధ్వర్యంలో అక్రమంగా చెరువు తవ్వకాలు చేస్తున్నారని వీటిని వెంటనే నిలుపుదల చేయకపోతే ఫార్మా సిటి సమీపంలో ఉన్న తాణాం, తాడి, పరవాడ, లంకెలపాలెం తదితర గ్రామాలల్లో భూగర్భ జలాలు కలుషితమయ్యే అవకాసం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చామని అన్నారు. గతంలో కూడా తాణాం సమీపంలో ఫార్మా పరిశ్రమల కోసం అక్రమంగా చెరువుల తవ్వకాలు చేస్తు ఉంటే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని వాటిని నిలిపివేయించారని అన్నారు. మరళ ఇప్పుడు కొత్త ప్రదేశంలో చెరువు తవ్వకాలు వలన కలిగే నష్టాలను దృష్టిలో పెట్టుకుని తగిన నిర్ణయం తీసుకోమని కోరామని అన్నారు.

# పరవాడలో అప్రకటిత విద్యుత్ కోతపై ప్రజల ఆందోళన

పరవాడ, మే22, ప్రభాతవార్త

అప్రకటిత విద్యుత్ కోతల నుండి పరవాడ ప్రాంతాన్ని మినహాయించాలని పలువురు విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు. ఇటీవల కొన్ని రోజులుగా పరవాడ పరిధిలో వేళాపాళా లేకుండా గంటల కొలది విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ కోతలు విధించవల్సి వస్తె రోజు కొంత టేమును ముందుగానే ప్రకటిస్తె దానికి సిద్ధమయ్యిఉంటామని ప్రజలు విద్యుత్ అధికారులను అడుగుతున్నారు. అలాగే తప్పని సరి పరిస్థుతుల్లో విద్యుత్ కోత విధిస్తె సామాజిక మాధ్యమాల ద్వారా నైనా సరే విద్యుత్ కోత ఎన్ని గంటలు ఉంటుందనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని పలువురు కోరుతున్నారు.

# సాంకేతిక లోపం వస్తేనే విద్యుత్ సరఫరాకు అంతరాయం

## విద్యుత్ శాఖ పాడేరు డివిజన్ ఈఈ అప్పారావు

పాడేరు,మే 22,ప్రభాతవార్త

పాడేరు డివిజన్ పరిధిలో 973 త్రీ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లు,4039 సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లు.15 విద్యుత్ ఉప కేంద్రాల ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతున్నాయని సిఅండ్ఒ డివిజన్ పాడేరు ఎగ్జిక్యూటివ్‌ఇంజనీర్ ఎవిఎన్ఎం అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సుమారు 140 కిలో మీటర్లు దూరం సరఫరా చేస్తున్న33 కెవి ఫీడర్ దట్టమైన అడవీ మార్గం ద్వారా ఉండడం వలన నిరంతరం పర్యవేక్షిస్తున్నప్పటికీ భారీ వర్షాలు,ఈదురుగాలులు వలన చెట్టు కొమ్మలు,చెట్లు విద్యుత్ వైర్లపై పడటం వలన విద్యుత్ సరఫరా కొన్ని సమయాల్లో అంతరాయం ఏర్పడుతుందని వీటిని యుద్ధప్రాతిపదికన సిబ్బంది నిమగ్నమై మరమ్మత్తులు చేపట్టి విద్యుత్ సరఫరా ఇవ్వడం జరుగుతందని ఈఈ అప్పారావు తెలిపారు.ఇటీవల బలిఘట్టం సబ్‌స్టేషన్ పరిధిలో సాంకేతిక సమస్యలు వలన నాలుగు గంటల ముప్పై నిమిషాలు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని దీనిని వినియోగదారులు అర్థం చేసుకోవాలని సహకరించాలని ఈఈ కోరారు.అంతేకాకుండా మిగతా ప్రాంతాల్లో ఎక్కడా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడలేదని ఈఈ అప్పారావు తెలిపారు.అలాగే అనంతగిరి మండలం కాశీపట్నం ప్రాంతంలో గాలి వర్షం కారణంగా పులుసుమామిడి గ్రామంలో 33 కెవి స్తంభాలు విరిగి గంట 15 నిమిషాలు విద్యుత్ అంతరాయం ఏర్పడిందన్నారు.దీంతో ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా ఇవ్వడం జరగిందన్నారు.92 మంది ప్రాంచైజింగ్ స్టాఫ్,72 మంది ఒఅండ్ఎం స్టాఫ్ సహకారంతో నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంలో నిమగ్నమై ఉందని కావునా వర్షాలు, ఈదురుగాలులు సమయంలో విద్యుత్ వైర్లపై చెట్టు కొమ్మలు,చెట్లు పడినా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు ఈ సాంకేతిక సమస్యలను అర్థం చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని ఈఈ అప్పారావు విజ్ఞాప్తి చేసారు.

# పోరాటం, త్యాగం, అంకితభావం.. వెరసి రామరాజ్యం

## ఘనంగా మాజీఎంపిపి, సిపిఐ నేత వర్థంతి - ఒకే వేదికపై వైసిపి, సిపిఐ


కొయ్యూరు, మే22, ప్రభాతవార్త



పోరాటం,త్యాగం, అంకితభావం వెరసి కామ్రేడ్ బడుగురామరాజ్యం అంటూ పలువురు వక్తలు అభివర్ణించారు. సోమవారం మాజీ ఎంపిపి, సిపిఐనేత బడుగురామరాజ్యం ఏడవవర్ధంతి కార్యక్రమాన్ని ఆయన స్వగ్రామమైన మండలంలోని మంప పంచాయితీ, కించవానిపాలెంలో రామరాజ్యం కుటుంబీకులైన ప్రస్తుత ఎంపిపి, వైసిపినేత బడుగురమేష్, సిపిఐనేతలు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, అనకాపల్లిజిల్లా సిపిఐకార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, అల్లూరిసీతారామరాజుజిల్లా సిపిఐ కార్యదర్శి పొట్టికసత్యనారాయణ, రామరాజ్యం సోదరుడు బడుగురామకృష్ణ , సిపిఐనేతలు నానాజీ, కనకరాజు, సత్యనారాయణ, సతీష్, కొండబాబు, కుశల, నాగేంద్ర, సోమన్నదొర, బల్లాప్రసాద్, నర్సిక్రిష్ణ తదితర అభిమానులు పాల్గొని రామరాజ్యం స్మారకస్థూపంవద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతూ-దివంగతనేత కామ్రేడ్ బడుగురామరాజ్యం ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేసారు. గిరిజనులకు నిత్యం అందుబాటులో ఉంటూ గిరిజనులకోసం, గిరిజనుల కొరకు, గిరిజనులచేత జీవించిననేత రామరాజ్యం అని కొనియాడారు. పోడుభూములకు పట్టాలు, శ్రమకు తగువేతనం, రేషన్‌కార్డులు తదితరాలకై రామరాజ్యంచేసిన పోరాటాలు మరవలేనివన్నారు. ఆరోజుల్లో మావోయిస్టులు, పోలీసులమధ్య నలిగిపోతున్న గిరిజనులపక్షాన నిలబడి వారికి రామరాజ్యం మనోధైర్యంగా మారారని గుర్తుచేసుకున్నారు. ఎందరో నేతలు వస్తూ ఉంటారు, పోతూ ఉంటారు కాని రామరాజ్యంలాంటి నేత మరలా రారని అన్నారు. రామరాజ్యం భౌతికంగా మరణించినా మానసికంగా ప్రజాహృదయాల్లో జీవించేయున్నారని అభిప్రాయపడ్డారు. కొయ్యూరు మండలం పేరుచెబడితే గుర్తువచ్చే మొదటిరాజకీయనేత రామరాజ్యం మాత్రమేనని నొక్కివక్కానించారు. కాగా రామరాజ్యం వర్ధంతి వేడుకలో అధికారవైసిపి, కార్మికపక్షపార్టీ సిపిఐనేతలు ఒకేవేదికపై కనిపించారు.

# చింతపల్లిలో ఎపి గిరిజన సమాఖ్య జిల్లా మహాసభలు

కొయ్యూరు, మే 22, ప్రభాతవార్త



ఈనెల26న చింతపల్లిలో ఎపిగిరిజనసమాఖ్య జిల్లామహాసభలు నిర్వహించనున్నట్లు ఎపిగిరిజనసమాఖ్య ప్రతినిధులు గుమ్మారాంబాబు, ఇరువాడరాజు, డి.సతీష్ సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు ఎపిగిరిజన సమాఖ్య, అలాగే సిపిఐ జిల్లా,రాష్ట్రస్థాయి నేతలు హాజరవుతారని, గిరిజనులకోసం, వారి సమస్యలకోసం చేయాల్సిన పోరాటాలపై కార్యాచరణ చేయడం జరుగు తుందన్నారు. ఈ మహాసభలకు ఎపిగిరిజనసమాఖ్య, సిపిఐ నేతలు, కార్యకర్తలతోపాటు గిరిజనులు పెద్దఎత్తునపాల్గొని విజయవంతంచేయాలని వారు కోరారు

# 25 నుంచి శ్రీచింతాలమ్మతల్లి జాతర మహోత్సవాలు

## ముమ్మర ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు



కొయ్యూరు, మే 22, ప్రభాతవార్త

కొయ్యూరు, కృష్ణదేవిపేటల మధ్య ఘాట్‌రోడ్డులో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ చింతాలమ్మతల్లి జాతర మహోత్సవాలను ఈనెల 25నుండి నిర్వహించడానికి నిర్వాహకులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా కొయ్యూరు, కృష్ణదేవిపేటలకు చెందిన చింతాలమ్మతల్లి మోటారుయూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 25న ఘటాల ఊరేగింపు నిర్వహించడంతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. రావణాపల్లి, చింతలపూడి తదితర పంచాయితీ పెద్దల సహకారంతో ఈ జాతర మహోత్సవాలను నిర్వహించనున్నట్లు ఉత్సవకమిటి సభ్యులు తెలిపారు.

## డొంకాడలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ



నక్కపల్లి, మే 22, ప్రభాతవార్త

బిజేఆర్ డొంకాడ యూత్ ఆధ్వర్యంలో మండలంలోని డొంకాడలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ సోమవారం జరిగింది. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆవిష్కరణలో బోడపాటి మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ ఆశయాలు కనుగొనంగా ప్రతి ఒక్కరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్నటువంటి నేత చల్లటి నీడలో ఉండాలని, ఈ విగ్రహానికి పూర్తి స్థాయిలో షెడ్డు వారం రోజులుగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. జనసేన నాయకులు పిక్కి స్వామి ఉన్నారు.

## జాతీయ మత్స్యకార సంఘం జాతీయ అధ్యక్షుడు కన్నుమూత

నక్కపల్లి, మే 22, ప్రభాతవార్త



జాతీయ మత్స్యకార సంఘం జాతీయ అధ్యక్షులు, ఉడుపి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత యూఆర్ సభాపతి (71) అనారోగ్యంతో ఆదివారం కన్నుమూశారు. ఆయనకు జాతీయ మత్స్యకా రుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వెంకటేష్‌లు నక్కపల్లిలో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన చిత్రప టానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఆయన మరణం మత్స్యకారులకు తీవ్ర నష్టం అని జాతీయ మత్స్యకారుల సంఘం ఏపీ రాష్ట్రం తరపున ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన కుటుంబానికి మనో ధైర్యం కల్పించాలని ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. జాతీయ మత్స్యకార సంఘం ఒక మంచి నాయకుడ్ని కోల్పోయిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ పి.కోదండ రావు కో-కన్వీనర్ అప్పలరాజు, నక్కపల్లి మండలం అధ్యక్షులు శివ, జిల్లా మెంబర్ పేర్ల శ్రీను పాల్గొన్నారు.

## వరద ముంపు గ్రామాలకు ముందస్తు చర్యలు చేపట్టాలి

### గత ఏడాది వరదలను దృష్టిలో పెట్టుకుని నిత్యావసరాలు, రవాణాను మెరుగుపరచాలి : సిపిఎం మండల కమిటీ డిమాండ్



కూనవరం, మే 22, ప్రభాతవార్త

గత ఏడాది సంభవించిన వరదలను దృష్టిలో పెట్టుకుని ముందస్తుగా ముంపు గ్రామాలకు నిత్యవసర నిల్వలు, రవాణా వ్యవస్థకు సంబంధించి రోడ్డు నిర్మాణాలు మెరుగుపరచాలని కూనవరం మండల సిపిఎం పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సోమవారం రోజున పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పోలవరం కాపర్ డ్యాం నిర్మాణంలో గత ఏడాది విలీన మండలాలలో వరద ఉధృత స్థాయిలో రావడం, నెలలు తరబడి వరద నీరు గ్రామాల్లో నిల్వ ఉండటం జరిగింది. ప్రజలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవడం జరిగింది. గత ఏడాది వరద తీవ్రతను గుర్తించి ఈ ఏడాది ముందస్తుగా మండలంలోని శబరి, గోదావరి పరివాహక గ్రామాలైన కూటూరు, పెదర్కూర్, కోతుల గుట్ట, నర్సింగపేట, పోచవరం కాలనీ గ్రామాలలో ముందస్తుగా నిత్యావసర నిల్వలు బియ్యం, కందిపప్పు, మంచి నూనె తదితర వస్తువులు సకాలంలో అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారు గుర్తు చేశారు. అలాగే వరదల సమయానికి కోతుల గుట్ట నుండి ఏడు రాళ్లపల్లి, బురద గూడెం నుండి వేక వారి గూడెం వరకు రోడ్డు పనులు చేపట్టాలని అన్నారు. ఈ రహదారుల వలన ఇటువంటి వరదల సమయంలో నైనా తెలంగాణలోని భద్రాచలంకు వెళ్లవచ్చునని, అలాగే ఎత్తైన గ్రామాలకు కూడా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చవచ్చునని అన్నారు. తక్షణమే రహదారి పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, మండల కమిటీ సభ్యులు ఆవుల మురళీకృష్ణ, పాయం సత్యనారాయణ, కుంజా రాధా, శ్రీనివాసరావు, సుబ్బయ్య, తమ్మయ్య, జ్యోతి పాల్గొన్నారు.

### విఎంఆర్‌డిఏ కార్యాలయంలో

## జోన్ -1 కార్యాలయం ప్రారంభం



మాధవధార, మే 22, ప్రభాతవార్త

నూతనంగా ఏర్పాటు చేయబడిన జాయింట&ట్రాన్స్‌పోర్టు కమిషనర్, విశాఖపట్నం-1 కార్యాలయం వుడా (విఎంఆర్‌డిఎ) కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ జాయింట్ ట్రాన్స్ పోర్టు కమిషనర్ డా.వి. సుందర్, డిటిసి రాజారత్నం, విఎంఆర్‌డిఎ జాయింట్ కమిషనర్ పరిపాలన అధికారులు ఐ.రఘుబాబు, వి.భారత్ కుమార్, ఆర్‌టిఓలు వేణుగోపాలరావు, వి.జయప్రయాష్, అనకాపల్లి డిటిఓ జి.వీర్రాజు, పాడేరు డిటిఓ లీలాప్రసాద్, శ్రీకాకుళం ఆర్‌టిఓ జిఎస్ఎల్ వి.ఎం.దేవి, ఎంవిఐ, ఎఎంవిఐలు తదితరులు పాల్గొన్నారు.

## టోయింగ్ వాహనం ద్వారా రాంగ్ పార్కింగ్ వాహనాలపై కొరడా



మాధవధార, మే 22, ప్రభాతవార్త

కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో తాడిచేట్లపాలెం జంక్షన్ నుండి బర్మా జంక్షన్ వరకు నేషనల్ హైవే సర్వీస్ రోడ్లపై డేంజరస్ గాలి పార్కింగ్ చేసి ట్రాఫిక్కీ అంతరాయం కలిగిస్తున్న వాహనాలపై టోయింగ్ వాహనం ద్వారా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కంచరపాలెం ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి తాడిచేట్లపాలెం, ధర్మానగర్, బర్మా జంక్షన్ వరకు నేషనల్ హైవే సర్వీస్ రోడ్ లో రోడ్డు ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉండే విధంగా ప్రమాద కరంగా పార్కింగ్ చేసినటువంటి వాహనాలను టోయింగ్ వెహికల్ సహాయంతో తొలగించి వాటిపై కేసులు నమోదు చేసి ఫైన్స్ విధించడం అయింది. రోడ్లు పైన రాంగ్ పార్కింగ్ చేసిన కార్లు, మోటార్ సైకిల్, ఆటోలపై రాంగ్ పార్కింగ్ కేసులు నమోదు చేసి ఫైన్ లు విధించడం అయింది. రోడ్లపై ప్రమాదాలు జరగడానికి ఆస్కారం కలిగించే విధంగా వాహనాలు నిలిపి ఉంచిన, పార్కింగ్ చేసిన వాహనాల ను టోయింగ్ వాహనం ద్వారా తొలగిస్తామని వాటిని పోలీస్ స్టేషన్‌కి తరలించి అధిక మొత్తంలో ఫైన్స్ విధిస్తామని ట్రాఫిక్ పోలీసులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జోన్ 2 ట్రాఫిక్ ఏసిపి జి. రాజీవ్ కుమార్, కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మళ్ల అప్పారావు, కంచరపాలెం ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ డ్రైవ్ ప్రతిరోజు జరుగుతుందని వారు తెలిపారు. మొత్తం 27 రాంగ్ పార్కింగ్ వాహనాలపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించడం అయినది.

## ఘనంగా దారలమ్మతల్లి జన్మదిన వేడుక


మెతుగూడెం, మే22, ప్రభాతవార్త



శ్రీ శ్రీ దారాలమ్మ తల్లి పుట్టినరోజు సందర్భంగా అవిసిపల్లి కుమారస్వామి శర్మ ఉదయం నుండి అమ్మవారికి అభిషేకం, కుంకుమ పూజ కార్యక్రమం చేశారు. ప్రతి సంవత్సరం తిథులు ప్రకారం అమ్మవారి పుట్టినరోజు నిర్వహించడం జరుగుతుందని అర్చకులు తెలిపారు. ఈసందర్భంగా పోల్నాటి వాసులు పేకేరాజుల శ్రీను దంపతులు, చావ్వకుల రమేష్ దంపతులు అమ్మవారికి ఐదు వేలురూపాయలు విలువ కల్గిన వెండి పట్టీలు సమర్పించారు. వచ్చిన భక్తులకి అమ్మవారి పూజ ఐన తరువాత మహిళలకు తాంబూలం ఇవ్వడం జరిగింది. మెతుగూడెం పోల్నాటి మరియు చింతూరు తదితర ప్రాంతాలనుండి భక్తులు రావడం జరిగింది పూజ కార్యక్రమం అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కీలుగు వెంకటేశ్వర్లు, చావ్వకుల రమేష్, మడ్డు శివరామకృష్ణ పేకేరాజుల శ్రీను ఎం.ఆర్.వి రమణ, వి.గోవిందరాజు తదితర భక్తులు పాల్గొన్నారు.

## పసిడికలశ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి అవంతి

భీమునిపట్నం, మే 22, ప్రభాతవార్త



తగరపువలస గోస్తని నదీ తీరాన హెచ్‌హెచ్-16 బైపాస్ రోడ్డు నందు వెలసిన అతిప్రాచీనమైన శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాని సాంప్రదాయ పునః నిర్మాణం చేపట్టి అనుసంధానంగా శ్రీ విశ్వక్సేనుడు, గరుడా శ్వర్, శ్రీ వకు కామాత దేవి - శ్రీ వరదరాజస్వామి - శ్రీ యోగ నరసింహ స్వామి - శ్రీ బేడి ఆంజనేయ స్వామి ఉప మందిరాలు నిర్మించి పసిడికలశ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని వేద పండితులు మంత్రోచ్ఛారణ మధ్య పూజలో పాల్గొని దైవాశిస్సులు పొందుకోవడం జరిగింది. అనంతరం దైవ సైనికులు ఆంధ్రా తెలంగాణ రాష్ట్రాలలో 500 దేవాలయాలు ప్రతిష్టించిన రాజేటి రామచారులు గారి జన్మదిన సందర్భంగా అయన సేవాలని పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపడం జరిగింది. ప్రాథమిక వ్యవసాయ సహ పరపతి సంఘం ఛైర్మన్ రామానాయుడు 1వ వార్డు ప్రెసిడెంట్ 1,2 వార్డులు కన్వీనర్ ఇన్‌ఛార్జ్ జగ్గుపల్లి ప్రసాద్ - భీమిలి నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట్ జగన్, బి.వెంకట రావు, డబ్బీర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జీవ సంరక్షణ పట్ల అవగాహన అవసరం




భీమునిపట్నం, మే 22, ప్రభాతవార్త

అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు సోమవారం జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నం కళాశాల నందు ప్రధాన ఆచార్యులు యు.మాణిక్యమ నాయుడు ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా జీవ సంరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండి ప్రతి ఒక్కరూ జీవ సమతుల్యత కొరకు ప్రాధాన్యత నివ్వాలని పిలుపునిచ్చారు లేనట్లయితే ప్రకృతి వైపరీత్యాలకు మానవుడే కారణమవుతాడని హితవు పలికారు. ఈ సందర్భంగా పురస్కరించుకొని ఛాత్రోపాధ్యాయులు ప్రదర్శించిన నాటికను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సోమ్యాజులు, ఎస్.కె అల్లావుద్దీన్, ఎస్ త్రినాధరావు, గొట్టేటి రవి, మహాలక్ష్మి, హరిణి పాల్గొన్నారు.

## నారాయణరాజుపేట రైతుల ఆందోళన

భీమునిపట్నం, మే 22, ప్రభాతవార్త



భీమిలి మండలం నారాయణరాజుపేట గ్రామం రైతులు స్థానిక భీమిలి ఎమ్మార్వో ఆర్డీవో కార్యాలయాలు వద్ద నిరసన తెలియజేస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రైతు నాయకులు కనకల వెంకటరమణ అల్లు చెన్నయ్య మాట్లాడుతూ మా భూములు రికార్డులు తారుమారు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అక్రమాలకు పాల్పడుతున్న వైఎస్సార్ సిపి నాయకులు దాట్ల పెదబాబుపై చర్యలు తీసుకోవాలని, రైతులు ఆందోళన చేశారు. రైతులకు సిపిఎం పార్టీ నాయకులు రవ్వ నరసింగ రావు, ఎస్ అప్పలనాయుడు, మద్దతు తెలియజేశారు. ఈ రైతుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి. సాగులో ఉన్న రైతులను శాశ్వత భూహక్కు దారులుగా చేయాలి అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం రైతులు మండల తహశీల్దార్‌కి, ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు.

## ఆనందపురంలో జనసేన కార్యాలయం ప్రారంభం

ఆనందపురం, మే22, ప్రభాతవార్త



ఆనందపురం మండలం, వేములవలస జంక్షన్లో మూడు మండలాలకి సంబంధించి నూతన రూరల్ పార్టీ కార్యాలయంను భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో ప్రారంభించారు ప్రారంభోత్సవం అనంతరం సందీప్ మాట్లాడుతూ భీమిలిలో నియోజవర్గం కార్యాలయం ఉండగా రూరల్ మండలాలకు సంబంధించి మరింత చేరువుగా ఉండేవిధం గా రాబోయే రోజుల్లో జనసేన పార్టీ కార్యాలయంలో గ్రామస్థాయి నుండి సమస్యలు పరిష్కారం దిశగా ఈ కార్యాలయం పని చేస్తుందన్నారు. వచ్చే నెల నుండి గ్రామస్థాయి మండల స్థాయి కమిటీలు వేస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జూన్ నుండి వారాహి యాత్ర చేపట్టబోతున్నారని పార్టీ కోసం మరిన్ని ప్రణాళికలు తయారు చేస్తున్నామని రాష్ట్ర స్థాయి నాయకులు ప్రతినెల జిల్లా నాయకులతో మాట్లా డుతారని భీమిలి నియోజవర్గంలో జనసేన పార్టీ ఇంకా మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా అలాగే ఉత్తరాంధ్రలో క్రియాశీలక సభ్యత్వాల్లో భీమిలి మొదటి స్థానంలో ఉందని రేపు రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లో భీమిలిలో జనసేన జెండా ఎగరవేస్తామని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో మరిన్ని పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని ఇంత చక్కటి కార్యక్రమానికి కృషి చేసిన నాయకులందరికీ పేరుపేరు నా ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు శివశంకర్, యసస్వి, ప్యాక్ నెంబర్ కోన తాతారావు, అధికార ప్రతినిధి సుందరపు విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శులు అప్పారావు, శివ దత్తు, ప్రశాంతి, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ 33వ కార్పొరేటర్ వసంత లక్ష్మి, 22 కార్పొరేటర్ పీతల గురు మూర్తి యాదవ్, 64 కార్పొరేటర్ గోవింద్, శాఖరి శీనుబాబు, మండల నాయకులు మజ్జి శ్రీనివాసరావు, దుక్క వెంకట్రావు, తమ్మిన అప్పలరాజు, తాడివాడ శివకృష్ణ, బొద్దాపు గోవిందు, పిన్న పాల్గొన్నారు.

## కీర్తిశేషులు పుప్పాల అప్పన్న బాబుకు నివాళులర్పించిన భీమిలి ఎమ్మెల్యే



పద్మనాభం, మే 22,ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కీర్తిశేషులు సీనియర్ వైసిపి నాయకులు పుప్పాల అప్పన్న బాబు (శేరీఖాండం - పంచాయతీ) దినకార్య కార్యక్రమంకి సోమవారం భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస రావు హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ను ఓదార్చి ఎంతో మందికి పెద్ద దిక్కు గా ఉండి సేవలు అందించిన ఆయన లేని లోటు తీరనిది అని సంతాపం తెలిపారు. మాజీ ఈ కార్యక్రమంలో మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో పాటు ఇన్‌చార్జ్ మహేష్ పద్మనాభం యంపిపి కంటుభోతు రాంబాబు జెడ్పిటిసి సుంకరి గిరి - పార్టీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణ రావు - వైస్ఎంపిపి ఈర్ల ఈశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ హామీతో హాస్పటల్ పారిశుద్ధ కార్మికుల సమ్మె విరమణ



పాడేరు, మే 22, ప్రభాతవార్త

ఈనెల 19 నుండి అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు, అరకు, ముంచంగి పుట్టు, చింతపల్లి ఆసుపత్రి పారిశుద్ధ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ పారిశుద్ధ కార్మికులు సమ్మె చేపట్టారు. సోమవారం ఆసుపత్రి పారిశుధ్య కార్మిక యూనియన్ నాయకులు, సీఐటీయూ నాయకులు సుందరరావు లతో కాంట్రాక్టర్ (టివిటి) నారాయణతో చర్చలు జరిపి డిమాండ్లపై సానుకూలంగా స్పందించారు. అరకు, పాడేరు పరిశుద్ధ కార్మికులకు 500 వేతనం పెంచడానికి, ముంచిగిపుట్టు, చింతపల్లి ఆసుపత్రి కార్మికులకు 700 పెంచడానికి, ప్రతినెల వేతనాలు సకాలంలో చెల్లించడానికి, అదనపు సిబ్బందిని నియమించడానికి, ఈపీఎఫ్, ఈఎస్ఐ సమస్య పరిష్కరానికి, వేతనంతో కూడిన సెలవులు ఇస్తామని, యూనిఫామ్, పని పరికరాలు ఇచ్చేందుకు కాంట్రాక్టర్ రాత పూర్వకంగా యూనియన్ నాయకులతో అగ్రిమెంట్ చేసారు. దీంతో నేడు అనగా 22 తేదీ(సోమవారం) నుండి సమ్మె విరమించి విధుల్లోకి చేరడం జరిగింది. సమ్మె విజయవంతానికి కృషిచేసిన కార్మికులకు సిఐటియు నాయకులకు ఆసుపత్రి పారిశుద్ధ కార్మిక సంఘం అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమనికి కార్మికులు ఆర్.ముత్యాలమ్మ, ఘటి, సుధారాణి, సింహాచలం, శివ, కాంట్రాక్టర్ నారాయణ, కిరణ్, శ్రీధర్ పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలపై చంద్రబాబు వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించిన పాడేరు మండల పార్టీ నాయకులు

పాడేరు, మే 22, ప్రభాతవార్త

పేదలకు సొంతింటి కలలు నిజం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి కోర్టుల్లో కూడా పోరాడు తుంటే చంద్ర బాబు నాయుడు దానిపై దుర్మార్గమైన వ్యాఖ్య లు చేస్తున్నారని ఆయన వ్యాఖ్యలు సిగ్గుచేటని పాడేరు మండల పార్టీ నాయ కులు అన్నారు. పేదలకు ఇస్తున్న సెంటు భూమి స్మశానంలో సవాలు పూడ్చుకోవడానికి కూడా చాలాదంటూ చంద్రబాబు నాయుడు ఎస్.కోటలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని జగన్మోహన్ రెడ్డి పేదల పక్షాన వారి సొంతింటి కల నెరవేర్చాలనే సహృ దయంతో పట్టణాల్లో సెంటు, గ్రామీణ ప్రాంతాల్లో సెంటున్నర ఇంటి స్థలంగా ఇస్తుంటే దానిపై అహం కారపూరితమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని ప్రశంసిం చాల్సింది పోయి ఇలా బహిరంగ సభలో పేదలకు జరుగుతున్న మేలును చూసి ఓర్వలేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మందికి జగనన్న కాలనీల పేరిట నిర్మిస్తున్నారని అన్నారు. ఇందులో భూమిని లేనివారికి భూమిని ప్రభుత్వమే కొనుగోలు చేసి అది పేదలకు ఉచితంగా అందించడం జరుగుతుందని చెప్పారు. పేద వాళ్ళంతా సొంతిళ్లు నిర్మించుకోవాలనేది ఒక కలని ఆ కలను నెరవేర్చడం కోసం ప్రభుత్వం అనేక వ్యయప్రయాసలు కోర్చి అయినా సరే జగనన్న కాలనీలు నిర్మాణం చేపడుతుందని చెప్పారు. చంద్రబాబు నాయుడు రాజధాని అని చెప్తున్నటువంటి ప్రాంతంలో కూడా సుమారు 15 లక్షల వరకు విలువైనటువంటి ఆ ప్రాంతంలో ప్రభుత్వం పేదలకు ఇంటి నిర్మాణానికి ప్రయత్నం చేస్తుంటే ఈ దురాహంకార వ్యాఖ్యలు దేనికోసం అని అన్నారు. పాడేరు, జీ.మాడుగుల మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, నుర్మని మత్యకొండం నాయుడు, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ సరస్వతి, పాడేరు-1 ఎంపీటీసీ చిట్టెమ్మ, డిఎఎసి సభ్యులు కన్నా పాత్రుడు, సోషల్ మీడియా అల్లడ నగేష్, పాడేరు యూత్ ప్రెసిడెంట్ కొండాజి పాల్గొన్నారు.



## జనన ధృవీకరణ జారీ చేయకపోతే సర్వీస్ నుండి తొలగింపు : జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, మే 22, ప్రభాతవార్త

జనన ధృవీకరణ జారీకి అఫడవిట్ అడిగితె చర్యలు తప్పవని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. జనన ధృవీకరణ జారీ సంబంధిత డిజిటల్ సహాయకులు, పంచాయతీ కార్యదర్శి భాధ్యత వహించాల్సిందేనని కలక్టర్ స్పష్టం చేసారు. సోమవారం కలక్టరేట్ నుండి నిర్వహించిన మండల స్థాయి వీడియో కాన్ఫరెన్స్ లో కలక్టర్ మాట్లాడుతూ ఆలస్యంగా జనన ధృవీకరణకు చేసిన దరఖాస్తు దారులకు జూన్ 30వ తేదీ లోగా జనన ధృవీకరణలు జారీ చేయాలని, వారికి ఎటువంటి అఫిడవిట్లు అడగరాదని, ధృవీకరణ జారీలో అలసత్వం ప్రదర్శించిన డిజిటల్ సహాయకులను ఎటువంటి విచారణ లేకుండా సర్వీస్ నుండి తొలగించటం జరుగుతుందని హెచ్చరించారు. సుమారు 12 వేల మందికి జనన ధృవీకరణలు జారీ చేయాల్సి ఉండగా, ఈ వారంలో కేవలం 220 ధృవీకరణలు మాత్రమె జారీ చేయటం పట్ల కలక్టర్ ఆగ్రహం వ్యక్తపరిచారు. పెదబయలులో కేవలం ఐదుగురికి మాత్రమె జనన ధృవీకరణలు జారీ చేశారని, గిరిజనులకు అందించే సేవలు ఇవేనా అని కలక్టర్ సీరియస్ అయ్యారు. జూలై 12 నుండి పాటశాలలు పునః ప్రారంభమవుతాయని ఈ లోగా పిల్లలకు ఆధార్ కూడా చేయాలని దద్వారా అమ్మ ఒడి లబ్ది అందిచాలని కలక్టర్ సూచించారు. జిల్లాలో 39 వేల మందికి ఆదార్ సరిగా లేదని, అందులో ముఖ్యంగా ఇన్ వేలిడ్ ఆదార్, బిడ్డకి ఆదార్ ఉంది, తల్లికి లేకపోవటం, లేదా తల్లికి ఆదార్ ఉంది బిడ్డకు లేక పోవటం, తల్లి బిడ్డలకు ఒకే ఆధార్ ఉండటం, తల్లి బిడ్డలకు వేర్వేరు ఆదార్లు ఉన్నా వేరు వేరు ఇళ్ళల్లో ఉండటం లాంటి పొరపాట్లను గుర్తించటం జరిగిందని, వాటిని త్వరిత గతిన పరిష్కరించాలని కలక్టర్ ఆదేశించారు. ఐదేళ్ళు దాటి ఆరు లోకి విచ్చిన వారికి ఇ-కేవైసి చేసి అమ్మ ఒడికి అర్హత కలిగించాలని ఆదేశించారు. అదేవిధంగా, ఎన్ఆర్ఇజిఎస్‌కు సంభందించిన సమీక్షలో కొన్ని ఆవాసాలలో జాబ్ కార్డ్ రుపొందించక పోవటం, సెల్ఫ్ అఫ్ వర్క్స్ ఏర్పాటు చేయకపోవటం, మంజూరులు పొందక పోవటం పట్ల కూడా కలక్టర్ అసహనం వ్యక్త పరిచారు. కొన్ని మండలాలలో అతి తక్కువగా పని దినాలు కల్పించటం, జాబ్ కార్డు దారులకు పనులు కల్పించక పోవటం పట్ల ఆగ్రహం వ్యక్త పరిచిన కలక్టర్ రానున్న మూడు నెలలలో మెరుగు పడకపోతే సంబంధిత డిజిటల్ సహాయకులను తొలగించటానికి వెనుకాడబోనని హెచ్చరించారు. పని తీరు బాగులేని వారు పని తీరు మెరుగు పర్చుకోవాలని, పని దినాలు పెరగాలని, సగటు వేతనం పెరగాలని స్పష్టం చేశారు. గృహ నిర్మాణాలకు సంభందించి పూర్తైన పనులకు ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలని, లబ్దిదారులకు అవగాహన కల్పించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కొండ ప్రాంతమైనందున గృహ నిర్మాణ మొత్తం రూ.50 వేల నుండి 75 వేల వరకు అదనంగా పెంచాలని ప్రభుత్వానికి నివేదించినట్లు కలక్టర్ తెలిపారు. జిల్లాలో రక్త నిల్వలు సరిపడా లేవని, ఇటీవల తెసుకున్న చర్యల వల్ల, అనేక రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తం సేకరించటం వల్ల రక్త హీనతతో భాద పడే వారి రిఫెరల్స్ తగ్గాయని, ప్రతి మండలంలో రక్త దాన శిభిరాలు ఏర్పాటు చేసి నెలలో కనీసం 15 నుండి 20 యూనిట్ల రక్తం సేకరించాలని కలక్టర్ సూచించారు. ఆకాంక్ష జిల్లాల కార్యక్రమంలో భాగంగా పిరమాల్ ఫౌండేషన్ ఆద్వర్యంలో సర్వే నిర్వహించి పిల్లలలో మానసిక పరివర్తన పెంపొందించటం, వారి ఇతర సమస్యలకు సంబంధించి అషర్ పరీక్షలు జూన్ నెల 16 నుండి 22 వరకు వహించాలని ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ నారాయణ రెడ్డిని కోరారు. ముందుగా చింతపల్లి, జి.మాడుగుల, పాడేరు మండలాలలో ఫైలట్ ప్రాజెక్ట్ కింద చేపట్టి అవసరమైన శిక్షణలు అందజేయాలని కలక్టర్ సూచించారు. అందుకు సంబంధిత మండల తహశీల్దార్లు, ఎంపిడిఓలు వారికి సహకరించాలని ఆదేశించారు. అంతకు ముందు జరిగిన మరో వీడియో కాన్ఫరెన్స్ లో భూముల రీసర్వే లక్ష్యాలను అధిగమించాలని కలక్టర్ ఆదేశించారు. సర్వే ప్రక్రియ జాప్యం చేస్తే చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. రెవెన్యూ అధికారులు, సర్వేయర్లతో భూముల రీ సర్వే, మ్యుటేషన్, ఓటరు నమోదు ప్రక్రియ, ఫిర్యాదుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సైన్మెంటు భూముల వివరాలు సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు లేని పేద గిరిజనులకు ఎస్సైన్మెంటు భూములను పంపిణీ చేసామని అన్నారు. గ్రామ సర్వేయర్లు, విఆర్ఓలు సర్వే డేటాను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. విఆర్ఓలు సక్రమంగా పనిచేయక పోతే సరండర్ చేస్తామని హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ పి. అంబేద్కర్, డ్వామా పిడి రమేష్ రామన్, జిల్లా పంచాయతి అధికారి కొండలరావు, డివిజనల్ పంచాయతి అధికారి వీఎస్ కుమార్, సిపిఒ ఆర్ ఎస్ పట్నాయిక్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా అధికారి సునీల్, పిరమాల్ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ నారాయణ రెడ్డి, మండలాల నుండి ఎంపిడిఓలు, గృహ నిర్మాణ డిఇఇలు, ఎపిడిలు, ఎపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, మే 22, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు బంధువని, అభివృద్ధిని అడ్డుకునే వారికి శత్రువు అని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండలం గడుతూరు, మాసింగిమెట్ట, పంచపల్లి, గొడ్డ గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 230 గడపలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఈ నాలుగేళ్ల కాలంలో పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి గడపలనూ ఎంత మొత్తంలో సంక్షేమ లబ్ధి చేకూరిందో వివరించే ప్రయత్నం చేశారు. స్థానికులు ఆమె దృష్టికి తీసుకొచ్చినటువంటి సమస్యలను కొన్నింటిని వెంటనే పరిష్కరించారు. ఆర్థికపరమైన వాటి పరిష్కారానికి సిఫారసు చేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కోరుకుంటుంటే దాన్ని వ్యతిరేకిస్తున్నది ప్రతిపక్షాలని తెలిపారు. పేదవాడెప్పుడూ పేదవాడిగానే ఉండాలని చంద్రబాబునాయుడు ఆలోచనని అందుకే పేదలకు ఇచ్చే ఇళ్ల దగ్గర నుంచి గడపగడపకు అందించే సంక్షేమ పథకాల వరకు అన్ని అడ్డుకునేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. భారతదేశంలో మరెక్కడా లేని సంక్షేమ పథకాలు కేవలం ఆంధ్రప్రదేశ్లో మాత్రమే ఉండడం మనం చేసుకున్న అదృష్టమని పేర్కొన్నారు. ఇంతటి అద్భుతమైన సంక్షేమ పాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు అభినందించాల్సింది పోయి లేనిపోని విమర్శలను చేస్తూ ప్రజల్లోకిందరగోళాన్ని సృష్టిస్తున్నాయని తెలిపారు. గతంలా కాకుండా ప్రజలు వివేకంతో ఆలోచన చేస్తున్నారని మళ్లీ జగన్మోహన్ రెడ్డినే ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు కంకణ బద్ధలై ఉన్నారని భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి చత్రపతి, బోనంగి మత్స్యకొండబాబు, టి.శంకరరావు, పిఎసిఎస్ ఛైర్మన్ నాయుడు, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, గెమ్మెలి సర్పంచ్ ఎస్.కొండబాబు, కన్వీనర్ లక్ష్మణ్ పడాల్, రేమాలి బాలకృష్ణ, కె.సత్యనారాయణ, ప్రతాప్ కుమార్, కోమటి చిన్నయ్య, సూపర్ ఎంపీపీ కొండబాబు, జావీది తరుణ్ కుమారి, టి.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## భెల్ హెచ్‌పీవీపీ యూనిట్ హెడ్‌కు వినతి



గాజువాక, మే 22, ప్రభాతవార్త

భెల్ హెచ్‌పీవీపీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొల్లి దేముడు ఆధ్వర్యంలో భెల్ హెచ్‌పీవీపీ యూనిట్ హెడ్ ఎంవీఎస్ఎన్ రాజుకి అసోసియేషన్ సమస్యల పై కలవడం జరిగింది. ముఖ్యంగా అసోసియేషన్ ఎన్నికలు ప్రస్తుతం గుర్తింపు యూనియన్ ఎన్నికలు రావస్తున్నాయని కాబట్టి యూనియన్ ఎన్నికలు అయిన వెంటనే అసోసియేషన్ ఎన్నికలు జరపాలని కోరారు. డి గ్రేడ్ అయిన వారికి గ్రేడ్ లిఫ్ట్ చెయ్యమని ఎస్సీ ఎస్టీలకు ప్రమోషన్‌లలో రాయితీ ఇవ్వాలని క్వార్టర్స్ ను ఎస్సీ ఎస్టీ సభ్యులకు ఇవ్వాలని రాయితీ కల్పించాలని చెప్పారు. సానుకూలంగా స్పందించిన హెచ్ఆర్ హెడ్ త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జి.చంద్రశేఖర్, కె.ప్రసాద్‌రావు, కె.శ్రీనివాసరావు, కెఆర్‌కె దాస్, పి.సురేష్, పి.విశ్వేశ్వరరావు, కె.సుధాకర్‌బాబు, రుక్మగ్ధర్, ప్రసాద్, బి.రాజ్‌కుమార్, వై.రవికుమార్, బి.ప్రశాంత్‌కుమార్, వైవి రమణబాబు, ఎంఎస్ మూర్తి, టి.సాంభశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ పెంటమాంబ అమ్మవారి మారువారం పండగ

గాజువాక, మే 22, ప్రభాతవార్త



హిమాచల్‌నగర్ గ్రామదేవత శ్రీశ్రీశ్రీ పెంటమాంభ అమ్మవారి మారువారం పండగ ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండే భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వద్ద సుమారు మూడు వేలకు పైగా భక్తులకు భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ ఏడాది పండగను ఘనంగా నిర్వహించడమే కాకుండా భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన కమిటీ వారిని అభినందించారు. కార్యక్రమంలో లుకేష్ కన్స్ట్రక్షన్స్ అధినేత ముంగర నరేంద్ర నారాయణరాజు, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పల్లా యుగంధర్, టీడీపీ నాయకులు రామ్మోహన్‌నాయుడు, నాయకులు గాలి సన్యాసిరావు, బిజెపి నాయకులు కౌలూరి గురుమూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమం ఆలయ ఛైర్మన్ నమ్మి గౌరీశ్వరరావు సారథ్యంలో కమిటీ అధ్యక్షులు గండేపల్లి షణ్ముక గరునాథ్‌రావు, సభ్యులు సిగటాపు విశాల్‌బాబు, సాలాపు రవి, జి.లక్ష్మీనారాయణ, ఓ.గిరీష్‌యాదవ్, సీహెచ్ ఈశ్వరరావు, సుంకరి చక్రీ, యానంరెడ్డి వెంకట రమణ, అవసాపు సాయి, ఎం.నూకరత్నం, పల్లా అప్పారావు తదితర కమిటీ వారు ఘనంగా నిర్వహించారు.

## కరాటే సమ్మర్ క్యాంప్ ప్రారంభించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం

గాజువాక, మే 22, ప్రభాతవార్త



పిల్లలు వేసవి సెలవులు దృష్ట్యా గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 87వార్డు వడ్లపూడి నిర్వాశిత కాలనీ తిరుమలనగర్ వాకర్స్ పార్కులో కరాటే సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపుకి ముఖ్యఅతిధిగా రాష్ట్ర కార్యదర్శి, జీవీఎంసీ 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొని ప్రారంభించారు. అన్ని వయస్సు గల విద్యార్థులు ఈ క్యాంపుని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కోచ్ కిషోర్ ఆధ్వర్యంలోఓ ప్రతి రోజు వాకర్స్ పార్కులో కోచింగ్ ఇవ్వనున్నారని, పిల్లలు శారీరక దృఢత్వం కోసం కరాటే అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు పరమానందం, విశ్వేశ్వరరావు, మూర్తి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 94 వినతులు



పార్వతీపురం, మే 22 ప్రభాతవార్త : ప్రజల సమస్యలను సాధ్యమైనంత వరకు గ్రామ సచివాలయం, మండల స్థాయిలోనే పరిష్కరించి వారు జిల్లా కార్యాలయాలకు వచ్చేయిబ్బందులు తొలగించాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జాయింటు కలెక్టరు సి.విష్ణుచరణ్, జిల్లా రెవిన్యూ అదికారి జె. వెంకటరావుతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యల గూర్చి సంబంధిత అదికారులతో వెంటనే మాట్లాడి సమస్య పరిష్కారానికి ఆదేశాలిచ్చారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు సామాజిక, వ్యక్తిగత సమస్యలను పరిష్కరించవలసినదిగా కోరుతూ 94 వినతులు అందించారు. సాలూరు మున్సిపాలిటీ 14 వార్డు కౌన్సిలర్ పాలవలస మధుసూదన్ రావు సాలూరు పట్టణం 8వ సచివాలయపరిధిలో సర్వే నంబరు 216/2 లో ఆక్రమణకు గురైన 0.70 సెంట్లభూమిని స్వాదీనం చేసుకొని, గిరిజనులకు ఇళ్లపట్టాలు మంజూరుచేయాలని అర్జీ అందజేసారు. కురుపాం, పాలకొండ మండల గ్రామాల్లో అడవి నుంచి వచ్చే ఏనుగుల వలన జరుగుతున్న నష్టాన్ని ప్రభుత్వం వారు నివారించాలని, ఏనుగుల దాడి వలన మరణించిన వారికి ప్రభుత్వం వారి కుటుంబాలను ఆదుకోవాలని, ఏనుగుల్ని అడవిలోనికి తరలించాలని, లేకపోతే జూకి తరలించే చర్యలు తీసుకోవాలని సిపియం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, ఇతరులు కోరారు. సీతంపేట మండలం ఎగువదరా బంధం గ్రామం రోడ్డు ఆరు గ్రామాలను కలుపుతూ వెళ్తుంది, రోడ్డు పనుల పూర్తయ్యే సమయంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు అనుమతులు లేవని రోడ్డు పనులు ఆపేయడం జరిగినదని, రహదారి సదుపాయం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ వి.రమ, గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు. కురుపాం మండలం బర్లకోట గ్రామానికి చెందిన ఆరిక.భారతమ్మ టేకరిఖండి నుండి వారి గ్రామం వరకు రోడ్డు శాంక్షన్ అయినదని కానీ ఇంతవరకు రోడ్డు పని ప్రారంభించలేదని త్వరగా రోడ్డు పనులు ప్రారంభించాలని దరఖాస్తు అందజేశారు. పార్వతీపురం నుండి కూనేరు వరకు మూడు రాష్ట్రాలకు వెళ్లే అంతర్ రాష్ట్ర రహదారి పైన గోతులను పూడ్చాలని కొల్లి సాంబమూర్తి దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి.కిరణ్ కుమార్, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల వ్యవస్థ ఓ విప్లవం

– ఎమ్మెల్యే శంబంగి



రామభద్రపురం, మే 22 ప్రభాతవార్త : సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలనలో సచివాలయం,వాలంటీర్ల వ్యవస్థలు ఒక విప్లవమని స్థానిక ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గారు కొనియాడారు. రామభద్రపురం మండల కేంద్రంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించిన వాలంటీర్లుకు సత్కార కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి ముఖ్య అతిధిగా పాల్గొని ఉత్తమ సేవాలందించిన వాలంటీర్లుకు ఆయన చేతులు మీదుగా సేవా వజ్ర, సేవా రత్న,సేవా మిత్ర,అవార్డులను అందజేసి దుశ్శాలువతో వాలంటీర్లును సత్కరించారు. అనంతరం అవార్డులు అందుకున్న వాలంటీర్లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు,జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి,వైస్ ఎంపీపీలు బెల్లాన ప్రసాద్, పెంకి అరుణ, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, పిఎసిఎస్ అధ్యక్షులు కిర్ల చంద్రశేఖర్, మండల జేసిఎస్ కన్వీనర్ చింతల సింహాచలం, ప్రభుత్వ అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ సెంటర్‌ల ఆకస్మిక తనిఖీ చేసిన


# రాష్ట్ర బాలల కమీషన్ చైర్మన్ కేశలి అప్పారావు



సాలూరు, మే 22 ప్రభాతవార్త : సాలూరు పట్టణంలో ఉన్న 27 వార్డు అంగన్వాడీ సెంటర్ ఇంకా పలు అంగన్వాడి కేంద్రాలను రాష్ట్ర బాలల కమీషన్ చైర్మన్ కేశలి అప్పారావు సోమవారం ఉదయం ఆకస్మికంగా తనికీలు నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లలను నేరుగా టీచర్ చెపుతున్న సిలబస్ గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలందరూ ఆటపాటలతో యాక్టివ్‌గా ఉండడంతో ఆనందం వ్యక్తపరిచారు. అంతేకాకుండా పిల్లలకు వండే భోజనాన్ని పరిశీలించి తల్లులతో మాట్లాడి రోజు ఇదేవిధంగా భోజనం ఉంటుందా అని ఆరా తీసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు గర్భిణీలకు, బాలింతలకు ఆయన చేతుల మీదుగా అందించారు. అంగన్వాడీ కార్యకర్తలు అన్ని సేవలు సక్రమంగా నిర్వహిస్తున్నందుకు అభినందించారు. అర్బన్ సీడీపీఓ సత్యవతి, సూపర్‌వైజర్ భారతి, ఏసీడీపీ మంగతాయారు, అధ్యక్షురాలు బలగ రాధ, అంగన్వాడి టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

### 2 కోట్ల 80 లక్షల రూపాయలతో

# పి.చాకరాపల్లి-అజ్జాడ మధ్య రోడ్డు నిర్మాణం



బలిజిపేట, మే 22 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాలను ఒకదానితో ఒకటి అనుసంధానం చేసే దిశగా ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకంలో భాగంగా మండలంలోని పి.చాకరాపల్లి-అజ్జాడ మధ్య బీటీ రోడ్డు నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రోద్బలంతో ప్రధానమంత్రి సడక్ యోజన పథకం కింద సుమారు 2 కోట్ల 80 లక్షలు రూపాయలు ఈ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరు చేయించారు. సోమవారం చేపట్టిన ఈ రోడ్డు నిర్మాణంతో ఎన్నో సంవత్సరాల కల సాకారమైందని, ప్రజల ప్రయాణ కష్టాలు నేటితో తీరనున్నాయని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావుకి రుణపడి ఉంటామని, ప్రజల సమస్యల పట్ల ఎమ్మెల్యే చొరవ అనూహ్యమైనదని ఆ ప్రాంత ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురిటి మోహనరావు, అధికారులు పాల్గొన్నారు.

# బాధిత కుంటుంబానికి ఆర్థిక సహాయం



శృంగవరపుకోట, మే 22 ప్రభాతవార్త : ఇటీవలే కురిసిన భారీ వర్షాలు కారణంగా పిడుగు పాటుకు గురై మండలంలోని మరుపల్లి గ్రామానికి చెందిన దేపర సింహాచలంకు చెందిన 17మేకలు మృత్యువాత పడిన నేపధ్యంలో ఈవిషయం తెలుసుకున్న ఎస్.కోట టీడీపీపార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి సోమవారం మరుపల్లి గ్రామంలో బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా సింహాచలం కుటుంబానికి కోళ్లలలితకుమారి స్వచ్ఛందంగా అయిదువేల రూపాయల నగదును ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన సింహాచలంను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మండల టీడీపీపార్టీ అధ్యక్షులు జీఎస్.నాయుడు, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సీహెచ్. కిరణ్, బొడ్డవర క్లస్టర్ ఇంచార్జ్ ఇందుకూరి శ్రీనువాసరాజు, టీడీపీ నేతలు కాంద్రేగుల విశ్వేశ్వరావు,సత్తిబాబురాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

గుమ్మలక్ష్మీపురం, మే 22 ప్రభాతవార్త : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నేడు ఎంపిపి కె.దినమయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరగనున్నట్లు ఎంపిడిఒ సాల్మన్‌రాజు తెలిపారు. ఈ మేరకు మండలంలోని గల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటీసీ కోఆప్షన్‌మెంబర్స్ అన్ని శాఖల మండలస్థాయి అదికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపిడిఒ కోరారు.

# ఘనంగా కొండపాలెం గ్రామ దేవతల ఉత్సవాలు



గరివిడి, మే 22 ప్రభాతవార్త : కొండపాలెంలో కన్నుల పండువుగా గ్రామదేవత ఉత్సవాలు జరుగుతున్నాయి. కొండపాలెంలో వెలసిన మరిడమ్మ బంగారమ్మ, పైడితల్లి అమ్మవార్ల ఉత్సవాలు వైభవోపేతంగా భక్తులు ఆనందోత్సహాలు మధ్య జరుగుతున్నాయి. ఆదివారం మరిడమ్మ ఉత్సవం జరగ్గా, సోమవారం బంగారమ్మ దేవత ఉత్సవం భక్తులు ప్రత్యేక పూజలు మధ్య జరిగింది. భక్తులు బంగారమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పసుసు, కుంకుమ, సమర్పించి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపుగా తీసుకెళ్ళిన సందర్భంలో భక్తులు బ్యాండ్ మేళాలు బజాలు ధన్వుల మధ్య నృత్యాలు చేసి అమ్మవారికి కానుకలు సమర్పించుకున్నారు. అమ్మవారిని దర్శించకునేందుకు భక్త కోటి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్థానిక ప్రజాప్రతినిదులు, గ్రామ పుర ప్రముఖులు అమ్మవారి ఉత్సవంలో పాల్గొనగా రాత్రి జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. జానపద కళారూపాలు ప్రదర్శనలు, కళాకారుల విన్యాసాలు భక్తులను తన్మయిత్వ పరిచాయి.కన్నుల పండువుగా సాగిన ఉత్సవం గ్రామ ప్రజల మదిలో అమ్మవార్లు మెదిలాడుతూనే ఉన్నాయి.

### అన్ని రకాల పురుగుల నివారణకు

# దశ పత్ర కషాయం ఎంతో దోహదపడుతుంది



పాచిపెంట, మే 22 ప్రభాతవార్త : రాబోయే ఖరీఫ్ సీజన్లో మొక్క జొన్న పత్తి వరి వంటి పంటలపై వచ్చు వివిధ రకాల పురుగులు తెగుళ్ల నివారణ కోసం దశ పత్ర కషాయం ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రమణమ్మ మరియు శ్రీనివాస్ అన్నారు. మండలంలో కేసలీ గ్రామంలో సోమవారం వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు సమక్షంలో ఐసిఆర్‌పి మీసాల మోహన్రావు దశ పత్ర కషాయాన్ని తయారు చేశారు. వేప, కానుగ, మారేడు, జిల్లేడు, ఉమ్మెత్త వావిలాకు, గన్నేరు, జామ, సీతాఫలం, బొప్పాయి, ఆముదం వంటి పదిరకాల ఆకులను ఒక్కొక్కటి రెండు కిలోలు చొప్పున సేకరించి మెత్తగా నూరి ముద్దగా చేసుకోవాలి. దానికి పొగాకు కాడల పొడి ఒక కేజీ సొంటి పావుకిలో అల్లం ఒక కేజీ, వెల్లుల్లి ఒక కేజీ, పచ్చిమిర్చి ఒక కేజీ, పసుపు పొడి పావుకిలో సేకరించి ముద్దగా తయారుచేసి పెట్టుకోవాలి. అనంతరం ఒక రెండు వందల లీటర్ల డ్రమ్ములో 20 లీటర్ల ఆవు మూత్రం రెండు కిలోల ఆవు పేడ కలిపి ముందుగా సొంటి, పసుపు పొడిని శుభ్రంగా కలిపి అనంతరం ముద్దగా నూరిన 10 రకాల ఆకులను మిగిలిన అన్ని పదార్థాలను కలిపి పొద్దున్న సాయంత్రం కనీసం రెండు మూడు నిమిషాల పాటు సవ్య దిశలో కలుపుతూ 40 రోజులపాటు మురగ పెట్టాలి 40 రోజులు తర్వాత అనగా ఒక మండలం రోజుల తర్వాత ఈ కషాయం తయారీ పిచికారికి సిద్ధంగా ఉంటుంది. ఎకరానికి కనీసం ఐదు నుంచి ఆరు లీటర్ల వరకు చేను బాగా తడిచేటట్టుగా పిచికారి చేసుకుంటే అన్ని రకాల పురుగుల, నివారించవచ్చు, అన్ని పంటలపై ద్రావణాన్ని పిచ్చి కారిచేసినట్లయితే క్రిమి కీటకాలు నివారించవచ్చు వ్యవసాయ అధికారి తెలిపారు. దీని తయారీకి ఎకరానికి కేవలం 50 రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుందని అదే రసాయనాలపై అయితే 400 రూపాయలు ఉండి 500 రూపాయలు వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉందని అతి తక్కువ ఖర్చుతో అన్ని రకాల పురుగులను అన్ని పంటలపై నివారించుకోవడమే కాకుండా ఎలాంటి రసాయన అవశేషాలు లేని ఉత్పత్తులను పొందవచ్చని తెలిపారు. అనంతరం గులిరాగి క్షేత్రాన్ని సందర్శించి దిగుబడిపై సంతృప్తి వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పిలు చిన్నారి మరియు గుణవతి రైతులు పాల్గొన్నారు.

# కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



గజపతినగరం, మే 22 ప్రభాతవార్త : స్థానిక పురిటిపెంట హర్షవర్ధన్ హై స్కూల్ లో సోమవారం సహాయ స్ఫూర్తి ఫౌండేషన్, అమ్మ ఫౌండేషన్ సంయుక్తంగా చేపట్టిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రత్నం రాజు పర్యవేక్షణలో ఈ నేత్ర వైద్య శిబిరం విజయవంతంగా సాగింది. శిబిరానికి వచ్చిన 81 మంది కంటి రోగులకు తనిఖీలు చేపట్టారు. వీరిలో 40 మందికి క్యాటరాక్ట్ ఆపరేషన్ సిఫారసు చేశారు. 40 మందిని విశాఖపట్నంలోని శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ కార్యదర్శి రేవంత్, అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు సురేష్, క్యాంప్ కోఆర్డినేటర్ వెంకట రమణ, హర్షవర్ధన స్కూల్ కరస్పాండెంట్ వైకుంఠం ప్రదీప్ కుమార్, సమాజ సేవకులు టి.విశ్వనాధ్ శాస్త్రి, తాతినాయుడు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించేందుకే 'స్పందన'



దత్తిరాజేరు, మే 22 ప్రభాతవార్త : గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం మండలంలో స్పందన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని మండల ప్రత్యేక అధికారి జనార్ధన్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లకుండా మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు సోమవారం మండలంలో స్పందన కార్యక్రమం ఉందని ప్రజలకు సచివాలయ సిబ్బంది తెలియజేస్తున్నారో లేదో కానీ ఒక్క అర్జీ కూడా రావడంలేదని గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకపోవడం సంతోషకరంగా ఉందన్నారు. అధికారులు రావడం తూతు మంత్రంగా మాట్లాడుకొని వెళ్లిపోవడం తప్ప ఒక్క అర్జీ కూడా రావడం లేదని తెలిపారు. స్పందనకి కొంతమంది అధికారులు డొమ్మా కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలు సంబంధిత అధికారులుకు ఖచ్చితంగా పరిష్కారం చేయాలని పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాలు ఫిర్యాదారులకు వివరించాలన్నారు గ్రామ సచివాలయంలో కూడా స్పందన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి వాణిశ్రీ, ఏవో శివాజీ, రీసర్వే డిటి రత్నం టైపిస్ట్ పాల్గొన్నారు.

# వాలంటీర్లు నిరుపేదలకు సేవకులు : ఎమ్మెల్సీ



శృంగవరపుకోట, మే 22 ప్రభాతవార్త : గ్రామ వాలంటీర్లు నిరుపేదలకు సేవకులని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు తెలిపారు. సోమవారం మండలంలోని కొట్టాం,రేవళ్ళపాలెం గ్రామాల్లో వాలంటీర్ల సేవలకు పురస్కారాల ప్రధానోత్సవ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ రఘురాజు పాల్గొని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన వాలంటీర్ల వ్యవస్థ దేశంలోనే అందరికీ ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈసందర్భంగా వాలంటీర్లను సన్మానించి పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధారాజు, సర్పంచ్ శానాపతి బాల సన్యాసమ్మ ,ఎంపీడీవో శేషు బాబు, ఉపసర్పంచ్ అప్పారావు,పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి..

బొబ్బిలి, మే 22 ప్రభాతవార్త : స్థానిక గ్రోత్‌సెంటర్ సమీపంలో అలజంగి గ్రామానికి చెందిన ట్రాక్టర్ పంచర్ కావడంతో ఆగి ఉన్న ట్రక్కును బలిజిపేట మండలం చిలకలపల్లి గ్రామానికి చెందిన టాటా ఏసి ఢీ కొనడటంతో బోనెల బంగారయ్యకు కాలు విరిగింది. అనంతరం పోలీసులు వచ్చి రోడ్డుకు అడ్డంగా ఉన్న ట్రాక్టర్‌ను తొలగించే కార్యక్రమంలో అటునుంచి పట్టణానికి చెందిన కోట గణేష్, మర్రి చిన్నారావు, టి. సురేష్‌లు కలిసి ద్విచక్ర వాహనంపై రెండు వాహనాల మధ్యలో వచ్చి బలంగా ఢీ కొట్టడంతో అక్కడికక్కడ మృతి చెందారు. బర్రి చిన్నారావుకు గాయాలయ్యాయి. టి.సురేష్‌కు స్వల్పగాయాలయ్యాయి. వీరిని మెరుగైన వైద్యం కోసం విజయనగరం తరలించారు. గణేష్ మృతదేహం పోస్టుపోర్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పజెప్పామని సిఐ తెలిపారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
మంగళవారం, 23 మే 2023

### జగనన్నకు చెపుదాం స్పందనకు

# జిల్లా అధికారులే హాజరు కావాలి

– సోమవారం స్పందనకు 162 వినతులు

– అసంతృప్తి వినతులపై సమీక్షించిన కలెక్టర్





విజయనగరం, మే22 (ప్రభాత వార్త) : సోమవారం నిర్వహించే జగనన్నకు చెపుదాంస్పందనకు జిల్లా అధికారులే హాజరు కావాలని క్రింది స్థాయి అధికారులను పంపవద్దని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. సోమవారం నిర్వహించే జేకేసికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఏ అధికారి కూడా సోమవారం ఎలాంటి సమావేశాలు, సమీక్షలు, పర్యటనలు చేయరాదని, అనుమతి లేకుండా జేకేసికు గైర్హాజరు అయితే చార్జ్ మెమోలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత అనే ప్రతిజ్ఞ డిఆర్ఓ చదువగా అధికారులంతా అనుసరించారు. సోమవారం స్పందన వినతులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జేసీ మయూర్ అశోక్, ఆర్‌డిఓ సూర్యకళ, డిఆర్ఓ గణపతిరావు, డిప్యూటీ కలెక్టర్లు పద్మలత, సుదర్శన దొర, సూర్యనారాయణ తదితరులు స్వీకరించారు. మున్సిపల్ శాఖకు 7, హౌసింగ్‌కు 7, గ్రామ వార్డ్ సచివాలయ శాఖకు 10, డిఆర్‌డిఎకు 7, అందగా అత్యధికంగా రెవిన్యూ శాఖకు 119 వినతులు అందాయి. మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి అందాయి.

**అసంతృప్తి వినతులపై సమీక్షించిన కలెక్టర్ :**

జగనన్నకు చెపుదాం కార్యక్రమం ఈ నెల 9 నుండి ప్రారంభం అయ్యిందని, ప్రారంభం నుండి నేటి వరకు అందిన దరఖాస్తులలో సుమారు 50 శాతం అర్జీదారులకు కాల్స్ చేయగా అందులో 50 శాతం వరకు సంతృప్తి చెందినట్లు సమాధానం వచ్చిందని మిగిలిన వారు అసంతృప్తి చెందడానికి గల కారణాలేమిటని కలెక్టర్ ప్రశ్నించారు. ముఖ్యంగా హౌసింగ్, పంచాయతీరాజ్, మున్సిపల్, పోలీస్ మొదలైన శాఖలకు చెందిన దరఖాస్తులలో అర్జీదారు అసంతృప్తి కనపడుతోందన్నారు. ఈ సందర్భంగా ప్రతి కేసును సమీక్షించి కారణాలను అడిగారు. సుళువుగా పరిష్కరించగలిగే వినతులను కూడా సరిగ్గా పరిష్కరించని వారికి చార్జ్ మెమోలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పూర్తిగా పరిష్కరించిన తర్వాతనే ఫోన్ కాల్ చేయాలన్నారు. ఒకే రకమైన వినతులు మళ్ళీ మళ్ళీ వచ్చినా, ఒకే ప్రాంతం నుండి మళ్ళీ మళ్ళీ వచ్చినా వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారి పర్యటనలో సచివాలయాల్లో పెండింగ్ వినతులను, పరిష్కారాల విధానాన్ని పరిశీలించాలని తెలిపారు.

# ఉత్తమ గ్రామ వాలంటీర్లకు అవార్డుల ప్రధానం

– అవార్డు అందజేస్తున్న డిప్యూటీ సీఎం రాజన్న దొర



మక్కువ మే 22 ప్రభాతవార్త : మార్కొండ పుట్టి గ్రామంలో సోమవారం వాలంటీర్లకు వందనం అనే కార్యక్రమంలో గిరిజన శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర పాల్గొన్నారు. వాలంటీర్లు అందిస్తున్న సేవలకుగాను రాష్ట్ర ప్రభుత్వం మెచ్చి అవార్డులను ఇస్తున్నామని రాజన్న దొర అన్నారు. మార్కొండపుట్టి, పనసభద్ర, సరాయివలస మూడు సచివాలయాల పరిధిలో గల 78 మంది వాలంటీర్లకు అవార్డులు అందజేయడం జరిగింది. సేవామిత్ర, సేవరత్న సేవా వజ్ర అవార్డులను ఇవ్వడం జరిగింది. మార్కొండ పుట్టి పంచాయతీలో పిప్పల శిరీష బంగారు వలస పంచాయతీలో మరడ గౌరీశ్వరి అనే ఇద్దరు మహిళలు కు సేవ రత్న అవార్డులు ఇవ్వడం జరిగింది. వాలంటీర్ల ద్వారా సుమారు 543 సేవలను అందించడం జరుగుతుందని వాలంటీర్లు సేవలకు భారత ప్రధాని మెచ్చుకునే విధంగా వాలంటీర్లు పనితీరు ఉందని అన్నారు. దేశంలోని మరి ఎక్కడా లేనివిధంగా వాలంటీర్ వ్యవస్థ మన రాష్ట్రంలో ఈ వ్యవస్థ ద్వారా అవినీతికి ఎక్కడ తావు లేకుండా సేవలన్నీ లబ్ధిదారునికి అందించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో లాగా జన్మభూమి కమిటీలు లంచాలు తీసుకుని సంక్షేమ కార్యక్రమాలు జరపటం లేదని కులం చూడకుండా మతం చూడకుండా పార్టీలకు చూడకుండా లబ్ధిదారుడు కు అర్హత ఉంటే సంక్షేమ కార్యక్రమాలన్ని తమ ఇంటి వద్దకే వాలంటీర్లు చేరవేస్తున్నారని డిప్యూటీ సీఎం రాజన్న దొర అన్నారు. దేశంలో ఎవరు ఇవ్వనంత2750 రూపాయలు అవ్వ తాతలకు పెన్షన్ తెల్లవారక ముందే వాలంటీరు వాళ్ళ గుమ్మానికి వెళ్లే పెన్షన్ అందించే కార్యక్రమం మన ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని ఆయన అన్నారు.

**పోటీ పరీక్షలలో వాలంటీర్లకు వెయిటేజ్ :**

ప్రస్తుతం వాలంటీర్లుగా సేవలందిస్తున్న వారికి పోటీ పరీక్షలలో 2శాతానికి తగ్గకుండా 5 శాతానికి మెంచకుండా పరీక్షలలో వెయిటేజ్ మార్కులను సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లాలని మరలా మరొక మారు సీఎం దృష్టికి తీసుకువెళ్తానని దీని ద్వారా వాలంటీర్లు ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉందని రానున్న రోజుల్లో వాలంటీర్లే నాయకులుగా ఎదిగే అవకాశం కూడా ఉందని డిప్యూటీ సీఎం రాజన్నదొర అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు ఎంపీపీ మర్రి పారమ్మ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మావుడి రంగు నాయుడు ఎంపీడీవో దేవకుమార్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### అదనపు ఎస్పీ (అడ్మిన్)గా

# బాధ్యతలు చేపట్టిన అస్మా ఫర్హీన్



విజయనగరం క్రైం, మే22 (ప్రభాత వార్త) : జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా అస్మా ఫర్హీన్ మే 22న జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలో చేపట్టారు. ఇప్పటికే జిల్లాలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీగా బాధ్యలు నిర్వహిస్తున్న అస్మా ఫర్హీన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అదనపు ఎస్పీ (పరిపాలన)గా నియమించింది. బాధ్యతలు చేపట్టి అస్మా ఫర్హీన్ జిల్లా ఎస్పీ ఎం.దీపికను జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేయగా, జిల్లా ఎస్పీ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. 2012లో గ్రూపు-1 విభాగంలో డైరెక్ట్ డిఎస్పీగా పోలీసుశాఖకు ఎంపికైన అస్మా ఫర్హీన్ రాజమండ్రి, విజయనగరం పోలీసు శిక్షణ కళాశాలలో డిఎస్పీగా సమర్ధవంతంగా పని చేసారు. అదనపు ఎస్పీగా ఉద్యోగోన్నతి పొంది కృష్ణా, విజయనగరం జిల్లాలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీగా సమర్ధవంతంగా బాధ్యలు నిర్వహించి, మద్యం, నాటుసారా అక్రమ రవాణ, అమ్మకాలను కట్టడి చేసారు. అదేవిధంగా ప్రజలు, విద్యార్ధులు మత్తు, మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా కళాశాలల్లో పలు అవగాహన కార్యక్రమాలను చేపట్టి, వాటి వలన కలిగే అనర్ధాలను విద్యార్ధులకు వివరించి, వాటికి దూరం చేయడంలో సఫలీకృతులయ్యారు. అదనపు ఎస్పీ (అడ్మిన్)గా బాధ్యలు చేపట్టిన అస్మా ఫర్హీన్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టరుగా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్‌ను, డిఎస్పీలు ఆర్.శ్రీనివాసరావు, ఆర్.గోవిందరావు, సిఐలు సి.హెచ్.లక్ష్మణరావు, జి.రాంబాబు, ఇ.నర్సింహమూర్తి, జె.మురళి, ఇతర పోలీసు అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

## చంద్రబాబు దిష్టిబొమ్మ దగ్ధం చేయడం అమానుషం



**సాలూరు, మే 22 ప్రభాతవార్త :** టీడీపీ అధినేత చంద్రబాబు వ్యాఖ్యలను వక్రీకరిస్తూ ఆయన దిష్టిబొమ్మను పార్వతీపురం ఎమ్మెల్యే జోగారావు ఆధ్వర్యంలో దగ్ధం చేయడంపై సోమవారం పోలిట్ బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు పట్టణ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నారాయణరావుకు ఫిర్యాదు చేశారు. అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో పేదలకు ఇస్తున్న ఇళ్ల స్థలాలపై చంద్ర బాబు చేసిన వ్యాఖ్యలు తప్పు పట్టడం విడ్డూరంగా ఉందన్నారు. దిష్టిబొమ్మను దగ్ధం చేయడం చట్ట వ్యతిరేకమైన చర్యని, చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యతాయుతమైన ఎమ్మెల్యే బాధ్యతను మరచి ఉల్లంఘిం చడం అత్యంత దారుణమన్నారు. వెంటనే ఎమ్మెల్యే జోగారావు అతని అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులను డిమాండ్ చేశారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్, నిమ్మాది చిట్టి, లక్ష్మోజి పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాద బాదితులకు
## మాజీ ఎమ్మెల్యే కోళ్ల ఆర్థిక సహాయం



**శృంగవరపుకోట, మే 22 ప్రభాతవార్త :** గత ఇరవై రోజుల క్రితం మండలంలోని కాపుసోంపురం గ్రామానికి చెందిన దాసరి అప్పారావు, అలాగే కూతురు మదులత ఎస్.కోటఅరుకు రోడ్డులో మోటారు సైకిల్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సంగతి అందరికీ తెలిసిందే. ప్రమాదంలో అప్పారావు కుడికాలు పూర్తిగా కోల్పోయాడు. అదేవిధంగా అతని కుడి చెయ్యి విరిగిపోగా కూతురు మదులత కుడికాలు కూడా విరిగిపోయింది. ఈవిషయం తెలుసుకున్న ఎస్.కోట టీడీపీ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి సోమవారం కాపుసోంపురం గ్రామంలో బాధిత అప్పారావు కుటుంబాన్ని కలుసుకుని పరామర్శించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్లలలిత కుమారి అప్పారావు కుటుంబానికి స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం కింద 20వేల రూపాయల చెక్ ను అందజేశారు. అలాగే మండల టీడీపీపార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు స్వచ్ఛందంగా 5 వేల రూపాయల నగదును అందజేశారు. కూలి పనిచేసుకుంటూ కుంటుంబాన్ని పోషించుకుని రోడ్డు ప్రమాదంలో కాలుకోల్పోయిన అప్పారావు కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీపార్టీ అధ్యక్షులు పి.ఎస్. నాయుడు, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సీహెచ్. కిరణ్, బొడ్డవర టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ ఇందుకూరి శ్రీనువాసరాజు, టీడీపీ నేతలు కాండ్రేగుల విశ్వేశ్వరావు, సత్తిబాబురాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకు వైద్య సేవలు అందించాలి




**పార్వతీపురం, మే 22 ప్రభాతవార్త :** ప్రజల చెంతకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అన్నారు. ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించడంలో ఆత్మసంతృప్తి ఉంటుందని ఆయన చెప్పారు. వైద్య రంగంలో ఉంటూ ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాలని, అప్పుడే ఆ రంగంలో విద్యను అభ్యసించిన అభ్యర్థులకు మధురస్మృతులు మిగులుతాయన్నారు. రాష్ట్ర వైద్యరోగ్య శాఖ ఆదేశాల మేరకు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల (ఎమ్ఎల్‌హెచ్‌పి)కు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఆసుపత్రి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యవసర వైద్య సేవలు కూడా అందుబాటులో ఉండాలనే సదుద్దేశ్యంతో, గ్రామీణ వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఇందుకోసం అత్యవసర వైద్య సేవల నైపుణ్యాలపై సిహెచ్ఒలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో గిరిజన గ్రామాలు, మారుమూల గ్రామాలు, రవాణా సౌకర్యం లేని గ్రామాలకు గ్రామ స్థాయిలోనే అత్యవసర వైద్య సేవలు అందించేందుకు శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని, తద్వారా వారి జీవన ప్రమాణం మెరుగు పడుతుందన్నారు. సిహెచ్ఒలు శిక్షణ ద్వారా ప్రథమ చికిత్స, పాము, కుక్క కాటుకు చికిత్స, ఐవి ఇన్ఫ్యూషన్లన్, అన్ని పద్ధతుల ఇంజెక్షన్లు వేయడం, గాయాలకు డ్రెస్సింగ్, కుట్లు వేయడం, జీవన ప్రమాణాన్ని పెంచే నైపుణ్యం మొదలగు అత్యవసర వైద్య సేవలపై పూర్తి స్థాయిలో చికిత్సా నైపుణ్యాన్ని పొంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలన్నారు.

### జిల్లా స్థాయిలో ఇంటర్‌లో ప్రథమ స్థానం సాధించిన
## విద్యార్థులకు ఘనంగా సన్మాన సత్కారాలు



**వంగర, మే 22 ప్రభాతవార్త :** జిల్లాలో ఇంటర్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన మండల స్థాయిలో టెన్త్ క్లాస్‌లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు సోమవారం ఘనంగా సన్మానించి, సత్కరించారు. స్థానిక మండల పరిషత్ సమావేశంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ సెకండియర్‌లో 971 మార్కులు సాధించిన కె.నాగమణికి దుశ్శాలువలతో ఎంపీపి ఉత్తరవల్లి సురేష్ ముఖర్జీ, జెడ్పీటీసీ ప్రతినిధి కరణం సుదర్శనరావు, తహశీల్దార్ బి.సుందరరావు, ఎంపిడివో కార్యాలయ సూపరింటెండెంట్ త్రినాద, సిహెచ్ఒ చొక్కాపు రామారావు, మద్దువలస కాలేజీ ప్రిన్సిపాల్ కె.నారాయణరావులు కప్పి, బోకేను, కొంత నగదును బహూకరించారు. అంతే కాకుండా మండల విద్యాశాఖ తరపున, జూనియర్ కాలేజీ తరపున శాలువలతో ఎంఇఓ వై.దుర్గారావు తదితరులు సన్మానించారు. అదేవిధంగా మండలంలో కొప్పర హైస్కూల్ విద్యార్థిని టి.దీపికకు 567 మార్కులు సాధించిన ఈమెను కూడా శాలువ, బోకే, కొంత నగదును బహూకరించారు. అనంతరం ఎంపీపి, జెడ్పీటీసీ ప్రతినిధి సురేష్. ముఖర్జీ, కరణం సుదర్శనరావు మాట్లాడుతూ మండలంలో గల కాలేజీ, పాఠశాల విద్యార్థులు జిల్లా, జోనల్ పరిధిలో ప్రథమ స్థానంలో నిలిచి మండలానికి మంచిపేరు ప్రఖ్యాతులు రావడానికి కారకులైన కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బంది, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులను, ఎంఇవోను కొనియాడారు. మారుమూల మండలమైన వంగర మండలానికి మంచి పేరు తెచ్చారన్నారు. రాష్ట్రంలో వంగర కేజీబీవీ ప్రత్యేకాధికారికి రాష్ట్రస్థాయి అవార్డును అందుకోవడం గర్వకారణమన్నారు. మద్దువలస జూనియర్ కాలేజీకి మంచి నీటిం కోసం బోర్ వెల్ మంజూరు చేశామన్నారు. ఇంకను అవసరమైతే మరో బోరు ఇవ్వనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పర హైస్కూల్ హెచ్ఎం దొర తదితరులు పాల్గొన్నారు.

## 33 మద్యం బాటిళ్లు పట్టివేత



**రేగిడి, మే 22 ప్రభాతవార్త :** మండలం ఉంగరాడ మెట్ట వద్ద తునివాడ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా తరలిస్తున్న 33 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాస్ తెలిపారు. ఈ 33 బాటిళ్లను అక్రమంగా తరలిం చిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. తమ సిబ్బందితో ప్రతిక్షణం ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందని ఏ ఒక్కరైనా పట్టుబడిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై శ్రీనివాస్‌తో పాటు హెడ్ కానిస్టేబుల్ రాజారావు, కానిస్టేబుల్ శివ, సిబ్బంది ఉన్నారు.

## స్పందనకు అధిక సంఖ్యలో వినతులు



**సీతంపేట, మే 22 ప్రభాతవార్త** స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో ఐటిడిఎ పిఓ కల్పనకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి అధిక సంఖ్యలో వినతులు వచ్చాయి. సీసీ రహదారి మంజూరు చేయాలని, నడిమిగూడ గ్రామానికి చెందిన సవర ఏసోని కోరగా భూపట్టా ఇప్పించాలని ఇప్పమణు గూడకు చెందిన ఆరిక వినోద్ కోరారు. పెన్షన్ మంజూరు చేయాలని చామంతి, సదరం సర్టిఫికేట్ ఇప్పించాలని నాగేశ్వరరావు కోరారు. టెంట్ హౌస్ రుణం ఇప్పించాలని సవర ఆనప కోరారు. ఇలా అనేక సమస్యలు పరిష్కారం కోరుతూ స్పందనకు 47 వినతులు వచ్చాయి. స్పందనలో పీఓతో పాటు ఎపిఓ రోసిరెడ్డి, డిడి నగేష్, టిడబ్ల్యు ఈఈ మురళి, పలు శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంగిలాపల్లిలో దాహం కేకలు



**దత్తిరాజేరు, మే 22 ప్రభాతవార్త :** మండలంలో ఇంగిలాపల్లి ఎరుకుల వీధిలో 150 కుటుంబాలు నివసిస్తున్నామని వారికి మంచినీటి సమస్య అధికంగా ఉండటంతో నీరు లేక ఇబ్బంది పడుతూ వారానికి ఒక్కరోజు అయినా.కొళాయి నీళ్లు రావడంలేదని జిల్లా గిరిజన అధ్యక్షులు తుమ్మ అప్పలరాజు దొర, గేదెల లక్ష్మణరావు కలెక్టర్‌కి స్పందనలో వినతిపత్రం ఇస్తూ నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అప్పలరాజుదొర మాట్లాడుతూ వేసవిలో నీరు లేకపోవడం మా కుటుంబాలు ఎలాగ జీవనం సాగిస్తామని, నీరుతో పాటు విద్యుత్ లోవోల్టేజ్ సమస్య అధికంగా ఉండడం ఉక్క పోతతో పిల్లలు నానా అవస్థలు పడుతున్నామన్నారు. పాల్తేరు గెడ్డ నుండి గ్రామాలకు పైపుల ద్వారా నీటి సదుపాయం వస్తుంది కానీ ముందున్న గ్రామాలు వారు నీళ్ల వాడకం ఎక్కువ అవ్వడం చేత పైపులు మరమ్మత్తులకు గురి కావడం వల్ల ఈ గ్రామానికి పూర్తిగా నీరు నిలిచిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోలేదని కనుకనే కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని ఈ రెండు సమస్యలపై వినతిపత్రం అందించామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తమ గ్రామాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎరుకుల సేవా సంఘం ఉత్తరాంధ్ర అధ్యక్షులు దాసర సాధు, రమేష్, బంగారి కృష్ణ పాల్గొన్నారు.

## బోధనా సిబ్బంది అభ్యర్థన మేరకే బదిలీలు



**పార్వతీపురం, మే 22 (ప్రభాత వార్త) :** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో పనిచేయుచున్న బోధనా సిబ్బంది బదిలీలను అభ్యర్థన మేరకు మాత్రమే చేపట్టడం జరుగుతోందని జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి బి.సూర్యనారాయణ తెలిపారు. ఈమేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం 202324 సంవత్సరానికి నిషేధం ఎత్తి వేస్తూ జి.ఒ.ఎం.ఎస్. నెం.33 సోషల్ వెల్ఫేర్ టి.డబ్ల్యు (ఇడిఎస్) డిపార్టుమెంట్, 21.5 2026ని జారీ చేసిందని చెప్పారు. జిఓ మేరకు ఈ నెల 22 నుండి 31వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని ఆయన పేర్కొన్నారు. బోధనా సిబ్బంది ఒకే చోట 5 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న వారిని తప్పనిసరిగా బదిలీ చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఏప్రిల్ 30 నాటికి ఒకే ప్రదేశంలో 2 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్నవారు అభ్యర్థనతో (రిక్వస్టు ట్రాన్స్ ఫర్) బదిలీకి దరఖాస్తు చేయుటకు అర్హులని ఆయన తెలిపారు. బదిలీ కోరుకునే అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలు నాటికి జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. దరఖాస్తులపై తప్పనిసరిగా సంబంధిత ప్రధానోపాధ్యాయుల కౌంటర్ సంతకం చేయించాలని, లేనిచో దరఖాస్తులు తిరస్కరించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## జర్నలిస్టులపై దాడులను ఖండించిన ఏపీయూడబ్ల్యూజే



**పార్వతీపురం, మే 22 ప్రభాతవార్త :** కడప ఎంపీ అవినాష్ రెడ్డి హైదరాబాదులో సిబిఐ కోర్టుకు వెళుతున్నారని తెలిసి రిపోర్టింగ్‌కు వెళ్లిన రిపోర్టర్లు కెమెరా పెర్సన్లపై ఎంపీ అనుచరులు అమానుషంగా దాడి చేశారని జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏపీయూడబ్ల్యూజే పార్వతీపురంశాఖకు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అలాగే వాట్సాప్‌లో వచ్చిన ఒక జీవో అనువాదంలో ఉన్న తప్పును ఫార్వర్డ్ చేసినందుకు వివరణ కోరుతూ శివప్రసాదరావు, శ్రీనివాస్ అనే జర్నలిస్టులపై ఏపీ సిఐడి కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా ప్రెసిడెంట్ అల్లువాడ కిషోర్, గంగి శ్రీనివాసరావు, రాజశేఖర్, సీనియర్ పాత్రికేయులు మూర్తి, ఆర్‌విఎస్ కుమార్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి భూమి పూజ

**గజపతినగరం, మే 22 ప్రభాతవార్త :** మండలంలోని రంగుపురం గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి గజపతినగరం జడ్పీటీసీ గార తవుడు సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరి సరాల పరిశుభ్రతలో ప్రజల సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మణ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మండల పంచాయతీ విస్తరణ అధికారి టి.జనార్ధనరావు, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో అధికారులు, ప్రతినిధులు గైర్హాజరు



**మెంటాడ, మే22 (ప్రభాత వార్త) :** మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఏ క్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు కూడా అంతంత మాత్రమే హాజరయ్యారు. మండలంలో గల కొన్ని సమస్యలపై పరిష్కరించవలసి ఉండగా సమీక్షించవలసి ఉండగా ప్రజాప్రతినిధులు వివిధ శాఖ అధికారులు గైర్హాజరవడంతో సమావేశం నిరుత్సాహంగానే కొనసాగింది. ఈ సమావేశంలో ప్రధానంగా విద్యుత్ శాఖకు సంబంధించి, గృహ నిర్మాణాలకు సంబంధించిన కొన్ని సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. జగనన్న కాలనీలో గృహ నిర్మాణంలో ఉన్నవారికి అనేక మందికి బిల్లులు పడడం లేదని, అందుకు తగిన కారణాలు అధికారులు దగ్గర లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని ప్రజా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖకు సంబంధించి ఇళ్ల పైనుండి వేలాడుతున్న కరెంటు తీగలను మార్చాలని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని స్తంభాల మార్పులపై అధికారులు చలనం లేకుండా పోయిందని ప్రజల సమస్యలు పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు, తహశీల్దార్ ఆదిబాబు, వైస్ ఎంపీపీ దుర్గ, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### పథకాలు వివరిస్తూ... భరోసా కల్పిస్తూ...
## నవరత్నాలతో ప్రతీ ఇంటా వెలుగులు
### ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్



**వీరఘట్టం, మే 22 ప్రభాతవార్త :** ఒక పక్క ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ మరోపక్క ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కార మార్గాలకు భరోసానిస్తూ ముందుకు సాగారు. ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లు సోమవారం మండలంలోని పనసనందివాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిన సందర్భంగా దమాట్లాడారు. నవరత్నాలతో ప్రతి ఇంటా వెలుగులు నింపాయని, ప్రతి ఇంటికి గడిచిన నాలుగేళ్లలో సంక్షేమ పథకాల వల్ల ఏ ఇంటికి ఎంత మేర లబ్ధి చేకూరిందో వివరించారు. రాబోయే రోజుల్లో మరిన్నిసంక్షేమ పథకాలు అందాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గత ప్రభుత్వం హయాంలో పింఛన్ల కోసం అనేక ఇబ్బందులు పడేవారని, నేడు వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నామన్నారు. కులం, మతం, పార్టీలు చూడకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్‌లు ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటుంటే ప్రజలంతా చాలా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, జెడ్పీటిసి జంపు కన్నతల్లి, మాజీ సర్పంచ్, గ్రామ పెద్ద కొరికాన సన్యాసినాయుడు, సర్పంచ్ బొమ్మాళి సరోజిని, ఎంపీటీసీ బొత్స ప్రకాశరావు, పాలకొండ పట్టణ కౌన్సిలర్ కొరికాన జగదాంబ, సన్యాసినాయుడు, వైస్ సర్పంచ్ ఆదినాయుడు, తలవరం సర్పంచ్, నీలానగరం సర్పంచ్ వావలపల్లి పురుషోత్తమరావు, మెట్ట వెంకటాపురం సర్పంచ్ పట్నాన వెంకటరమణ, బౌరోతు రాజశేఖర్, రెవెన్యూ,సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల మీద దాడులను నిరోధించండి
### - ఎ.పి.యు.డబ్ల్యు.జె. నాయకులు డిమాండ్





**విజయనగరం, మే22 (ప్రభాత వార్త) :** వృత్తి ధర్మాన్ని పాటిస్తున్న పాత్రికేయుల మీద అకారణంగా దాడులకు పాల్పడుతున్న వారి మీద తక్షణం అటు తెలంగాణా, ఇటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (ఎ.పి.యు.డబ్ల్యు.జె) డిమాండ్ చేసింది. అవినాస్ అనుచరులన్న పేరిట కొంత మంది విచక్షణారహితంగా పాత్రికేయలను కొట్టడం హేయమైన చర్యని ఖండించింది. ఇటువంటి దాడుల పట్ల పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోకుండా ప్రేక్షక పాత్రకే పరిమితం కావడం భవిష్యత్‌ని ప్రమాదంలోని నెట్టడమేనని వ్యాఖ్యానించింది. రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహం ముందు కొద్దిసేపు మౌనం పాటించారు. అనంతరం స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి జర్నలిస్టు ప్రతినిధులు బృందం వినతిపత్రాన్ని అందజేశారు. జర్నలిస్టుల మీద జరుగుతున్న దాడులను నిరోధించేందుకు చట్టం తీసుకుని వచ్చేటట్లు ప్రభుత్వం దృష్టికి తమ విన్నపంగా తీసుకుని వెళ్లాలని కోరారు. అనంతరం మీడియాతో యూనియన్ ప్రతినిధులు పంచాది అప్పారావు, వి.మహాపాత్రో మాట్లాడుతూ సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం తమ వృత్తి ధర్మమన్నారు. ఆ ధర్మాన్ని నిర్వరిస్తున్న ఎ.బి.ఎన్.ఆంధ్రజ్యోతి, హెచ్.ఎం.టి.వి., ఈటి.వి., ఆర్.టి.వి. వాళ్ల మీద అవినాస్ అనుచరులు అని చెప్పుకునే కొంత మంది దాడులకి దిగడమే కాకుండా కెమేరాలను కూడా ధ్వంసం చేశారన్నారు. రక్తం వచ్చేటట్లు రిపోర్టర్లనీ, కెమేరా పర్సన్‌లను కొట్టారని చెప్పారు. ఇవి హేయమైన చర్యలని ఖండించారు. ఇటువంటి అసాంఘిక శక్తులను చూసీచూడనట్లుగా పోలీసులు వదిలిపెడితే భవిష్యత్‌లో వారే పెను ప్రమాదంగా మారే ప్రమాదం లేకపోలేదన్నారు. ఇటువంటి వాటి పట్ల చట్టపరంగా స్పందించాలని కోరారు. జిల్లా స్థాయిలో వార్తల మీద విచారణకు ఓ అధికారిని నియమించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అయితే ఆ విచారణాధికారి కేవలం జర్నలిస్టులను బెదిరించడానికే తన అధికారాన్ని వినియోగించకుండా, తప్పొప్పులను సరిచేసే అధికారిగా ఉండాలని సూచించారు. తప్పుడు వార్తలు వస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఏ విధంగా అయితే ఉత్సకుత చూపుతుందో, వార్తాంశాలకు బాధ్యులైన అధికారుల మీద కూడా అదే తీరుగా స్పందిస్తే ఇటువంటి వ్యవస్థ వలన సమాజానికి మేలు జరుగుతుందన్నారు. అలాకాకుండా కేవలం జర్నలిస్టులు ఎవరూ వాస్తవాలను రాయకుండా అడ్డుకునేందుకే అధికారులు ప్రయత్నిస్తే అది పేద ప్రజలకు శాపమే అవుతుందన్నారు. అందువలన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కనీసం ఇప్పటికైనా స్పందించి పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దాడులకు పాల్పడిన వారి మీద కేసులు బనాయించి తక్షణం వారిని పోలీసులు అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలాకాని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బూరాడ శ్రీనివాసరావు, కె.జే.శర్మ, వి.ఎం.కె.లక్ష్మణరావు, శ్రీనివాస రావు, బంకూరు శంకరరావు, ఎం.ఎస్.ఎన్.రాజు, సురేష్, ఎస్.రాజేష్, శ్రీనివాసరావు, వై.ఎస్.పంతులు, మంత్రి ప్రగడ రవి, భరత్ కుమార్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం మొత్తం వాలంటీర్ల వ్యవస్థ వైపు చూస్తోంది
### ఎమ్మెల్సీ రఘురాజు




**ఎల్.కోట, మే22 (ప్రభాత వార్త) :** ఏపీ సీఎం వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ప్రభుత్వ సేవలు అవినీతి రహితంగా వారి ఇంటి అద్దనే అందించాలనే మంచి సంకల్పంతో ప్రవేశ పెట్టిన వాలంటీర్ వ్యవస్థ పని తీరు వైపు దేశం మొత్తం ఆశ్చర్యంగా చూస్తోందని ఎస్.కోట ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. సోమవారం కళ్ళేపల్లి సచివాలయ గ్రామ వాలంటీర్స్ సన్మాన సభలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను దుశ్శాలువ, అవార్డ్స్‌తో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పదకాలు అమలు చేస్తున్నదని వీటిని ఆయా గ్రామాలలోని లబ్దిదారులకు నేరుగా ఎటువంటి ప్రలోభాలకు తావు లేకుండా చేరవేస్తున్న వ్యవస్థ గ్రామ వార్డ్ సచివాలయ వ్యవస్థ అని కొనియాడారు. వీరిని ప్రభుత్వం అవార్డ్స్‌తో సత్కరించడం సంతోషించ దగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు పాల్గొని వాలంటీర్లు లేకపోతే సంక్షేమ పథకాలు ఇంత చక్కగా అమలు అయివుండేవి కావన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వరరావు, సర్పంచ్ గోకాడ ముసలినాయుడు, ఎంపీటీసీ బొడ్డు గణపతి, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మా సమస్యను పరిష్కరించండి



**గజపతినగరం, మే 22 (ప్రభాత వార్త) :** తమ పొలాలకు సంబంధించిన కాలువను ఆక్రమించి రోడ్డు వేయడానికి కొందరు ప్రయత్నం చేస్తున్నారని, దాన్ని అడ్డుకోవాలని గజపతినగరానికి చెందిన రైతులు సోమవారం నిర్వహించిన స్పందనలో తహశీల్దార్ అరుణ కుమారికి ఫిర్యాదు చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో రెండు ఫిర్యాదులు వచ్చాయి. స్పందనలో వచ్చిన ఫిర్యాదులకు తక్షణమే పరిష్కారం లభించేలా చూస్తామని ఎంపీడీవో పప్పు సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందుతుడికి జీవితఖైదు, జరిమానా



**కొత్తవలస మే22 (ప్రభాత వార్త) :** కొత్తవలస పోలీసు స్టేషన్ పరిధిలో కంటకాపల్లి పంచాయితీ కొత్తూరు గ్రామంలో 2021 సంవత్సరంలో జరిగిన హత్యపై కొత్త వలస పీఎస్ నమోదైన హత్య కేసులో నిందితుడు ఇనపచప్ప చింతాలుకు జీవిత ఖైదు, జరిమానా విధిస్తూ డిస్ట్రిక్ట్ మహిళా కోర్టు జడ్జి మీనాదేవి సోమవారం తీర్పు వెల్లడించినట్లుగా కొత్తవలస సిఐ ఎస్.బాల సూర్యారావు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. కొత్తవలస మండలం, కంటకాపల్లి పంచాయితీ కొత్తూరు గ్రామానికి చెందిన ఇనపచప్ప చింతాలు (61) తన భార్య దుర్గమ్మను శారీరకంగా, మానసికంగా వేధించడంతో పాటు, ఆమెను అనుమానించి హత్య చేశాడు. ఈ విషయమై కొత్తవలస పోలీసు స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాది మేరకు అప్పటి కొత్తవలస ఎస్ఐ కేసు నమోదు చేయగా, కొత్తవలస సిఐ ఎస్.బాలసూర్యారావు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి, కోర్టులో అభియోగ పత్రాన్ని దాఖలు చేసారు. కోర్టు విచారణలో నిందితుడు ఇనపచప్ప చింతాలుపై నేరారోపణలు రుజువు కావడంతో నిందితునికి, డిస్ట్రిక్ట్ మహిళా కోర్టు జడ్జి మీనాదేవి జీవిత ఖైదు, రూ.5000ల జరిమానా విధించారు. ఈ కేసులో పోలీసుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీంద్రనాథ్ వాదనలు వినిపించగా, కోర్టు కానిస్టేబుల్ సి.హెచ్. వెంకటేష్ కోర్టులో సాక్ష్యులను సకాలంలో హాజరపర్చి, ప్రాసిక్యూషన్ త్వరితగతిన అయ్యేవిధంగా సహకారాన్ని అందించినట్లుగా కొత్తవలస సిఐ ఎస్.బాలసూర్యారావు తెలిపారు.

### సుపద జ్ఞాన విజ్ఞాన తరగతుల్లో
## నైతికత శ్లోక శిక్షణ పఠనంపై శిక్షణ



**ఎల్.కోట మే22 (ప్రభాత వార్త) :** మండల కేంద్రంలోని శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణంలో సుపద ఆశ్రమంలో జరుగుతున్న జ్ఞాన విజ్ఞాన తరగతుల్లో భాగంగా శనివారం నైతిక విలువల నిర్మాణానికి సంబంధించి వేద పండితులు అక్కాజోస్యుల శ్రీహరి శర్మ విద్యార్థులకు తెలియజేసారు. నీతిగా, పద్ధతిగా బ్రతకాలంటే చిన్నప్పటి నుంచి ఏవిధంగా జీవన శైలి ఉండాలో వివరించారు. సజ్జనులు సన్మార్గాన్ని ఎంచుకునే తరుణంలో ఎంత ఓర్పు నేర్పుతో వుంటారనే విషయాన్ని కొందరి మహత్ముల చరిత్రల ద్వారా తెలియజేశారు. బ్రహ్మకాలంలో నిద్ర లేవడం దగ్గర నుంచి నిత్య దిన చర్యలు వరకు ఎలా ఉంటే ఏమిటి లాభమనే విషయాలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పతివాడ సతీష్‌కుమార్, అల్లం మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## టర్నర్ సత్రం ఖాళీ స్థలాలకు వేలంపాట



విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

మెయిన్‌రోడ్డులోని టర్నర్ సత్రం డోర్ నెం 28-2-32 దక్షిణం వైపు గల (ఆకెళ్ళబ్లాక్) మరియు వాయవ్య భాగంలో గల ఖాళీ స్థలములను 11 సంవత్సరముల కాలమునకు నెలవారి అద్దె చెల్లించు పద్ధతికి గాను సోమవారం ఉదయం 11 గంటలకు స్టీల్ టెండర్లు టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించారు. 19మంది ప్రథమ ధరావత్తు చెల్లించి టెండర్లలో పాల్గొన్నారు. దక్షిణం వైపుగా (ఆకెళ్ళ బ్లాక్) ఖాళీ స్థలము 622.55 చదవరపు గజాలు నెలకు రూ. 1,56,000లకు జాగు దుర్గ ప్రసాద్, వాయువ్య భాగంలో గల ఖాళీ స్థలము 664,44 చదరపు గజాలు నెలకు రూ. 176000 చెల్లించుటకు నడిమిపల్లి శ్రీరంగ ప్రభాకర్ వర్మలు హెచ్చుపాట పాడారు సదరు బహిరంగ వేలము కార్యక్రమంలో దేవదాయశాఖ ఉపకమిషనర్ ఎస్.సుజాత, సహాయ కమిషనర్ కె శిరీష డీసీ కార్యాలయం సూపరింటెండెంట్ విజయకుమార్, టర్నర్ సత్రం కార్యనిర్వహాణాధికారి ఎన్.ప్రసన్నలక్ష్మి ఇనస్పెక్టర్ వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ రాత్రులు తీసేసి ఇబ్బందులు పెట్టొద్దు

### టీడీపీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జీ



విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ శాసనసభ్యులు గండి బాబ్జీ సోమవారం విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు పవర్ ప్రాజెక్ట్‌కి టీడీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటే నేడు సీఎం జగన్మోహన్‌రెడ్డి అవి క్యాన్సల్ చేశారని ఆరోపించారు. అందుకే నేడు ఏపీలో కరెంట్ కొరత ఉందన్నారు. కరెంట్ రాత్రులు తీసేసి ఇబ్బందులు పెడుతున్నారు అని అన్నారు. రాష్ట్రంలో కరెంట్ పై ఎన్నో అప్పులు చేశారు. అన్ని రంగాల్లో విపరీతమైన చార్జీలు పెంచారు. రాష్ట్రంలో సబ్సిడీ ఇవ్వకుండా దోచేస్తున్నారు. రాష్ట్రంలో మద్యంపై దోపిడి చేస్తున్నారు ప్రజలు ఆరోగ్యం నాశనం చేస్తున్నారు. ఆరోగ్యశ్రీ పై బకాయిలు చెల్లించలేదు నామ మాత్రంగా చెల్లించి వేద్యం చేయుస్తున్న పరిస్థితి టిడ్కో ఇళ్ళు కూడా నిజమైన లబ్ధిదారులకు ఇవ్వడం లేదు అని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అన్నారు. గొంప సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సచివాలయం ప్రారంభోత్సవం చేసిన మాజీ మంత్రి ముత్తంశెట్టి





విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

ఆనందపురం మండలం బోని పంచాయితీలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అంచనా విలువ 25లక్షలు నిధులుతో నూతన సచివాలయం నిర్మానం చేపట్టి సోమవారం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనందపురం మండలం వైసీపీ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యం

### జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ




అనకాపల్లి, మే 22, ప్రభాతవార్త

సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించేవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. స్పందన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించిన జిల్లా ఎస్పీ నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 33 ఫిర్యాదులలో ఆస్తి తగదాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుంచి ఆర్జీలను స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యలను క్షుణంగా పరిశీలించారు ఫిర్యాదుదారులు సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా ఎస్పీ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

## అగనంపూడి టోల్‌ప్లాజా త్వరలో తొలగింపునకు కేంద్ర జాతీయ రహదారుల మంత్రితో చర్చిస్తున్న ఎంపీ జీవీఎల్



విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావుని గాజువాక నియోజకవర్గం బిజెపీ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ కలిసి నిభందనలుకు విరుద్దదంగా నగర ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న అగనంపూడి టోల్గేట్ తొలగించాలని గతంలో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రోత్సహంతో గాజువాక బార్ అసోషియేషన్ ద్వారా రాష్ట్ర హైకోర్టులో కేసు వేసి 303/2017 ద్వారా అగనంపూడి టోల్ ప్లాజా తొలగించాలని ఉత్తర్వులు జారీ చేయడం పట్ల టోల్గేట్ కొంతకాం రద్దు చేయడం జరిగింది. జాతీయ రహదార ఇఅధికారులు గుత్తందారులు కలిపి దొడ్డిదారిన సుప్రీంకోర్టుకు వెళ్లి అనకాపల్లి ఆనందపురం జాతీయ రహదారులు పనులు నిర్మాణం అయిన తర్వాత సబ్బవరం దగ్గర టోల్ గేటు ప్రారంభిస్తామని వెంటనే అగనంపూడి టోల్‌ప్లాజా తొలగిస్తామని సుప్రీంకోర్టు నుంచి ఉత్వరులు తెచ్చుకోవడం జరిగింది. రాజ్యసభ సభ్యులు బిజెపీ నాయకులైన జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ భారతదేశంలో అన్ని రాష్ట్రాంలకు మారుమూల ప్రాంతాలకు జాతీయ రహదారులు వేయడంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ విశిష్ట కృషి చేస్తున్నారని అగనంపూడి టోలు గేటు నిర్వహణ వలన నగర ప్రజలు చాలా ఇబ్బంది గురువుతున్నారని అనకాపల్లి సబ్బవరం మధ్యలో టోల్‌ప్లాజా ప్రారంభమైనప్పటికీ అగనంపూడి టోల్ ప్లాజాను నిర్వహించడం పద్దతిగా లేదని ఇటీవల ఢిల్లీలో కేంద్ర జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ ఘట్కర్ ని కలిసి అగనంపూడి టోల్ ప్లాజాని తొలగించమని చెప్పడం జరిగిందని అయన సంబంధిత అధికారులతో ఆయన చర్చించి తగు నిర్ణయం తీసుకుంటానని అన్నారు. ఏడిసి డైరెక్టర్లు తోకాడ రాము కొలిపాక అప్పారావు, పామల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 44వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కె కె రాజు



విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వ వార్డు వెంకటేశ్వర న్యూకాలనీ సచివాలయం పరిధిలో నందగిరి నగర్ శ్రీనివాస్‌నగర్, ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 44వ వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావుతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలు వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రజల జీవన



ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ఆయా పథకాలు నేరుగా లబ్ధిదారులకు అదేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. అదేవిధంగా పథకాల అమలు ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు ప్రజల సమస్యలు ప్రజా ప్రతినిధులు నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యాక్రమానికి శ్రీకారం చుట్టారిని అన్నారు. ఈకార్యక్రమంలో యువజన విభాగం ఇంచార్జి ఏం సునీల్ 44వ వార్డు నాయకులు బాణాల తరుణ్, హబీబ్ పల్లకిల గోపి, బాక్సర్ వెంకట్రావు మహదాస్యం గోపి పిడుగు వెంకటరమణ, ముత్యాలు కె ప్రకాష్, దుర్గాప్రసాద్, ఆదినారాయన, ఇజ్జు సీతారాం, కాయల రామారావు, రంగమని మామిడి రాంబాబు, పెద్ద అప్పారావు, చిన్న అపాౖవు, కోల వెంకటరమణ, బాధ శ్రీనివాస్, రెడ్డి పిడుగు యుగంధర్, దుర్గ ప్రసాద్ సీనియర్ నాయకులు, సేనాపతి అప్పారావు, పైడి రమణ, షేక్ బాబ్జి హరిపట్నాయక్ గోవింద్ చిన్న,సత్యనారాయణ, ఈశ్వరారవు, నేపాల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో మెనూ సక్రమంగా అందించండి

### ఎంపీపీ గొర్ల సూరిబాబు



అనకాపల్లి, మే 22, ప్రభాతవార్త

అనకాపల్లి మండలంలో సంపత్ పురం సచివాలయం పరిధిలో టీ వెంకుపాలెం అంగన్వాడి సెంటర్‌ను అనకాపల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెను సక్రమంగా అమలు చేయకపోడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ రికార్డులను అప్డేట్ చేయ్యకపోవడం కూడా ఈ సందర్భంగా ఎంపీపీ తనిఖీల్లో తేలింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె ధర్మారావు, ఏసీడిపిఓ శశికళ, ఏఈకుమార్‌రాజా, సంపతిపురం వైఎస్సార్సీసీ నాయకులు పల్లా శ్రీనివాసరావు, భర్నికాన రాము, పోతల శేఖర్ గోకివాడ నాగశేఖర్ గోకివాడ నాగఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## తవాసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం 50/2023/జెఏ/యుఎల్‌సి/ తేది 27-03-2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగలం గ్రామకాపరస్తులు శ్రీ సిహెచ్.శ్రీనివాసరావు తండ్రి సూర్యనారాయణ గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరుచున్నారు.

| గ్రామం పేరు | ప్లాట్ నెంబర్లు | సర్వే నెం. | విస్తీరణం |
|---|---|---|---|
| తుంగలం | 115, 116, పార్టు | 71/2D2B | 651.11 SQ. Yards |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరంలు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తవాసీల్దారు, గాజువాక వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తవాసీల్దారు, గాజువాక

## తవాసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం 46/2023/జెఏ/యుఎల్‌సి/ తేది 27-03-2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగలం గ్రామకాపరస్తులు శ్రీ జి.శ్రీనివాస్ కె.కె.యు తండ్రి క్రిష్ణమూర్తి గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరుచున్నారు.

| గ్రామం పేరు | ప్లాట్ నెంబర్లు | సర్వే నెం. | విస్తీరణం |
|---|---|---|---|
| తుంగలం | 153, 154, 162 & 163 | 71/2D2B | 667 SQ. Yards |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరంలు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తవాసీల్దారు, గాజువాక వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తవాసీల్దారు, గాజువాక

## విద్యుత్ సరఫరాలో అంతరాయాలు

విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం బుధవారం నాడు మంగళవారం ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు చేయునిమిత్తం ఈక్రింద పేర్కొన్న ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది పి అండ్ టి కాలనీ ఏరియా తహసీల్దార్ ఆఫీస్ ఏరియా ప్రజలకు తెలిసే విధంగా ప్రచురించాలని ఈఈ./జోన్-1/విశాఖపట్నం ఒక ప్రకటనలో తెలిపారు.

## 'నేను స్టూడెంట్‌సర్' చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుంది



జగదాంబ, మే 22, ప్రభాతవార్త

నేను స్టూడెంట్ సర్ చిత్రం యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం హోటల్ దసపల్లాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హీరోబెల్లంకొండ గణేష్ మాట్లాడుతూ ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందన్నారు. హాయిగా సాగిపోతున్న ఒక విద్యార్థి ప్రేమకథ నేపథ్యంలో ఎదురైన సమస్యలు ఎలా అధిగమించాడు అన్నదే చిత్రకథాంశం అన్నారు. తన పెదనాన్న ఉండేది విశాఖలోనే అని తెలిపారు. విశాఖ అంటే ఎంతో ఇష్టం అన్నారు. విశాఖలో నిన్న ట్రైలర్ విడుదల చేసామని, మంచి స్పందన వచ్చిందన్నారు. విశాఖ ప్రజలు సినిమాలను బాగా ఆదరిస్తారన్నారు. తన మొదటి సినిమా స్వాతి ముత్యం మంచి సినిమాగా పేరు వచ్చిందన్నారు.

## నిరుపేదలకు అన్నదానం

జగదాంబ, మే 22, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం 39వ వార్డు వన్‌టౌన్ కోటవీధి పోర్టు క్యాథలిక్ గర్ల్స్ స్కూల్ ప్రాంతంలో సంఘ సేవకుడు పీళ్లా వెంకటరత్నం తల్లి 10వ వర్థంతి సందర్భంగా అమ్మనాన్న చారిటబుల్‌ట్రస్టు చైర్మన్ పీళ్ళా వెంకటరత్నం ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ సిటి నగర కాంగ్రెస్‌కమిటి బూరాడ వెంకటరమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు నిరుపేదలకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో పీళ్ళా వెంకటరత్నం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## తవాశీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం.103/2023/జెఎ/యుఎల్‌సి/తేది.05-05-2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగలం గ్రామ కాపురస్తులు పడాల సునీత, తండ్రి: పడాల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రం మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామం పేరు | ప్లాట్ నెంబరు | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగలం | 215 | 71/2బి2 | 444 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తవాశీల్దారు, గాజువాక వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తవాసీల్దార్, గాజువాక

## తవాశీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం.100/2023/జెఎ/యుఎల్‌సి/తేది.05-05-2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగలం గ్రామ కాపురస్తులు పడాల సునీత, తండ్రి: వీర వెంకట సత్యనారాయణరెడ్డి గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రం మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామం పేరు | ప్లాట్ నెంబరు | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగలం | 214 | 71/2బి2 | 444 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తవాశీల్దారు, గాజువాక వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తవాసీల్దార్, గాజువాక

రెవ. డా॥ పాల్ రాజ్ ఇంజీనరింగ్ కళాశాల విద్యార్ధులకు బంగారు భవిష్యత్తు...
రెవ.డా॥పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని భద్రాచలం లక్ష్మిదేవిపేట గ్రామంలో 1997లో స్థాపించబడింది. స్వర్గీయ రెవ.డా.సతీష్ పాల్ రాజ్ ఏజన్సీ ప్రాంతంలోని పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలన్న దృఢ సంకల్పంతో కళాశాలను స్థాపించి ఎందరో విద్యార్థులకు బంగారు భవిష్యత్తును కల్పించారు. అటువంటి విద్యాదాత ఈ లోకాన్ని వదిలి వెళ్ళి 13 ఏండ్లు అయిన వారి యొక్క ఆశయాలను సాధిస్తూ వారు చేసిన సేవలు చిరస్మరణీయం.



కీ॥శే॥ డా॥ పాల్ రాజ్ గారు
వ్యవస్థాపకులు, ఎక్స్ ఎం.ఎల్.ఏ.,
13వ వర్ధంతి సందర్భంగా వారికి
ఘన నివాళి అర్పిస్తూ
శ్రీమతి వి. వరలక్ష్మి చైర్‌పర్సన్,
శ్రీమతి శ్యామల పాల్ రాజ్ వైస్ చైర్‌పర్సన్,
శ్రీ సి. జకరయ్య సెక్రెటరీ
శ్రీ రాజశేఖర్ కరస్పాండెంట్
శ్రీ విక్టోరియా ట్రెజరర్
మరియు కళాశాల సిబ్బంది, విద్యార్థులు
పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల, ఎటపాక
అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్.,
ఫోన్: 9441536591, 9848042481

వార్త, విశాఖపట్నం, మంగళవారం 23 మే 2023

## రేఖపల్లి పరిధిలోని గ్రామాల్లో మలేరియా నివారణకు ముందస్తు చర్యలు



వి.ఆర్.పురం, మే 22, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో మంగళవారం గ్రామాలలో మలేరియా నివారణ చర్యలు చేపట్టారు. సిబ్బంది ఇంటింటికి తిరిగి, దోమల ఆవాసాలను గుర్తించి, ఐ.ఆర్.ఎస్ మొదటి విడత ఏ.సి.ఎం 5% పిచికారి చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు దోమల నియం త్రణపై అవగాహన కల్పించారు. నీటి నిల్వలు, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరోజిని మాట్లాడారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, ప్రజలు వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు బయటికి వెళ్లేటప్పుడు శరీ రంపై నిండుగా తెల్లని దుస్తులు ధరించటంతోపాటు, తలకు కండవులు, లేదా టోపీలు ధరించాలని, వెంట వాటర్ బాటిల్స్ తీసుకెళ్లాలన్నారు. బయట ఎన్ని పనులున్నప్పటికి ఉదయం 9గం.ల లోపే పూర్తి చేసుకొని ఇళ్లకు చేరుకొని, వడదెబ్బల బారినపడకుండా రక్షణ పొందాలని చెప్పారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, గ్రామ పెద్దలు సూపర్‌వైజర్, మలేరియా టెక్నికల్ సూపర్ వైజర్ రాజేష్, హెల్త్ అసిస్టెంట్, ఏ.ఎన్.ఎం, ఎం.ఎల్ హెచ్.పి, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ వేమాంబకి అమ్మవారి పండుగ



యలమంచిలి, మే 22 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో పెద్దపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ వేమాంబిక అమ్మవారి జాతరకు భారీ ఏర్పాట్లు చేశారు. మంగళవారం జాతర సందర్భంగా అమ్మవారు గుడి ప్రాంతంలో చుట్టుపక్కల ప్రాంతాలన్నీ విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు. పెద్దపల్లి గొల్లలపాలెం, చిన్న గొల్లల పాలెం మంత్రిపాలెం గ్రామాల ఆరాధ్య దేవత అయిన వేమాంబిక అమ్మవారి జాతరకు విశేషంగా భక్తులు అదే అత్యధిక సంఖ్యలో పాల్గొంటారని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నిర్వాహకులు తెలియజేశారు యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బోదుపు గోవింద్, నాయకులు అమ్మవారిని దర్శించినందుకు తరలివస్తున్నట్లు వైసిపి నాయకులు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు కూడా అమ్మవారిని దర్శించేందుకు వస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశారు.

## ప్రోగ్రాం అధికారులతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సమీక్ష



పీఎం పాలెం, మే 22, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి. జగదీశ్వరరావు, సమక్షంలో రాష్ట్ర నోడల్ ఆఫీసర్ డా.ఎల్.బి.ఎస్.హెచ్.దేవి, ప్రోగ్రాం అధికారులతో ప్రోగ్రాం వారీగా సమీక్ష చేశారు. ఎన్‌సిడి సిడి సర్వే గురించి యాప్‌లో నూరుశాతం అప్లోడ్ చేయాలని ఆర్‌సిహెచ్ మ్యాపింగ్ చేయాలని, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ (హెచ్ఎఫ్ఆర్) చేయాలని, గర్భిణీ నమోదు, ఎనీమియా, సికిల్ సెల్ ఎనిమియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గుర్తించి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సివియర్ ఎనిమియా ఉన్నవారికి 3 నెలల వరకు రోజుకు 2 ఐరన్ ఫోలిక్ మాత్రలు ఇవ్వాలని అవసరమైతే సుక్రోజ్ ఇంజక్షన్ కూడా ఇవ్వాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారు సికిల్ సెల్ ఎనిమియా లాగ్ ఇన్స్ క్రియేట్ చేసుకోవాలని తదుపరి టెస్టింగ్ చేసి రిపోర్ట్ (పాజిటివ్ లేదా నెగటివ్)లను యాప్‌లో అప్లోడ్ చేయాలని తెలియచేశారు. స్టంటేడ్ వేస్ట్ చిల్డ్రెన్‌ను గుర్తించి వారికి అవసరమగు వాక్సినేషన్, ఐఎఫ్ఏ సిరప్, విటమిన్-ఎ సిరప్ అందేలా చూడాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు గారు మాట్లాడుతూ సీమాంక్ సెంటర్స్‌లో సిబ్బంది నియమాకంనకు అనుమతి కావాలని, యుపిహెచ్‌సిలో చెక్ లిస్టు అవసరమని కోరితిరి. రాష్ట్ర నోడల్ ఆఫీసర్ డా.ఎల్.బి.ఎస్.హెచ్.దేవి మాట్లాడుతూ హెచ్‌బి మీటర్స్, స్ట్రిప్స్, త్వరగా అందరికి అందించి ఉపయోగించాలని తెలిపారు. డా.ఎస్.జీవనరాణి, డిఐఓ, మాట్లాడుతూ ఎన్ఆర్‌సి బెడ్ అక్యుపెన్సీ జిల్లాలో 100 శాతం ఉందని ఇమ్మునైజేషన్ అందరికి అందేలా చూస్తున్నామని తెలిపారు. డా.జగదీష్ ప్రసాద్, ఐడిఎస్పీ డిఎస్ఓ మాట్లాడుతూ 49వ జ్వరాల సర్వే 75శాతం అయిందని దీనికి కారణం వాలంటీర్స్ యాప్ అప్లోడ్ సమస్య అని తెలిపారు. రాష్ట్ర నోడల్ ఆఫీసర్ డా.ఎల్.బి.ఎస్.హెచ్.దేవి మాట్లాడుతూ ఐడిఎస్పీ పోర్టల్‌లో మీజిల్స్ రూబెల్లా కేసులు పోర్టల్‌లో నమోదు చేయాలని ఒక్క కేసు కూడా లేకుండా మీజిల్-రూబెల్లా కేసులు నివారించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని వాక్సిన్ అందజేయడంలో నిర్లక్ష్యం చేయరాదని విసిసిఎం (వాక్సిన్ కోల్డ్ చైన్ మేనేజర్) పోస్ట్ కూడా నియమిస్తారని తెలియచేశారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు అందరూ, సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## అర్ధరాత్రి చకచకా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ



పీఎం పాలెం, మే 22 ప్రభాతవార్త

మధురవాడ సబ్ స్టేషన్, కొమ్మాది సబ్‌స్టేషన్ పరిసరాల్లో శనివారం అర్ధరాత్రి చకచకా విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. రాత్రి 11 నుంచి 12గం. మధ్య విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విపరీతమైన ఎండలు, సాధారణం కంటే ఎక్కువ మొత్తంలో విద్యుత్ వినియోగంతో భీమిలి క్రాస్ రోడ్డు సమీపంలోని ఆనందపురం 132 కెవి ఈహెచ్‌టీ సబ్ స్టేషన్ లో మధురవాడ పరిసర ప్రాంతాలకు విద్యుత్ తీసుకొచ్చే జంపర్ రెండు చోట్ల తెగిపోవడంతో సరఫరా నిలిచిపోయింది. దీంతో మధురవాడ, కొమ్మాది సబ్ స్టేషన్ల పరిధిలోని మధురవాడ, స్వతంత్ర నగర్, మారికవలస, కొమ్మాది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మధురవాడ, కొమ్మాది సబ్ స్టేషన్ల సిబ్బంది వెంటనే అప్రమత్తమై గంట వ్యవధిలో మరమ్మత్తులు చేసి సరఫరా పునరుద్ధరించారని మధురవాడ ఏఈఈ ఎస్ఎస్ రామమూర్తి చెప్పారు. వుడా హరిత సబ్‌స్టేషన్‌లో 11కెవి మధురవాడ హిల్ నంబర్-1 ఫీడర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో మానం ఆంజనేయులనగర్, ఆర్టీసీ కాలనీ, కొత్తపాలెం, అయోధ్యనగర్, మల్లయ్యపాలెం, గణేష్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ఆదివారం వేకువజాము 3గం. నుంచి 5గం. వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో మధురవాడ సబ్ స్టేషన్ నుంచి ప్రత్యామ్నాయ మార్గం ద్వారా సరఫరా చేశారు. ఆదివారం సంస్థ ఎంటీఆర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో సిబ్బంది మరమ్మత్తులు చేపట్టారు.

## చంద్రశేఖర మహాస్వామి పిరమిడ్ ధ్యాన అమృత వార్షిక సంబరాలు



మునగపాక, మే 22, ప్రభాతవార్త

మండలంలో నాగులాపల్లి గ్రామంలో పీలా సుజాత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చంద్రశేఖర మహాస్వామి పిరమిడ్ ధ్యాన అమృత 5వ వార్షిక సంబరాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చిన్న పిల్లల నుండి పెద్దల వరకు విపరీతమైన మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని ఇటువంటి తరుణంలో ప్రతి ఒక్కరూ పిరమిడ్ ధ్యాన కేంద్రాల ద్వారా ధ్యానాన్ని చేయడం అలవర్చుకొని మానసిక ప్రశాంతతను పొందవచ్చని అన్నారు. మనసు ప్రశాంతంగా ఉంటే ఉద్యోగ, వ్యాపారాల్లోనే కాకుండా నిత్యజీవితంలో ఎంతో అభివృద్ధిని సాధించవచ్చని సరైన నిర్ణయాలు తీసుకొని జీవితాన్ని ప్రగతి పథంలో నడిపించవచ్చు అన్నారు. విద్యార్థులు ఇప్పుడు వేసవి సెలవుల్లో ఇటువంటి ధ్యాన శిక్షణ కేంద్రాల్లో చేరడం ద్వారా వారిలో చదువు పట్ల ఆసక్తి, శ్రద్ధ, అంకితభావం కలుగుతాయని అన్నారు. రోజు ధ్యానం చేయడం వల్ల శరీరం కూడా ఎంతో ఆరోగ్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాండ్రేగుల విష్ణుమూర్తి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనాథ్, ఆర్ట్ పిక్చర్ భాస్కరరావు, పెంటకోట వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## 27,28 తేదీలలో రాజమండ్రిలో జరిగే మహానాడును విజయవంతం చేయండి

### యలమంచిలి టీడీపీ తెలుగు యువత అధ్యక్షుడు విజయ్



మునగపాక, మే 22, ప్రభాతవార్త

స్వర్గీయ నందమూరి తారక రామారావు వందో జయంతి సందర్భంగా ఈ నెల 27,28 తేదీల్లో రాజమండ్రిలో జరగబోయే తెలుగుదేశం పార్టీ మహానాడుకు అధిక సంఖ్యలో యలమంచిలి నియోజకవర్గంలో నుంచి గ్రామ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు మహిళా సోదరీమణులు తెలుగు యువత యువగళం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు కూడా కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాలనీ యలమంచిలి తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, మండల తెలుగు యువత నాయకులు బొడ్డేడ ప్రసాద్, జెకె సన్యాసినాయుడు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## మైదాన ప్రాంతానికి బదిలీ చేయాలని వినతి

చింతపల్లి, మే 22, ప్రభాతవార్త

నాలుగేళ్లు ఏజెన్సీలో పనిచేసిన తమను మైదాన ప్రాంతానికి బదిలీ చేయాలని కొంతమంది ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్‌పికి లిఖిత పూర్వకంగా విన్నవించుకున్నారు. పేర్లు వెల్లడించడానికి సుముఖత చూపని వారు మేము ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పోలీస్ కానిస్టేబుల్స్‌గా నియమించబడి కొన్ని ఏళ్ళుగా పనిచేస్తున్నామన్నారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా సగ భాగం మైదాన ప్రాంతం సగ భాగం ఐటిడిఎ పరిధిలో గల ఏజెన్సీ ప్రాంతం ఉందన్నారు. నాలుగేళ్లు మైదాన ప్రాంతాల్లో పనిచేసిన వారికి ఏజెన్సీ ప్రాంతానికి మూడేళ్లు ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసిన వారికి మైదాన ప్రాంతంకు బధిలీలు జరిగేవన్నారు. 2022 యాడాదిలో ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేయడం వలన ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో కొంత మైదాన ప్రాంతం అంతా అనకాపల్లి జిల్లాగా, ఏజెన్సీ ప్రాంతం అంతా అల్లూరి సీతారామరాజు జిల్లాగా విభజించడం జరిగిందన్నారు. అప్పటికే ఏజెన్సీలో పని చేస్తున్న వారంతా అల్లూరి సీతా రామరాజు జిల్లా లోనే పని చేయటం జరుగుతుందన్నారు. గత ఏడాది ప్రభుత్వం జిల్లాలని విడగొట్టినపుడు రాష్ట్రపతి గజిట్ వచ్చేంత తవరకు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన బదిలీలు జరుగుతాయని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అప్పటికే మాకు ఏజెన్సీ ఏరియాలో మూడేళ్లు పూర్తి అయ్యిందని, కాని అధికారులు బదిలీల గురించి పట్టించుకోలేదన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో సరైన విద్య,వైద్య,వసతి సదుపాయలు లేనందున మా కుటుంబాలు గత మూడు, నాలుగేళ్లుగా మైదాన ప్రాంతాల్లో నివాసమున్నాయన్నారు. కుటుంబాలకు దూరంగా ఉండటం వలన మానసిక ఒత్తిడికి గురౌతున్నామన్నారు. కావున ఈ ఏడాదైనా ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో భాగంమైన అనకాపల్లి జిల్లాకు బదిలీ చేయవలసిందిగా కోరుచున్నామని జిల్లా ఎస్‌పికి లిఖిత పూర్వకంగా విన్నవించుకున్నారు.

## మెగా రక్తదాన శిబిరం



చింతపల్లి, మే 22, ప్రభాతవార్త

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్, అధ్యక్షులు సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమావేశ మందిరంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్, ఎంపిడిఓ లాలం సీతయ్య పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఎస్‌పి మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం చేయడం ప్రాణదానం చేసిన వారవుతారన్నారు. అపోహలకు తావు లేకుండా స్వచ్ఛందంగా రక్త దానం చేయాలని ఆయన సూచించారు. తమ శాఖలో రక్తదానం చేసిన వారికి రూ.500లు పారితోషకంతో పాటు 5 రోజులు సెలవు ఇస్తున్నానన్నారు. గిరిజన ప్రాంతంలో రక్తహీనతను ఎదుర్కొనేందుకు అర్హులైన వారందరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ శాఖలన్నీ సహకరించాలని ఆయన కోరారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో అర్హులైన వారందరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానానికి సహకరించిన వారందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్, ఎస్‌పి, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు జయలక్ష్మి, సూర్యారావు, కో-ఆర్డినేటర్ లోహితస్, టెక్నీషియన్ రాజుబాబు, అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోండి

### చింతపల్లి సబ్ డివిజన్ ఏఎస్పి ప్రతాప్ శివ కిషోర్



చింతపల్లి, మే 22, ప్రభాతవార్త

యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని చింతపల్లి సబ్ డివిజన్ ఏఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులకు నేషనల్ కెరీర్ సర్వీస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో స్థానిక ఏపీ గురుకుల కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. అల్లూరి జిల్లాతో పాటు, అనకాపల్లి, విశాఖ జిల్లాలకు సంబంధించి భారత ప్రభుత్వం వారు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ నేషనల్ కెరీర్ సర్వీస్ ద్వారా 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులకు నిర్వహించిన ఈ పరీక్షలలో ప్రతిభ కనబరిచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ మూడు జిల్లాలకు సంబంధించి ప్రతిభ కనబరిచిన 50 మంది ఎస్సీ, ఎస్టీ యువతి, యువకులకు ఏడాది పాటు జరిగే ప్రత్యేక శిక్షణలో గ్రూప్-4, కానిస్టేబుల్స్, బ్యాంకింగ్ తదితర ప్రవేశ పరీక్షలకు శిక్షణ తో పాటు, శిక్షణ సమయంలో నెలకి రూ.1000 చొప్పున ఉపకార వేతనం ఇవ్వబడుతుందని, నిర్వాహకులు తెలిపారు. ఒక్క అల్లూరి జిల్లాకు సంబంధించి ఏపీ గురుకుల కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ ప్రవేశ పరీక్షకు 250 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ రమేష్, ఎస్సై వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు రేబాకులో జాబ్ మేళా



మాడుగుల, మే 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ కల్పనలో భాగంగా ఈనెల 23వ తేదీన అనకాపల్లి రేబాక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల మినీ జాబ్ మేళా నిర్వహించినున్నట్టు జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి టి.చాముండేశ్వరరావు సోమవారం తెలిపారు. ఈ జాబ్ మేళాకు స్మైల్ ల్యాబ్, సిఈటిసి రెన్యువబుల్ ఎనర్జీ, హౌర్డ్ లాబ్, రెండ్ స్టడ్ వంటి 4 కంపెనీలతో ఈ మిని జాబ్ మేళా నిర్వహిస్తునట్టు ఆయన చెప్పారు. ఈ ఇంటర్వ్యూలకు పదవ తరగతి నుండి పి.జి వరకు చదువుకొని 18 నుండి 35 సం.ల లోపు యువతీ, యువకులు పాల్గొనవచ్చున్నారు. మరిన్ని వివరాలకు 7013342667, నంబర్లను సంప్రదించగలన్నారు.

## కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ నిర్మాణానికి బత్తిన లక్ష విరాళం



మాడుగుల, మే 22, ప్రభాతవార్త

మాడుగుల నియోజవర్గ పరిధిలోగల చీడికాడ మండలం పెద్దగోగడ గ్రామంలో పునర్నిర్మాణం జరుగుతున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి చిటికెడు మండలం పెద్ద గోగడ గ్రామానికి చెందిన కీర్తిశేషులు బత్తి సోమునాయుడు, బత్తి ముత్యవమ్మ కుమారుడు ప్రధానోపాధ్యాయుడైన బత్తి వెంకటరమణ సత్యవేణి వీరి కుమారుడు సాయి గౌతం కుమార్తె సింధు రూ.1,01,116లను విరాళంగా అందజేశారు. సోమవారం వారు పెదగోగాడ గ్రామ ప్రజల సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. విరాళం అందజేసిన మాస్టారు కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా వుండాలని గ్రామ ప్రజలు అభినందించారు. అలాగే అమ్మవారి ఆలయానికి మాస్టారు తరపున ఇంకనూ మరో రూ.5 లక్షలు విరాళాలు సేకరించి అమ్మవారి ఆలయానికి ఇవ్వడానికి గ్రామ ప్రజల సమక్షంలో మాస్టర్ రమణ స్పష్టం చేశారు.

## కీర్తిశేషులు పుప్పాల అప్పన్నబాబుకు నివాళులర్పించిన భీమిలి ఎమ్మెల్యే



పద్మనాభం, మే 22,ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కీర్తిశేషులు సీనియర్ వైసిపి నాయకులు పుప్పాల అప్పన్నబాబు (శేరీఖాండం - పంచాయితీ) దినకార్య కార్యక్రమంకి సోమవారం భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరై నివాళులు అర్పించుట జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ఎంతో మందికి పెద్ద దిక్కుగా ఉండి సేవలు అందించిన ఆయనలేని లోటు తీరనిది అని సంతాపం తెలిపారు. మాజీ ఈ కార్యక్రమంలో మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో పాటు ఇన్‌చార్జ్ మహేష్ పద్మనాభం ఎంపిపి కంటుభోతు రాంబాబు జెడ్పిటిసి సుంకరి గిరి పార్టీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణ రావు - వైస్ ఎంపిపి ఈర్ల ఈశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## నెలరోజులు కరెంటు ఉండదు నెల బిల్లులు మాత్రం తప్పవు





పద్మనాభం, మే 22, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న నేరెళ్ల వలస గ్రామపంచాయితీ కొయ్య పేట గ్రామ ప్రజలందరూ సోమవారం పద్మనాభం సబ్ స్టేషన్ ఎదుట విద్యుత్ సమస్యపై ధర్నా చేయుట జరిగింది. వివరాల్లోకెళ్తే గత పది సం.ల నుండి లో వోల్టేజీతో విద్యుత్ వైర్లు కాలిపోవడం ఫీజులు కాలిపోవడంతో విద్యుత్ వైర్లు బలహీనపడి మా గ్రామానికి నెల రోజుల నుండి విద్యుత్ లేక బిల్లును మాత్రం తప్పక కడుచున్నామని కొయ్యపేట గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదు చేసినను విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని వేసవిలో పిల్లలతో వృద్ధులతో నరక యాతన అనుభవిస్తున్నామని తెలిపారు. వెను వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్పిడి చేసి సింగిల్ లైన్ కేబుల్‌ను మార్చి కండక్టర్‌ను వేయవలసిందిగా కోరుచున్నామని, ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని విద్యుత్ అధికారులను కోరుతూ ఫిర్యాదు ఇచ్చుట జరిగిందని దీనిపై ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కొయ్య పేట గ్రామ ప్రజలందరి సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.

## పద్మనాభం మండలంలో ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాధికారులకు లేదా!?



పద్మనాభం, మే 22, ప్రభాతవార్త

ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులకు లేదా? అని అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తలి గౌరినాయుడు అన్నారు. సోమవారం ఆయన విశాఖపట్నం జిల్లా భీమిలిపట్నం ఆర్డీవో ఎస్ భాస్కర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి, విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో లక్షలకు విలువచేసే వందల ఎకరాల ప్రభుత్వ భూములను పరిరక్షించాలంటూ వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం విజయరాంపురం, భాందేవపురం గ్రామ రెవెన్యూ పరిధిలో అలాగే పద్మనాభం మండల రెవెన్యూ పరిధిలో కొంతమంది భూ కబ్జాదారులు పలువురు రాజకీయ నాయకుల అండదండలతో యదేచ్ఛగా వందలు ఎకరాల భూములను తమ ఇష్టారాజ్యంగా ఆక్రమించి ప్రభుత్వ ఆస్తులకు అలాగే ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని ధ్వజమెత్తారు. పద్మనాభం మండలంలో భూకబ్జాదారులు రాజకీయ నాయకులు ముసుగులో ప్రభుత్వ భూములను అడ్డు అదుపు లేకుండా ఆక్రమిస్తున్నప్పటికీ స్థానిక సంబంధిత రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములను కొంత మంది బడా బాబులు యథేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారని ఇటీవల పద్మనాభం మండలం లోని పలు గ్రామాలలో స్థానిక ప్రజలు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వాటిని సంబంధించిన మండల తహశీల్దార్ పరిరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని ధర్నా కార్యక్రమాలు చేపట్టడం కూడా జరిగిందని ఆయన తెలిపారు. పద్మనాభం మండలంలో జిల్లాలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతుంటే సంబంధిత మండల తహశీల్దార్ చూసి చూడనట్లు వ్యవహరించడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలకు విలువ చేసే వందలు ఎకరాల ప్రభుత్వ భూములను సంబంధిత మండల తహశీల్దార్ అలాగే రెవెన్యూ సిబ్బంది పరిరక్షించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని గత ఏప్రిల్ మూడవ తేదీన పద్మనాభం మండల తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని సమర్పించినప్పటికీ మండల రెవెన్యూ సిబ్బంది ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన ప్రభుత్వ అధికారులు ఇంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే పద్మనాభం మండలంలో పలు గ్రామాలకు చెందిన దళిత ప్రజలు ప్రభుత్వ భూములను పరిరక్షించండి మహాప్రభో అని బహిరంగంగా ధర్నా కార్యక్రమాలు చేపట్టినప్పటికీ సంబంధిత మండల రెవెన్యూ అధికారులకు చీమకుట్టినట్లయినా లేకపోవడం హేయమైన చర్యని ఆయన దుయ్యబట్టారు. పద్మనాభం మండలంలో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని స్థానిక ప్రజలతో కలిసి బీమిలిపట్నం ఆర్డీవో కు ఫిర్యాదు చేసామని, ఆర్డీవో స్పందించి మండల రెవెన్యూ సిబ్బందికి ప్రభుత్వ భూములను పరిరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ పద్మనాభం మండల రెవెన్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారేమోనని అనుమానాలకు తావిస్తోందని మండలంలో గల పలువురు దళిత ప్రజలు తమ అభిప్రాయాన్ని తన వద్ద వెలిబుచ్చుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను అలాగే ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా స్పందించి, పద్మనాభం మండలంలో ప్రభుత్వ భూములకు సమగ్ర సర్వే చేపట్టి, కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారుల వద్ద నుండి స్వాధీనం చేసుకుని, సంబంధిత ప్రభుత్వ భూములలో ప్రభుత్వ భవనాలు అలాగే మండలంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలను ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. లేనిపక్షంలో పద్మనాభం మండలంలో గల దళిత ప్రజలతో కలిసి పద్మనాభం మండలంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూముల సర్వే నంబర్లు, పూర్తి సాక్షాదారులతో విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌కు త్వరలో ఫిర్యాదు చేస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

### సమస్యల పరిష్కారం కోసం ఏసిపిని కలిసిన

## మానవ హక్కుల సంఘం జిల్లా ప్రతినిధి కొత్తలి గౌరీ నాయుడు



పద్మనాభం, మే 22, ప్రభాతవార్త

విశాఖపట్నం నార్త్ డివిజన్ జోన్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.శివరామరెడ్డిను అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తలి గౌరి నాయుడు సోమవారం ఏసిపి కార్యాలయంలో పలు అంశాలపై న్యాయం కోసం సంప్రదించుట జరిగినది ఈ సందర్భంగా ముందుగా ఏఐహెచ్ఆర్ఏ జిల్లా ప్రతినిధి గౌరి నాయుడు ముందుగా శివరామరెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా మానవ హక్కుల సంఘం జిల్లా ప్రతినిధి గౌరి నాయుడు నార్త్ జోన్‌కు సంబంధించిన పలు అంశాలను ఎసిపి శివరామరెడ్డి దృష్టికి తెచ్చారు. అదేవిధంగా విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో పలువురు బడుగు బలహీన దళిత ప్రజలపై జరుగుతున్న దాడులు తదితర విషయాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఏఐహెచ్ఆర్ఏ జిల్లా ప్రతినిధి గౌరీ నాయుడు మాట్లాడుతూ ఏసీపీ శివరామరెడ్డి తన పరిధిలో గల పలు ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ, బాధితులకు న్యాయం చేకూరేలా తనవంతుగా చర్యలు చేపడుతున్నారని ఆయన కొనియాడారు. తన కార్యాలయంకు వివిధ సమస్యలతో వస్తున్న ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా అలాగే స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి పోలీసు ఉన్నతాధికారులు రాష్ట్రంలో గల పోలీసు వ్యవస్థలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గానికి చెందిన జాతీయ దళిత రాజకీయ పోరాట సమితి నాయకులు దేందేటి అప్పన్న, పొట్నూరు రమణ, బాంధేవపురం అబద్ధం తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ కోతలు, చార్జీలపై పద్మనాభం టిడిపి ఆధ్వర్యంలో నేడు ధర్నా

పద్మనాభం, మే 22, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నేడు పద్మనాభం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రకటిత కోతలపై చార్జీలం మోతపై ధర్నా ఉంటుందని మండల టిడిపి అధ్యక్షులు కోరాడ రమణ తెలిపారు. మండలంలో నాయకులు కార్యకర్తలు హాజరు అవ్వాలని కోరారు.

## బాపూజీకి భారతరత్న ఇచ్చేలా కృషి చేస్తా : ఎమ్మెల్యే గొల్ల బాబురావు

### ఘనంగా డొంకాడ గ్రామంలో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ



నక్కపల్లి, మే 22, ప్రభాతవార్త

దళిత బంధు, రాజకీయ దురంధరుడు, స్వతంత్ర సమరయోధి, భారతదేశ మాజీ ఉప ప్రధాని డా.బాబు జగజీవన్ రామ్‌కు భారతరత్న ప్రకటించే విధంగా అసెంబ్లీలో గళం వినిపిస్తానని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు పేర్కొన్నారు. ఈ మండలంలోని డొంకాడ గ్రామంలో మాదిగ పెద్దలు, మహిళలు, యూత్ సభ్యులు, ఏర్పాటు చేసిన స్వర్గీయ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసిన శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు, మున్సిపల్ పట్టణ అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్, రాష్ట్ర కాపు డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ చెందిన కొండలరావుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. వీరితోపాటు రెండు రాష్ట్రాల మాదిగ చర్మకారుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వేలంగి శ్యామ్ మాదిగ, మాదిగ రక్షణ పోరాట సమితి వ్యవస్థాపకులు ఆరుగుల మోషే, అనకాపల్లి జిల్లా ఎంఆర్పిఎస్ నాయకులు తుమ్మలపల్లి కుమార్, విగ్రహ దాత శ్రీనివాస్, స్థలదాతలు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ వైఎస్సార్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాదిగలకు అభివృద్ధికి కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో ముఖ్యమైన పదవులు జగన్మోహన్ రెడ్డి మాదిగలిగే ఇచ్చిన గత ఆయనకే దక్కుతుందన్నారు అదే విధంగా క్యాబినెట్లో ఏ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి 30 ఏళ్ల పాటు మంత్రిగా కొనసాగలేదని, అది ఒక బాబు జగజ్జీవన్ రావ్ కే దక్కుతుందని అన్నారు. కార్మికులకి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత బాబు జగజీవన్ రావుకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, వైకాపా నాయ కులు కొప్పిశెట్టి హరిబాబు, సీరం నరసింహమూర్తి, సొరకాసులు గోవిందు, గంటా తిరుపతిరావు, తుని పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కాకాడ జ్యోతి కుమార్, ఉప్పాటి ఆనందరావు, కాకాడ సత్యవతి, ఉప్పాటి నాగేశ్వరరావు, గుమ్మడి కుమారి, కుందూరు లావరాజు, యూత్ అధ్యక్షులు ఉప్పాటి పండు, కడింపల్లి నూకరాజు, అయినవిల్లి గణపతి, దూలపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ ప్రీ ఎక్లంప్షియా డే సందర్భంగా గర్భిణులకు అవగాహనా సదస్సు



ఎస్.రాయవరం, మే 22,ప్రభాతవార్త

వరల్డ్ ప్రీ ఎక్లంప్షియా డే సందర్భంగా మండ లంలోని సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల సైతారుపేట, సర్వసిద్ధి గ్రామాల్లో గర్భిణీ స్త్రీలకు అవగాహనా సదస్సును నిర్వహిం చారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ఎస్‌వి శక్తిప్రియ మాట్లాడుతూ గర్భిణులకు ప్రీ ఎక్లంప్షియా వల్ల బి.పి. పెరగడం, నీటి నిలుపుదల, కళ్ళు మసగ్గా కనపడటం, కాళ్ళు వాపులు, ముఖంపై వాపు ఉంటాయని, ఇటు వంటి లక్షణాలు కనపడిన వెంటనే వైద్యులను సంప్రదించాలని లేనియెడల గర్భంలో శిశువుకు తల్లికి ప్రాణాపాయ పరి స్థితులు కలుగుతాయని, సరైన నిద్ర, పోషకాహారం తీసుకోవాలని, ఒత్తిళ్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్‌కు హాజరైన గర్భిణులకు, బాలింతలు, పిల్లలకు వైద్య పరీక్షలు చేసి తగు సూచనలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు, మలేరియా ఇన్‌చార్జి నోడల్ ఆఫీసర్ పి.ఎన్.వి.ఎస్. ప్రసాద్, స్థానిక సచివాలయం హెల్త్ సెక్రటరీలు ఒ.వేణు, ఎన్.రాజేశ్వరి, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సంక్షేమ కోసం ప్రభుత్వం సహకారం :సీఎం జగన్

## ముఖ్యమంత్రిని కలుసుకున్న పోలీసు ఉద్యోగుల సంఘం



సీఎం జగన్‌ను కలిసిన పోలీసు ఉద్యోగుల సంఘం నాయకులు

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసుల సంక్షేమ కోసం ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తోందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.పోలీసు శాఖలో ప్రతి అధికారి క్షేత్ర స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.వీక్లీ ఆఫ్ సదుపాయాలు కార్యచరణకు చర్యలు అమలులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.పోలీసు ఉద్యోగులకు రూ.544 కోట్లు బకాయిలను సంబంధిత అధికార యంత్రాంగం సీఎం జగన్ ఆదేశాల మేరకు విడుదల చేసింది.ఈ సందర్భంగా సీఎం కార్యాలయంలో పోలీసు ఉద్యోగ సముచిత రీతిన సత్కరించారు.తమ సమస్యల పరిష్కారాని సీఎం జగన్ చేస్తున్న కృషిని,చర్యలను అభినందించారు.భారీగా బకాయిలు విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.సామాజిక పోలీసులు అత్యంత బాధ్యతతో సేవలు అందిస్తున్నారని సీఎం జగన్ ఈ సందర్భంగా వారిని అభినందించారు.కోవిడ్ సంక్షోభ పరిస్థితుల్లో , ప్రకృతి వైపరీత్యాల సందర్భంగాను, శాంతి భద్రతల సమస్యల విషయంలో పోలీసు బాధ్యత ప్రశంసనీయమన్నారు.ప్రజలు పోలీసులతో స్నేహపూర్వకంగా ఉండాలని సీఎం జగన్ కోరారు.ఫిర్యాదుదారుల పట్ల ప్రేమాభిమానాలు చేపించాలన్నారు.క్రైమ్ నియంత్రణలో ఏపీ పోలీసు నూతన సాంకేతికను అందిపుచ్చుకుని అమలు చేస్తున్న చర్యలు ప్రశంసనీయమన్నారు.జాతీయ స్థాయిలో ఏపీ పోలీసు స్కోచ్‌తో సహా పలు అవార్డులు సాధించడం అభినందనీయమన్నారు. సీఎం జగన్‌ను కలిసి వారిలో పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎండి మస్తాన్, ట్రెజరర్ ఎం.సోమశేఖరరెడ్డి,ఉప్పు శంకర్, కె.రామానాయుడు, బి.స్వర్ణలత, పి.శేషయ్య, సిహెచ్ హజరత్తయ్య, డి.సురేష్, ఆర్,నాగేశ్వరరావు, జి,అక్కిరాజు, పి.ఓంకార్, కె,నాగిని,టి.మాణిక్యాలరావు ఉన్నారు

# భూకుంభకోణాలపై పోరాటం

≫ గొంతును బలంగా వినిపిస్తామన్నారు. జూన్ మాసంలో కర్నూలులో బిసి సామాజిక సభను నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ నెల 28న జరిగే మన్‌కీబాత్ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని బిసి కాలనీల్లో ఏర్పాటు చేస్తామన్నారు. బిసి కార్పొరేషన్ ద్వారా అందాల్సిన రుణాలు, సబ్సిడీలు విడుదల చేసేలా పోరాటం చేస్తామని హెచ్చరికలు చేశారు. బుడగ జంగాలకు సర్టిఫికేట్ మంజూరులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాలుగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నెల్లూరు జిల్లా ఇన్‌చార్జ్ కోలా ఆనంద్, బోర్డు ఆఫ్ ట్రేడ్ మెంబర్ కందుకూరి వెంకట సత్యనారాయణ, కిసాన్ మోర్చ జాతీయ కార్యదర్శి, ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు వాకాటి నారాయణరెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేంద్రరెడ్డి, కాకు విజయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి అంచిపాక కమల, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయులురెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు, రాజేష్, గద్దం విజయ్‌కుమార్, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు కందికట్ల రాజేశ్వరి, బిజెవైయం జిల్లా అధ్యక్షులు గుత్తా అశోక్‌నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు, వివిధ మోర్చ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ ఇంట్లో మసాజ్ కేంద్రం - పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర శివారుల్లో నిర్వహిస్తున్న పలు మసాజ్ సెంటరులపై పోలీసులు దాడులు నిర్వహించారు.ఇక్కడ మసాజ్‌కు బదులుగా అశ్లీలత్తో కూడిన అంశాలు నిర్వహిస్తున్నారనే అభియోగంపై పోలీసులు గుర్తించి 19మందిని అదుపులోకి తీసుకున్నారు.వారిలో కొంతమంది సెక్స్ వర్కర్లున్నట్లు సమాచారం.పోలీసులు దాడులు నిర్వహించిన ఒక మసాజ్ కేంద్రం పెనమలూరు పోలీసుస్టేషన్ హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న కిశోర్‌దిగా గుర్తించారు.అతను తన స్నేహితులతో కలిసి ఈ కేంద్రాన్ని తన ఇంట్లో నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు రావడంతో కిశోర్‌ను విచారణ పరిధిలోకి తీసుకోవాలని కృష్ణా జిల్లా ఎస్పీ జోసేప్ ఆదేశించారు.పెనమలూరు స్టేషన్ పరిధిలో తాడిగడప,ఇంజినీరింగ్ కాలేజీ దగ్గర.పోరంకిలో మసాజ్ కేంద్రాల్లో వ్యభిచారం జరుగుతుందనే అభియోగంప పోలీసులు ఈ దాడులు చేసారు.అయితే కొన్ని మసాజ్ కేంద్రాలకు పెడిక్యూర్ వంటి సేవలకు వచ్చిన విద్యావంతులైన మహిళలను పోలీసులు ఈ దాడుల్లో అరెస్ట్ చేసినట్లు ఆరోపణలున్నాయి.

# ఆధునిక సాంకేతికపరిజ్ఞానం ఆర్థికాభివృద్ధికి దోహదం

## - ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీ 55 వార్షికోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

**బాపట్ల. మే22,ప్రభాతవార్త :** భారత దేశంలో 66 శాతం ప్రజా జీవనం వ్యవసాయ రంగంపై అధారపడి ఉందని,నేడు వ్యవసాయాన్ని పోషకాహార భద్రతే ప్రధానంగా పరిగణించి చేయడం శుభ పరిణామమని ఆ oధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్,ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాయ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ అన్నారు.స్థానిక బాపట్ల వ్యవసాయ కళాశాలలో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ 55వ వార్షిక స్నాతకోత్సవ సభను సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ ఈ సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యా సంవత్సరంగా ప్రకటించి ప్రజలకు చిరుదాన్యాలను ఆహారంగా తీసుకోవలసిన అవశ్యకతను తెలియజేసిందన్నారు. చిరుధాన్యాలలో ఉండే ప్రోటీన్లు మనిషి ఆరోగ్యాన్ని మరింతగా వృద్ధి చేస్తాయన్నారు. ఈ చిరుధాన్యాల ఉత ్పత్తిలో కూడా భారత దేశ ముందంజలో ఉడటం సంతోషదాయకమన్నారు. ఈ పంటలపై మరింత దృష్టిపెట్టి చిరుధాన్యాల గ్రామాలను ఏర్పాటు చేయవలసిన అసరం ఎంతైనా ఉందన్నారు. అధునాతన సాంకేతికను సృష్టించుకుంటూ ,దాన్ని వినియోగించుకోవడంలో ఎన్‌జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి మరువలేనిదన్నారు. నూతన సాంకేతికతతో గత ఏడాది 8 క్రొత్త వంగడాలను సృష్టించి చరిత్ర సృష్టించిందన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానమే దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్ధంబంగా నిలుస్తుందన్నారు.దేశంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో 11వ స్థానాన్ని దక్కించుకుని అంచలంచెలుగా ఎదుగుతున్న విశ్వ విద్యాలయం నిర్వహాణ అభినందనీయమన్నారు. అత్యధిక సంఖ్యలో పోస్టు గ్రాడూ ్యయేషన్‌లో ఐసిఏఆర్ స్కాలర్షిప్పులను పొందటంలోవిద్యా ప్రమాణాలతో ఉన్నతసా ్దనానికి తీసుకువెళ్లిన భోధనా సిబ్బ oదిని ఆయన అభినందించారు. పెరుగుతున్న జానాభాకు ఆహారం అందించటం ఆహారం,పోషకాహారభద్రత కొరకు వ్యవసాయంలో మనకున్న ప్రధాన సవాళ్ళయినపర్యావరణం ,గ్లోబల్ వార్మింగ్ పై వ్యవసాయం యొక్క ప్రభావాన్ని తగ్గించటం ,నీరుభూమి వనరులనుకాపాడుకోవడం చేయాలన్నారు. యువతనువ్యవసాయం వైపు మల్లించడానికి వ్యవసాయంలో యువతకుసమగ్ర చీడపీడల యాజమాన్యం ,బయో కంట్రోల్ ఏంజెట్స్,నానా టెక్నాలజీ.హైటెక్ హార్టికల్చర్,వర్టికల్ ఫార్మింగ్,అర్బన్ ఫార్మింగ్ పై శిక్షణలు ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. నూతన విద్యా విద్యా విధానం 2020 ప్రకారం విద్యార్లుకు విశ్వవిద్యాలయాల ద్వారా డిప్లోమా కోరు ్సలు,నైపుణ్య శిక్షణలు ఇవ్వబడతాయన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆదాల విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఐసిఏఆర్ డిసెంబర్3,2021 న అగ్రికల్చర్ యూనివర్శిటి ర్యాకింగ్ సిస్టం కింద జాతీయ ర్యాంకింగ్‌లనుప్రకటించగా 2020-21 సంవత్సరానికి జాతీయ స్దాయిలో 11వ స్థానం,రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 7వ స్థానాన్ని సముపార్జించుకుందన్నారు. ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం జా జాతీయ స్థాయిలో వ్యవసాయ పరిశోధన ,విద్య విభాగంలో స్కాచ్ సిల్వర్ అవార్డు 2022 స్కాచ్ అర్డర్ ఆఫ్ మెరిట్‌అవార్డు 84వ స్కాచ్ లో ఎఆర్‌ఎస్ విజయనగరం శాస్త్రవేత్తల బృందం జులై 16,2021న ఐసిఎఆర్ అవార్డు గిరిజన వ్యవసాయ వ్యవస్థలో అత్యుత్తమ పరిశోధన 2020కి ఫక్రుద్దిన్ అలీ అహోమద్ అవార్డునుఅందుకుందన్నారు.ఆర్‌ఏఆర్‌ఎస్ తిరుపతిలో అభివృద్ధి చేయబడిన రెండు యంత్రాలు (మల్టి టాస్క్ టూల్ బార్ ,నాప్సాక్ వీడర్)వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ న్యూ ఢీల్లి ద్వారా వినూత ్న వ్యవసాయ యంత్రాలుగా ఎంపిక చేయబడ్డాయన్నారు.విశ్వవిద్యాలయం జాతీయస్థాయిలో అనేకపురస్కారాలు అందుకున్నందుకుసహకరించిన సిబ్బ oదికి,రా ష్ట్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాధాలుతెలియజేసారు.అనంతరం అగ్రికల్చర్ సైన్సెస్ లో అత్యుత్తమ పరిశోధనకులకు డాక్టర్ ఎం.వి రెడ్డి జాతీయఅవార్డు02023 ను డా.ఎబ్రహిమాలి అబూబకర్ సిద్దిక్ ప్రొఫెసర్ ఇన్సిట్యూట్ ఆఫ్ బయోటెక్నాలజీ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా స్టేట్ అగ్రికల్చర్ యూనివర్శిటి రాజేంద్రనగర్,హైదరాబాద్ వారికి ప్రధానం చేశారు. వ్యవసాయశాస్త్రంలో అత్యుత్తమ పరిశోధనలకు వి.రామచంద్రరావు జాతీయపురస్కారం 2023 ను ప్రొఫెసర్ నాగేంద్రకుమార్‌సింగ్ నేషనల్ ప్రొఫెసర్ బిపి పాల్‌చైర్,నేషనల్ ఇన్సిట్యూట్ ఫర్ కు అందచేశారు.అ దే విధంగా 939 మంది విద్యార్థులకు పట్టాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ జి.రామారావు,ఎపి లెజిస్లేటీవ్ కౌన్సిల్ చీఫ్ విప్



పిబిపిటి22: ఎం.విఎస్ అవార్డును ప్రొఫెసర్ జయశంకర్‌కు అందిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

# నాలా పనులను వేగవంతంగా పూర్తిచేయాలి

## ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోండి: మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్ మే 22, ప్రభాతవార్త:** నగరంలో అసంపూర్తిగా ఉన్న నాలా పనులను వేగవంతంగా పూర్తిచేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం గుగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ప్రతిరోజు మేయర్ ఆఫీసుకు వస్తున్న ఫిర్యాదులపై జోనల్ కమిషనర్/ సిఇ ఎస్ఎన్‌డిపిలతో సీమక్షించారు. వర్షాకాలంలో ఎన్ఎస్‌డిపి కింద నాలా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జోనల్ కమిషనర్‌లకు ఆదేశాలు జారీ చేశారు. నల్లకుంట పద్మకాలనీలో మూసి నాలా రిటైనింగ్ వాల్ కూలిపోవవడం ఘటనను సమీక్షించిన మేయర్ పది రోజుల్లో పనులు పూర్తిచేయాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పద్మాకాలనీ, వెజిటేబుల్ మార్కెట్, పాత రామాలయం, ఫివర్ ఆసుపత్రి నుంచి నాలా ప్రవహిస్తుందన్నారు. నాగమయ్యకుంట నుంచి పద్మకాలనీ వద్ద ఏర్పాటు చేసిన రిటైనింగ్ వాల్ ప్రతి సంవత్సరం వరదలతో దెబ్బతింటుది. ఈ దెబ్బతిన్న వాల్ రీ కన్రస్టక్షన్ కోసం డీ సిల్టింగ్ అనంతరం పూర్తి చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. నాలా పనులను అధికారులతో ప్రతి రోజు సమీక్షి చేస్తూ నిర్దేశిత సమయానికి ముందే పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ నల్లకుంట పద్మకాలనీలో జరుగుతున్న నాలా పనులపై మేయర్‌కు వివరించారు. ఎస్‌న్‌డిపి కింద నల్ల కుంట పద్మకాలనీలో 880 మీటర్ల నాలా వెడల్పులో రెండు స్ట్రెచ్‌లో నిర్మిస్తున్నామన్నారు. ఇందులో మొదటి పద్మకాలనీ గురుదత్త స్కూల్ వద్ద 190 మీటర్ల పొడవు నాలాకు 71 మీటర్లు పూర్తి కాగా 119 మీటర్ల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. రెండవది హెరిటేజ్ నుంచి లెప్రసీ హాస్పిటల్ వరకు 690 మీటర్ల నాలా వెడల్పుకు 370 మీటర్లు పూర్తిగా కాగా 320 పురోగతితో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలను వివరించారు. ఇక నుంచి ప్రతి రోజు ఎస్ఎన్‌డిపి పనులు, ఫిర్యాదులపై గుగుల్ మీట్, కాన్ఫరెన్సు నిర్వహిస్తామన్నారు.

# రేషన్ డీలర్లతో మంత్రి గంగుల కమలాకర్ చర్చలు సఫలం



**సమ్మె విరమిస్తున్న ప్రకటన**

**22 సమస్యలపై 20 పరిష్కారానికి సానుకూలం**

**గౌరవ వేతనం, కమీషన్ పెంపు సిఎం దృష్టికి తీసుకెళ్తాం**

**హైదరాబాద్ మే 22, ప్రభాతవార్త:** పేద ప్రజలకు నిత్యావసర సరుకులను సకాలంలో అందించవలసిన కనీస బాధ్యత, కర్తవ్యం తెలంగాణ ప్రభుత్వానికి ఎంతైతే ఉందో రేషన్ డీలర్లపై అంతే బాధ్యత ఉందని పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. పేద ప్రజలకు నిత్యావసర సరుకులు అందించడం ఒక సామాజిక బాధ్యత అనే విషయాన్ని డీలర్లు మరవద్దని ఈ బాధ్యతను విస్మరించి రేషన్ బియ్యం పంపిణీకి ఆటకం కలిగించేలా రేషన్‌డీలర్లు సమ్మెకు పిలుపునివ్వడం బాధకరం అన్నారు. వచ్చేనెల 5వ తేది నుంచి రేషన్ డీలర్లు సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సచివాలయంలో మంత్రి తెలంగాణ రేషన్ డీలర్ల ఐక్యకారాచరణ కమిటీతో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు వినయ్‌భాస్కర్, పద్మాదేవేందర్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, జెఏసి చైర్మన్ నాయికోటి రాజు, వైఎస్ చైర్మన్ రమేష్‌బాబు, కన్వినర్ దుమ్మాటి రవీందర్, కో కన్వినర్ గడ్డం మల్లిఖార్జున్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జెఏసిసి ఇచ్చిన 22 డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్దంగ ఖఉందన్నారు. మొత్తం 22 సమస్యలపై 20 సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉన్నామన్నారు. ఇందుకు సంబంధించి వారం రోజుల్లో ఉత్తర్వులను జారీ చేస్తామన్నారు. గౌరవ వేతనం, కమిషన్ పెంపు, ఈ రెండు సమస్యలను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు.

**సమ్మె విరమిస్తున్నాం**

మంత్రి హామి మేరకు సమ్మెను విరమిస్తున్న మంత్రి సమక్షంలో జెఏసి ప్రతినిధులు ప్రకటించారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌పై నమ్మకం ఉందని, ముఖ్యమంత్రి తమ సమస్యలను పరిష్కరిస్తారన్న నమ్మకంతో సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు.

# సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో సిఐడి కొత్త ఒరవడి

**సిఇఐఆర్ పోర్టల్‌తో నెల రోజుల వ్యవధిలో 1,016 ఫోన్లు బాధితులకు అందజేత**

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** సెల్‌ఫోన్‌ల చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో, బాధితులకు న్యాయం చేకూర్చడంలో సిఐడి కొత్త ఒరవడిని సృష్టించింది. కేంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ సహకారంతో దేశ వ్యాప్తంగా ఏర్పాటైన సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ (సిఈఐఆర్)ను వాడి నెల రోజుల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా 1016 సెల్‌ఫోన్ చోరీల మిస్టరీని చేధించడంతో వాటిని బాధితులకు అందచేసింది. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ మహేష్ భగవత్ సోమవారం మీడియా కు వెల్లడించారు. సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసులను తీవ్రంగా పరిగణించిన కేంద్రం ఈ తరహా కేసులను వేగంగా పరిష్కరించేందుకు సిఈఐఆర్‌ను ఇటీవలే ప్రారంభి oచడం తెలిసిందే. తెలంగాణ వరకు వస్తే ఈ పోర్టల్ గత ఏప్రిల్ నెల 13వ తేదీన ప్రారంభం కాగా దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 31 పోలీసు యూనిట్లలోని 780 పోలీసు స్టేషన్లకు సిఈఐఆర్ యూజర్ ఐడిలను ఏప్రిల్ 18వ తేదీన అందజేశారు. ఈ సందర్భంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఎంపిక చేసిన వారికి దీని అమలుకు సంబంధించి శిక్షణ ఇచ్చారు. కాగా సిఈఐఆర్ పోర్టల్‌కు రాష్ట్ర వ్యాప్త నోడల్ అధికారిగా సిఐడి చీఫ్ మహేష్ భగవత్ వ్యవహరిస్తున్నారు. కాగా సిఈఐఆర్ పోర్టల్ అమలు తెలంగాణలో మొద ట పైలెట్ ప్రాజెక్టు నెల రోజుల ముందే చేబట్టారు. వాస్తవంగా ఈ పోర్టల్ ఈ నెల 17వ తేదీన దేశ వ్యాప్తంగా అధికారికంగా ప్రారంభమయ్యి oది. కాగా తెలంగాణ వరకు వస్తే గత ఏప్రిల్ నెల 20వ తేదీ నుంచి మే నెల 22వ తేదీ వరకు సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 16011 సెల్ ఫోన్లు చోరీ లేదా మిస్సింగ్ అయినట్లు గుర్తించారు. ఇందులో గుర్తించేందుకు అవకాశం వున్నవి 4226గా తేలింది. ఇదే సమయంలో 1016 ఫోన్లను ఆయా ప్రాంతాల లో స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. మొత్తం మీద సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా సెల్‌ఫోన్ చోరీ లేదా మిస్సింగ్ కేసుల పరిష్కారం 24.05 శా తంగా వుంది. మొత్తం సెల్‌ఫోన్ రికవరిలో సైబరాబాద్‌లో 149 వుండగా, వరంగల్‌లో 91, కామారెడ్డిలో 79 వున్నాయి. కాగా సిఈఐఆర్ పోర్టల్ రాష్ట్రంలో సమర్థవ oతంగా అమలులో సెక్యూరిటీ డిడిజి కె.రాజశేఖర్, డైరక్టర్ మురళీకృష్ణ, అదనపు డైరక్టర్ రాఘవరెడ్డి, సైబర్ క్రైం ఎస్పి లావణ్య జాధవ్ కీలకంగా వ్యవహరించారు. రాష్ట్రంలో సిఈఐఆర్ పోర్టల్ పక్కాగా అమలవుతున్నందుకు డిజిపి అంజనీ కుమార్ సిఐడి బృందాన్ని అభినందించారు.

# జిఒ 111 ఎత్తివేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

## కెసిఆర్‌ను కలిసిన ఎంపి రంజిత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 22:** హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి గుదిబండగా మారిన జీవో 111ను పూర్తిగా ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సోమవారం సచివాలయంలో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో 111 జీవో పరిధిలోని 84 గ్రామాల ప్రజాప్రతినిధులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సిఎం కెసిఆర్ 111 జీవోను ఎత్తివేసి, మాట నిలుపుకొన్నారని వారంతా సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కెఎస్ రత్నం, గుణేష్‌గుప్తా, శివారెడ్డిలతో పాటు 111 జీవో పరిధిలోని గ్రామాల మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గత మూడు దశాబ్దాల పాటు చేవెళ్ల ప్రాంత ప్రజల అభివృద్ధికి గుదిబండగా ఉన్న 111 జీవో ఎత్తి వెయ్యడం హర్షణీయమని రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. 111 జీవో ఎత్తి వెయ్యడంతో చేవెళ్ల,రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న దాదాపు 84 గ్రామాల ప్రజలకు అనేక రకాలుగా లబ్ధి పొందనున్నట్లు ఆయన వెల్లడించారు.

# సర్కార్‌కు గుదిబండగా కార్పొరేషన్లు

## ఉక్కిరిబిక్కిరి చేస్తున్న అప్పులు

## నిలిచిపోయిన కార్యకలాపాలు

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త :** తెలంగాణలో కార్పొరేషన్లు రాష్ట్ర సర్కార్‌కు గుదిబండగా తయారయ్యాయి. రాష్ట్ర అవసరాల కోసం కార్పొరేషన్ల ద్వారా తీసుకొచ్చిన అప్పులు రోజు రోజుకూ భారమవుతూన్నాయి. బహిరంగ మార్కెట్‌లో బాండ్ల వేలం ద్వారా అప్పులు చేసేందుకు కేంద్రం విధించిన ఆంక్షల నేపథ్యంలో ఈ కార్పొరేషన్ల పరిస్థితి అయోమయంగా తయారైంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటంతో పాటు, కార్పొరేషన్ల పేరుతో బడ్జెట్ వెలుపల అప్పులు చేసే అవకాశం లేక ఇప్పుడు వీటి కార్యాకలాపాలు దాదాపు నిలిచిపోయాయి. ఎఫ్‌ఆర్‌బిఎంకు సంబంధం లేకుండా ఉంటుందని బడ్జెట్ వెలుపల నుండి అదనంగా అప్పులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వివిధ కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో రైతు బంధు, సాగు నీటి ప్రాజెక్టులతోపాటు, ఇతర అవసరాలకు అప్పులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, తెలంగాణ వాటర్ రిసోర్స్ డెవలప్‌మెంట్, హౌసింగ్ కార్పొరేషన్, తెలంగాణ వాటర్ గ్రిడ్ కార్పొరేషన్, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కారొ ్పరేషన్, కాళేశ్వరం కార్పొరేషన్ తదితర కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. గత ఆర్థిక సంవత్సరం నాటికి రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్ల ద్వారా 94 వేల కోట్ల రూపాయల మేర అప్పులు సేకరించారు.

ఈ కార్పొరేషన్ల ద్వారా చేసిన అప్పులకు రాష్ట్ర ప్రభుత్వమే గ్యారంటీ ఉంటూ అప్పులు తీసుకుంది. వాటిలో కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా 24 వేల కోట్ల రూపాయలు, మిషన్ భగీరథ, వాటర్ గ్రిడ్ కార్పొరేషన్ కోసం 20 వేల కోట్ల రూపాయలు, దేవాదుల కార్పొరేషన్ నుండి 20 వేల కోట్ల రూపాయలు, హౌసింగ్ కార్పొరేషన్‌కు 10 వేల కోట్ల రూపాయలు, పాలమూరు, రంగారెడ్డి కార్పొరేషన్ ద్వారా 10 వేల కోట్ల రూపాయల మేర అప్పులు చేసింది. ఇప్పుడా అప్పులన్నీ దాదాపు లక్షన్నర కోట్ల రూపాయలకు పైగా చేరినట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

# లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కోసం పోరాడుతా

## వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

## ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా

**షాద్‌నగర్, మే 22, ప్రభాతవార్త :** వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డగా షాద్‌నగర్ ప్రాంత ప్రజలకు మాట ఇస్తున్నా... లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కోసం తమ పార్టీ తరుపున ఎన్ని పోరాటాలైన చేస్తామని, ప్రజలకు అండగా ఉంటామని వైఎస్సార్‌టిపి అధినేత్రి వైఎస్ షర్మిల హామీ ఇచ్చారు. రైతుల కష్టాలు తెలిసిన దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలమూరు రైతుల బాగు కోసం పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు చేపట్టాలని ఆకాంక్షించారన్నారు. తెలంగాణ వచ్చాక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కేవలం రాజకీయ స్వలాభం కోసం, కమీషన్ల కోసం పనిచేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో సోమవారం ప్రధాన ప్రతిపక్షాలు, పాలమూరు అధ్యయన వేదిక, ప్రజా, కుల సంఘాల ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ధర్నాకు హాజరైన వైఎస్సార్‌టీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్ షర్మిలమ్మకు ఘన స్వాగతం పలికారు. అనంతరం షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలిలో ఉన్న వైఎస్సార్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ హరగోపాల్, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవచారి, టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్, వైఎస్సార్‌టీపీ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఎం.డి.ఇబ్రహీం, సీపీఎం, సీపీఐ నాయకులు, బీఎస్పీ నాయకులు, ప్రజాగాయకుడు ఏపూరి సోమన్న, ప్రజా,కుల సంఘాల ముఖ్యనాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌టిపి అధినేత్రి వైఎస్ షర్మిల ప్రసంగిస్తూ... పోరాడి తెచ్చుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అప్పుల రాష్ట్రంగా తయారైందని మండిపడ్డారు.

గత ఎన్నికల్లో ఓట్ల లబ్ధి కోసం లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను కుర్చివేసుకొని నిర్మించి తీరుతామని హామీలు గుప్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఏమయ్యారని ఆమె ప్రశ్నించారు. ప్రాజెక్టులను రీడిజైన్ల పేరుతో కమీషన్లు సిఎం వెనుకేసుకుంటున్నారని ఆమె ఆరోపించారు. నీళ్ల నిధులు నియమాకాల కోసం పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ వాటిని పూర్తిగా విస్మరించారన్నారు.

ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో కేసీఆర్ ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి ముఖ్యమంత్రి అయిన తరువాత వాటిని పూర్తిగా విస్మరించారని అన్నారు. తాను ఇక్కడి మొగిలిగిద్ద వాసినేనని ఇక్కడ తెలంగాణ కోసం ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఉందని ఆయన అన్నారు.

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ... స్థానిక ప్రజాప్రతినిధులకు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌పై ఎలాంటి చిత్తశుద్ధిలేదని అన్నారు. కేవలం ప్రతిపక్షాలకు ప్రజా సంఘాలకు మాత్రమే ఇక్కడి ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉందని అందుకే రిజర్వార్ గురించి పోరాటాలు చేస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు ఏకమై విమర్శిస్తుంటే అధికార పార్టీ నాయకులకు ఏం మాట్లాడాలో తెలియక అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్, వైఎస్సార్టీపీ, సీపీఎం, సీపీఐ, బీఎస్పీ, ప్రజా, కుల సంఘాల నాయకులు, పాలమూరు అద్యాయన వేదిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మహాధర్నాలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

# దోపిడీ చేస్తున్న మిల్లులపై చర్యలు తీసుకోవాలి తెలంగాణ రైతు ఐక్యవేదిక డిమాండ్

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలో తరుగు పేరిట రైతులను దోపిడీ చేస్తున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తప్ప, తాలూ పేరుతో తరుగు విధిస్తూ రైతులను మోసం చేస్తున్నాయన్నారు. ఈ మేరకు ఐక్యవేదిక అధ్యక్షులు ఎస్ నర్సా రెడ్డి సోమవారం మీడియాతో మాట్లాడుతూ తాలు పేరుతో క్వింటాలుకు 5 నుండి 7 కిలోల వరకూ రైస్ మిల్లర్లు తరుగు తీయడం దారుణమన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, మిల్లర్లు కుమ్మక్కై రైతులను ఇష్టానుసారం దోచుకుం టున్నారని ఆరోపించారు. అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులు, ప్రజా ప్రతి నిధులు మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు నష్టం చేకూరుస్తున్నారని వ్యాఖ్యానించారు.

# భారత చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధిగా జి-20 సమ్మిట్‌కు గ్లోబల్‌స్టార్

2023లో భారత సినీ పరిశ్రమలో తనదైనమార్క్‌ను క్రియేట్ చేసి అంతర్జాతీయస్థాయిలో ప్రశంసలు అందుకున్నస్టార్ హీరో రామ్‌చరణ్ మరోసారి భారత్‌కు గర్వకారణంగా నిలిచారు.. ఆర్‌ఆర్ ఆర్‌లో అద్భుతమైన నటను కనబర్చి అందరి మెప్పు పొంది ప్రశంసలందుకున్నారాయన.. శ్రీనగర్‌లో జరుగుతున్న జి–20 సమ్మిట్–టూరిజమ్ వర్కింగ్ గ్రూప్ మీటింగ్‌కు భారత సినీ పరిశ్రమ తరపున ఆయన ప్రతినిధిగా హాజరయాయరు. తను పాత్ర ఎంత గొప్పదో ఆయనకు తెలుసు.. ఆయన తన స్వానుభావాలను వివరించారు. అంతేకాకుండా ప్రపంచంలోసినీ చిత్రీకరణకు సంబంధించిన





ప్రాంతాల్లో మన దేశ సామర్థ్యం గురించి గొప్పగా తెలిపారు..భారతదేశంలోని గొప్ప సాంస్కృతిక వైవిధ్యం, సుందరమైన ప్రదేశాలు, ఖర్చు, సినిమా ప్రభావం, అత్యాధునిక సాంకేతికతో పాటు ఇది చలన చిత్ర నిర్మాణానికి అనువైన ప్రదేశంగా ఎలా మారిందనే విషయాలను చెర్రీ బలంగా విన్పించారు.. ఫిల్మ్ టూరిజమ్ గురించి ఆయన మాట్లాడుతూ జి20లోని సభ్యదేశాల మన దేశంలో చురుకైన భాగస్వామ్యం వహిం చాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా గొప్ప సంస్కృతి, ఆధ్యా త్మికలతో మిళితమైన దేశ గొప్పతనాన్ని, సినీరంగం తరపున తెలియజేసే అవకాశం రావటం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మంచి కంటెంట్‌తో ఎంతోవిలువైన జీవిత పాఠాలుగా అందించే గొప్పదనం మన ఇండియన్ సినిమాల్లో ఉన్నాయని అన్నారు.కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాట్లాడారు.

## 'టైగర్ నాగేశ్వరరావు' ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయనున్న వెంకటేష్



రవితేజ హీరోగా వంశీ దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక పాన్‌ఇండియా చిత్రం టైగర్ నాగేశ్వరరావు, అభిషేక్‌అగర్వాల్ ఆర్ట్స్, నిర్మాత అభిషేక్ అగర్వాల్ భారీస్థాయిలో నిర్మిస్తు న్నారు.. మే 24న ఈచిత్రం ఫస్ట్‌లుక్ విడుదల కానుంది.. ఐదు భాషలకు చెందిన అయిదుగురు సూపర్‌స్టార్లు ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయనున్నారు.. తెలుగు వెర్షన్‌కు సంబంధించిన పోస్టర్‌ను వెంకటేష్ చేతుల మీదుగా విడుదల చేయనున్నారు. ఈచిత్రంలో రవితేజ మునుపెన్నడూ లేని విధంగా మాస్,రగ్డ్ లుక్‌లోకన్పించనున్నారు. 1970 నేపథ్యంలో సూవర్టుపురంలోని గజదొగ జీవిత చరిత్ర ఆధారంగా ఈచిత్రం రూపొందుతోంది.. రవితేజ సరసన నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. అక్టోబర్ 30న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం విడుదల కానుంది.

## యూత్‌కు కనెక్ట్ అయ్యేలా 'మేమ్ ఫేమస్'

లహరి ఫిల్మ్స్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి నిర్మిస్తున్న మరో ఆసక్తికరమైన చిత్రం 'మేం ఫేమస్'.. దీనికి దర్శకత్వం వహించటంతోపాటు సుమంత్ ప్రభాస్ ప్రధానపాత్రలోనటించారు.. మణి ఏగుర్ల,మౌర్య చౌదరి, సార్య, సిరి రాసి ఇతరప్రముఖ తారాగణంగా నటిస్తున్నారు. సుమత్ ప్రభాస్ స్వయంగా రచన, దర్శకత్వం వహించారు.. అనురాగ్‌రెడ్డి,.శరత్ చంద్రు, మనోహరన్ కలిసి నిర్మించారు.. ఈసినిమా ఈనెల26న విడుదల కానుంది..ఈసందర్భంగా మేకర్స్ మీడియాతో మాట్లాడారు. వారిమాటల్లోనే. తెలుగు రాష్ట్రాల్లో గీతా ఆర్ట్స్, ఓవర్సీస్‌లో సరిగమ సినిమాస్ విడుదల చేస్తున్నాయి..మా బ్యానర్లలో కొత్తవారితో సినిమాలు నిర్మిస్తాం.. యూత్, ఫ్యామిలీలు చూసేలా



సినిమాలు తీసుకురావటామే మా లక్ష్యం. ఆవిధంగాకొత్తవారు మాబ్యానర్‌ను తమను తాను ప్రారంభించుకోవటానికి తగినవేదికగా మా బ్యానర్‌ఉంటుంది.. కొత్తవారితోనే కొత్తప్రయత్నాలు చేయాలని మేం నమ్ముతున్నాం.ఎందుకంటే మేం మొదట్లో అలాగే వచ్చాం... కొత్తవారితో పనిచేసినపుడు వైబ్ పూర్తిగా కొత్తగా ఉంటుంది.. ఈచిత్రంలో దాదాపు 50 మంది ఆర్టిస్టులు, టెక్నీషియన్లను పరిచయం చేశాం.. ఇది సరైన యూత్‌ఫుల్‌ఎంటర్‌టైనర్ అని చెప్పగలం.. ఎందుకటే 23ఏళ్ల యువకుడు 23 ఏళ్ల యువకుడిగా నటిస్తున్నాడు. అందుకే నటీనటుల ఎంపిక ప్రక్రియకు సమయం పట్టింది.. ఇది ముగ్గురు యువకుల కథ.. వారి ప్రయాణం ఎలా ఉంటుందో ఈసినిమా చెబుతుంది.. ఈసినిమా చూసినపుడు యువకులు చాలా వాటికి రిలేట్ అవుతారు.. కల్యాణ్ నాయక్‌సంగీతం , బిజిఎం అద్భుతంగా ఉంటాయి.. ఈచిత్రం ప్రమోషన్స్ చాలా ప్రత్యేకంగాఉంటాయి.. ఈసినిమా ట్రెండ్‌గా నిలుస్తుందనే నమ్మకం ఉంది.

## 'నేను స్టూడెంట్ సార్' ట్రైలర్

బెల్లంకొండ గణేష్ తన కెరీర్ ఆరంభం నుంచి మంచి కథలు ఎంపిక చేసుకుంటున్న సంగతి తెలిసిందే.ఆయనరెండోసినిమా నేను స్టూడెంట్ సార్.. రాఖీ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నాంది సతీష్‌వర్మ నిర్మించారు. ఈచిత్రంనవల కాన్సెప్ట్‌తో కూడిన యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. కాగా ఈసినిమా ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు..దర్శకుడు ఒక ఆసక్తికరమైన కథతో ముందుకు వచ్చారు. కథనంలోమలుపులతో నిర్మించారు.. గణేష్ తన పాత్రను అవలీలగా పోషించారు. సముద్రఖని ప్రతినాయకుడిగా కన్పించారు.. ఇందులో అవంతిక దాసాని హీరోయిన్‌గా నటించింది.. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు.. జూన్ 2న ఈచిత్రాన్ని విడుదలచేయనున్నట్టు మేకర్స్ తెలిపారు.



# తెలుగు, తమిళ చిత్రాల్లో విలక్షణ నటుడు శరత్‌బాబు

టాలీవుడ్ సీనియర్ నటుడు శరత్‌బాబు(73) సోమవారం ఉదయం చికిత్స పొందుతూ మృతిచెందారు.. గతనెల రోజులకుపైగా ఆయన ఇక్కడి ఎఎంజి వైద్యశాలలోచికిత్స పొందుతూ ఆరోగ్యం మరింత క్షీణించి కన్నుమూశారు.. ఆయన మృతిపట్ల సినీరంగ ప్రముఖులు, అభిమానులు తీవ్ర విచారం వ్యక్తంచేశారు. 1951 జూలై31న ఆయన జన్మించారు.ఆయన స్వస్థలం శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస.,. హీరోగా, విలన్‌గా, సహాయ నటడిగా అనేకపాత్రలను పోషించిన శరత్‌బాబు దాదాపు 300 పైగా సినిమాల్లో నటించారు. 1973లో 'రామరాజ్యం' చిత్రం ద్వారా ఆయన తెలుగు తెరకు పరిచయం అయ్యారు. శరత్‌బాబు అసలు పేరు సత్యనారాయణ దీక్షితులు. రామ విజేతా వాళ్ల (కె.ప్రభాకర్, కె.బాబూరావు) ఈయన్ని సినీరంగానికి పరిచయం చేస్తూ ఈయన పేరును శరత్‌బాబుగా మార్చారు. తెలుగుతోపాటు తమిళ, కన్నడ భాషల్లోకూడ ఆయన నటించారు.చివరిసారిగా ఆయన పవన్ కల్యాణ్ చిత్రం 'వకీల్‌సాబ్'లో నటించారు. అంతేకాదు త్వరలో విడుదల కాబోతున్న సీనియర్ నటుడు నరేష్‌మూవీ 'మళ్లీపెళ్లి' చిత్రంలోకీలకపాత్రలో నటించారు. హీరోగా శరత్‌బాబు తొలిచిత్రం 1973లో విడుదలైన 'రామ రాజ్యం'. తర్వాత 'కన్నెవయసు' చిత్రంలో నటించారు.. ఆ తర్వాత సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో 'పంతులమ్మ', 'అమెరికా అమ్మాయి' చిత్రాల్లో నటించి మెప్పించారు. ఆ తర్వాత తెలుగులో బాలచందర్ దర్శకత్వంలో విడుదలైన 'చిలకమ్మ చెప్పింది' చేశారు. ఇదిలా ఉండగా బుల్లితెర తెలుగు ప్రేక్షకులకు ఆయన సుపరిచితుడు.. 'అంతరంగాలు', 'ఎండ మావులు'తదితర సీరియల్స్‌లో ఆయన నటించారు.. శరత్‌బాబు సినిమాల్లో నిలదొక్కుకోవటానికి ప్రయత్నిస్తున్న రోజుల్లో అప్పటికే తెలుగు సినీరంగంలోసుస్థిరమైన నటి రమాప్రభను ప్రేమించి



పెళ్లిచేసుకున్నారు.శరత్‌బాబుకంటే నాలుగేళ్ల పెద్ద ఆమె. వీరి వివాహం 14 ఏళ్ల తర్వాత విడాకులతో విడిపోయారు..

**శరత్‌బాబు నటించిన పలు చిత్రాలు:** కన్నెవయసు (1973), రామ రాజ్యం (1973), నోము (1974). అభిమానవతి, అమెరికా అమ్మాయి(1976), బంగారు మనిషి (1976), మంచికి మరోపేరు (1976), వింత ఇల్లు సంతగోల (1976), కన్యకుమారి(1977), చిలకమ్మ చెప్పింది, జీవిత నౌక, పల్లెసీమ, పంతులమ్మ, మరో చరిత్ర, రామకృష్ణులు, ఊర్వశీ నీవే నా ప్రేయసి, ఇది కథ కాదు, గుప్పెడు మనసు, తాయారమ్మ బంగారయ్య, శృంగార రాముడు, మూడు ముళ్ల బంధం,రచయిత్రి, 47 రోజులు, ఇంద్రుడు–చంద్రుడు, తొలికోడి కూసింది. బాలనాగమ్మ, రాధాకల్యాణం, సీతాకోక చిలుక, ఏకలవ్య, సితార, స్వాతి, అన్వే షణ, కాష్మోరా, స్రవంతి, ఉదయం, గౌతమి, చిన్నారి దేవత, చైతన్యరథం, సంకీర్త, సంసారం ఒక చదరంగం, కాంచనసీత, నా మొగుడు నాకే సొంతం, నీరాజనం, ఆపద్బాంధవుడు, హలోబ్రదర్, మగధీర, అస్త్రం, ఎంత మంచివాడవురా, మళ్లీ పెళ్లి వంటివి ఉన్నాయి.

**అందుకున్న పురస్కారాలు:** 1981, 1988, 1989 సంవత్సరాల్లో మూడు పర్యాయాలు ఉత్తమ సహాయనటుడిగా నంది పురస్కారాలు అందు కున్నారు. తొలిసారిగా 'సీతాకోక చిలుక', రెండోసారి 'ఓభార్య కథ', మూడవసారి 'నీరాజనం' సినిమాల్లో ఆయన నటనకు ఈ పురస్కారాలు లభించాయి.



శరత్‌బాబు సినిమాల్లో నిలదొక్కుకోవటానికి ప్రయత్నిస్తున్న రోజుల్లో అప్పటికే తెలుగు సినీరంగంలో సుస్థిరమైన నటి రమాప్రభను ప్రేమించి పెళ్లిచేసుకున్నారు.



న్యూ ఫొటో షూట్ నభానటేష్

## దుబాయ్‌లో టిఎఫ్‌సిసి నంది అవార్డుల ఆహ్వాన పత్రిక రిలీజ్

తెలుగు రాష్ట్రప్రభుత్వాల సహకారంతోతెలంగాణ ఫిలిం ఛాంబర్‌ఆఫ్‌కామర్సు ఆధ్వర్యంలో 13 మంది జ్యూరీ సభ్యుల సమక్షంలో టిఎఫ్‌సిసి నంది అవార్డుల సౌత్‌ఇండియా 2023 వేడుకలు ఆగస్టు 12న దుబాయ్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి.. ఇన్విటేషన్ బ్రోచర్‌ను హైదరాబాద్‌లోవిడుదల చేశారు..ఫిల్మ్ ఛాంబర్‌లోజరిగినకార్యక్రమానికి రైటర్




మిట్టపల్లి సురేందర్, పల్లెలక్ష్మణ్‌గౌడ్, జ్యోతిరెడ్డి, హీరోయిన్ భవ్యశ్రీ, కోటేశ్వరరావు, రాధాకృష్ణ, బి.శ్రీనివాస్‌గౌడ , రాజ్, ప్రేమ్, శ్రీశైలం , వాహిద్, నిర్మాత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.. ఈసందర్భంగా టిఎఫ్‌సిసి చైర్మన్ డాక్టర్ .ప్రతాని రామకృష్ణగౌడ మాట్లాడారు. దాదాపు 6,7 సంవత్సరాల తర్వాత రెండు ప్రభుత్వాల సహకారంతో ఈ కార్యక్రమం చేస్తున్నందుకు చాలా సంతో షంగా ఉందన్నారు.. ఆగస్టు 12 దుబాయ్‌లో వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి సినీ,రాజకీయ ప్రముఖులు హాజరు కానున్నారని తెలిపారు.నటుడు ఆలీ, ప్రసన్నకుమార్, టిఎఫ్‌సిసి వైస్‌చైర్మన్ లయన్స్ క్లబ్ గవర్నర్ కోటేశ్వరరావు,జ్యోతిరెడ్డి తదితరులు మాట్లాడారు.

## హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా 'మెన్‌టూ'

నరేష్ అగస్త్య, బ్రహ్మాజీ, హర్షచెముడు, సుదర్శన్,తదితరులు నటించిన చిత్రం మెన్‌టూ.. లాన్‌థ్రెన్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై శ్రీకాంత్ జి.రెడ్డి దర్శకత్వంలో మౌరయ సిద్ధవరం ఈచిత్రానిననిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని మే26న విడుదల చేయనున్నారు.. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను యంగ్ హీరో విశ్వక్‌సేన్, సందీప్ కిషన్ విడుదల చేశారు.. ట్రైలర్‌ను పరిశీలిస్తే ఫెమి నిజమ్ కొటేషన్‌తో స్టార్ట్ అయ్యింది.. స్త్రీ, పురుషుల మధ్య సమానత్వం అనే పాయింట్‌మీద డిస్కషన్ జరగటాన్ని చూపించారు. ఆడవాళ్లు లేని చోటనే మగవాళ్లు హ్యాపీగా ఉంటారనే విషయాన్ని బ్రహ్మాజీ వివరించారు. మగవాళ్లు తమ జీవితాల్లో ఆడవారి వల్ల పడే బాధలను ఎంటర్‌టైనింగ్ యాంగిల్‌లో వివరించేప్రయత్నం చేశారు. ఇలాంటి సమస్యలనుమగవాళ్లుఎలా హ్యాండిల్ చేస్తారనే దాన్ని కూడ చూపించారు.



## లైఫ్‌లో ఫస్టాఫ్ కంటే సెకండాఫ్ బాగుండాలి: నరేష్

సీనియర్ నరేష్ తాజా చిత్రం 'మళ్లీ పెళ్లి'..ఈచిత్రం యూనిక్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రంలో పవిత్ర లోకేష్ హీరోయిన్‌గా నటించిది. మెగా మేకర్ ఎమ్మెస్‌రాజు రచన, దర్శకత్వం వహించారు. విజయకృష్ణా మూవీస్ బ్యానర్‌పై నరేష్ స్వయంగా నిర్మించారు. మే 26న ఈచిత్రం విడుదల కానుంది.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను తాజాగా నిర్వహించారు.. ఈసందర్భంగా నటనలో యాభై ఏళ్లు పూర్తిచేసుకున్న సీనియర్‌నటి జయమసుధను ఘనంగా సత్కరిం చారు.. ఈసందర్భంగా ఈచిత్రం బిగ్ టికెట్‌ను జయసుధ ఆవిష్కరించారు.. అలాగే నటుడిగా యాభై ఏళ్లు పూర్తిచేసుకున్న నరేష్‌ను ఎమ్మెస్‌రాజుఆధ్వర్యంలోఘనంగా సత్కరించారు. అనంతరం నరేష్ మాట్లాడారు.. నా బ్యాంకు ఖాతాలో రూ.5వేలు లేని రోజులు నాకు గుర్తు అన్నారు. నా ప్రాణ మిత్రుడు విజయ్ నాకు తోడుగా ఉన్నాడని అన్నారు. 9వ ఏట పండంటి కాపురం చిత్రంతో అనుకోకుండా నా నటన ప్రారంభమైందన్నారు. గుమ్మడి, జయసుధగారితోకలిసి పయనమే ఇపుడు




50వేట హెల్దీగా నటుడిగా కొనసాగుతున్నానని అన్పిస్తోందన్నారు.. ఫస్టాఫ్ బాగుంటే సెకండాఫ్ బాగుంటుందని, అదే ఈసినిమా అన్నారు. కృష్ణ, విజయనిర్మలగారు నాకు ధైర్యాన్ని నేర్పారన్నారు.. నాగురువు జంధ్యాలగారుమంచి మిత్రులు అని, ఆయన సినిమాలతో అన్నీహిట్లు కొడుతూనే వచ్చానని అన్నారు. నాకు నచ్చింది నేను చేస్తాను.,. మా అమ్మగుడికి వెళ్లి అమ్మకళ్లలో చూస్తాను అన్నారు. నాకు ఆలోచన వస్తుంది అదే చేస్తానని అన్నారు. రాజకీయాల్లోకి వెళ్లానని, సేవా కార్యక్రమాలు చేశానని అన్నారు. నన్నుమెచ్చిన దర్శక, నిర్మాతలు మంచి పాత్రలు ఇచ్చి ప్రోత్సహించారన్నారు. పది మందికి మంచి చేయాలని అదే జీవితం అన్నారు. పవిత్ర లోకేష్, ఎమ్మెస్ రాజు, సీనియర్‌నటి అన్న పూర్ణ, అనంత్ శ్రీరామ్, సంగీత దర్శకుడు బొబ్బిలి సురేష్, దర్శకుడు,నటుడు వెంకటేష్ మహా, రోషన్, అన్నన్య, నటుడు రవివర్మ,జడ్జి మాధవరావు, వనిత విజయ్‌కుమార్ మాట్లాడారు.

## 'తుమ్మలపల్లి'కి 'సినీ విరాట్' ప్రదానం

ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణకు వంశీ ఇంటర్నేషనల్ సంస్థ 'సినీ విరాట్' బిరుదు ప్రదానం చేసింది..2004లో నిర్మాణ రంగంలోకి ప్రవేశించిన ఆయన భీమవరం టాకీస్ బ్యానర్‌పై ఇప్పటికి 101 సినిమాలు అందించి రికార్డు క్రియేట్ చేశారు. ఈబిరుదును ఆయనకు అందజేశారు.. విశ్రాంత సిబిఐ అధికారి జేడీ లక్ష్మీనారాయణ, సుమన్, రేలంగి నరసింహారావు,నిర్మాతల మండలి ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రసన్నకుమార్, వంశీ రామరాజు పాల్గొన్నారు.



## పాన్‌ఇండియా రిలీజ్‌కు రెడీ

తన సూపర్ హీరో మూవీ మిన్నల్ మురళితో దేశవ్యాప్తంగా పాపులర్ అయిన మలయాళ నటుడు టోవినో థామస్ తన మొదటి పాన్‌ఇండియా చ్త్రిరం విడుదలకు సిద్ధంగా ఉన్నారు.. జితిన్‌లాల్ దర్శకత్వం వహించారు. అజయంతే రందం మోషణం (ఎఆర్‌ఎం') టీజర్ తాజాగా అన్ని సౌత్ భాషలతో పాటు హిందీలో విడుదలైంది... పాన్‌ఇండియా అప్పీల్‌కు అనుగుణగా, ఎఆర్‌ఎం టీజర్ సోషల్ మీడియా లో గ్రాండ్ లాంచ్ అయ్యింది.. మలయాళ చిత్ర పరిశ్రమ నుంచి వస్తున్న ఈ పాన్ ఇండియన్ ఫిల్మ్‌కోసం ఇండియన్ సూపర్‌స్టార్స్ హృతిక్ రోషన్, నాని,లోకేష్ కనగరాజ్, ఆర్య, రక్షిత్‌శెట్టి, పృధ్వీరాజ్ సుకుమారన్ కలిసి వచ్చారు. హిందీ టీజర్‌ను హృతిక్ రోషన్ లాంచ్ చేశారు. తెలుగులోనాని, విడుదల చేశారు. మ్యాజిక్ ఫ్రేమ్స్,యుజిఎం ప్రొడక్షన్స్‌పై డాక్టర్‌జకరియా థామస్, లిస్టిన్‌స్టీఫెన్ నిర్మించారు.టోవినోతోపాటు కృతిశెట్టి, ఐశ్వర్య రాజేష్, ప్రధానపాత్రలు పోషించారు. ఈచిత్రం త్వరలోమల్టీ లాంగ్వేజెస్‌లో విడుదల కానుంది.



## సిద్ధార్థ్ 'టక్కర్'

సిద్ధార్థ్ తాజా చిత్రం టక్కర్.. ఈచిత్రానికి కార్తీక్ జి.క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు..పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజే విశ్వమోహన్ ఈ చిత్రాన్ని అభిషేక్‌అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాలో దివ్యాంశ కౌశిక్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం జూన్ 9న తెలుగు, తమిళ రాష్ట్రాల్లో భారీస్థాయిలో విడుదలకానుంది.. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. రొమాన్స్, కామెడీ,యాక్షన్ సంగమంగా రూపొందిన ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేసింది.. సుప్రీమ్‌హీరో సాయిధరమ్ తేజ సోషల్‌మీడియా వేదికగా ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన టీంకు ఆల్‌దిబెస్ట్ విషెస్ తెలిపారు. సిద్ధార్థ్ కెరీర్‌లో గుర్తిండిపోయేలా ఈ చిత్రం ఉంటుందని యూనిట్ నమ్మకంగా పేర్కొంది.. అభిమన్యుసింగ్, యోగిబాబు, మునీశ్ కాంత్ తదితరులు నటిస్తున్నారు.



# 15వ వార్డులో వలంటీర్లకు వందనం



ఇచ్ఛాపురం, మే 22 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి బెల్లుపడ కాలనీ 3వ సచివాలయం పరిధిలో గల 14, 15 వార్డులకు సంబంధించి వలంటీర్లుకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో సేవలందించిన వలంటీర్లుకు సేవామిత్ర పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నీలాపు లక్ష్మి, పిలక ఈశ్వరి, కౌన్సిలర్ ప్రతినిధులు పిలక విజయభాస్కర్‌రెడ్డి, నీలాపు ఢిల్లీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతి కోసం తెలుగుదేశం కృషి

ఇచ్ఛాపురం, మే 22 ప్రభాతవార్త



బీసీల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేసిందని రాష్ట్ర బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి అన్నారు. విజయవాడ మంగళగిరి తెలుగుదేశంపార్టీ కార్యాలయ ఆవరణలో బిసి సాధికార సమితి రాష్ట్రనాయకులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిసిల కోసం గత ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టిందని అన్నారు. 56 కార్పోరేషన్ల పేరుతో నిధులు ఇవ్వకుండా ప్రస్తుత ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని చెప్పారు.

# నిరుపేదకు ఆర్థికసాయం



కవిటి, మే 22 ప్రభాతవార్త

మండలం కొమ్ముపుట్టుగ గ్రామానికి చెందిన కళాకారుడు తోట రామారావు అనారోగ్యానికి గురై వైద్యసహాయం కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఆ కుటుంబాన్ని మాతృమూర్తి యువజన సేవా సంఘం పరామర్శించి 5వేల రూపాయల ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో చలపతి, నాగు, మోహనరావు, రమేష్, కేశవరావు, సోమేష్, కీలు మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# వంశధార ఎడమ కాలువ గట్టు ఎత్తు పెంచాలి

పలాస, మే 22 ప్రభాతవార్త



వంశధార చివరిభూములకు సాగునీరు రావాలంటే బ్యారేజి నుంచి నందిగాము వరకు గట్టు ఎత్తు కనీసం4అడుగులు పెంచితే తప్ప సాగునీరు చివరి భూములకు వచ్చే సమస్యే లేదని రైతు సంఘం జిల్లా నాయకులు బి.రామకృష్ణ, కె.బాలరాజులు అన్నారు. పలాస ఆర్డీఓకు కలిసి వినతిపత్రం సమర్పించారు. వీరు ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ చివరి భూములకు నీరు రావాలంటే 2400 క్యూసెక్కుల నీరు అవసరం ఉందికాని 1300 క్యూసెక్కుల నీటికే గండ్లు పడుతున్నాయని వారన్నారు. అందుకని కాలువలో పూడికతీతతో పాటు గట్టు ఎత్తు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ తక్కువ నీటిలో అధికార, అనధికార లిఫ్ట్‌లు వలన పూర్తిగా కాలువలు అడుగంటిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు నీరు ఇవ్వడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం దారుణంగా విఫలం అవుతుందని, జనవరి నుంచి జూన్ వరకు కాలువలు మరమ్మతులకుఅనుకూలమైన సమయం అయినప్పటికి ఆ సమయాన్ని వదిలి జూలై రుతుపవనాలు ప్రారంభంలో ఆదరాబాదరాగా పనులు చేయించడంలో ఎవరి ప్రయోజనం ఉందని వారు ప్రశ్నించారు. మంత్రికి ఇవేవీ పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.మోహనరావు, ఎన్.చంద్రయ్య, బి.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# విపక్షాల విమర్శలు సబబు కావు

## రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు



ఆమదాలవలస, మే 22 ప్రభాతవార్త

విపక్షాల విమర్శలు సహేతుకం కావని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. చింతాడ గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా నేతృత్వంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లవుతుందని, నాడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 90 శాతానికి పైగా హామీల అమలు పూర్తి చేశామని, అయినా ప్రతిపక్ష నాయకులు అసంబద్ధ రీతిలో విమర్శలు చేస్తున్నారని, ఇది సబబు కాదన్నారు. గత ప్రభుత్వాల్లో ఏ పని చేయనివాళ్లు, ఎవరి వృద్ధిని పట్టించుకోనివారు ఇది అభివృద్ధి కాదని విమర్శలు చేయడం సరికాదన్నారు. గ్రామంలో తాగునీటి సమస్యను కొద్ది రోజుల్లో తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రూ.12వేల కోట్లు వెచ్చించి భూమి కొని 32లక్షల మందికి ఇళ్లపట్టాలు ఇచ్చామని అన్నారు. చంద్రబాబు ఒక్క ఎకరా అయినా కొన్నారా అని ప్రశ్నించారు. ప్రజలు గౌరవంగా బతికే విధంగా పథకాల ద్వారా అందించే ఆర్థిక లబ్ధి నేరుగా వారికే అందేలా వారిఖాతాలకే జమయ్యే విధంగా పని చేస్తున్నామన్నారు. సమస్యలు ఉంటే సచివాలయ సిబ్బంది ద్వారా గాని, స్థానిక నాయకత్వం ద్వారా గాని తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని మంత్రి ధర్మాన పేర్కొన్నారు. మరోసారి వైకాపాకు మద్ధతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, ఎఎంసి మాజీ ఛైర్మన్ బోర చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నెత్తురోడుతున్న రహదారులు

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి... మరొకరికి గాయాలు

నరసన్నపేట, మే 22 ప్రభాతవార్త



మండలంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే టెక్కలి గ్రామానికి చెందిన పాండవుల కిషోర్, సత్తు రాము తమ ద్విచక్ర వాహనంపై సోమవారం టెక్కలి నుంచి శ్రీకాకుళం వైపు వెళ్తుండగా వాహనం అదుపు తప్పి గొట్టిపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి పైన డివైడర్ ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో పాండవుల కిషోర్ అక్కడికక్కడే మృతి చెందగా, సత్తు రామును జాతీయ రహదారి అంబులెన్స్‌పై శ్రీకాకుళం సర్వేజన ఆసుపత్రికి తరలించారు. అయితే ఈయన పరిస్థితి కూడా విషమంగా ఉందని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. ఈ మేరకు నరసన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


# 24 నుంచి యురేషియన్ ఎనకామిక్ ఫోరం

సరుబుజ్జిలి, మే 22 ప్రభాతవార్త

2వ యురేషియన్ ఎకనామిక్ ఫోరం బిజినెస్ ప్రోగ్రామ్ మే 24, 25 తేదీల్లో మాస్కోలో జరగనుందని యురేషియన్ ఎకనామిక్ కమిషన్ బోర్డు ఛైర్మన్ మిఖాయిల్ మస్నికోవిచ్ తెలిపారు. సదస్సులో పాల్గొనే వారు మానవ మూలధన అభివృద్ధి,సాంకేతిక సహకారం, ఇంటిగ్రేషన్ కోఆపిరేషన్ ఫార్మట్ల భవిష్యత్తు, డిజిటల్ పరివర్తన అంశాలను చర్చిస్తారన్నారు. యురేషియన్ ఎకనామిక్ ఫోరం ఇఎఇయులోని అత్యంత ముఖ్యమైన పరస్పర చర్యలను కవర్ చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని, ఈఫోరం కార్యక్రమం శాస్త్రీయ సాంకేతిక సహకారం పరిశ్రమలు, పర్యావరణ పరిరక్షణ శక్తిలో ఉమ్మడి విధానాల అభివృద్ధి, అలాగే సాంకేతిక, కస్టమ్స్ నిబంధనలు, రా ష్ట్రాల అంతర్గత మార్కెట్ వ్యవస్థ యొక్కసమస్యలను పరిష్కరించేలా ఉంటుందన్నారు.

# ఆ డీలర్ మాకొద్దు

## తహశీల్దార్‌ను కోరిన బొగాబెణి పంచాయతీ ప్రజలు



కంచిలి, మే 22 ప్రభాతవార్త

ఆ డీలర్ మాకొద్దని తహశీల్దార్ హైమావతిని బొగాబెణి పంచాయతీ రేషన్‌లబ్ధిదారులు కోరారు. గత రెండు నెలలుగా తమకు రేషన్ ఇవ్వకుండా సరుకులు ఏమి చేస్తుందోనని కుమ్మరిపేట గ్రామస్తులు సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో తహశీల్దార్‌కు వినతిపత్రం ద్వారా కోరారు. కుమ్మరిపేట గ్రామస్తులు సుమారు వంద మంది సోమవారం తహశీల్దార్ కార్యాలయంకు చేరుకుని డీలర్‌పై ఫిర్యాదు చేశారు. రేషన్ సరుకులు ఇస్తానని మభ్యపెట్టి వేలిముద్రలు తీసుకుని రశీదు అందజేస్తుందని, తీరా సరుకులు ఇవ్వమని కోరితే పట్టించుకోవడం లేదని నాపైన ఫిర్యాదు చేసినా అధికారులు ఏమి చేయలేరని ఆమె చెప్పినట్లు పేర్కొన్నారు. రేషన్ డీలర్‌ను మార్చి కొత్త డీలర్‌ను నియమించాలని కోరారు.

# నౌపడలో ఉపాధి కూలీల ధర్నా

## -సచివాలయం వద్ద ఉద్రిక్తత



సంతబొమ్మాళి, మే 22 ప్రభాతవార్త

మండలం నౌపడ పంచాయతీలో ఉపాధిహామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతి అక్రమాలపై సోమవారం నౌపడ సచివాలయం 1 వద్ద ఉపాధి కూలీలు ధర్నా నిర్వహించారు. ప్రస్తుతం సచివాలయం వద్ద ఉపాధి కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లను చుట్టుముట్టడంతో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. ఉపాధిహామీ పథకం అధికారులు వచ్చే వరకు కదిలేది లేదని ఉపాధి కూలీలు పట్టుబట్టారు. ఫీల్డ్ అసిస్టెంట్ నీలాపు ప్రసాద్‌రెడ్డిని మహిళా కూలీలు చుట్టుముట్టి తమకు ఎందుకు ఉపాధిపనులు కల్పించడం లేదో చెప్పాలని నిలదీశారు. ఒక దశలో వెళ్లిపోవడానికి ప్రయత్నించిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను వెంటపడి చుట్టుముట్టి అధికారులు వచ్చే వచ్చే వరకు ఉండాలని పట్టుబట్టారు. ఉపాధి పనులు కల్పించడం లేదని ఫీల్డ్ అసిస్టెంట్‌లపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మరొక ఫీల్డ్ అసిస్టెంట్‌లపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మరొక ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మాళి రామారావు మహిళల ఆగ్రహానికి గురి కాకుండా తప్పించుకుని వెళ్లిపోయారు. ఉపాధి పనులు కల్పించకుండా, అక్రమాలకు పాల్పడుతున్న ఈ పీల్డ్ అసిస్టెంట్లను తొలగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దాదాపు మూడు గంటల పాటు సచివాలయం వద్ద వేతనదారులు ధర్నా చేసినప్పటికి ఆ శాఖ అధికారులు రాకపోవడంతో అక్కడ నుంచి వెళ్లపోయారు.



# అంగన్వాడీ మంజూరు చేయాలి



కంచిలి, మే 22 ప్రభాతవార్త

కుమ్మరిపేట గ్రామానికి అంగన్వాడీ మంజూరు చేయాలని కుమ్మరిపేట ప్రజలు ఎంపీపీ పైల దేవదాసురెడ్డిని కోరారు. సోమవారం ఆయన చాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. కుమ్మరిపేటలో అంగన్వాడీ లేక దూరప్రాంతానికి వెళ్లాల్సి వస్తుందని కొండల సమీపంలో ఉండడంతో చిన్నారులు అంగన్వాడీలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని తమకు ప్రత్యేకంగా అంగన్వాడీ కేంద్రం మంజూరుచేయాలని కోరారు. కుమ్మరిపేటలో 68 కుటుంబాలు నివశిస్తున్నాయని చెప్పారు.

# శరవేగంగా జరుగుతున్న మురికికాలువ పనులు

కంచిలి, మే 22 ప్రభాతవార్త



కంచిలి రైల్వే స్టేషన్ కూడలి వద్ద మురికి కాలువ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గత కొద్ది రోజుల నుంచి రైల్వేస్టేషన్ వద్ద గల మురికి కాలువలో దుర్వాసన వెదజల్లుతుందని దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఫిర్యాదు చేయడంతో పంచాయతీ అధికారులు స్పందించి దుఖాణాల వద్ద మురికి కాలువను శుభ్రం చేసే పనులు చేపట్టారు. అయితే కొద్ది రోజుల క్రితమే ఈ మురికి కాలువకు చాలా నిధులు వెచ్చించారని తూతూ మంత్రంగా పనులు జరపడంతో వెంటనే మళ్లీ పనులు చేపట్టాల్సి వచ్చిందని పలువురు దుఖాణదారులు పేర్కొంటున్నారు. వ్యాపార రద్దీ సమయంలో అధికారులు ఈ పనులు చేపట్టడం వల్ల వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు.

# ఈ కలయిక అపూర్వం



కంచిలి, మే 22 ప్రభాతవార్త

2000-01వ సంవత్సరంలో కంచిలి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో చదువుకున్న విద్యార్థుల కలయిక అపూర్వమని పలువురు కొనియాడారు. 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఉపాధ్యాయులకు ఊరేగింపుతో కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్దకు తీసుకువెళ్లి వారికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే సమయంలో ఉపాధ్యాయులకు గౌరవ ప్రదంగా చూస్తే ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల భవిష్యత్తు కోరుతారని అన్నారు. ఈ విద్యార్థులు చేసిన సన్మానం జన్మలో మరువలేమని పలువురు పేర్కొన్నారు. ఉపాధ్యాయులను భాజాభజంత్రీలతో ఊరేగింపుగా తీసుకెళ్లడమే కాకుండా సన్మానించి చిరు సత్కారాలు అందించడం ప్రతి ఉపాధ్యాయుని మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు, విద్యార్థి బృందం పాల్గొన్నారు.

# బాధితునికి హెల్పింగ్‌హ్యాండ్స్ సాయం

సంతబొమ్మాళి, మే 22 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం కాపుగోదాయవలస గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ బాధితులకు అండగా నిలుస్తుంది. ఇది వరకు ఎంతో మంది పేదలకు, అనారోగ్య బాధితులకు సాయం అందించిన ఈ సంస్థ తాజాగా సోమవారం శ్రీకాకుళం మండలం కళ్లపల్లి గ్రామానికి చెందిన గుడ్ల బాలకృష్ణ గత కొంత కాలంగా ప్యాంకియాస్ వ్యాధితో బాధ పడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స కోసం 5లక్షలు వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులు 20వేల రూపాయలు తీసుకెళ్లి ఆసుపత్రిలో ఆయన కుమార్తె గౌరికి అందజేశారు. కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స సభ్యులు పాల్గొన్నారు.

# గొదలాంలో ప్రారంభమైన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు



సంతబొమ్మాళి, మే 22 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం గొదలాం గ్రామంలో శ్రీఉమాపాలేశ్వర స్వామి ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పిలక ధనుంజయకుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా నలుమూలల నుంచి 54 టీంలు పేర్లు నమోదు చేసుకున్నాయని నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు ప్రెండ్లీ మ్యాచ్‌గా ఇచ్ఛాపురంతో గోదాలం టీం ఆడింది.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అంటూనే చెట్లు నరికేస్తున్నారు

ఆమదాలవలస, మే 22 ప్రభాతవార్త



పచ్చనిచెట్టు ప్రగతికి మెట్లు అంటూనే మరోపక్క చెట్లు నరికేస్తున్నారంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారంపట్టణంలో కృష్ణాపురం నుంచి ఊసవానిపేట వెళ్లే మార్గంలో పెరుగుతున్న చెట్లను విద్యుత్‌శాఖ సిబ్బంది విద్యుత్ తీగలకు అంతరాయం కలగిస్తున్నట్లు ఆరోపణ చేస్తూ ఆదివారం చెట్ల కొమ్మలను నరికేశారు. ఓ పక్క ప్రభుత్వం చెట్లను పెంచండి పర్యావరణానికి బాటలు వేయండి అంటూ కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ మొక్కలను పెంచుతుంటే పెరిగిన మొక్కలను విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ వైర్లకు అంతరాయం కలుగుతున్నట్లు భావిస్తూ వాటిని తుంచేయడం ఎంత వరకు సమంజసం అని సాధారణ ప్రజానీకం ప్రశ్నిస్తున్నారు. మొక్కలను పెంచేటప్పుడు అటవీశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరుచుకుని అభివృద్ధి చేస్తుంటే తాజాగా విద్యుత్‌శాఖ సిబ్బంది పెరిగిన చెట్ల కొమ్మలను తుంచేయడం ఎంతవరకు సమంజసమని చూస్తూనే ఇంతటి దారుణానికి ఒడికట్టడం సమంజసమా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ, రెవెన్యూశాఖ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో వ్యవహరించి మొక్కలను పాతేటప్పుడు విద్యుత్ వైర్లు మార్గంలో కాకుండా సమీప ప్రాంతాల్లో నాటి మొక్కలను సంరక్షించాలని తద్వారా పర్యావరణానికి పాటుపడాలని, అలాగే ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# విజేతగా నిలిచిన చింతపల్లి క్రికెట్ జట్టుకు ట్రోఫీ అందజేత

పాతపట్నం, మే 22 ప్రభాతవార్త

మండలం పెద్దలోగిడి గ్రామంలో విద్యావేత్త పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో పెద్దలోగిడి గ్రామ యువత క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో పాతపట్నం మండల పరిధిలో ఉన్న చుట్టుప్రక్కల గ్రామాల నుంచి సుమారు 35 క్రికెట్ టీంలు పాల్గొన్నాయి. సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పెద్దలోగిడి జట్టు, చింతపల్లి జట్టు తలపడ్డాయి. విన్నర్‌గా చింతపల్లిజట్టు విజయం సాధించగా, రన్నర్‌గా పెద్దలోగిడి జట్టు నిలిచింది. టోర్నమెంట్ విజేత చింతపల్లి టీంకు పాతపట్నం నియోజకవర్గ నేత సిరిపురం తేజేశ్వరరావు ట్రోఫీని అందజేసి అభినందించారు. అలాగే రన్నర్‌గా నిలిచిన పెద్దలోగిడి జట్టుకు ట్రోఫీని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి చూపడం చాలా అభినందనీయమని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని తెలిపారు. అదే విధంగా గెలుపు, ఓటములు ఆటలో సహజమని అన్నారు. అనంతరం సిరిపురం తేజేశ్వరరావుకు పెద్దలోగిడి గ్రామపెద్దలు, యువత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దువ్వారి జోగారావు, పెద్దలోగిడి మాజీసర్పంచ్ దువ్వారి ఉదయభాస్కరరావు, సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, పడాల తిరుపతిరావు, పెద్దలోగిడి పీఈటీ సుజాత, సిరిపురం మిత్ర బృంద సభ్యులు తదితర గ్రామ యువత పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త

# సినీనటుడు శరత్‌బాబు మృతి



ఆమదాలవలస, మే 22 ప్రభాతవార్త

సీనియర్ సినీనటుడు శరత్‌బాబు కొద్ది సేపటి క్రితం హైదరాబాద్‌లో ప్రైవేట్ హాస్పిటల్‌లో మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. దాదాపు రెండు మాసాలుగా అనారోగ్యంతో బెంగుళూరు, ఆ తర్వాత హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వస్తున్న శరత్‌బాబు మృత్యువుతో పోరాడి చివరకు సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటన్నర సమయంలో మృతి చెందారు. 1974లో రామరాజ్యం సినిమాలో హీరోగా పరిచయమై వచ్చిన శరత్‌బాబు ఆ తర్వాత ఎన్నో సినిమాలలో హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, విలన్‌గా అనేక సినిమాల్లో నటించారు. ఆయన నటించిన సినిమాలు అనేకం విజయవంతమయ్యాయి. సాగర సంగమం, స్వాతిముత్యం, గుప్పెడు మనసు, అభినందన, నోము, యమ కింకరుడు, అమరజీవి ఇలా అనేక సినిమాల్లో నటించారు. ఆయన చివరిసారిగా వకీల్‌సాబ్ సినిమాలో నటించారు. శరత్‌బాబు కుటుంబంలో ఆయన మృతి విషాదాన్ని నింపింది. శరత్‌బాబు కుటుంబం ఉత్తరప్రదేశ్ నుంచి ఆమదాలవలసకు 1950 ప్రాంతంలో తరలి వచ్చింది. శరత్‌బాబుకు ఏడుగురు అన్నదమ్ములు, ఆరుగురు అక్కచెల్లెలు ఉన్నారు. అన్నదమ్ముల్లో శరత్‌బాబు మూడోవారు. సత్యన్నారాయణ దీక్షితులుగా పిలుచుకునే శరత్‌బాబును ఆయన కటుంబీకులు సత్యంబాబుగా పిలుస్తారు. దాదాపు 5 దశాబ్దాలుగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ చిత్రాల్లో నటిస్తూ గుర్తింపు పొందిన శరత్‌బాబు మృతి చెందడం ఆమదాలవలసలో విషాదఛాయలు అలముకున్నాయి.

# రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

కోటబొమ్మాళి, మే 22 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన వారందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్సీ మరియు టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దహరిశ్చంద్రపురంగ్రామంలో సుమారు 40లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అంతకు ముందు గ్రామ ప్రధాన రహదారి నుంచి సచివాలయం వరకు మేళతాళాలతో తోడ్కొని వచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పంచాయతీకి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గూర్చిసుమారు 4 కోట్ల రూపాయలు మంజూరుచేయడం జరిగిందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి తిరగడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, జెసిఎస్‌కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, సర్పంచ్ గురువెల్లి కేశవరావు, ఎంపీటీసీ పూజారి సత్యం, బగాది మాధురి దివాకర్, కోటబొమ్మాళి, ఎత్తురాళ్లపాడు, చిట్టివలస సర్పంచ్‌లు కాళ్ల సంజీవరావు, గణపతి, సంపతిరావు వెంకటరమణమూర్తి, కవిటి రామరాజు, సుంకరి జనార్ధనరావు, బొడ్డు రమణ, శ్రీజగన్నాధపురం ఎంపీటీసీ సింగూరు కళ్యాణి వాసు, బమ్మిడి శ్రీనివాస్, చాపర మాధవ్, బోయిన కృష్ణారావు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వలంటీర్లు, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు. సర్పంచ్ ఎంపీటీసీలు దువ్వాడకు ఘనంగా సన్మానించారు.

# ఘనంగా ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకలు



కోటబొమ్మాళి, మే 22 ప్రభాతవార్త

మండలంలోని జర్జంగి పంచాయతీ గుంజులోవ గ్రామంలో వెలసిన శ్రీభూసమేత వైభవ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో రేగిడి మండలం ఖండ్యాం గ్రామానికి చెందిన సహస్ర చండీ మహా యజ్ఞ బిరుదాంకితులు ఉమారుద్ర కోటీశ్వరశర్మ ఉభయ వేదాంత పండితులు చామర్తి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు సుసరాపు గణపతిశర్మ బ్రహ్మత్వంలో ఆలయ ధర్మకర్త పేడాడ చిరంజీవులు, భారతి దంపతుల, అలాగే ఆలయ అర్చకులు రొంప ఆదిత్యశర్మలసమక్షంలో స్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఉదయం గణపతి పూజ, పుణ్యహవచనం, మండప ఆరాధనలు తదితర ఘట్టాలతో కార్యక్రమం ప్రారంభించారు. చామర్తి సాయి కృష్ణమాచార్యులు, నారాయణ అష్టాక్షరి హోమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. 15 మంది రుత్వికులు, భక్తులు, గ్రామపెద్దలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# సాధికార కమిటీ సమావేశంలో పాల్గొన్న 'రామారావు'

కోటబొమ్మాళి, మే 22 ప్రభాతవార్త



మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రజక సాధికార సమితిశిక్షణ కార్యక్రమంలో మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రజక సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు నౌపడ రామారావు పాల్గొన్నారు.

# అడుగడుగునా మంత్రి డాక్టర్ సీదిరికి ఘనస్వాగతం




పలాస, మే 22 ప్రభాతవార్త

పలాస మండలం చినంచల పంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో వెలసిన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయంను పార్టీ నాయకులతో కలిసి మంత్రి ప్రారంభించారు.

# బహుళ తరగతి విద్యాబోధన

జలుమూరు/గార, మే 22 ప్రభాతవార్త



గార మండలంలోని వమరవిల్లి శిక్షణా కేంద్రంలో రెండవ దశ ఐదురోజుల ప్రేరణ శిక్షణలో భాగంగా మొదటి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమంను సంస్థ వైస్ ప్రిన్సిపాల్ భారతి ప్రారంభజంచారు. ఆమె మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలు అంతిమ ధ్యేయం వారి స్థాయికి ఏ విధంగా మనం ఎదగాలని తెలిపారు. పిల్లలకు తగిన విద్యాప్రమాణాలు, బోధనా పద్ధతులలో కొన్ని మెలకువలు తెలియాలి అంటే మన దగ్గర టీచింగ్ ప్లాన్ ఉండాలి. ఈ శిక్షణా కార్యక్రమంను 1998, 2008, 2018 బ్యాచ్‌లకు సంబంధించిన ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా చరిత్రలో చెప్పుకోదగ్గ విషయం రాష్ట్ర వ్యాప్తంగా ఈ శిక్షణ ఇస్తున్న మాడ్యుల్స్‌ను వమరవిల్లి డైట్‌కు సంబంధించిన శిక్షకులు తయారు చేసిన వాటిని రాష్ట్ర వ్యాప్తంగా బోధించడం అదే విధంగా ఎవరైతే మాడ్యుల్స్ తయారు చేశారో వారే మరల వమరవిల్లి డైట్‌కు శిక్షకులుగా రావడం విశేషంగా చెప్పవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ చంద్రమౌళి, డిఆర్‌పిలు సురేష్‌కుమార్, సూర్యనారాయణ, పి.సింహాచలం, కె.వి.రమణమూర్తి, మల్లేశ్వరరావు, సి.హెచ్.సంతోష్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుకు రక్షణగోడ పనులు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



మెళియాపుట్టి, మే 22 ప్రభాతవార్త

మండలం మర్రిపాడు పంచాయతీ పరిధిలో గల బంజీరు గ్రామంలో గల చెరువుకు మంజూరైన 10లక్షలు గార నిధులతో రక్షణ గోడ పనులను పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ గౌడ్, సర్పంచ్ ప్రతినిధి రవ్వల గణపతి, బమ్మిడి భాస్కరరావు, బసవ భాస్కరరావు, కొంచాడ శంకరరావులతో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఐపిఎల్‌లో ఇక నేటినుంచి ప్లేఆఫ్స్

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్ ముగింపుదశకు చేరుతోంది. సీజన్‌లో లీగ్‌దశ మ్యాచ్‌లు అన్నీ ముగిసాయి. ఇక నేటినుంచి ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లకు తెరలేస్తుంది. పాయింట్లపట్టికలో టాప్‌నాలుగులో నిలవడంద్వారా గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్, లక్నో సూపర్‌ఝెయింట్స్, ముంబయి ఇండియన్స్ జట్లు ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధించాయి. మిగిలిన ఆరుజట్లు ఇంటిబాటపట్టాయి. టాప్‌టూలో నిలిచిన గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ జట్లమధ్య చెన్నైలోని చేపాక్ స్టేడియంలో క్వాలిఫయర్ వన్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. ఓడిన జట్టుకి మాత్రం క్వాలిఫయర్2లో ఆడేందుకు మరోఛాన్స్ ఉంటుంది. పాయింటన లపట్టికలో టాప్2లో నిలిచిన ఈ రెండుజట్లకు మాత్రమే సెకండ్‌ఛాన్స్ ఉంటుంది. ఇకమూడు నాలుగుస్థానాల్లో ఉన్న లక్నో సూపర్‌జెయింట్స్, ముంబయి ఇండియన్స్ జట్లమధ్య బుధవారం రాత్రి ఏడున్నరకు చేపాక్‌లోనే ఎలిమినేటర్‌మ్యాచ్ ఉంటుంది.

ఈ మ్యాచ్‌లో ఓడిన జట్టు టోర్నీనుంచి నిష్క్రమిస్తుంది. గెలిచిన జట్టు క్వాలిఫయర్2లో ఆడుతుంది. అహ్మదాబాద్ వేదికగా శుక్రవారం రాత్రి క్వాలిఫయర్‌వన్‌లో ఓడిన జట్టు ఎలిమినేటర్‌మ్యాచ్‌లో గెలిచిన టీమ్ మధ్య క్వాలిఫయర్2 మ్యాచ్‌జరగనుంది. ఈ మ్యాచ్‌లో ఓడిన టీమ్ ఇంటిబాట పట్టనుంది. గెలిచిన జట్టు క్వాలిఫయర్‌వన్ విజేతతో ఈనెల 28న ఆదివారం ఫైనల్‌లో తలపడుతుంది. ఈ క్వాలిఫయర్2 ఫైనల్ మ్యాచ్‌కు అహ్మదాబాద్‌లోని మోడీ స్టేడియం ఆతిథ్యం ఇస్తుంది.




ఫైనల్ మ్యాచ్‌కూడా రాత్రి 7.30 గంటలకు జరుగుతుంది. గత ఏడాది గుజరాత్ టైటాన్స్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే.

**ప్లే ఆఫ్స్ అర్హత మాటీమ్‌కు లేదు: ఆర్సీబీ కెప్టెన్ డుప్లెసిస్**

ఆర్సీబీ టీమ్‌కు ప్లేఆఫ్స్‌లో ఆడే అర్హత రాకపోవచ్చని కెప్టెన్ డుప్లెసిస్ ముందే చెప్పాడు. గుజరాత్ టైటాన్స్‌తో ముందురోజు జరిగిన మ్యాచ్‌లో బెంగళూరుటీమ్ 197 పరుగులుచేసినా పరాజయం చవిచూసింది. ప్లేఆఫ్స్‌కి అర్హత సాధించాలంటే తప్పక గెలిచేమ్యాచ్ కావడంతో విరాట్‌కోహ్లీ పట్టుదలగా ఆడి 101 పరుగులుచేసాడు. కానీ బౌలర్లు తేలిపోవడంతో ఛేదనలో శతకం బాదిన శుభమన్‌గిల్‌మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే గుజరాత్‌ను గెలిపించాడు. దాంతో బెంగళూరు ఇంటిబాట పట్టింది. లీగ్‌దశలో నిష్క్రమించడంపై కెప్టెన్ డుప్లెసిస్ స్పందించాడు. హైదరాబాద్‌పై గెలిచిన తర్వాత గుజరాత్‌తోమ్యాచ్‌కి ముందు ఆర్సీబీపై అంచనాలుపెరిగిపోయాయి. టేబుల్‌టాప్ గుజరాత్‌తో ఢీకొంటున్నామని మాకు తెలుసు.కానీ గత రెండుమ్యాచ్‌ల్లో లభించిన జోష్‌ని ప్లేఆఫ్స్‌కి చేరేందుకు ఉపయోగించ లేకపోయాం. గుజరాత్‌లాంటి స్ట్రాంగ్ టీమ్‌తో తలపడేటపుడు అత్యుత్తమ ప్రదర్శన కనబరచాల్సి ఉంటుంది. కానీ నిజాయితీగా చెప్పాలంటే ఐపిఎల్ 2023లో ఉన్న బెస్ట్‌టీమ్స్ జాబితాలో లేం. కానీ లక్కీగా మాకు కొన్ని విజయాలు వచ్చాయి. అయితే ఓవరాల్‌గా చెప్పాలంటే మాత్రం ప్లేఆఫ్స్‌కి వెళ్లే అర్హత మాకులేదు అని డుప్లెసిస్ అన్నాడు. ఈసీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన బెంగళూరు ఏడు మ్యాచ్‌ల్లో మాత్రమే విక్టరీ నమోదుచేసింది. పాయింట్ల పట్టికలో ఆరోస్థానంతో ఈ సీజన్‌ని ఆర్సీబీ ముగించింది.



## డబ్ల్యుటిసి ఫైనల్‌కు హేజిల్‌వుడ్ జోష్

**న్యూఢిల్లీ:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య వచ్చేనెల ఏడునుంచి 11 వరకూ ఐసిసి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్ జరగనున్న సంగతి తెలిసిందే. ఫైనల్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇస్తోంది. భారత్‌జట్టులోని సగంమంది ప్లేయర్లు మంగళవారం అక్కడికి వెళుతున్నారు. మరికొందరు ఆటగాళ్లు ఈనెల 28వతేదీ ఐపిఎల్ ఫైనల్‌ముగిసాక అక్కడికి చేరుకుంటారు. మరోవైపు ఆసీస్‌టీమ్‌నుంచి కూడా డబ్ల్యుటిసి ఫైనల్‌కి ప్రకటించిన టీమ్‌పై అప్‌డేట్ వచ్చింది. ఐపిఎల్ 2023 సీజన్‌మధ్యలోనే స్వదేశానికి వెళ్లిన ఫాస్ట్‌బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ ఫిట్‌నెస్ సాధించాడు. కాలిమడమ గాయంతో ఈ ఏడాది ఆరంభంలో భారత్‌తో సిరీస్‌కి దూరంగా ఉన్న హేజిల్‌వుడ్ ఐపిఎల్ 2023సీజన్‌లోను ఆర్సీబీ తరపున కేవలంమూడు మ్యాచ్‌లే ఆడాడు. ఈ మూడు మ్యాచ్‌ల్లోను కలిపి వేసిన ఓవర్లు తొమ్మిది మాత్రమే. అయితే ప్రస్తుతం హేజిల్‌వుడ్ పూర్తిఫిట్‌నెస్ సాధించాడని ఆస్ట్రేలియా క్రికెట్‌బోర్డు వెల్లడించింది. నెట్స్‌లో బౌలింగ్‌చేస్తున్నట్లు క్లారిటీ ఇచ్చింది. డబ్ల్యుటిసి ఫైనల్ తర్వాత ఇంగ్లండ్ గడ్డపైనే యాషెస్‌సిరీస్‌లో ఇంగ్లండ్‌తో ఆసీస్ తలపడనున్నది. జూన్ 16 నుంచి జులై 31వరకూ యాషెస్ సిరీస్ జరుగుతుంది.

## కోహ్లీ మోకాలికి గాయం




**బెంగళూరు:** ఆర్సీబీ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ మోకాలికి గాయం అయింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విజయ్ శంకర్‌క్యాచ్ కోసం విరాట్‌కోహ్లీ డైవ్‌చేసాడు. ఈ క్రమంలో ఆతని మోకాలికి గాయం కావడంతో మైదానం వీడి మ్యాచ్ ముగిసేవరకూ డగౌట్‌లోనే కూర్చున్నాడు. ఈ మ్యాచ్‌లో చివరికి బెంగళూరు టీమ్ ఆరువికెట్ల తేడాతో గుజరాత్‌చేతిలో ఓటమి పాలయింది. అలాగే సీజన్‌నుంచి కూడా నిష్క్రమించింది. మ్యాచ్‌లో కోహ్లీ 61 బంతుల్లోనే 101 పరుగులుచేయడంతో బ్యాటింగ్ చేసిన టీమ్ ఐదు వికెట్ల నష్టానికి 197 పరుగులుచేసింది. అనంతరం ఛేదనలో శుభ్‌మన్‌గిల్ 52బంతుల్లోనే 104 పరుగులుచేయడంతో మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే గుజరాత్ టైటాన్స్ విజయం సాధించింది. గిల్‌తోపాటు దూకుడుగా ఆడి అర్థసెంచరీ నమోదుచేసిన విజయ్‌శంకర్ 53పరుగులుచేసాడు. వికెట్‌కోసం ఫీల్డింగ్‌లో డైవ్‌చేసి కోహ్లీ గాయపడ్డాడు. అయితే అదేమీ అంత పెద్ద గాయం కాదని బెంగళూరుకోచ్ సంజయ్ బంగర్ వెల్లడించారు. కోహ్లీ మోకాలికి గాయం అయింది. కానీ అంత సీరియస్‌కాదు. నాలుగురోజుల్లోనే కోహ్లీ రెండుసెంచరీలుచేసాడు. ఒకమ్యాచ్‌లో 40 ఓవర్లపాటు ఆతడు బ్యాటింగ్, ఫీల్డింగ్‌చేస్తూ ఉన్నాడు. శారీరకంగా అలిసిపోయాడని, ఆందోళన అవసరం లేదని సంజయ్‌బంగార్ చెప్పాడు.

## పిచ్చి పోస్టులతో ఆర్సీబీ ఫ్యాన్స్ పైశాచికం

### శుభ్‌మన్‌గిల్, సోదరి షానీగిల్‌పై అసభ్య పోస్టులు



**బెంగళూరు:** అభిమానుల ఆగడాలు హద్దుమీరుతున్నాయి. ఆర్సీబీ ఓటమికి గుజరాత్ ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ కారణమని తేల్చేసుకున్న ఆర్సీబీ అభిమానులు జుగుప్సాకరమైన ట్రోలింగ్‌కు దిగారు. తమ ఆటగాళ్లనేకాకుండా అసాధారణ ప్రతిభచూపించిన ప్రత్యర్థి ఆటగాడిని సోషల్‌మీడియా వేదికగా టార్గెట్‌చేసారు. ఆతని చావును కోరడమే కాకుండా కుటుంబసభ్యులపైనా జుగుప్సాకరమైన రీతిలో కామెంట్లుపెట్టారు. ఈ సైకోల వ్యవహారం ఇపుడు హాట్ టాపిక్‌గా మారింది. మ్యాచ్ ఆరంభంలో బాగానే ఉఆన్న తర్వాత శుభ్‌మన్‌గిల్ ఆర్సీబీ పతనాన్ని శాసించాడు. ఆర్సీబీ సారథి డుప్లెసిస్ కూడా గిల్‌ను త్వరగా ఔట్‌చేసి ఉంటే మ్యాచ్ మాదేనని చెప్పాడు. గిల్ దూకుడును తట్టుకోలేని కొందరు సైకో ఫ్యాన్స్ ఆతడిని సోషల్‌మీడియాలో టార్గెట్‌చేసారు. ఆతని సోదరి షానీల్‌గిల్‌పైనా రాయలేని పదాలతో దూషణకు దిగారు. ఓకారు యాక్సిడెంట్‌కు సంబంధించినఫోటోషేర్‌చేసి ఈకారులో గిల్ ఉంటే బాగుండేది అంటూ పోస్టులు పెట్టారు. మరికొందరైతే గిల్ నువ్వు, నీట్రాన్స్ జెండర్‌సోదరి తలలు తెగిపడాలి. ఈ రోజునుంచి గుర్తుపెట్టుకో నీజీవితంలో అన్నీ అపశకునాలే అంటూ కొందరు పోస్టులు పెడుతూ మాశాపాలే నీ నాశనానికి బీజం వేస్తాయంటూ మరికొందరు దారుణంగా కామెంట్లు పోస్టుచేయడంపై సర్వత్రా విమర్శలు వచ్చాయి షానీల్‌గిల్ బికినీ వేసిన ఫోటోను షేర్‌చేస్తూ ఖలిస్తానీ ఉగ్రవాది అని దూషించారు.

## రాజస్థాన్ రాయల్స్‌లో టైగర్ గ్లోబల్స్ పెట్టుబడి!




**జైపూర్:** ఐపిఎల్‌లో సక్సెస్‌ఫుల్ జట్లలో ఒకటిగా ఉన్న రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీలో భారీ పెట్టుబడి పెట్టేందుకు అమెరికాకు చెందిన టైగర్‌గ్లోబల్ కంపెనీ సిద్ధం అయింది. ఈ ఫ్రాంచైజీకి ఏకంగా 650 మిలియన్ డాలర్ల విలువ కట్టిన ఈ కంపెనీ 40 మిలియన్ డాలర్ల పెట్టుబడితో ముందుకు వచ్చింది. ఈడీల్ మరికొన్ని రోజుల్లోనే పూర్తవుతుందని అంచనా. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీలో మరో షేర్ హోల్డర్ యుకెకు చెందిన మనోజ్ బదాలే ఉన్నారు. ఆయన వద్ద ఈఫ్రాంచైజీలో ఏకంగా 60శాతం షేర్లు ఉన్నాయి. ఈ మనోజ్‌బదాలేలో డైరెక్టుగా లేదా పరోక్షంగా 40 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని న్యూయార్క్‌లోని టైగర్ గ్లోబల్ నిర్ణయించింది. టైగర్ గ్లోబల్ ఇటీవలికాలంలో భారత్‌లోని వివిధ కంపెనీలపై ఫోకస్‌పెట్టింది. ఫ్లిప్‌కార్ట్, జోమాటో వంటికంపెనీల్లో పెట్టుబడులు పెట్టింది. చాలాకాలంగా ఐపిఎల్‌లోకూడా పెట్టుబడులు పెట్టి తమ వ్యాపారం విస్తరించాలనిచూస్తోంది. ఈదిశగానే రాజస్థాన్ రాయల్స్‌తో ఈ డీల్ ఫైనల్‌చేసుకున్నట్లు సమాచారం. గతంలో 2021లో యుఎస్‌కు చెందిన రెడ్‌బర్డ్ క్యాపిటల్స్ రాజస్థాన్‌రాయల్స్‌లోని కొన్ని షేర్లు కొనుగోలుచేసింది. తాజా ఒప్పందంతో రాజస్థాన్ విలువ మరింత పెరుగుతందేమో చూడాలి.

## టిసిఎస్‌కు రూ.15వేల కోట్ల ఆర్డర్

**ముంబై, మే 22:** ప్రభుత్వ యాజమాన్యంలోని అతిపెద్ద టెలికం సంస్థ బిఎస్ఎన్ఎల్ నుంచి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నేతృత్వంలోని కన్సార్టియం భారీ ఆర్డర్ చేజిక్కించుకుంది. మే 22, 2023న దాదాపు రూ.15వేల కోట్ల విలువైన అడ్వాన్స్ పర్చేజ్ ఆర్డర్‌ను అందుకున్నట్లు ప్రకటించింది. అమెరికా, యూకే మార్కెట్ మందగించిన సమయంలో దేశీయ అతిపెద్ద సాఫ్ట్‌వేర్ ఎగుమతిదారు అతి పెద్ద డీల్ కుదుర్చుకున్నారు. దేశవ్యాప్తంగా 4జి నెట్‌వర్క్ విస్తరణ అమలు ప్రణాళికలో ఉన్నట్లు స్టాక్ మార్కెట్ ఫైలింగ్స్‌లో వెల్లడించింది. కన్సార్టియంలో టాటా గ్రూప్ టెలికం గేర్ మేకింగ్ కంపెనీ తేజస్ నెట్‌వర్క్స్ ఉంది. ఇది రేడియో యాక్సెస్ నెట్‌వర్క్స్ పరికరాలను సరఫరా చేయడానికి, సర్వీసింగ్ చేయడానికి బాధ్యత వహిస్తుంది. టిసిఎస్‌తో పాటు ప్రాజెక్ట్ కోసం రాష్ట్ర రక్షణ ఐటిఐ లిమిటెడ్‌కి కూడా ఎపిఒ జారీచేయబడింది. ఈ ఒప్పందం టిసిఎస్‌కి ఆదాయాన్ని పెంచుతున్నప్పటికీ, ఇతరులతో జతకట్టడం కారణంగా మార్జిన్ తగ్గుతుందని తెలుస్తోంది. బిఎస్ఎన్ఎల్ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా జరిగిన మూడో అతిపెద్ద ఒప్పందం ఇదని తెలుస్తోంది. దీనికి ముందు అమెరికా, బ్రిటన్ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. జులై 2022లో కేంద్ర మంత్రి వర్గం బిఎస్ఎన్ఎల్ పునరుద్ధరణకు రూ.1.64 లక్షల కోట్ల భారీ ప్యాకేజీని ప్రకటించింది. ఇందులో రూ.43,964 కోట్ల నగదు మద్దతు, రూ.1.20 లక్షల కోట్ల నగదు రహిత సహకారం ఉన్నాయి. పునరుద్ధరణ ప్యాకేజీలో బిఎస్ఎన్ఎల్ సేవల నాణ్యతను మెరుగుపరచడం, బ్యాలెన్స్ షీట్‌ను తగ్గించడం, భారత్ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ లిమిటెడ్‌తో విలీనం ద్వారా ఫైబర్ రీచ్‌ను విస్తరించడం అనే మూడు ప్రధాన అంశాలున్నాయి.





## రూ.50వేలు మించితే పాన్ తప్పనిసరి: ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, మే 22:** నగదు నిర్వహణలో భాగంగానే రూ.2వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నామని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ చెప్పారు. 2016లో నోట్ల రద్దు తర్వాత వ్యవస్థలోకి వేగంగా నగదును చొప్పించడంలో భాగంగానే రూ.2వేల నోటును తీసు కొచ్చినట్లు వివరించారు. నోట్ల మార్పిడికి తగ్గ న ఏర్పాట్లు చేసుకోవాలని బ్యాంకులకు మార్గ దర్శకాలు జారీ చేసినట్లు సోమవారం మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు. సెప్టెంబరు 30 నాటికి చాలా వరకు రూ.2వేల నోట్లు ఖజానాకు చేరతాయని తాము ఆశిస్తున్నట్లు శక్తికాంత దాస్ తెలిపారు. నోట్ల మార్పిడి సమయంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఆర్‌బిఐ చర్యలు తీసుకుంటుందన్నారు. మార్పిడి కోసం బ్యాంకుల వద్ద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఆర్‌బిఐ చర్యలు తీసుకుంటుందన్నారు. మార్పిడి కోసం బ్యాంకుల వద్ద ప్రజలు హడావుడి పడాల్సిన అవసరం లేదని సూచించారు. నాలుగు నెల సమయం ఉందని, ప్రజలు దీన్ని సీరియస్‌గా తీసుకొని నోట్లన్నీ వాపస్ చేస్తారనే ఉద్దేశంతోనే అంత సమయం ఇచ్చామని తెలిపారు. కొందరు వ్యాపారులు గత కొంత కాలం నుంచే రూ.2వేల నోట్లను తిరస్కరిస్తున్నారన్నారు. ఉపసంహరణ ప్రకటన తర్వాత అది మరింత ఎక్కువై ఉంటుందని పేర్కొన్నారు. రూ.50వేల కంటే ఎక్కువ మొత్తంలో చేసే డిపాజిట్లకు పాన్ సమర్పించాలనే నిబంధన ఇప్పటికే ఉన్నట్లు శక్తికాంత దాస్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ నిబంధన రూ.2వేల నోట్ల డిపాజిట్లకూ వర్తిస్తుందని స్పష్టం చేశారు. నేటి నుంచి బ్యాంకుల్లో నోట్ల మార్పిడి ప్రక్రియ ప్రారంభమవుతుందని కూడా ఆయన తెలిపారు. రూ.2వేల నోట్ల స్థానంలో ఇతర నోట్లను ఇచ్చేందుకు తగినంత నగదు అందుబాటులో ఉంచామన్నారు. ఉపసంహరణ వల్ల ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చాలా తక్కువని తెలిపారు. చలామణిలో ఉన్న కరెన్సీలో రూ.2వేల నోట్ల వాటా కేవలం 10.18 శాతం మాత్రమేనని వెల్లడించారు. రూ.1000 నోట్లను తిరిగి ప్రవేశపెట్టనున్నారని వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలేనని కొట్టిపారేశారు. అదేవిధంగా గుర్తింపు కార్డులు లేకుండా డిపాజిట్లను అనుమతిస్తే, నల్లధనాన్ని ఎలా గుర్తిస్తారనే ప్రశ్నకు దాస్ స్పందించారు. డిపాజిట్ల విషయంలో ఇప్పటికే అవలంబిస్తున్న నిబంధలనే రూ.2వేల నోట్ల డిపాజిట్లకూ వర్తింపచేయాలని బ్యాంకులకు సూచించినట్లు తెలిపారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు కొద్దిసేపట్లోనే కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 234 పాయింట్లు లాభపడి 61,963.68 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 111 పాయింట్లు లాభపడి 18,314.40 వద్ద నిలిచింది. టెక్ మహీంద్రా, విప్రో, టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎల్‌అండ్‌టి, సన్‌ఫార్మా, ఐటిసి, టైటాన్, మారుతీ సుజుకీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐబ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు క్షీణించాయి. గ్లాండ్‌ఫార్మా షేరు విలువ గత రెండు సెషన్లలో 33శాతానికిపైగా క్షీణించింది. ఇంట్రాడేలో 861 రూపాయల వద్ద యేడాది కనిష్టానికి చేరింది. చివరికి 16.12 శాతం నష్టపోయి 893.85 రూపాయల వద్ద నిలిచింది.




## రుణాన్ని చెల్లించనున్న అనిల్ అంబానీ!

**ముంబై, మే 22:** ఒకప్పుడు భారత వ్యాపార ప్రపంచంలో వెలుగువెలిగిన అంబానీ సోదరుడు అనిల్ కుప్పకూలటం అందరికీ తెలిసిందే. ఇదే సమయంలో సోదరుడు ముఖేష్ మాత్రం తన వ్యాపారాలను అనేక రెట్లు పెంచుకున్న దేశంలో అగ్రగామి వ్యాపారవేత్తగా కొనసాగుతున్నారు. తాజాగా అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ విదర్భ ఇండస్ట్రీస్ పవర్ రుణదాతలకు తన లోన్స్ క్లియర్ చేయడానికి రూ.1,200 కోట్ల వన్-టైమ్ సెటిల్‌మెంట్‌ను ప్రతిపాదించిందని అంతర్గత వర్గాల ద్వారా వెల్లడైంది. ఈ వార్త నేపథ్యంలో రిలయన్స్ పవర్ కంపెనీ షేర్లు సోమవారం బిఎస్ఇలో లాభపడ్డాయి. రుణాల చెల్లింపునకు రిలయన్స్ పవర్ వన్-టైమ్ సెటిల్‌మెంట్ ఆఫర్‌కు గ్లోబల్ ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ వెర్డే పార్ట్‌నర్స్ అంగీకరించినట్లు తెలిసింది. రిలయన్స్ పవర్ సెప్టెంబరు 2022లో రూ.1200 కోట్ల వరకు రుణాన్ని పొందేందుకు వెర్డే పార్ట్‌నర్స్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. జూన్ 2021లో వెర్డే పార్ట్‌నర్స్ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో రూ.550 కోట్లు పెట్టుబడి పెట్టింది. ఈ సంస్థ అనేక ఇరత పవర్ కంపెనీల్లో కూడా తన పెట్టుబడులను కలిగి ఉంది. రిలయన్స్ పవర్ ప్రతిపాదన ప్రకారం యాక్సిస్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంకు, కెనరా బ్యాంకు, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర సహా రుణదాతలకు రిలయన్స్ పవర్ రూ.1200 కోట్లు చెల్లించాల్సి ఉంది. విదర్భ ఇండస్ట్రీస్ బ్యాంకుల నుంచి విదేశీకరెన్సీలతో పాటు దేశీయ కరెన్సీల్లో టర్మ్ లోన్స్ పొందింది. మార్చి 31, 2022నాటికి రిలయన్స్ పవర్ మొత్తం రుణ బకాయిలు రూ.2,216.43 కోట్లుగా ఉంది.




## రష్యాకు 11 రెట్లు పెరిగిన ఎగుమతులు

**న్యూఢిల్లీ, మే 22:** ఈ యేడాది ఏప్రిల్‌లో భారత్ నుంచి రష్యాకు వస్తువుల ఎగుమతులు 11 రెట్లు పెరిగాయని గణాంకాలు వెల్లడించాయి. ఇంజినీరింగ్ ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్ తాజా డేటా ప్రకారం గత నెలలో మన దేశం నుంచి రష్యాకు జరిగిన ఎగుమతుల విలువ భారత్ కరెన్సీలో సుమారు రూ.1,107 కోట్లకు చేరుకున్నాయి. గతేడాది ఇదే నెలలో ఇంజినీరింగ్ ఎగుమతులు రూ.97 కోట్లుగా నమోదయ్యాయి. ఇదే సమయంలో అమెరికా, చైనా మార్కెట్లకు భారత్ ఎగుమతులు ప్రతికూలంగా ఉన్నాయి. అమెరికాకు ఇంజినీరింగ్ ఎగుమతులవిలువ 25శాతం తగ్గాయి. చైనాకు 15.5శాతం పడిపోయాయి. ఇక రష్యా తర్వాత ఓమన్ దేశానికి భారత్ నుంచి ఇంజినీరింగ్ ఎగుమతులు రెండింతలు పెరిగి రూ.1,276 కోట్లకు చేరుకుంది. మొత్తంగా భారత్ నుంచి ఇంజినీరింగ్ ఎగుమతులు ఈయేడాదిలో క్రమంగా తగ్గుతున్నాయి. ఏప్రిల్‌లో ఈ ఎగుమతులు 7.15శాతం పడిపోయాయని ఎగుమతి ప్రమోషన్‌కౌన్సిల్ పేర్కొంది. రాగి, సంబంధిత ఉత్పత్తులు, బాయిలర్లు, పంపులు, వాల్వ్‌లు, ఎయిర్‌కండిషనర్ మెషినరీ, ఆటో విడిభాగాలు, విద్యుత్ యంత్రాలు సానుకూల వృద్ధిని సాధించాయి. ఇనుము, ఉక్కు, ఉక్కు ఉత్పత్తులు, అల్యూమినియం, జింక్, నికెల్, సీసం, ద్విచక్ర వాహనాలు, ఆటో టైర్లు వంటివి ప్రతికూల వృద్ధిని చూశాయి.




## వాణిజ్యం

### రూ.2వేల నోట్లతో బంగారం కొనుగోళ్లు

**ముంబై, మే 22:** విపరీతంగా పెరిగిన బంగారం ధరలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు బంగారం కొనుగోలు విముఖత చూపిస్తున్నారు. ఇటీవల కాలంలో చూస్తే బంగారం కొనుగోలు పెరిగినధరల నేపథ్యంలో గణనీయంగా తగ్గాయి. అయితే తాజాగా ఆర్‌బిఐ తీసుకున్న రూ.2వేల నోట్ల ఉపసంహరణ నిర్ణయం మళ్లీ బంగారం కొనుగోళ్లను పెంచుతుందని నిపుణులు భావిస్తున్నారు. అందుకు బంగారం కొనుగోలు చేయడాన్ని ఒక మార్గంగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రెండు వేల రూపాయల నోట్లతో బంగారాన్ని కొనుగోలుచేస్తామని, బంగారు షాపు యజమానులతో బేరసారాలుచేస్తున్నారు. ఇక ఇదే అదునుగా బంగారం షాపు యజమానులు బ్లాక్‌లో డబ్బులు దాచిన బడాబాబుల నుంచి అదనంగా పిండే ప్రయత్నాలు మొదలుపెట్టిరు. షాపుల యజమానులు సహకరిస్తే దీంతో ఆర్‌బిఐ ఇచ్చిన గడువు ముగిసేలోగా బంగారం



కొనుగోళ్లు బాగా పెరుగుతాయని ఒక అంచనా. నిన్నమొన్నటి వరకు విపరీతంగా పెరిగిన బంగారం ధరలతోబంగారం కొనుగోళ్లు అంటేనే దూరం పారిపోయిన వాళ్లు ఇప్పుడు ఆర్‌బిఐ తీసుకున్న సంచలన నిర్ణయం దెబ్బకు బంగారం కొనుగోళ్లపై ఫోకస్ పెడుతున్నారు. ఇప్పటికే పలువురు బంగారం కొనుగోళ్లకు రూ.2వేల నోట్లు ఇస్తే 5శాతం నుంచి 10 శాతం వరకు అదనంగా తీసుకున్నట్లు సమాచారం. దీంతో ప్రస్తుతం బంగారం ధరలు 62వేల రూపాయల వరకు ఉంటే తాజా రూ.2వేల నోట్ల మార్పిడి దెబ్బకు ఆ కస్టమర్లకు బంగారం ధర షాపుల యజమానులు వసూలు చేస్తున్న అదనపు ఛార్జీలతో కలిపి రూ.66వేలవరకు పడుతుందని తెలుస్తుంది. సాధారణంగా బంగారం కొనుగోలు చేసే వారు రూ.2లక్షలలోపు బంగారం, వెండి ఆభరణాలను, వస్తువులను కొనుగోలు చేస్తే అందుకు పాన్, ఆధార్‌సమర్పించాల్సిన అవసరంలేదు. ఈ క్రమంలో బంగారం షాపులలో లెక్క దొరక్కుండా రూ.2వేల నోట్ల మార్పిడికి చాలా మంది బడా బాబులు సిద్ధం అవుతున్నట్లు తెలిసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.